ఓషో

# నేను ప్రేమించిన పుస్తకాలు

బహుముఖ అధ్యయనానికి, గాఢ విశ్లేషణకు,
గంభీర చింతనకు అద్దం పట్టే ఓషో అద్భుత రచన



సౌభాగ్య

# నేను ప్రేమించిన పుస్తకాలు



రచన:

సౌభాగ్య

# NENU PREMINCHINA PUSTHAKALU

Written by :
**SOWBAGHYA**
Address :

Rs. 135/-

# రచయిత గురించి



సౌభాగ్య అసలు పేరు విజయకుమార్. సౌభాగ్య అన్నది అతని కలం పేరు. తెలుగు ఎం.ఎ. చేశారు. ఆబిడ్స్‌లోని గ్రామర్ స్కూల్లో టీచర్‌గా పనిచేసి ఇటీవలె రిటైరయ్యారు. గత నాలుగు దశాబ్దాలుగా సౌభాగ్య తెలుగు సాహిత్యంలోని వివిధ ప్రక్రియల్లో విశేష కృషి చేశారు.

సౌభాగ్య కవి, రచయిత, విమర్శకుడు, అనువాదకుడు. సంధ్యా బీభత్సం, కృత్యాద్యవస్థ, సింహావలోకనం, పునరుత్థానం, ప్రేమ కవితలు, యాభై దాటిన యవ్వనం సౌభాగ్య కవితా సంపుటాలు. సాహిత్య వ్యాసాలు, సమీక్షలు, వ్యాసాలు ద్వేషాలు సౌభాగ్య విమర్శ గ్రంథాలు.

ప్రసిద్ధ ఉర్దూ కవులు, ప్రాపర్టియస్ కవిత, ఆధునిక ప్రపంచకవులు, రెండు వందల ఏళ్ళ జాన్‌కీట్స్, ఇరవయ్యో శతాబ్దం ఇంగ్లీషు కవులు, ఈ కాలం కవులు, వజ్ర శకలాలు, మొదలయినవి ప్రపంచ సాహిత్య పరిచయ గ్రంథాలు. శిఖామణి, యాకూబ్, ఆశారాజు, కందుకూరి శ్రీరాములు, కె.ఎస్. రమణ తదితర కవులపై కవిత్వ పరామర్శ గ్రంథాలు రాశారు. ఆస్కార వైల్డ్ ఆలోచనలు, నిత్య జీవితంలో ధ్యానం, అద్భుతమైన కథలు, పాశ్చాత్య సంగీత కారుల జీవితాలు, తావో తరంగాలు వంటి వైవిధ్య తాత్విక రచనలు చేశారు. అక్బర్ బీర్బల్ కథలు, గ్రీకు రోమన్ కథలు, ఈసఫ్ కథలు, మంచి మంచి కథలు వంటి ఎన్నో పిల్లల కోసం కథా సంపుటాలు తెచ్చారు.

ప్రపంచ ప్రసిద్ధమయిన జోక్స్ రెండు సంపుటాలు తెచ్చారు.

సుప్రసిద్ధ మార్మికుడు ఓషో రచనల్ని తెలుగువాళ్ళకు పరిచయం చేసే పనిలో వున్నారు.

**- పబ్లిషర్**

# విషయ సూచిక

1. మొదటి సమావేశం..................................
2. రెండవ సమావేశం..................................
3. మూడో సమావేశం ..................................
4. నాలుగో సమావేశం ..............................
5. ఐదో సమావేశం ....................................
6. ఆరవ సమావేశం....................................
7. ఏడవ సమావేశం....................................
8. ఎనిమిదవ సమావేశం ..........................
9. తొమ్మిదవ సమావేశం ..........................
10. పదవ సమావేశం ..................................
11. పదకొండవ సమావేశం..........................
12. పన్నెండవ సమావేశం ..........................
13. పదమూడవ సమావేశం .........................
14. పధ్నాలుగో సమావేశం .........................
15. పదిహేనవ సమావేశం ..........................
16. పదహారవ సమావేశం ..........................

# మొదటి సమావేశం

ఆరగాన్‌లో

డెంటల్ సెషన్స్‌లో

ఓషో డెంటిస్ట్ దేవగీత్, ఆషు

అమృతో- లతో

జరిపిన సంభాషణల్లో ఓషో తనకు యిష్టమయిన పుస్తకాలు

గురించి వివరించాడు.

మొదటి సమావేశం

అతిధి, ఆతిధ్యమిచ్చే వ్యక్తి, తెల్లపూల ఉద్యానవనం.....

యివీ సందర్భాలు. తెల్లగులాబీలు,ఎవరూ మాట్లాడకూడదు.

అతిధి కానీ ....

ఆతిధ్యమిచ్చే వ్యక్తి కానీ....

అంతా నిశ్శబ్దం!

కానీ నిశ్శబ్దం దాని మార్గంలో అది మాట్లాడుతుంది. దాని ఆనంద గీతాన్ని అది పాడుతుంది. శాంతి, సౌందర్య, దీవెనల గానాలాపన చేస్తుంది. అట్లా కాని పక్షంలో అక్కడ 'తావో-తె-చింగ్ వుండదు. 'సెర్మెన్ ఆన్‌ద మౌంట్' వుండదు. అవి కవితా రూపంలో రాయకపోయినా అవి నిజమైన కవిత్వాలుగా నేను భావిస్తాను. అవి బయట వున్నవి. వాటిని దూరంగా పెట్టారు. ఒక రకంగా అది నిజమే అని కొన్ని పద్ధతులకు ప్రమాణాలకు ఒదిగినవి. అవి ఏ కొలతలకు అందవు అవన్నీ వాటిని అధిగమించినది. అందుకనే వాటిని దూరంగా వుంచారు.

ఫెదోర్ దాస్టయోన్‌స్కీ 'బ్రదర్ కర్మజోవ్'లో కొన్ని భాగాలు స్వచ్ఛమయిన కవిత్వం. ఆ పిచ్చి మనిషి నీషే పుస్తకం 'దస్ స్పోక్ జరతూష్ట్ర' లో కొన్ని భాగాలు కవిత్వమే.

నీషే 'దస్ స్పోక్ జరతూష్ట్ర' తప్ప ఏమీ రాయకపోయినా మానవజాతికి మహోపకారం చేసినవాడే. అతన్నించీ అంతకు మించి ఆశించకూడదు. కారణం జరతూష్ట్రను దాదాపు మరచిపోయారు అతన్ని నీషే మళ్ళీ రంగంలోకి తెచ్చాడు, జన్మనిచ్చాడు, పునర్జన్మనిచ్చాడు. దస్ స్పోక్ జరతూష్ట్ర భవిష్యత్తు బైబిల్

జరతూష్ట్ర పుట్టినప్పుడే నవ్వాడంటారు. అప్పుడే పుట్టిన బిడ్డ నవ్వడ మన్నది వూహకందనిది. చిరునవ్వు- ఓకె. నవ్వడం! నవ్వడానికి ఒక సందర్భం వుండాలి. పసివాడయిన జరతూష్ట్ర నవడానికి ఏ జోకు కారణం ? అది కాస్మిక్ జోక్. అంతరిక్షం వేసిన జోక్. నీ అనంత అస్తిత్వమే పెద్ద జోకు.

కాస్మిక్ జోక్ అన్నది అండర్ లైన్ చేసుకోండి. అది మంచిది నేను అండర్ లైన్ చెయ్యడాన్ని కూడా వింటాను. అది అద్భుతమయిన విషయం అందమయిన అనుభవం. చూశారా? నా వినికిడి జ్ఞానం ఎంత గొప్పదో? నేను వినదలచుకుంటే ఒక ఆకును చిత్రించే శబ్దాన్ని కూడా వినగలను నేను చూడ దలచుకుంటే చీకట్లో, దట్టమైన చీకట్లు కూడా చూడగలను.

నేను వినడానికి యిష్టపడనప్పుడు నీ మంచి అనుభూతిని, అన్నీ మంచికే అన్న అనుభూతిని పంచు .

జరతూష్ట్ర పుట్టినప్పుడు నవ్వాడు! అది కేవలం ఆరంభమే అతను జీవితమంతా నవ్వుతూనే వున్నాడు. అతని జీవితమే ఒక నవ్వుల దొంతర. అందువల్ల జనం అతన్ని మరచిపోయారు. ఇంగ్లీషు భాష అతని పేరును కూడా మార్చేసింది. వాళ్ళు అతన్ని జొరాస్టర్, అన్నారు. ఎంత ఆటవికత! జరతూష్ట్ర, అనడంలో గులాబీ రేకుల మృదుత్వం వుంది. 'జొరాస్టర్! అనడంలో గొప్ప యాంత్రిక విధ్వంస స్వరముంది.

జరతూష్ట్ర తన పేరు పొరాస్టర్‌గా మారడం చూసి నవ్వేవాడేమో! అతను నీష్‌కి ముందు విస్మృతికి లోనయ్యాడు. చేయబడ్డాడు.

మహమ్మదీయులు జరతూష్ట్రను అనుసరించే వాళ్ళందర్నీ మహమ్మదీయు లుగా మారమని నిర్భంధించారు. వాళ్ళలో కొంతమంది, అతి కొద్దిమంది యిండియాకు పారిపోయి వచ్చారు. తప్పించుకుని వచ్చారు. ఎక్కడికి వెళతారు? యిండియాకు కాకుంటే ఎక్కడికి వెళతారు? ఎందుకంటే ఎట్లాంటి ఆటంకమూ లేకుండా, ఎట్లాంటి పాస్‌పోర్ట్, వీసా లేకుండా ప్రతి ఒక్కళ్ళూ ప్రవేశించగలిగిన ఏకైక దేశం యిండియా !

మహమ్మదీయ హంతకుల నుండి అతికొద్దిమంది తప్పించుకున్నారు. వాళ్ళు

యిండియాలో ఎంతోమంది లేరు. ఒక లక్షమంది. పైగా యిప్పుడు లక్షమంది మతం గురించి ఎవరు పట్టించుకుంటారు? వాళ్ళందరూ కేవలం బొంబాయి నగరం చుట్టు పట్లే నివాసమేర్పరచుకున్నారు. అసలు వాళ్ళు కూడా జరతూష్ట్ర పేరు మరచిపోయారు, వాళ్ళు కలిసి జీవించే హిందూ సమాజంలో ఒకటయ్యారు.

ఐతే వాళ్ళు బావి నించీ వేరయి పక్కన కాలువలో పడ్డారు. ఒక వైపు బావి, యింకోవైపు కాలువ రెండింటికీ మధ్య పడ్డారు మధ్యే మార్గ మన్నాడు బుద్ధుడు. అది తాడు మీద నడవడం లాంటిది

జరతూష్ట్రని వెనక్కి తీసుకురావడమన్నది, ఆధునిక ప్రపంచంలోకి తీసుకురావడమన్నది నీషే చేసిన గొప్ప పని. అతను చేసిన గొప్ప అపకారం హిట్లర్‌ని రంగంలోకి తేవడం. అతను ఆ రెండుపనులూ చేశాడు. అతను హిట్లర్ రంగంలోకి రావడానికి బాధ్యుడు కాడు. నీషే 'సూపర్ మాన్'ని హిట్లర్ తప్పుగా అర్థం చేసుకున్నాడు, దానికి నీషే ఏం చేస్తాడు? తప్పుగా అర్థం చేసుకోవడమన్నది నీ 'స్వేచ్ఛకు సంబంధించింది. హిట్లర్, మనసు ఎదగని మామూలు మనిషి! ఒక ఎదగడం ఆగిపోయిన పిల్లవాడు, నిజంగా అసహ్య కరమైనవాడు. ఒకసారి అతని ముఖాన్ని గుర్తుతెచ్చుకోండి. ఆ చిన్ని మీసాలు, భయపడుతున్న ఆ కళ్ళు మనల్ని కూడా భయపెడతాయి. ఉద్రేకంతో వున్న నొసలు అతను ఎంత ఆందోళనగా వుండేవాడంటే అతని జీవితమంతా ఎవరితో నూ స్నేహంగా వుండలేకపోయాడు. స్నేహితుడుగా వుండడానికి మనిషికి కొంత వెసులు బాటు వుండాలి.

హిట్లర్ ప్రేమించలేదు, తన నియంతృత్వ ధోరణిలోనే ప్రయత్నించాడు. దురదృష్ట వశాత్తు చాలా మంది భర్తలు ప్రయత్నించినట్లే ఆజ్ఞాపించడానికి, అధికారం చెలాయించ డానికి, వశపరచుకోడానికి ప్రయత్నించాడు. కానీ ప్రేమించలేకపోయాడు ప్రేమించడానికి తెలివితేటలు కావాలి అతను రాత్రిపూట తనతో ఒంటరిగా వుండడాని క్యూడా తన గర్ల్‌ఫ్రెండ్‌ని అనుమతించేవాడు కాడు. అతనికి అంత భయం! ఏమో ఈ గర్ల్ ఫ్రెండ్ కూడా శత్రువర్గంలో దేమో! వాళ్ళ ఏజెంట్‌గా వుందేమో! అతను బతుకంతా ఒంటరిగానే పడు కున్నాడు.

అడాల్ఫ్ హిట్లర్ లాంటి మనిషి ఎట్లా ప్రేమిస్తాడు? అతనికి సానుభూతి లేదు, అనుభూతిలేదు, హృదయంలేదు, అతనిలో స్త్రీ పార్శ్వం లేదు అతను తనలోని స్త్రీని ప్రేమించాలంటే నీలో స్త్రీని ఎదగనివ్వాలి. నీ లోపలవున్న దాని గుండానే నీ చర్యలు

బహిర్గతమవుతాయి.

తన గర్ల్ ఫ్రెండ్‌లలో ఒకర్ని హిట్లర్ కేవలం ఒక చిన్ని కారణం వల్ల కాల్చిచంపాడని విన్నాను. ఆమె తల్లిని చూడ్డానికి వెళ్ళకూడదని హిట్లర్ నిషేధం విధించాడు. హిట్లర్ లేనపుడు ఆమె బయటికి వెళ్ళింది హిట్లర్ రావడానికి ముందే తిరిగి వచ్చేసింది. గార్డు ద్వారా ఆ సంగతి హిట్లర్‌కు తెలిసింది. దాంతో, 'ప్రేమ'ని చంపడానికి ఆ స్త్రీని చంపడానికి హిట్లర్‌కు ఆ కారణం చాలు, హిట్లర్ ఆమెని కాల్చి, నువ్వు నా ఆజ్ఞని ధిక్కరించావు అందువల్ల నువ్వు నా శత్రువు, అన్నాడు

అది అతని లాజిక్. నా మాటకు కట్టుబడినవాడు నా మిత్రుడు. నా మాటను ఎదిరించినవాడు శత్రువు. నీకోసం వున్నవాళ్ళే నీ వాళ్ళు, కాని వాళ్ళు కానివాళ్ళే. వ్యతిరేకులే. నిజానికి అట్లావుండాల్సిన పనిలేదు. కొంత మంది మధ్యస్థంగా వుంటారు, తటస్థంగా వుంటారు. ఎవరయినా సరే మన మిత్రుడు కానంత మాత్రాన శత్రువు కాదు కదా!

నాకు, దస్ స్పోక్ జరతూష్ట్రపుస్తమంటే యిష్టం.

నాకు చాలా కొన్ని పుస్తకాలంటే యిష్టం

వాటిని నేను వేళ్ళమీద లెక్కపెడతాను

నా లిస్టులో , దస్ స్పోక్ జరతూష్ట్ర మొదటిది

రెండోది, ద బ్రదర్స్ కర్మజోవ్

మూడోది దబుక్ ఆఫ్ మిర్‌దాద్

నాలుగోది జొనాథన్ అవింగ్‌స్టన్ సీగల్

ఐదోది తావోత్స రాసిన' తావో తెచింగ్.

ఆరోది, చాంగ్‌ట్జు చెప్పిన నీతి కథలు (పారబుల్స్)

అతను ఎంతో ప్రేమపాత్రుడు, అది ఎంతో యిష్టమైన గ్రంథం,

ఏడోది, 'ద సెర్మన్ ఆఫ్ మౌంట్' కేవలం బైబిల్‌లో ఆ భాగం మాత్రమే తక్కిందంతా చెత్త!

ఎనిమిదవది ......నా .... అంకె కరక్టేనా? సరే. లేకుంటే నేను పిచ్చితనంలోనే వున్నాననుకుంటారేమో!

ఎనిమిదవది భగవద్గీత కృష్ణుడు పలికిన దైవగీత. జరతూష్ట్రని ఎట్లా జొరాస్టర్‌గా

పొరపాటు ఉచ్ఛారణతో పలికారో క్రిష్ణుణ్ణి కూడా అలా పొరపాటు ఉచ్ఛారణతో 'క్రీస్తు' అన్నారు.

అస్తిత్వానికి సంబంధించి అంతిమ శిఖరాల్ని అందుకున్నది భగవద్గీత. తొమ్మిదవది గీతాంజలి, పాటలతో చేసిన ప్రార్థన నోబుల్ అవార్డు గ్రహీత రవీంద్రుని గ్రంథం. పదవది మిలారెపా గీతాలు ' వన్‌థౌజండ్ సాంగ్స్ ఆఫ్‌మిలారెపా '

దాన్ని టిబెట్ భాషలో అలా అంటారు

ఎవరూ మాట్లాడలేదు

అతిథి

ఆతిథ్య మిచ్చే వ్యక్తీ

చివరికి తెల్లపూల ఉద్యానవనం కూడా!

ఆహా! ఎంత అందం! తెల్లపూల ఉద్యానవనం! అపూర్వ సౌందర్యభరితం! పదాలు ఎంత పేదవి! మాటలు ఎంత వెలవెలబోతాయి!

నాకు అందినదాన్ని, నాముందున్న దాన్ని నేను విశ్లేషించలేను.

తెల్లపూల తోట

ఎవరూ మాట్లాడడం లేదు

అతిథి

ఆతిథ్య మిచ్చే వ్యక్తీ

తెల్లపూల తోటా!

మంచిది! ఈ అందం వల్ల నా చెవులు కూడా శబ్దాన్ని వినడానికి నిస్సహాయంగా తయారయ్యాయి, నా కళ్ళు నీళ్ళతో నిండాయి

తెలియనిదాన్ని మాట్లాడ్డానికి కన్నీళ్ళు మాత్రమే సరైన పదాలు

నిశ్శబ్ద భాషకి నిజమైన పదాలు!

# రెండవ సమావేశం

ఈ ఉదయం నేను వుదహరించాల్సిన కొన్ని పుస్తకాల గురించి చెప్పలేదు. ఆ విషయమై మన్నించాలి. నిజానికి అవి చాలా ప్రాముఖ్యం కలిగినవి. కానీ నేను జరతూస్త్ర, మిర్దాద్, ఛాంగ్‌ట్జు, లావోత్స, జీసెస్. క్రిష్ణుడు వీళ్ళతో పరమానందంలో మునిగి వాటిని ప్రస్తావించడం మరిచిపోయాను. అసలు నేను ఖలీల్‌జీబ్రాన్ 'ద ప్రాఫిట్' ఎలా మరచిపోయానో నా వూహకు అందడం లేదు. ఆ విషయం నన్నింకా బాధపెడుతోంది. ఆ భారం నించీ నేను బయటపడాలనుకుంటున్నాను అందుకే క్షమాపణలు చెబుతున్నాను. అయితే ఎవర్నీ వుద్దేశించి కాదు.

సాటిలేనిదయిన సూఫీల 'ద బుక్' ఎట్లా మరచిపోతాను? బహుశా నేను ఎందుకు మరచిపోయానంటే అందులో ఏ విషయమూ లేదు. అందులో ఖాళీ పేజీలున్నాయి. పన్నెండు వందల సంవత్సరాలుగా సూఫీలు ఆ గ్రంథాన్ని అపూర్వంగా గౌరవిస్తారు దాని పేజీలు తిప్పి అధ్యయనం చేస్తారు. వాళ్ళు ఏం చదువుతారా అని ఎవడయినా ఆశ్చర్యపోతాడు. మనం ఖాళీ పేజీ పైన చాలా సేపు దృష్టి నిలిపితే తిరిగి మనవేపే మళ్ళుతాం. అది నిజమైన అధ్యయన- నిజమైన చర్య.

నేను 'ద బుక్' ను ఎలా మరచిపోతాను? యిప్పుడు నన్నెవరు క్షమి స్తారు? చివర్లో కాదు మొదట పేర్కొనాల్సిన గ్రంథం 'ద బుక్' అది పరివర్తనకు లొంగనిది. శూన్యాన్ని విషయంగా కలిగింది ఏమీ లేనితనాన్ని వస్తువుగా కలిగినదాన్ని ఎట్లా సృష్టిస్తావు?

దేవగీత! నీ నోట్స్‌లో ఏమీ లేనితనాన్ని రాయాలి, న-థింగ్ -నెస్ అంటే ఏ వస్తువూ లేనితనాన్ని, లేకుంటే, నథింగ్ నెస్ అంటే శూన్యమంటే నెగెటివ్ అర్థం వచ్చే వీలుంది. కానీ అక్కడ వుద్దేశించింది అదికాదు. దాని అర్థం, నిండుదనం! శూన్యం, అన్నదానికి తూర్పు దేశాల్లో వున్న అర్థం పూర్తిగా వేరయింది.

నేను మన సన్యాసిని ఒకతన్ని 'శూన్యో' అని పిలుస్తాను, కానీ ఆ తెలివిలేని వ్యక్తి తనని డాక్టర్ యిచ్లింగ్, అని పిలుచుకుంటాడు డాక్టర్ ఇచ్లింగ్! ఎంత అసహ్యమైన పేరు! ఎందుకుంటే చిన్ని గడ్డంతో అతను కొద్దిగా అందంగావుంటాడు

తూర్పున అంటే ప్రాచ్యంలో శూన్యత, ఏమీలేని తనం – అంటే యింగ్లీషు భాషలోని (ఇంగ్లీషు కీబోర్డ్ పెట్టాలి) కాదు. ప్రాచ్యంలో దానికి నిండుతనం 'పొంగే నిండుతనం' అని అర్థం. అది 'ద బుక్ ' యిచ్చే సందేశం కాబట్టి దాన్ని లిస్టులో చేర్చాలి.

మొదట సూఫీలకు సంబంధించిన 'ద బుక్', రెండోది 'ద ప్రాఫిట్ ' ఖలీల్ జీబ్రాన్ రాసింది. నేను ప్రాఫిట్‌ని వదిలేసేవాణ్ణి, ఎందుకంటే అది ఫ్రెడరిక్ నీషే 'దస్ స్పోక్ జరతూస్త్ర' కు కేవల ప్రతిధ్వని. మన ప్రపంచంలో ఎవరూ నిజం చెప్పరు. మనం అబద్ధాలకోరులం. ప్రాఫెట్ ఎందుకు అద్భుత మయిందంటే అది జరతూస్త్రకి ప్రతిధ్వని కావడం వల్లే!

మూడోది– ద బ బుక్ ఆఫ్ లీట్జు, లావోత్సు గురించి, ఛాంగ్ ట్జు గురించి చెప్పాను. లీట్జును మరచిపోయాను అతను లావోత్సు ఛాంగ్‌ట్జు సమాన స్థాయి వ్యక్తి, లీట్జు మూడో తరానికి చెందినవాడు లావోత్సు గురువు, ఛాంగ్‌ట్జు అతని శిష్యుడు. లీట్జు శిష్యుని శిష్యుడు అందువల్ల నేను అతన్ని మరచిపోయాను. అతని పుస్తకం అద్భుతమైంది అతన్ని ఈ లిస్టులో చేర్చాలి.

నాలుగోది అది నిజంగా అద్భుతమైంది! నేను ప్లేటో 'డైలాగ్స్ ఆఫ్ సోక్రటీస్' ను చేర్చలేదు. నేను ప్లేటోవల్ల ఆ విషయం మరచిపోయాను. ప్లేటో అంత విలువైన వ్యక్తి కాడు. ప్రత్యేకించి ఎత్తి చూపాల్సిన వ్యక్తి కాడు. అతను కేవలం ఒక ఫిలాసఫర్. కానీ అతని 'డైలాగ్స్ ఆఫ్ సోక్రటీస్ అతని 'డేత్ ' వాటి వల్ల అతన్ని యిందులో చేర్చాలి.

ఐదోది–బోధి ధర్మ శిష్యుల రాతల్ని గురించి మరచిపోయాను. నేను గౌతమబుద్ధుని గురించి మాట్లాడేటప్పుడంతా నేను బోధి ధర్మాని గురించి మరచిపోతాను. కారణం నేను అతని గురువయిన బుద్ధునితో బాటు అతన్ని చేర్చాననే అనుకుంటూ వుంటాను. కానీ అది సరికాదు బోధి ధర్ముడు తన కాళ్ళ మీద తను నిలబడిన వాడు. అతను గొప్ప శిష్యుడు ఎంత గొప్ప శిష్యుడంటే తన గురువు కూడా ఈర్ష్య పడేటంతటి శిష్యుడు! బోధి ధర్మ ఒక్క పదం కూడా రాయలేదు. కాని అతని శిష్యులు అతని మాటల్ని కొన్నిట్ని రాసి పెట్టారు. కానీ వాళ్ళ పేర్లు రాసుకోలేదు. కానీ వాళ్ళు రాసి పెట్టిన ఆ కొన్ని మాటలు ఎంతో విలువైనవి. వజ్రాల్లాంటివి. కోహినూర్ లాంటివి కోహినూర్ అంటే ప్రపంచానికి వెలుగు అని అర్థం.

ఆరోది – నేనెప్పుడూ రాబాయత్‌ని మరచిపోతూవుంటాను, నా కళ్ళ లో నీళ్ళు తిరుగుతున్నాయి. నేను తక్కిన అన్నీ మరచిపోయినందుకు క్షమాపణలు కోరుతాను.

కానీ వుమర్‌ఖయ్యాం రుబాయత్‌లు మరచిపోయినందుకు మాత్రం క్షమాపణలు కోరాను. వాటికోసం రోదిస్తాను, ఏడుస్తాను నా కన్నీళ్ళతో క్షమాపణలు కోరుతాను. పదాలా సరిపోవు. ప్రపంచంలో ఎక్కువగా చదవబడిన గ్రంథం, తప్పుగా అర్థం చేసుకున్న గ్రంథం అదే. దాని అనువాదాల ద్వారా దాన్ని అర్థం చేసుకున్నారు, దాని అంతస్సారాన్ని పొరపాటుగా అర్థం చేసు కున్నారు. అనువాదంలో దాని అంతస్సారం తీసుకురావడం కష్టం. రుబాయత్ సాంకేతికం, ప్రతీకాత్మకం. అనేవాదకుడేమో ముక్కుసూటిగా సాగే ఇంగ్లీషు వ్యక్తి. రుబాయత్‌ని అర్థం చేసుకోడానికి కొంత ప్రతీకాత్మక దృష్టి అవసరం.

రుబాయత్ మధువు, మగువ గురించి తప్పు మరో దాని గురించి మాట్లాడదు. చాలా మంది అనువాదకుల దృష్టి అది. అది తప్పు వాళ్ళు పొరపాటుగా అర్థం చేసుకోవడానికి కారణం ఉమర్‌ఖయ్యాం సూఫీ 'తసావుఫ్' తనను తను తెలుసుకున్నవాడు. అతను స్త్రీ గురించి మాట్లాడుతున్నాడంటే దైవం గురించి మాట్లాడుతున్నాడని అర్థం. సూఫీలు దేవుణ్ణి ఆరాధించే మార్గమది. ప్రియా! నా ప్రియా! వాళ్ళు దైవాన్ని స్త్రీలో చూస్తారు. ఈ విషయం దృష్టిలో పెట్టుకోవాలి, మానవచైతన్య చరిత్రలో కేవలం సూఫీలు మాత్రమే దేవుణ్ణి ప్రియురాలిగా భావించారు. ప్రియుడికి ప్రియురాలికి మధ్య ప్రేమే మధువు. దానికీ ద్రాక్షకని సంబంధం లేదు అది ప్రియుడుకి ప్రియురాలికి, శిష్యుడికి గురువుకు మధ్య జరిగే రసవాదం, అన్వేషకుడికి  అన్వేషింప బడేదానికి, ఆరాధకుడికి దైవానికి మధ్య జరిగే రసాయనిక చర్య  అదే మధువు. రుబాయత్ ను పొరపాటుగా అర్థం చేసుకున్నారు. అందుకే నేను మరచిపోయాను

ఏడవది – జలాలుద్దీన్‌రూమీ 'మస్నవీ'. అది చిన్ని నైతిక కథల గ్రంథం. గొప్ప వాళ్ళు మాత్రమే ప్రబోధాత్మక కథలు ప్రవచిస్తారు. జీసెస్ చెప్పాడు అట్లాగే మస్నవీలు, నెనెందుకు మరచిపోయాను? నాకు ప్రబోధాత్మక కథలంటే యిష్టం. నేను వాటిని మరచిపోకూడదు. నేను వాటినించి వందల కథలు తీసుకున్నాను, వాటిని దాదాపు నా సొంతం చేసుకున్నాను. అందువల్ల ప్రత్యేకంగా వాటిని ఎత్తిచూపడం మరచిపోయాను కాబట్టి అక్కడ క్షమాపణ అవసరం లేదు.

ఎనిమిది, ఈషా ఉపనిషత్తు. దాన్నెందుకు మరచిపోయానో సులభంగా అర్థం చేసుకోవచ్చు. దాన్ని 'తాగి' వున్నాను, అది నా రక్తంలో అస్తికల్లో భాగమయింది. అది నాది. దాని గురించి వందలసార్లు ఉపన్యసించాను. అది చాలా చిన్న వుపనిషత్తు. నూత ఎనిమిది ఉపనిషత్తులున్నాయి. వాటిల్లో యిది చాలాచిన్నది. దాన్ని ఒక పోస్టుకార్డులో ముద్రించవచ్చు. అదీ ఒక వేపే నూట ఏడు ఉపనిషత్తుల సంక్షిప్త సారమది. వాటి

బీజమందులో ఉంది

'ఈష' అంటే దైవం. ఆశ్చర్యకరమయిన విషయమేమిటంటే ఇండియాలో క్రీస్తును 'క్రీస్తు' అనరు 'ఈష'అంటారు. అది 'ఏసు' కు దగ్గరగా వుంటుంది. ఏసు ఈషాకు దగ్గరగా వుంటుంది. ధ్యానంలో లీనం కాదలచుకున్న వాళ్ళకు 'ఈష' ఉపనిషత్తు చాలా ఉపయోగకరం.

తొమ్మిది, నేను గూర్జయేఫ్ గురించి అతని పుస్తకం 'ఆల్ అండ్ ఈవనింగ్' గురించి చెప్పడం మరచిపోయాను. అది చాలా వింత గ్రంథం, అసలు దాన్ని చదవడానికే వీలుపడదు. ఇప్పుడు బతికివున్న వాళ్ళలో మొదటి పేజీ నించీ చివరిపేజీ దాకా దాన్ని చదివినవాళ్ళు నేను తప్ప ఎవరూ వున్నారని అనుకోను. గూర్జయేఫ్ అనుయాయుల్ని సంప్రదించాను. వాళ్ళలో ఒక్కరు కూడా దాన్ని పూర్తిగా చదివిన వాళ్ళు లేరు.

అది పెద్ద పుస్తకం. ఈష ఉపనిషత్తుకు పూర్తిగా వ్యతిరేకమయింది. వెయ్యి పేజీలు. గూర్జయేఫ్ ఎంత దుర్మార్గుడయిన సన్యాసి, దయచేసి నన్ను అతన్ని అలా పిలవనివ్వండి. అతను ఆ పుస్తకాన్ని చదవడానికి అసాధ్యమయిన రీతిలో రాశాడు. మనం వాక్యం చివరికి వచ్చేసరికల్లా వాక్యం ఆరంభాన్ని మరచిపోతాం! అతను పదాల్ని తనకోసమే సృష్టించుకుంటాడు నాలాగా! విచిత్రమైన పదాలు. ఉదాహరణకి అతను కుండలిని గురించి రాసేటప్పుడు, 'కుండబప్పర్'! అని రాస్తాడు, కుండలిని గురించి అతను సృష్టించుకున్న పదమది. ఆ పుస్తకం అసాధారణమయింది, విలువైంది. రాళ్ళ మధ్య రత్నాలను దాచు కున్నది. వ్యక్తి అందులో పరిశోధించాలి.

నేనా పుస్తకాన్ని ఒకసారికాదు చాలాసార్లు చదివాను, నేను ఎప్పుడు చదివినా ఎంతో యిష్టంగా చదివాను. ఆ 'దుర్మార్గు' డయిన సన్యాసి దాచుకున్న వజ్రాల్ని కనిపెట్టాను. వీటిని అరిగించుకోగలిగిన వాళ్ళను మాత్రమే అవి అందుతాయి. అట్లా రాయడం వెనక వుద్దేశమదే! అట్లాంటి విచిత్ర గ్రంథం యింకొకటి లేదు! అందులో అన్నీ వున్నాయి.

పది, నాకీ పుస్తకం గుర్తుంది కానీ దాన్ని చెప్పలేదు, అది పి.డి. జాస్ పెన్స్కీ రాసిన పుస్తకం. అతను గూర్జయేఫ్‌కు శిష్యుడు. అతను గురువును తిరస్కరించాడు. తిరస్కరించకముందు, రాసిన గ్రంథమిది. ఆ గ్రంథం పేరు, ఇన్ సర్చ్ ఆఫ్ మిరాకులస్!

అది అద్భుతమైన గ్రంథం. తన గురించి తనకు తెలియని వ్యక్తి రాసింది. అతను గూర్జయేఫ్‌కు శిష్యుడే కాదు, తరువాత జుడాస్‌గా మారాడు. గురువుకు నమ్మకద్రోహం చేశాడు. ప్రపంచం యిట్లాంటి చిత్రమైన విషయాల్తో నిండింది!

ఔస్‌పెన్‌స్కీ గ్రంథం గూర్జయేఫ్ గురించి మనకు స్పష్టతనిస్తుంది. గూర్జయేఫ్ ఆ పని చెయ్యలేదు. ఒక స్థాయిలో గూర్జయేఫ్ తనని ప్రదర్శించు కోవడానికి ఔస్‌పెన్‌స్కీని వాహిక చేసుకున్నాడు నేను దేవగీత్‌ని చేసుకున్నట్లు, దేవగీత్ కలం కాగితం తీసుకుని అన్ని రాస్తున్నాడు సగం మూసిన కళ్ళతో అన్నీ నేను పరిశీలిస్తున్నాను. నేను సాక్షిని పర్వతంపై కూచున్న పర్యవేక్షకుణ్ణి. నాకు చూడ్డం తప్ప మరో పనిలేదు.

పదకొండు, ఈ పుస్తకం రాసిన వ్యక్తి, జ్ఞానోదయం పొందినవాడు కాదు, గురువూ కాదు, శిష్యుడూ కాదు, అతను వాల్ట్‌విట్మన్ అతను రాసిన గ్రంథం 'లీవ్స్ ఆఫ్ గ్రాస్'. అతని గుండా అవ్యక్తమైందేదో ప్రవేశించింది. ఆ కవి వెదురుబొంగులాగా పనిచేశాడు. పిల్లనగ్రోవిలా పనిచేశాడు. అతను, 'అమెరికన్ వెదురుబొంగు! దేవుడి గుండా సాగినదేదో ఈ కవిని చేరింది. అమెరికాలో ఒక్క వాల్ట్‌విట్మన్‌ని తప్ప ఈ స్పర్శ ఎవరికీ అందలేదు. అదయినా పాక్షికంగానే. లేకుంటే ఏ అమెరికా వ్యక్తీ అంత వివేకి కాలేదు.

అడ్డుపడకు! కనీసం ఎప్పుడో ఒకసారి కనీసం నువ్వు రాసుకునే టప్పుడయినా! లేకుంటే దాన్ని కోల్పోయావని పశ్చాత్తాపపడతావు. కాలం పరిపక్వమయితే నేను ఆపేస్తాను.

నా సమయం పూర్తయింది! నా సమయమెప్పుడో వెనకటికెప్పుడో పూర్తయిపోయింది! ఈరోజు కాదు, పాతిక సంవత్సరాల క్రితమే! నేను మరణానంత జీవితాన్ని జీవిస్తున్నాను! ఉత్తరం చివర్న పి.యస్. లాగా. కానీ ఒక్కోసారి వుత్తరం కన్నా పి.యస్. ఎంతో ముఖ్యమయి వుంటుంది!

ఎంత విచిత్ర ప్రపంచం! యింత ఎత్తు నించి కూడా వ్యక్తి లోయలో గలగలల్ని వినగలడు! అది మంచిదే! అవి మనతో కలుస్తాయి!

అబ్బా! యిది త్వరలో ముగుస్తుంది

దాన్ని ముగించగలమా!

కనీసం యిప్పటికయితే ఆమోదిద్దాం.

మనిషి ఒక్కడే పిరికివాడు

శిష్యుడు జుదాస్ కాకుండా వుండగలడా?

యిది పూర్తయితే నువ్వు ఆగు!

మంచిదే!

హల్లెలూయా!

# మూడో సమావేశం

ఇప్పుడు నా పని ప్రారంభమయింది. ఎంత పెద్దజోకు! అన్ని జోకులు కన్నా పెద్దజోకు చైనా సన్యాసి 'సోసన్' నా చైతన్య ద్వారాన్ని తట్టడం! ఈ మార్మికులు మరీ అదుపులేని వాళ్ళు. వాళ్ళు ఎప్పుడు తలుపు తడతారో నీ అంచనాల కందదు. నువ్వు నీ ప్రియురాలితో ప్రేమకలాపంలో వుంటావు సోసన్ వచ్చి నీ తలుపు తట్టడం మొదలు పెడతాడు. వాళ్ళు ఎప్పుడూ వస్తారు ఎప్పుడయినా వస్తారు! ఎట్లాంటి మర్యాదలపట్లా వాళ్ళకు నమ్మకం లేదు ఆయన నాతో ఏమన్నాడంటే, నీ పుస్తకాల్లో నన్నెందుకు చేర్చలేదు?!

దేవుడా! అదీ నిజమే. నేనాయన పుస్తకాన్ని లిస్టులో ఎందుకు చేర్చ లేదంటే ఆ పుస్తకం అన్నిటినీ మింగేస్తుంది. దాన్ని చేరిస్తే దాన్నీ చేర్చాల్సిన పన్లేదు. సోసన్‌కు సోసన్ సాటి. అతని పుస్తకం 'హ్సిన్ హ్సిన్ మింగ్'

హ్సిన్ ని ఇంగ్లీషు సిన్, లాగా రాయకూడదు హ్సిన్ అని రాస్తేనే నీకు చైనా భాషవచ్చినట్లు లేకుంటే పాపం, చేసినట్లు,

ఓకే! సోసన్! నీ పుస్తకాన్ని కూడా చేర్చాను. ఈరోజుకి అది మొదటి పుస్తకం. నిజానికి మొదట్లో మొదటిదిగా వుండాల్సింది. అయాం సారీ! అయితే యిప్పటికే యిరవైకి పైగా వేరే పుస్తకాలు తీసుకున్నా అది సమస్య కాదు హ్సిన్ హ్సిన్‌మింగ్‌ను నేను చెప్పినా చెప్పకున్నా అది మొదటిదే దేవగీత్! మొదట నువ్వు కాపిటల్ లెటర్స్‌లో రాయి.

హ్సిన్‌హ్సిన్ మింగ్ ఎంత చిన్ని పుస్తకమంటే ఒకరోజు సోసన్ ఆ విషయం గ్రహిస్తాడు. గూర్జియేఫ్ అతని తరువాత, 'ఆల్ అండ్ ఎవ్విరిథింగ్ అన్ని పుస్తకం రాయాలి. ఆయన నవ్వుకుంటాడు. కారణం ఆ టైటిల్‌తో  ఆయన పుస్తకం వుంది. గూర్జియేఫ్ వెయ్యి పేజీలు రాయాలి. ఐనా సోసన్ కొన్ని మాటలు లోపలికి దూసుకుపోయేంత విలువైనవి. అవి సూటిగా సాగేవి.

నేనిప్పటికీ ఆ శబ్దాన్ని వింటాను. నీ హృదయంలోకి వెళ్ళే పదాల్ని కాదు ఎలుకల్ని, దయ్యాల్ని. అతని నియమాల్ని బట్టి అవి చేసేసినవి. అతని పని అతన్ని చెయ్యనీ!

సోసన్ పుస్తకం చాలా చిన్నది. ఈష ఉపనిషత్తు అంతటిది. చాలా విలువైంది. నా హృదయం గాయపడుతుంది ఎందుకంటే ఈషని అంతిమ గ్రంధంగా భావిస్తాను. అయినా ఏం చెయ్యను? సోసన్ దాన్ని ఓడించాడు. ఈష ఓడిపోయింది అందుకని నా కళ్ళలో నీళ్ళు తిరిగాయి. అంతేకాదు సోసన్ విజేత అయ్యాడు అందుకని కూడా!

ఆ పుస్తకాన్ని అరచేతిలో రాయవచ్చు. ప్రయత్నిస్తే.. ఎడం చేతిలో కుడి చేతిలో రాయకండి. అట్లా చేస్తే అగౌరవపరచినట్లవుతుంది. వాళ్ళు 'రైట్ ఈజ్ రైట్ లెఫ్ట్ ఈజ్ రాంగ్' అన్నారు. నేను, లెఫ్ట్ ఈజ్ రైట్,రైట్ ఈజ్ రాంగ్' అంటాను. ఎందుకంటే అందమయిన వాటన్నిటికీ లెఫ్టే ప్రాతినిథ్యం వహిస్తుంది. అదీ కాక సోసన్ లెఫ్టే నించీ లోపలికి వస్తాడు. నాకు తెలుసు నేను వేల హృదయాలలోకి ఎడమ చేతిగుండా, ఎడమ వైపు గుండా, స్త్రీ త్వంగుండా, ఇన్, గుండా, నేను ఉద్దేశిస్తున్నది చైనా 'ఇన్' నేనెప్పుడూ యాన్, గుండా, ఎవరిలోకీ ప్రవేశించలేదు. అసలు 'యాంగ్' అన్న పదమే చాలు ఎవరినైనా అడ్డగించడానికి. అది, ఆగు! లోపలికి రాకు! కుక్కలున్నాయి జాగ్రత్త! అంటుంది.

కుడిభాగం అలాంటిది. నీ చైతన్యంలోని వ్యతిరేకదిశకు చెందింది కుడి భాగం. అది ఉపయోగకరమైందే. కానీ సేవకుడుగా మాత్రమే అదెప్పుడూ యజమానిగా పనికిరాదు. కాబట్టి నువ్వు సోసన్ గురించి రాయదలచుకుంటే హ్సిన్ హ్సిన్ మింగ్, రాయదలచుకుంటే ఎడమచేతిలో రాయి.

అదెంత అద్భుతమైన గ్రంథమంటే అందులో ప్రతిపదం బంగారమే. అందులో తీసెయ్యదగ్గ ఒక్క పదమూ లేదు. సత్యాన్ని సమగ్రంగా అందించ డానికి సరైన పదాలవి. సోసన్ గొప్ప తార్కికుడు కనీసం ఆ గ్రంథం రాసేంతసేపూ !

నేను దాన్ని గురించి చెప్పాను. అంతకు మించి చెప్పను నేను మాట్లా డిన గొప్ప సందర్భాల్లో సోసన్ గురించి మాట్లాడిన సందర్భమూ ఒకటి అక్కడ మాట్లాడ్డమూ, మౌనమూ కలిసి నడిచాయి. అక్కడ మాట్లాడ్డము మాట్లాడక పోవడమూ వున్నాయి కారణం సోసన్‌ని మాట్లాడక పోవడం గండానే ఎక్కువగా చూపించవచ్చు. విశ్లేషించవచ్చు. అతను మాటల మనిషి కాడు అతను నిశ్శబ్ద మానవుడు. వీలయినంత తక్కువ మాట్లాడతాడు.

సోసన్! నన్ను క్షమించు! నేను నిన్ను మరచిపోయినందుకు మన్నించు! నిన్ను గుర్తు చేసుకోవడం ద్వారా మరి కొంతమంది నా మధ్యాహ్న నిద్రను చెడగొట్టి నా తలుపు తట్టారు. వాళ్ళని గుర్తుతెచ్చుకోవడం మేలు!

మొదట సోసన్ హ్సిన్ హ్సిన్ మింగ్. రెండోవది పి.డి. ఔస్‌పెన్‌స్కీ, 'టెర్టియమ్

ఆర్గానమ్' అతను గూర్జయేఫ్ గురించి వినకముందే రాసింది. అదొక అద్భుతం! తనేం రాస్తున్నాడో తనకు తెలియకముందే రాసింది. తరు వాతనే గూర్జయేఫ్‌ని కలిసిన తర్వాతనే అది అతనికి అర్థమైంది. అతను గూర్జయేఫ్‌తో అన్న మొదటి మాటలు 'మీ కళ్ళలోకి చూసినప్పుడు నేను 'టెర్టియమ్ ఆర్గానమ్'ను అర్థం చేసుకున్నాను. అప్పటికే నేను అది రాసివున్నా నా స్పృహ లేకుండా ఎవరో నా చేతరాయించారని నేను గ్రహించాను, బహుశా ఆ దుర్మార్గుడయిన గూర్జయేఫ్ అతని గుండా అది రాశాడు. అతను అద్భుతాలు చేసేవాడు. టెర్టియమ్ ఆర్గానమ్‌లాంటి అద్భుతాలు చేసేవాడు.

ఆ శీర్షికకు అర్థం 'ఆలోచన యెక్క మూడో ఆదేశం' సూఫీలు ఆ అంతిమమైన సంస్థకు ఆ పేరు పెడతారు. అది వ్యక్తి కాదు, ఒక సమక్షం. వాళ్ళు దానికో పేరు పెడతారు ఏదో పేరు పెట్టాలిగనక నేను ఆ సమక్షాన్ని యిప్పుడు అనుభూతి చెందుతాను. యిక్కడ ఈ క్షణం, కానీ నేను దానికి ఎట్లాంటి పేరూ పెట్టను. ఆ అందానికి, అద్భుతానికి, ఆనందానికి, అవ్యక్త పరవశానికి ఎట్లాంటి పేరు పెట్టాలి?

టెర్టియమ్ ఆర్గానమ్, ఔస్‌పెన్‌స్కీ రాయడం ఒక అద్భుతం! ప్రపంచంలో ఏ భాషలోనైనా అట్లాంటి గొప్ప గ్రంథం వుండడం అపూర్వ విషయం నేను మళ్ళీ మళ్ళీ నొక్కి చెబుతాను మూడు గొప్ప పుస్తకాలు. మొదటిది అరిస్టాటిల్ రాసినా ఆర్గానమ్, బెకాన్ రాసిన సెకండ్ ఆర్గానమ్ మూడోది ఔస్పెన్ స్కీ రాసిన, 'టెర్టియమ్ ఆర్గానమ్!

టెర్టియమ్, అంటే మూడోది. ఔస్పెన్‌స్కీ ఎంత అల్లరివాడంటే కేవలం ఒక సన్యాసి మాత్రమే అంత అల్లరిగా వుండగలడు. ఎట్లాంటి యిగోకి ఆస్కారం లేకుండా ఆ పుస్తకాన్ని పరిచయం చేస్తూ, మొదటిది వునికిలో వుంది కానీ మూడోదానికి ముందుకాదు, మొదటిది వునికిలోకి రాకముందే మూడోది వునికిలోకి వచ్చింది, అన్నాడు.!

టెర్టియమ్ ఆర్గానమ్ పై ఔస్పెన్‌స్కీ తన సమస్త శక్తినీ కేంద్రకరించడు మళ్ళీ అతని యితర రచనల్లో ఆ స్థాయిని అందుకోలేదు. గూర్జయేఫ్‌ని ఆవిష్కరించిన 'ఇన్ సర్చ్ ఆఫ్ మిరాకులస్‌లస్' లో కూడా ఆ స్థాయిని అందుకోలేదు గూర్జయేఫ్‌ని వ్యతిరేకించినపుడు టెర్టియమ్, స్థాయి గ్రంథకోసం ప్రయత్నించాడు. అతని చివరి ప్రయత్నం 'దఫోర్త్ వే' కానీ అతను తీవ్రవైఫల్యం చెందాడు. ఆ పుస్తకం మంచిదే. యూనివర్సిటీస్థాయికి! విషయాన్ని విమర్శిం చడానికి నా స్థాయి మార్గాలు నాకున్నాయి.

యూనివర్సిటీల్లో పాఠ్యగ్రంథం స్థాయికి మించి 'ద ఫోర్త్‌వే' విలువలేనిదే అది అతని చివరి గ్రంథం. గొప్ప విషయంతో వచ్చిన చిక్కల్లా అంతే. నువ్వు ప్రయత్నించే

కొద్దీ అది నీ చేజారిపోతుంది. అది అప్రయత్నంగా వస్తుంది, లేదా రాదు. అది 'టెర్టియమ్ ఆర్గానమ్' లో ఆ గొప్పతనం అతన్ని తాకింది, పలకరించింది, పరామర్శించింది. కానీ అతనికి దాని స్పృహ లేదు. టెర్టియమ్‌లో పదాలు ఎంత శక్తివంతమైనవంటే ఆ రచయిత జ్ఞానోదయం పొందిన వ్యక్తి కాడంటే ఎవరికీ నమ్మబుద్ధి కాదు. అప్పటికి అతనింకా గురువు కోసం అన్వేషిస్తున్నాడు సత్యాన్వేషణలో మునిగి వున్నాడు.

నేను పేద విద్యార్థిని. రోజంతా జర్నలిస్టుగా పనిచేసి- అది అన్ని పనులకన్నా దరిద్రమయిన వుద్యోగం, కానీ ఆ సమయంలో నాకు దొరికిన వుద్యోగమదే. కారణం అప్పుడు నాకు అవసరం. నేను నైట్ కాలేజీలో చేరాను ఒక రకంగా నా పేరు రాత్రికి సంబంధించిందే. రజనీష్ అంటే చంద్రుడు రజని అంటే రాత్రి ఈశ, అంటే దేవుడు - రాత్రి దేవుడు.

జనం నవ్వుతూ, యిదంతా చిత్రంగా వుంది. ఉదయమంతా పని చేస్తావు రాత్రి చదువుకుంటావు నీ పేరు, నిలపడానికి ప్రయత్నస్తున్నావా! అనేవాళ్ళు.

యిప్పుడు వాళ్ళకు సమాధానమిస్తాను. కాపిటల్ లెటర్స్‌లో రాయి యస్ నా జీవితమంతా పరిపూర్ణతకే, సంపూర్ణతకే శ్రమించాను, సంపూర్ణ చంద్రుడు కావడం కన్నా సంతోషకరమైన సంగతి యింకేముంటుంది! కాబట్టి  పేదవిద్యార్థి గనక రోజంతా పనిచేసేవాణ్ణి. నేను కొంచెం తలతిక్క మనిషిని, పేదవాడా! ధనవంతుడా! అన్నది లెక్కలోని విషయం కాదు.

నేను యితర్ల దగ్గర అరువు తెచ్చుకుని పుస్తకాలు చదివేవాణ్ణి కాను. నిజానికి లైబ్రరీ నించీ తెచ్చుకోవడమన్నా నాకు అసహ్యం. ఎందుకంటే లైబ్రరీ పుస్తకం వ్యభిచారిలాంటిది. పుస్తకాల్లో గీతలు, అండర్‌లైన్లు వుండడం నాకు అసహ్యం. నాకు తాజాదనం, మంచులాంటి తెల్లటి తాజాదనమంటే యిష్టం.

టెర్టియమ్ ఆర్గానమ్ ఖరీదయిన పుస్తకం. ఆ రోజుల్లో ఇండియాలో నాకు నెలకు డెబ్బయి రూపాయలు జీతం. అనుకోకుండా ఆశ్చర్యంగా ఆ పుస్తకం వెలకూడా డెబ్బయిరూపాయలే. ఐనా దాన్ని కొన్నాను. పుస్తకాల షాపతను ఆశ్చర్యపోయాడు, ఇక్కడ బాగా ధనవంతులయిన వాళ్ళు కూడా అంత డబ్బు పెట్టరు. ఆ పుస్తకం ఐదేళ్ళనించీ షాపులో వుంది. ఎవరయినా కొంటారేమో అని చూశాను. ఎవరూ కొనలేదు. వచ్చే వాళ్ళు, ఆ పుస్తకం చూసేవాళ్ళు, ధరచూసి పక్కన పెట్టేవాళ్ళు. రోజంతా పనిచేసే పేదవిద్యార్థి వయిన నువ్వు కొన్నావు, ఎట్లా వీలయింది? అన్నాడు

నేను, ఈ పుస్తకం కొనడానికి నా జీవితం ధారబోయమన్నా ధారబో స్తాను మొదటి వాక్యం చదవడం ఒక్కటే చాలు. ఎంత డబ్బయినా లెక్కపెట్టను, అన్నాను.

ముందు మాటలోని మొదటి వాక్యం, ఇది ఆలోచన యొక్క మూడో ఆదేశం. అవి మూడు మాత్రమే, మొదటిది అరిస్టాటిల్‌ది, రెండోది బెకాన్‌ది మూడోది నాది,

ఔస్ స్పెన్‌స్కీ సాహసానికి ఆశ్చర్యపోయాను. అతను, మూడోది మొదటి దానికన్నా ముందే వునికిలో వుంది. నా హృదయంలో జ్వాలలు రేపిన వాక్యమది.

నా నెల జీతం ఆ పుస్తకాల షాపుయజమానికిచ్చాను. మీకు అర్థం కాదు. నెలంతా నేను ఆకలితో అల్లాడాలి. కానీ ఆ పుస్తకం విలువైంది. నేను ఆ అద్భుతమయిన నెలని మరచిపోను. తిండి లేదు, బట్టలు లేవు, యిల్లూ వాకిలీ లేదు కారణం అద్దె కట్టకపోవడంతో చిన్ని గదినించీ వెళ్ళిపోవాల్సి వచ్చింది. కానీ నేను టెర్టియమ్ ఆర్గానమ్‌తో ఆకాశం కింద ఆనందంగా గడిపాను! వీధి దీపం వెలుగులో ఆ పుస్తకం చదివాను – ఇది ఒక కన్‌ఫెషన్. ఒప్పుకోలు

నేనా పుస్తకంలో జీవించాను! అది అద్భుతమయిన గ్రంథం. యిప్పుడు నాకు తెలిసిన విషయం ఆ మనిషికి ఆ పుస్తకం ఎంత గొప్పదో తెలీదు! అతను దాన్ని ఎట్లా రాశాడు! అది దేవతల 'కుట్ర'లో భాగం! నేను సూఫీ పదాల్ని వుపయోగిస్తాను, కిర్ద్. మార్గదర్శకాల్ని సూచించే సంస్థ!

టెర్టియమ్ ఆర్గానమ్ రెండో గ్రంథం.

**మూడోది:** గీతాగోవిందం – దేవుని సంబంధించిన పాట ఈ గ్రంథాన్ని రాసిన రచయితని భారతీయులు విమర్శించారు కారణం గీతా గోవిందంలో రచయిత ఎక్కువ శృంగార ప్రస్థావన తేవడం. భారతీయులు శృంగారానికి ఎంత వ్యతిరేకులంటే వాళ్ళు గీతా గోవిందాన్ని ఆలపించాలి. దాన్ని గురించి చెప్పడానికేం లేదు. ఇది ఒక 'బవుల్' గీతం. పిచ్చి వాడి పాట నువ్వు దాన్ని పాడుతూ ఆడితే అది నీకు అర్థమవుతుంది. మరో మార్గం లేదు.

దాని రచయిత ఎవరు అన్నదాని గురించి నేను చెప్పడం లేదు. అది ముఖ్యంకాదు. ఎవరో xyz. నాకు అతని పేరు తెలీదని కాదు. అతను,బుద్ధుల ప్రపంచానికి చెందిన వాడు కాదు, అందుకని అతని పేరును చెప్పడం లేదు. నిజమే, అతను గొప్ప సేవ చేశాడు.

**నాలుగు:** యిప్పుడు కొంత సహనం అవసరం. ఎందుకంటే నేను పదవ సంఖ్య

దాకా పూర్తి చేయాలి. దాన్ని మించి నేను లెక్క పెట్టలేను.

పదే ఎందుకు? ఎందుకంటే నాకు చేతికి పదివేళ్ళే వున్నాయి. పది సంఖ్య ఆ విధంగా వునికిలోకి వచ్చింది. మనిషి తన వేళ్ళతో లెక్కపెట్టడు ఆరంభించినప్పటి నించీ పది ప్రాధమిక సమస్య ఐంది.

నాలుగు, కుంద్‌గుంద్, సమయసార్, నేను దాన్ని గురించి మాట్లాడ లేదు. చాలాసార్లు అనుకున్నాను కానీ ఆ ఆలోచన విరమించుకున్నాను. జైనులు సృష్టించిన పుస్తకాలలో యిది గొప్పది. అది గణిత సంబంధరీతిది. అందుకని నేను దాన్ని గురించి చెప్పలేదు. నాకు కవిత్వమంటే యిష్టం. అది కవితాత్మకంగా వుంటే దాన్ని గురించి మాట్లాడేవాణ్ణి. దాన్ని గురించి మాట్లాడ్డానికి అది కవితాత్మకం కాదు. నేను, జ్ఞానోదయం పొందని కవుల గురించి కూడా మాట్లాడాను. అంతేకానీ జ్ఞానోదయం పొందిన గణిత శాస్త్రవేత్తలపై, తార్కికులపై మాట్లాడలేదు. ఎందుకంటే గణితం తడిలేనిది. తర్కం ఎడారి!

కుంద్‌కుంద్ యిక్కడే ఎక్కడో నా సన్యాసుల్లో వుండవచ్చు. వుండక పోవచ్చు. అతను జ్ఞానోదయం పొందిన గురువు. జన్మరాహిత్యం పొందినవాడు. అతని పుస్తకం అద్భుతమైంది. నేను అంతమేరకే చెప్పగలను అంతకు మించి చెప్పలేను కారణం అది గణిత శాస్త్రరీతిలోనిది. గణితానికి దాని అందం దానికుంది, దాని లయ దానికుంది అందుకనే దాన్ని నేను అభినందిస్తాను.

సమయసార్, అంటే సారాంశం. ఎప్పుడయినా మీకు ఆ పుస్తకం తటస్థిస్తే దాన్ని ఎడం చేత్తో పట్టుకోండి. కుడిచేత్తో పట్టుకోండి. అది 'రైట్ హ్యాండ్ బుక్' అన్ని మార్గాల్లో అది సరైంది. అందుకని నేను దాన్ని గురించి మాట్లాడలేదు.

గణిత సంబంధమయిన వ్యక్తీకరణలు నాకు యిష్టముండదు కనక నాకు కుంద్ కుంద్ యిష్టమయినా ' సమయసార్ ' గురించి నేను మాట్లాడలేదు.

**ఐదోది:** జె. కృష్ణమూర్తి 'ద ఫస్ట్ అండ్ లాస్ట్ ఫ్రీడం'.

నాకు కృష్ణమూర్తి అంటే యిష్టం. ఎందుకంటే అతను సత్యం గురించి మాట్లాడతాడు. కానీ అతని, 'మేధస్సు' ను నేను అసహ్యించుకుంటాను. అతను కేవలం హేతువు, హేతుబద్ధమయిన వాడు. కానీ ఆశ్చర్యం. అతను గ్రీకు, దేవుడి, లేదా అరిస్టాటిల్ పునర్జన్మించాడనిపిస్తాడు. అతని తర్కం నాకసహ్యం. నేను గౌరవించేది అతని ప్రేమని కానీ అతని పుస్తకం అద్భుతం.

అది అతని మొదట గ్రంథం. అతని జ్ఞానోదయం తరువాతి మొదటి గ్రంథం, చివర్ది కూడా. తరువాత చాలా పుస్తకాలు వచ్చినా అవన్నీ పేలవమైన దాని అనుకరణలే. దాన్ని మించి అతని గొప్ప సృష్టి లేదు.

చాలా చిత్రమయిన పోలిక. ఖలీల్ జీబ్రాన్ అతని మాస్టర్‌పీస్ 'ద ప్రా ఫిట్ ' పద్దెనిమిదేళ్ళ వయస్సులో రాశాడు. జీవితమంతా దానికన్నా గొప్పది రాయాలని ప్రయత్నించాడు. వీలుకాలేదు. ఔస్పెన్‌స్కీ, టెర్టియమ్ ఆర్గానమ్, దాటి వెళ్ళలేదు. ఎన్నో ఏళ్ళు గూర్జియేఫ్‌తో వున్నా.

అట్లాగే ద ఫస్ట్ అండ్ లాస్ట్ ఫ్రీడం, నిజంగానే అతని మొదటిది, చివరిది.

**ఆరోది:** ఆరో పుస్తకం యింకో చైనా గ్రంథం. 'దబుక్ ఆఫ్ హువాంగ్‌పో' యిది కూడా చిన్ని పుస్తకమే. కానీ సమగ్ర వివరణా గ్రంథం కాదు. కొన్ని శకలాల గ్రంథం. సమగ్రవిశ్లేషణతో సత్య నిరూపణ అనవసరం దానికోసం ఇ.హెచ్.డి చెయ్యాల్సిన పని లేదు. పి.హెచ్.డి బుద్ధిహీనులకే యిస్తారు. హువాంగ్‌పో చిన్ని చిన్ని శకలాలుగా రాస్తాడు. పైపైన అవి సంబంధం లేనివిగా అనిపిస్తాయి కానేకాదు. వాటి మీద ధ్యానం నిలిపితే వాటి సంబంధం తెలిసివస్తుంది. ధ్యానం గురించి రాసిన గొప్ప గ్రంథమది.

'ద బుక్ ఆఫ్ హువాంగ్‌పో' ని యింగ్లీషులో 'దటీచింగ్స్ ఆఫ్ హువాంగ్‌పో' గా అనువదించారు. శీర్షికే తప్పు. 'హువాంగ్‌పో' లాంటి జనం బోధించరు. దాంట్లో బోధన వుండదు. నువ్వు దానిపై ధ్యానం నిలపాలి. నిశ్శబ్దంగా వుండాలి, అర్థం చేసుకోవాలి.

**ఏడో పుస్తకం:** 'ద బుక్ ఆఫ్ హుయిహి' మళ్ళీ యింగ్లీషు అనువాదంలో శీర్షిక పైలాంటిదే.

హూయి హి, హువాంగ్‌పో యిద్దరూ గురువులే. వాళ్ళు జ్ఞానాన్ని అందిస్తారు. బోధించు. అందువల్లే నేను 'ద బుక్ ఆఫ్ హుయి హి' అని అంటాను ఆ పేరుతో లైబ్రరీల్లో పుస్తకాలు కనిపించవు. లైబ్రరీల్లో 'ద టీచింగ్స్ ఆఫ్ హూయి హీ' అన్న పుస్తకాలే దొరుకుతాయి.

**ఎనిమిదోది:** కనీసం ఈ రోజుకి, ఎందుకంటే ఎవరికీ రేపు గురించి తెలీదు. యింకొంకటి ఏమంటే యితర దయ్యాలు నా తలుపు తట్టవచ్చు. భూమిపైన బతికున్న వాళ్ళలో అందరికన్నా ఎక్కువ చదువుకున్నవాణ్ణి. ఒక సంగతి గుర్తుంచుకోవాలి. నేను గొప్పలు చెప్పుకోవడం లేదు. వున్న విషయం చెబుతున్నా. నేను కనీసం లక్షపుస్తకాలు చదువుకున్నా. యింకా ఎక్కువేనేమో! అంత కంటె తక్కువ మాత్రం కాదు. కారణం దాని

తరువాత లెక్క పెట్టడం మానేశా, కాబట్టి రేపటి గురించి నాకు తెలీదు. నేను గీతాగోవిందం, రచయిత గురించి చెప్పలేదే అని బాధపడుతున్నా. మొదట ఎనిమిదో గ్రంథం ముగించనీ.

ఎనిమిదో గ్రంథం నన్ను గాఢంగా ప్రభావితం చేసింది. అది చిత్ర మైంది. అది చిత్రమయింది కాకుంటే నన్ను ప్రభావితం చెయ్యదు. మీరు దిగ్భ్రాంతికి గురయ్యే వీలుంది. అదేమీ సంస్కృతం, చైనీస్, జపనీస్, అరబిక్ గ్రంథం కాదు. మీరు దాన్ని గురించి వినేవుంటారు. బహుశా అది మీ ఇంట్లో వుండవచ్చు. అది పాత నిబంధనల గ్రంథంలోని 'సాంగ్ ఆఫ్ సాలమన్ ! మినహాయించి నేను యూదుసంబంధమైన దాన్నంతా వ్యతిరేకిస్తాను.

'సాంగ్ ఆఫ్ సాలమన్' ని తప్పుగా అర్థం చేసుకున్నారు. ప్రత్యేకించి సోకాల్డ్ సైకాలజిస్టులు, ఫ్రాయిది యన్స్ అపార్థం చేసుకున్నారు. వాళ్ళు దుర్మార్గ విధానంలో సాంగ్ ఆఫ్ సాలమన్‌కు వాఖ్యానం చేశారు. దాన్నొక శృంగార గీతంగా మార్చారు. అది ఇంద్రియ సంబంధమయింది. నిజం. ఐహికం. కానీ శృంగార పరమయింది కాదు. అది సజీవమైంది. అందుకనే యింద్రియ సంబంధమయింది. అది రసవంతం అందుకనే యింద్రియ సంబంధం. దాంట్లో సెక్స్ ఒక భాగం కావచ్చు. కానీ మానవజాతిని దారి మళ్లించకండి ! యూదులు కూడా దానికి సంబంధించి భయపడ్డారు. యాదృచ్ఛికంగా ఆ భాగం పాత నిబంధన గ్రంథంలో చేర్చారని వాళ్ళు భావించారు. యధార్థం చెప్పాలంటే ఈ భాగం ఒక్కటే దాచుకోవలసిన భాగం, భద్రపరచాల్సిన భాగం. తక్కిందంతా కాల్చెయ్యొచ్చు. నా, సమయం! పూర్తయిందా? నువ్వేమో అవునంటావు నేనేం చెయ్యను? అక్కడున్న అందమిదే !

ఓం మణి పద్మేహమ్ !

అందాన్ని ఆపడం ఎంత అందం ! కాదు, కాదు, కాదు, ఈ 'కాదు' అన్నమాట భారతీయులు జ్ఞానోదయం పొందినపుడు చెప్పేమాట. అప్పుడు వాళ్ళు మళ్ళీ జన్మించాలనుకోరు. వాళ్ళు కాదు, కాదు, కాదు, అంటారు. అట్లాంటి అద్భుతమయిన అనుభవం తర్వాత కొనసాగించడంలో అర్థమేముంది?.

# నాలుగో సమావేశం

నోట్ చేసుకోడానికి సిద్ధంగా వుండు. దేవగీత్ లాంటి మనుషులు లేకపోవడం వల్ల ప్రపంచం చాలా కోల్పోయింది. ప్లాటో రాసి పెడితే సోక్రటీసు గురించి మనకు ఏమీ తెలిసేది కాదు. బుద్ధుడి గురించయినా, బోధి ధర్ముడి గురించయినా అంతే! జీసెస్ గురించి కూడా అతని శిష్యుల ద్వారానే తెలిసింది. ఒక్క మాట కూడా మాట్లాడవద్దని మహావీరుడన్నాడు. అట్లా ఎందుకు చెప్పాడో నాకు తెలుసు. అతను ఒక్క మాట కూడా మాట్లాడలేదని కాదు. ప్రపంచానికి అతను సూటిగా ఏదీ అందించలేదు. అదంతా అతని శిష్యుల రాతల ద్వారానే అందింది.

జ్ఞానోదయం పొందిన వ్యక్తి ఏదయినా రాసిపెట్టాడనడానికి మనకు ఒక్క ఉదాహరణ కూడా అందదు. మీకు తెలుసు నా మేరకు జ్ఞానోదయం పొందిన వ్యక్తే నా అంతిమ లక్ష్యం కాదు. జ్ఞానోదయం పొందినా, పొందకున్నా ఒక రూపాంతర స్థితి వుంది. చైతన్య స్థితి అన్నది సన్నిహిత వినిమయంలో వీలుపడుతుంది. తెలిసి ఆ వినిమయం జరగదు. గురువు చెప్పే దాంట్లో శిష్యుడు లీనమవుతాడు

కాబట్టి నోట్స్‌కు సిద్ధంకా, ఇంతకు ముందు గీతాగోవిందం రచయిత పేరు చెబుతానని చెప్పలేదు, చెప్పకుంటే భారం దించుకున్నట్లుండదు. అతని పేరు జయదేవుడు.

నేనెందుకు అతని పేరు చెప్పలేదంటే అతని కోసమే. అతను జ్ఞానోదయానికి కనీసం దగ్గరికయినా రాలేదు. నేను 'ద బుక్ ఆఫ్ మిర్‌దాద్ సృష్టికర్త మిఖాయిల్ నైమీ పేరు చెప్పాను. ఖలీల్ జీబ్రాన్ పేరు చెప్పాను. అట్లాగే నీషే, డాస్టయోవ్‌స్కీ, వాల్ట్ విట్మన్. వాళ్ళేకు జ్ఞానోదయం పొందిన వాళ్ళు కారు. కానీ దానికి దగ్గరగా వచ్చారు. అంచుదాకా వచ్చారు. ఒక్కతోపుతో గుడిలో పడేవాళ్ళే. తలుపు దగ్గర నిల్చున్నారు. తలుపు తట్టడానికి సాహసించలేదు. నిజానికి తలుపుకు తాళం లేదు తోస్తే తెరుచుకుంటుంది. అందువల్ల వాళ్ళ పేర్లు చెప్పాను.

కానీ జయదేవుడు కానీసం గుడి దగ్గరగా అయినా లేదు గీతాగోవిందం అతన్ని ఎట్లా అనుసరించి వచ్చిందో అర్థం కాదు. దేవుడి అద్భుతాలు ఎప్పుడు ఎలా వుంటాయో

ఎవరికీ తెలీదు - ఒక్క విషయం గుర్తుంచుకోండి. దేవుడు లేడు, అదొక వ్యక్తీకరణ. ఎవరికీ అస్తిత్వం చేసే అద్భుతాల గురించి తెలీదు. అది అనివార్యం. ఒక్కోసారి అది ఎడారిలో వర్షిస్తుంది. ఒకోసారి సార వంతమయిన నేలలో కురవదు. దానికి మనమేమీ చెయ్యలేం.

జయదేవుడు బంజరభూమి. గీతాగోవిందం, అద్భుతమయిన కవిత్వం. అది దేవగీతం. అది అతని గుండా సాగింది. అతను దాన్ని పాడివుండాలి దాన్ని స్వర పరిచి వుండాలి. అదేమిటో తనకు తెలీకుండానే అతనా పని చేసి వుండాలి. ఎందుకంటే అతన్ని నేను గుడిదగ్గరికి రావడం కూడా చూడలేదు. అందుకనే అతని పేరు చెప్పడానికి నేను యిష్టపడలేదు. అది బహుశా అతని అహాన్ని మరింత పెంచే వీలుంది. అందుకనే నేను, 'అతని మంచికోసం' అన్నాను అది ఆ మనిషి తప్పుకాదు. అతనేమిటో అది అతనుగా వున్నాడు అతను అందమయిన బిడ్డకు జన్మనిచ్చాడు. నేను ఆ బిడ్డపేరు చెప్పాల్సి వచ్చినపుడు తండ్రి పేరు కూడా చెప్పాలి. లేకుంటే జనం ఆ బిడ్డ అక్రమ సంతానమని భావించేవీలుంది. కాదు, ఆ బిడ్డకు తండ్రి వున్నాడు.

జయదేవుని పేరు చెప్పడంతో నాకు ఎంతో వెసులుబాటు కలిగింది. యిక అతని గురించి చెప్పాల్సిన పని వుండదు. పైగా తలుపు ముందు పెద్ద క్యూ వుంది. నేనెందుకిలా అంటున్నానంటే నేను దుమికేముందు ఆలోచించను. దుమికాక ఆలోచిస్తాను. యిప్పటికే పదిమంది గురించి చెప్పాను. అప్పుడే కొంతమంది గుసగుసలు పోతున్నారు.

**మొదట:** హెరాక్లిటస్‌కు సంబంధించిన కొన్ని శకలాలు. అతనంటే నాకు యిష్టం. కింద మార్జిన్‌లో రాసుకో. నేను అందర్నీ ప్రేమిస్తాను. కానీ కొందర్నే యిష్టపడతాను. కొందర్ని యిష్టపడను. ఐతే అందర్నీ ప్రేమిస్తాను. నేను హెరాక్లిటస్‌ని ప్రేమిస్తాను, యిష్టపడతాను కూడా.

హెరాక్లిటస్ స్థాయిలో కొందర్నే పెడతాను. అది నిజమే కానీ నిజానికి ఆ స్థాయిలో ఎవరూ లేరు. మళ్ళీ చెబుతున్నా. హెరాక్లిటస్ స్థాయిలో పెట్టదగిన వాళ్ళు లేరు. అతను మరీ ముందుకు వెళ్ళిపోయాడు. ప్రమాదకరంగా మేలుకున్నాడు. తనేం చెబుతున్నాడో వాటికి సంబంధించిన పర్యవసానాల్ని గురించి ఎప్పుడూ అతను పట్టించుకోలేదు, భయపడలేదు

అతను చెప్పిన ఈ శకలాలు దేవగీత్ -గుర్తుంచుకో అతను రాయలేదు. అట్లాంటి వ్యక్తులు రాయకపోవడం వెనక ఏదో కారణం వుండి వుంటుంది. ఆ విషయాలు తరువాత

మాట్లాడుకుందాం.

హెరాక్లిటస్, ఒకే నదిలో నువ్వు రెండుసార్లు అడుగుపెట్టలేవు, అన్నాడు. వెంటనే, నువ్వు ఒకేనదిలో కనీసం ఒకసారి కూడా అడుగు పెట్టలేవు, అన్నాడు. ఇది అసాధారణ అద్భుత ప్రకటన! నిజం కూడా!

ప్రతిదీ మారుతోంది. ఎంతవేగంగా మారుతోందంటే ఒక నదిలో రెండుసార్లు అడుగుపెట్టే అవకాశమే లేదు. నది నిలకడగా ప్రవహిస్తోంది. సముద్రం కేసి సాగుతోంది, సాగుతోంది. అనంతకేసి సాగుతోంది. అజ్ఞాతంలోకి సాగి అదృశ్యం కావడానికి ప్రవహిస్తోంది. ఈరోజు సాయంత్రం నా లిస్టులో వున్న ఫస్టు వ్యక్తి హెరాక్లిటస్.

**రెండు:** పైథాగరస్ 'గోల్డెన్ వర్సెస్' తప్పుగా అర్థం చేసుకున్న పొరపాటుగా అర్థం చేసుకున్న వాళ్ళలో అతనొకడు. అది అనివార్యం నువ్వు పొరపాటుగా అర్థం చేసుకోడానికి సిద్ధపడివుంటే అట్లాగే జరుగుతుంది. అర్థం చేసుకోవడమన్నది ప్రమాదకరమైన సంగతి. అప్పుడు నిన్ను పొరపాటుగా అర్థం చేసుకుంటారు. పైథాగరస్‌ని అతని శిష్యులు కూడా అర్థం చేసుకోలేదు. నిజానికి అతని 'గోల్డెన్ వర్సెన్' ని రాసిన వాళ్ళు కూడా అర్థం చేసుకోలేదు. దాన్నివాళ్ళు యాంత్రికంగా రాశారు. ఎందుకంటే అతని శిష్యుల్లో ఒకడు కూడా అతని స్థాయికి ఎదగలేదు. అతని ఎత్తును అందుకోలేదు. ఒక్కరు కూడా జ్ఞానోదయం పొందలేదు. గ్రీకులు దాదాపు అతన్ని పట్టించుకోలేదు. వీలయినంతవరకు పక్కన పెట్టారు

హెరాక్లిటస్, సోక్రటీస్, పైథాగరస్, ప్లాటినస్.. వాళ్ళు సోక్రటీస్‌ను కూడా పక్కన పెడదామనుకున్నారు. కానీ వీలుకాలేదు కారణం అతను బంధించడానికి వీల్లేనంత పెద్దవాడు. అందుకని విషంపెట్టారు వాళ్ళు పక్కన పెట్టలేకపోయారు.

కానీ పైథాగరస్‌ని పూర్తిగా పక్కన పెట్టారు. కారణం అతను కూడా బుద్ధుడు, జీసెస్ లాంటి జ్ఞానోదయం పొందిన వాళ్ళ కేటగిరికి చెందినవాడు. వాళ్ళ కన్నా మరికొంత ఎక్కువే. జీసెస్, బుద్ధుడు, లావోత్స వీళ్ళలో ఎవరూ కీలకాన్ని కనిపెట్టడానికి పైథాగరస్‌లా ఎవరూ శ్రమించలేదు. అతను ఎంతో సాధికారిక అన్వేషకుడు. ప్రతివిషయంలో ఎంతో శ్రమించాడు. ఆ రోజుల్లో పరిచయం లేని ఎన్నో దేశాలు తిరిగాడు. ఎందరో గురువుల్ని కలిసి ఎన్నో మార్మిక కేంద్రాల్ని దర్శించాడు. అతను అసాధారణ మయిన వ్యక్తి

మూడు: అతని గురించి అందరికీ అంతగా తెలీదు. అతని దేశం వాళ్ళకే తెలీదు. అతని పేరు సరహా. అతని పుస్తకంపేరు 'సరహా పాటలు'. అది టిబెట్ భాషలో శీర్షిక. అది ఎవరు రాశారో ఎవరికీ తెలీదు. ఒక విషయం స్పష్టం. వాటిని సరహా రాయలేదు.

అతను వాటిని పాడాడు అంతే. వాటిని స్వరపరిచిన వ్యక్తి కవి కాడు, ఒక మార్మికుడు నక్షత్ర కాంతులు కూడా చిన్నబోయే ధగధగలు ఆ పాటల్లోవున్నాయి.

'సాంగ్ ఆఫ్ సరహా ' టిబెటన్ భాషలో వుంది. అనువదింపబడలేదు. ఒక టిబెటన్ లామా నించీ విన్నాను. నేను దాన్ని మళ్ళీ మళ్ళీ వినాలనుకున్నాను కానీ ఆ లామా 'వాసన' కొడుతూ వుండడం వల్ల 'థాంక్యూ' అన్నాను. లామాలు స్నానం చెయ్యరు. అందుకని వాసన వేస్తారు. నాకేమో వాసనలంటే ఎలర్జీ. పూర్తి పాటను వినడం కూడా నాకు యిబ్బంది ఐంది. నాకేమైనా ఆస్త్మా అటాక్ అవుతుందేమో అని భయపడ్డాను.

నేనుసరహా గురించి చాలా మాట్లాడాను. అతను తంత్ర మార్గానికి మూలాధారం.

**నాలుగు:** తిలోపా. అతని శిష్యుల ద్వారా అతని పాటలోని కొన్ని భాగాలు మనకు దొరుకుతున్నాయి. ఈ శిష్యుల్లేకుంటే మనం ఎంత కోల్పోయే వాళ్ళమో కాదా! వాళ్ళు వాళ్ళ గురువులు ఏది చెబితే అది రాసిపెట్టేవాళ్ళు. అది మంచా, చెడ్డా అని చూసే వాళ్ళు కాదు. వీలయినంత మేరకు యధాతథంగా రికార్డు చెయ్యడానికి ప్రయత్నించే వాళ్ళు. అది చాలా కష్టమయిన లక్ష్యం. గురువన్నవాడు పిచ్చివాడు. అతనేమైనా చెబుతాడు. ఏమయినా పాడతాడు లేదా నిశ్శబ్దంగా వుండిపోతాడు. అతను తన చేతితో కొన్ని సూచనలు యివ్వచ్చు. వాటిని అర్థం చేసుకోవాలి. ముప్పయి సంవత్సరాల పాటు ప్రతిరోజూ మెహర్‌బాబా చేసింది. అదే. మౌనంగా మాట్లాడకుండా వుంటూ చేతితో సంజ్ఞలు చేసేవాడు.

'నా నెంబర్లు కరక్టేనా? ఔ

'కాదు ఓషో '

మంచిది. కొన్నిసార్లు కరెక్టుగా వున్నందుకు సంతోషిస్తాను. నెంబర్లతో నాకు చాలా బావుంటుంది. అది అనుకోకుండా సరయిన సందర్భంలో వాటి గురించి అడుగుతాను. నేను ఎప్పుడూ అంకెల్ని కలిపేస్తాను. లెక్కపెట్టలేను. కారణం నేను కొలవలేని దాని ముందు, లెక్కించలేని దానిముందు వుంటాను. పదాల ముందు, అంకెల ముందు వుండదు. వాటి పట్టింపు వుండదు. సత్యమేమిటంటే నేను పదాల్ని, అంకెల్ని చూస్తూ వుండదు. సత్యం అన్నిటినీ రూపాంతరం చెందిస్తుంది. దానివల్ల అన్నీ కలగాపులగమవుతాయి. తలకిందులవుతాయి. ముందూ వెనకలవుతాయి. కాబట్టి నేను కరెక్టే అని నువ్వు చెప్పింది. నాకు గొప్ప అభినందన. అవునూ దయచేసి చెప్పు. నెంబరెంత ?

'ఐదు, ఓషో!'

'థాంక్యూ!,

**ఐదు:** నేను చెప్పబోయే వ్యక్తి జ్ఞానోదయం పొందిన వాడుకాదు. అతన్ని ఎవరూ గుర్తుపట్టరు. కేవలం జ్ఞానోదయం వ్యక్తే యింకో జ్ఞానోదయం పొందిన వ్యక్తిని గుర్తుపడతాడు. అతని పేరు డి.టి. సుజుకీ, ఆధునిక కాలంలో ధ్యానం గురించి, జెన్ గురించి అంతగా చెప్పినవాడు యింకొకడు లేడు. సుజుకి పాశ్చాత్య ప్రపంచానికి జెన్‌ని పరిచయం చెయ్యడానికి తన జీవితమంతా శ్రమించాడు.

జెన్, అన్నది సంస్కృత పదం ధ్యాన-అన్నదాన్ని జపాన్ భాషలో పలకడం. బుద్ధుడు సంస్కృతాన్ని ఉపయోగించలేదు. పైగా అసహ్యించుకున్నాడు. కారణం అది పూజారుల భాష కావడం, ఎందుకంటే పూజారులెప్పుడూ రాక్షసుల సేవలో వుంటారు. బుద్ధుడు సామాన్యమయిన సాదాసీదా భాషను వాడాడు. నేపాల్ లోయలో జనం మాట్లాడుకునే భాషని వాడాడు. దాని పేరు పాలి. పాలిభాషలో ధ్యానాన్ని ఛానా, అంటారు. మామూలు మనుషులు, చదువురాని వాళ్ళు క్లిష్టంగా, కష్టంగా వున్నపదాల్ని పలకడానికి యిష్టపడరు. వాటిని తమకు అనుకూలంగా మార్చుకుని ఉచ్ఛరిస్తారు. రాయిపైన నీరు ప్రవహిస్తే కాలక్రమాన అది కరిగినట్లు కష్టమయిన పదాలు కూడా సాధారణంగా మారుతాయి. ఛనా 'పదం చైనా చేరి ఛాన్' 'ఐంది ఛాన్ జపాన్ బేరి జెన్' ఐంది. యిది అన్ని చోట్లా జరిగేదే.

డి.టి. సుజుకి పుస్తకం 'జెన్ అండ్ జపనీస్ కల్చర్' నా ఐదో గ్రంథం. అతను మానవత్వానికి ఎంతసాయం చేశాడంటే అతని స్థాయిని ఎవరూ అందుకోలేరు. అతను ఎంతో శ్రమపడ్డాడు. ప్రపంచం అతనికెంతో రుణ పడివుంది. సుజుకి అన్నది యీరోజు అందరికీ పరిచిత పదం.

**ఆరు:** ఈరోజు మీకో ఫ్రెంచివ్యక్తిని పరిచయం చేస్తాను. మీరు ఆశ్చర్యపోతారు. మీలోపల మీకు మీరే అనుకుంటారు 'ఫ్రెంచివ్యక్తా ? పైధాగరస్, హెరాక్లిటస్, సుజుకి వీళ్ళ లిస్టులో వున్నాడా? ఓషోకేమైనా పిచ్చెక్కిందా!, అనుకుంటారు

అవును, నేనెప్పుడూ మామూలు మనిషిగా లేను. కనీసం పాతికేళ్ళుగా అంతకు ముందు నేను మామూలు మనిషిని. థాంక్ గాడ్ ! గుర్తుంచుకోండి దేవుడు లేడు, అదొక అభివ్యక్తి మాత్రమే. దైవత్వం మాత్రమే వుంది. నా అనుయాయులు, శిష్యులు అందరూ నన్ను దేవుణ్ణి చేసి పూజించడం ఆరంభిస్తారు. అందుకనే చెబుతున్నా దేవుడు లేడు.

నీషే 'దేవుడు చనిపోయాడు' అన్నాడు, అది పొరపాటు. దేవుడు వుంటే కదా చనిపోవడానికి-కాబట్టి ' థాంక్‌గాడ్' అంటే ఆ మాట మంచితనానికి ఆనందానికి సింబల్.

సరే నేను చెబుతున్నది 'ఎ ఫ్రెంచ్‌మాన్. ఓషో'

అవును. నేనింకా పేరు చెప్పలేదు. ఆ పుస్తకంపేరు 'లెట్ గో'. రచయిత హూర్బర్ట్ బెనాయిట్. ప్రతి ఒక్కరి యింట్లో ఎవరయితే ధ్యానం చేస్తారో వాళ్ల యిళ్ళల్లో ఆ పుస్తకం వుండాలి. అంత శాస్త్రీయంగా, అదే సమయంలో అంత కవితాత్మకంగా ఎవరూ రాయలేదు. అక్కడ వైరుధ్యముంది. కానీ దాన్ని అతడు నిర్వహించాడు. హూబర్ట్ బెనాయిట్ రచన 'లెట్‌గో' ఆధునిక పాశ్చాత్య ప్రపంచంలో వచ్చిన అద్భుతమయిన గ్రంథం. నేను ప్రాచ్యం గురించి చెప్పడం లేదు.

**ఏడు:** రామకృష్ణ పరమహంస కథలు : మీకు తెలుసు నాకు సన్యాసులంటే అంతగా యిష్టముండదు. వాళ్ళని కొంతగా యిష్టపడతానని కాదు. వాళ్ళని అసలు యిష్టపడను. నిజం చెప్పాలంటే వాళ్ళని అసహ్యించుకుంటాను వాస్తవానికి నేను యిష్టపడను. నిర్జీవంగా వుంటారు, అడ్డమయిన చెత్త కుప్ప వేస్తూ వుంటారు. కానీ రామకృష్ణ పరమహంస వాళ్ళ కేటగిరికి చెందడు. థాంక్ గాడ్ ! కొంత మంది సన్యాసత్వంలో వుంటారు కానీ సన్యాసులు కారు.

రామకృష్ణ పరమహంస కథలు నిరాడంబరంగా వుంటాయి. అవి అట్లాగే వుంటాయి. జీసెస్ చెప్పిన కథల్ని గుర్తు తెచ్చుకోండి. అట్లా వుంటాయి. ప్రభోదాత్మక కథ కష్టంగా వుంటే పనికిమాలిందవుతుంది. అన్ని వయసుల్లో వున్న పిల్లలందరూ అర్థం చేసుకునేలా ఆ కథలుండాలి. అవును నేను చెబుతున్నది అన్ని 'వయసుల్లోని పిల్లలూ! రామకృష్ణ పరమహంస కథలు నా ఏడో గ్రంథం.

ఎనిమిది ఈసఫ్ కథలు, ఈసఫ్ చారిత్రక పురుషుడు కాడు. అతనెప్పుడూ లేడు. బుద్ధుడు తన బోధనల్లో ఆ కథల్ని వుపయోగించాడు. అలెగ్జాండర్ యిండియాకు వచ్చినపుడు ఆ కథలు విని వాటిని పాశ్చాత్యానికి తీసుకెళ్ళాడు. చాలా పేర్లు మారాయి. బుద్ధుడు బోధిసత్వుడయ్యాడు. బుద్ధుడు బుద్ధుల్ని రెండురకాల వాళ్ళుగా నిర్వచించాడు. మొదటి రకం బుద్ధుణ్ణి 'అర్హత్' అన్నాడు. అతను బుద్ధత్వాన్ని అందుకున్నాకా దేన్ని గురించీ ఆలోచించనివాడు. రెండో రకానికి చెందిన వాడు, బోధిసత్వుడు. అతను బుద్ధత్వాన్ని అందుకుని కూడా యితర్లకు సాయపడ్డానికి శ్రమిస్తాడు

'బోధిసత్వ' పదం అలెగ్జాండర్ గుండా 'బోధిసత్' ఐంది తరువాత జోస్‌ఫస్, అయింది. జోస్‌ఫస్, ఈసఫ్‌గా మారింది. ఈసఫ్ కథలు అద్భుతమయి నవి. అది నా ఎనిమిదో గ్రంథం

తొమ్మిదో గ్రంథం నాగార్జునుని మూల మాధ్యమిక కారిక నాకు నాగార్జునుడంటే అంతగా యిష్టముండదు. అతన్లో మరీ ఎక్కువగా ఫిలాసఫర్ వున్నాడు, నేను యాంటీఫిలా సఫిక్‌ని,

మూల మాధ్యమిక కారిక , అంటే మధ్య మార్గ సారాంశం. ఆ గ్రంధంలో అతను అద్భుతమయిన లోతులు అందుకున్నాడు

పదాలు అందుకోదగిన, మేరకు సాధించాడు నేనెప్పుడూ దాన్ని గురించి మాట్లాడలేదు. తప్పని సరయింది నువ్వు మాట్లాడాల్సి వుంటే మంచి మార్గం మాట్లాడకుండా వుండడమే, నిశ్శబ్దంగా వుండడమే ఆ పుస్తకం అద్భుతమైంది

**పది:** ఈరోజు సాయంత్రం విచిత్రమయిన గ్రంథం నా పదో గ్రంథం. సాధారణంగా నేనా గ్రంథాన్ని యిందులో చేరుస్తానని ఎవరూ అనుకుని వుండరు. అది మార్పా గొప్ప సృజన. మార్పా టిబెట్ మార్మికుడు అతని అనుయాయులు కూడా దాన్ని చదివి వుండరు. అది చదవడానికి వుద్దేశించింది కాదు. అది పజిల్. దాని మీద ధ్యానం నిలపాలి. దాన్ని చూస్తూ వుంటే హఠాత్తుగా ఆపుస్తకం అదృశ్యమయిపోతుంది. దాంట్లో వస్తువు మాయమయి పోతుంది. చైతన్య మొక్కటే నిలిచి వుంటుంది.

**మార్పా:** చిత్రమయిన మనిషి ఆయన గురువు 'మిలారెపా' ఆయన గురువు కూడా, నేను మార్పా ముందు తలవంచుతాను, అన్నాడు. ఏ గురువూ అనని మాట

ఒకసారి ఎవరో మార్పాతో 'నువ్వు మిలారెపాని నమ్ముతావా? ఐతే మంటల్లోకి దూకు అంటే మార్పా వెంటనే మంటల్లోకి  దూకాడు. జనం పరిగెత్తుకుంటూ మార్పా మంటల్లో వున్నాడని మంటల్ని ఆర్పిచూస్తే మార్పా పద్మాసనంలో కూచుని నవ్వుతున్నాడు. ఎందుకు నవ్వుతున్నావంటే. మాటలు కూడా కాల్చలేనిది నమ్మకమొక్కటే అని నవ్వుతున్నాను. అన్నాడు.

అతనికి నిరాడంబర గీతాల సంపూటి నా పదో గ్రంథం.

నా 'టైం' ముగిసింది? అవునని నువ్వంటున్నావు. కానీ నాటైం, యింకా రాలేదని నాకు తెలుసు. రానిదే ఎట్లా ముగుస్తుంది? నేను కాలానికి ముందే వచ్చాను. అందుకే నన్ను పొరపాటుగా అర్థం చేసుకున్నారు.నీ దృష్టిలో నా 'టైం' అయిపోయింది. నువుకరెక్టే యిప్పుడు ముగించడం మేలు.

# ఐదో సమావేశం

ఇప్పుడు పని మొదలయింది

'అథాతో బ్రహ్మ జిజ్ఞాసా' ఇప్పుడు అనంతంలోకి అన్వేషణ... బాదరా యణ తన గొప్ప గ్రంథాన్ని, అత్యంత గొప్ప గ్రంధాన్ని ఆరంభించిన విధం. ఈ రోజు నేను మాట్లాడబోయేవాటిల్లో మొదటి గ్రంథం అది. బాదరాయణుడు 'ఇప్పుడు అనంతంలోకి తన అన్వేషణ' అంటూ తన 'బ్రహ్మ సూత్రాల్ని' ఆరంభించాడు. ప్రాచ్యగ్రంధాల ప్రారంభం అలాగే వుంటుంది. ఇప్పుడు – లేదా ఎప్పటికీ వుండదు.

పొరపాటుగా అర్థం చేసుకున్న వాళ్ళలో బాదరాయణుడు ఒకడు కారణం ఏమిటంటే ఆయన మరీ గంభీరుడు కావడమే.

మార్మికుడన్నవాడు ఎప్పుడూ గంభీరుడు కాకూడదు. అది మంచిలక్షణం కాదు ఆయన వేల సంవత్సరాల పూర్వం జీవించిన బ్రాహ్మడు. బ్రాహ్మణుల్లో జీవించిన వాడు, బ్రాహ్మణులకు బొధించినవాడు. ప్రపంచంలో చాలా సీరియస్ ఐన వ్యక్తుల్తో మొదటి స్థానంలో బ్రాహ్మణు లంటారు. యిండియాలో జోక్సంటూ లేవు మీకు తెలుసా? యంత పెద్ద దేశంలో జోక్స్ లేకపోవడం వింతకదూ! కారణం జోక్సు వాళ్ళకు, 'అపవిత్రం' గాకనిపిస్తాయి. కారణం వాళ్ళు, పవిత్రులు!

నేనర్థం చేసుకుంటాను ఆ విషయంలో బాదరాయణున్ని క్షమిస్తాను కానీ ఆయన కొంత సీరియస్‌గా వున్న విషయాన్ని చెప్పడం కూడ మరచిపోను నేను నా పుస్తకాల లిస్టులో ఆయన్ని చేర్చాలా వద్దా అని వెనకాముందయ్యాను.

దానికి కేవలం ఆయన సీరియస్‌నెస్సే కారణం.

నేను 'మిర్దాద్' ని చేర్చడానికి వెనకాడలేదు. ఉమర్‌ఖయ్యాం రుబా యత్‌లు చేర్చడానికి సందేహించలేదు. అదే నేను బాదరాయణుని బ్రహ్మసూత్రాల్ని చేర్చడానికి వెనకాముంద య్యాను. తూర్పు దేశాల్లో అది ఒకానొక అపూర్వ గ్రంథం. అది నిజం కూడా

నేను చాలా గంభీరమయిన గ్రంథాలు చదివాను. ఆ దుర్మార్గుడయిన సన్యాసి

గూర్జియేఫ్ 'ఆల్ అండ్ ఎవ్విదిథింగ్' కూడా గంభీరం సంగతి కొస్తే బాదరాయణ బ్రహ్మసూత్రాల్తో సరితూగేది లేదు. సీరియస్ నెస్‌కి అది అల్టిమేట్! అతను చాలా తక్కువ నవ్వి వుంటాడు.

క్రిస్టియన్లు జీసెస్ నవ్వలేదని నమ్ముతారు. నేను దాన్ని నమ్మతాను ఆ విషయం బాదరాయణుడికి సంబంధించి కూడా నిజమే. బహుశా అతను నవ్వి వుండడు. అతను సీరియస్ చాలా సీరియస్. అట్లాంటి పుస్తకాన్ని సృష్టించడం కష్టం. దాని అర్థాన్ని వివరించడానికి వేల వ్యాఖ్యానాలున్నాయి.

సత్యానికి వ్యాఖ్యానం అక్కర్లేదు. దాన్ని గంభీరం వెనక దాచితే దానికి వాఖ్యానం తప్పని సరి . వ్యాఖ్యానాలు ఎప్పుడూ దయ్యానికే సేవచేస్తాయి. బాదరాయణుని గాంభీర్యం పక్కన పెడితే అది గొప్ప గ్రంథం. అది ఒక శాస్త్రజ్ఞుడి ప్రతిభకు పరాకాష్ఠం.

భారతదేశంలో 'ఆచార్య' అని ఎవర్ని అంటారంటే మూడు విషయా లపై వ్యాఖ్యాకాల్ని చేసినవాళ్ళనే అంటారు. మొదటిది నూట ఎనిమిది ఉపనిషత్తులు, రెండు భగవద్గీత. మూడు బాదరాయణ బ్రహ్మసూత్రాలు నేను వాటిగురించి వ్యాఖ్యానించలేదు. కానీ నన్ను 'ఆచార్య' అన్నారు చాలా ఏళ్ళపాటు అలా పిలిచారు. మీరు వాటిపై వ్యాఖ్యానం చేశారా! అని జనం నన్ను అడిగారు.. నేను కేవలం జోకులు చెబుతాను. నేను ఎలాంటి వ్యాఖ్యానాలు చేయలేదు. నన్ను ఆచార్య అనడం కూడా జోకే. దాన్ని అంత సీరియస్‌గా పట్టించుకోకండి, అన్నాను.

**బ్రహ్మసూత్ర :-** బ్రహ్మణుడు అంటే తెలిసినవాడు, దేవుని గురించి తెలిసినవాడు అని అర్థం. కానీ కాదు. క్రీస్తుకు ముందు నాలుగువేల నాలుగు సంవత్సరాల ముందు దేవుడు ప్రపంచాన్ని సృష్టించాడు అన్న క్రిస్టియన్ ఇండియాలో బ్రాహ్మణుడికి ఏ సంబంధమూలేదు. నేనీ విషయం బాదరాయ ణుడితో అంటే ఆయన నవ్వేవాడు. అతని గాంభీర్యం సడలేనిది. బ్రహ్మ అంటే దేవుడు కాదు, బ్రహ్మ అంటే దైవత్వం. అనంత అస్తత్వమంతా విస్తరించిన దైవత్వం. సమస్తానికి సంబంధించిన సమస్తం.

సూత్ర అంటే దారి. బ్రహ్మ గురించి ఎక్కువగా మాట్లాడ్డానికి వీలుపడదు. ఒకదారి గురించే ఒక సంజ్ఞ గురించే మాట్లాడగలవు. కానీ ఆ సంజ్ఞ ఒక వంతెనగా మారగలదు. ఆ దారి ఆనకట్టగా మారగలదు

బాదరాయణుని గాంభీర్యం పక్కన పెడితే ఆగ్రంథం నాకిష్టం, నాకు సీరియస్‌నెస్ అంటే అసహ్యం, ఐనా బ్రహ్మసూక్తులు యిష్టం. ప్రపంచంలో విలువైన గ్రంధాల్లో అది

ఒకటి. బైబిల్ దాని సమీపానికి కూడా రాలేదు. ఎంతో దూరంగా వుంది.

**రెండోది:** నారదుని, భక్తి సూత్రాలు, నారదుడు బాదరాయణుడికి పూర్తిగా వ్యతిరేకమైనవాడు. అతన్ని వ్యతిరేకంగా పెట్టడం నా కిష్టం. వాళ్ళి ద్దర్నీ ఒకే గదిలో బంధించి ఏం జరిగినా నేను ఎంతో ఆనందిస్తాను.

నారదుడేమో ఎప్పుడూ వీణని ధరించి వుంటాడు. దానికి ఒకటే తీగ వుంటుంది. దాన్ని 'ఏకతారు' అని కూడా అంటారు. నారదుడు ఎప్పుడూ దాన్ని మీటుతూ పాడుతూ ఆడుతూ వుంటాడు. బాదరాయణుడు అది భరించ లేడు. నేను అన్ని రకాలయిన జనాల్నీ భరిస్తాను. బాదరాయణుడు నారదుడి చర్యకు అగ్గిమీద గుగ్గిలమవుతాడు. నారదుడు బాదరాయణుడు లాంటి వాళ్ల మాటలు వినేరకం కాదు. బాదరాయణుడు అరుస్తూనే వుంటాడు నారదుడు పాడుతూనే వుంటాడు. నేను యిద్దర్నీ చూసి ఆనందిస్తాను. నేను నారదుని 'భక్తి సూత్రాల్ని' తీసుకున్నది అందుకే !

భక్తి సూత్రాలా 'అథాతో భక్తి జిజ్ఞాసా' అంటూ ఆరంభమవుతాయి. ప్రేమని అన్వేషిస్తూ, అంటూ మొదలవుతాయి. ప్రేమని అన్వేషిస్తూ సాగడమన్నది గొప్ప విస్ఫోటనం! గొప్ప ప్రయాణం. గొప్ప అన్వేషణ. అన్నీ అల్పస్థాయికి చేరుకుంటాయి. అణుశక్తి కూడా. నువ్వు ఐన్‌స్టీన్ స్థాయి శాస్త్రజ్ఞుడు కావచ్చు కానీ నీకు ప్రేమ లేకుంటే నీకు అన్వేషణ అంటే ఏమిటో తెలీదు. ప్రేమ మాత్రమే కాదు, చైతన్యం కూడా చైతన్యం ప్రేమగా రూపొందుతుంది. ప్రపంచంలో గొప్ప కష్టమైన లక్ష్యాల్లో మొదటిది అది.

నన్ను మళ్ళీ చెప్పనివ్వండి. చాలా కష్టమయిన లక్ష్యమది. ప్రేమతో కూడిన చైతన్యం. జనం ప్రేమలో పడతారు, జనానికి ఆ స్పృహ వుండదు. వాళ్ళ ప్రేమ శారీరకం. అది ఆకర్షిస్తుంది. వాళ్ళని భూమికేసి లాగుతుంది. నారదుడు వుద్దేశిస్తున్నది పూర్తిగా వేరయిన ప్రేమ గురించి.

ఆయన ప్రేమను దానంగా, చైతన్యంగా వుద్దేశిస్తున్నాడు. శాస్త్రీయంగా చెబితే భూమ్యాకర్షణకి వ్యతిరేక దిశలో వుద్దేశిస్తున్నాడు. ప్రేమలో పడడం కాదు, ప్రేమ గుండా లేవమంటున్నాడు. అథాతో ప్రేమ జిజ్ఞాస.

అందరూ ఎందుకు భయపడుతూ దిక్కులు చూస్తారు? నేను దయ్యాల్ని ప్రేమిస్తాను వాటిపని అవి చెయ్యనీ. వాటి చేతనయినంత అల్లరి చెయ్యన్నీ. నామేరకు అవి నాకు అణుమాత్రం కూడా ఆటంకం కలిగించలేవు. మీకు సంబంధించి మీరు యిప్పటికే కావలసినంత ఆందోళనకి లోనయ్యారు. యిప్ప టికే మిమ్మల్ని కావలసినంత యిబ్బంది

పెట్టాయి. యింతకు మించి యింకేం చేస్తాయి? కాబట్టి అంతా సజావుగానే వున్నట్లే కదా ! అంటే ఎట్లా వుండాలో అంతా అట్లా వుందన్నమాట !

నేను నారదుని గ్రంథాన్ని చాలా యిష్టపడతాను. దాన్ని గురించి మాట్లాడాను. కానీ యింగ్లీషులో మాట్లాడలేదు, యింగ్లీషు నా భాషకాదు. అది మరీ సైంటిఫిక్ భాష. అది మాథమాటికల్ భాష. ఆధునిక భాష నేను నారదుని గ్రంథం గురించి నా మాతృభాష హిందీలో ఉపన్యసించాను. ఆ భాషలో నేను సులభంగా పాడగలను, అది నా హృదయానికి సన్నిహితమైంది.

నేను చదువుకున్న ఒక ప్రొఫెసర్, నువ్వు ఫారిన్ లాంగ్వేజ్‌ని యిష్టపడక పోతే నువ్వు వాదించలేవు అనేవాడు, ఘర్షించలేవు అనేవాడు పోట్లాడ్డానికి సిద్ధమయిన మనిషికి హృదయ భాష రావాలి. ప్రేమించడానికయినా అంతే. మరింత లోతుల్లోకి వెళ్ళాలంటే తప్పదు.

నేను ఇంగ్లీషు మాట్లాడ్డం మొదలుపెట్టాకా తప్పులు మాట్లాడేవాణ్ణి, ఎందుకంటే అది రెండు పనులు చెయ్యడం లాంటిది. నేను హిందీలో మాట్లా డుతూ తరువాత యింగ్లీషులోకి అనువదించాల్సి వచ్చేది. చాలా కష్టమయిన పని. సూటిగా యింగ్లీషులో మాట్లాడ్డం నాకు వీలుపడని పని. థాంక్ గాడ్! గుర్తుంచుకోండి. దేవుడు లేడు. అతన్ని సృష్టించుకోవాలి

ఎందుకంటే మనం కృతజ్ఞత ప్రకటించడానికి ఎవరో అవసరం. నేను నారదుని గురించి చెప్పింది ఎవరయినా అనువదిస్తారని ఆశిస్తున్నా.

నేను యింగ్లీషులో చెప్పలేనివి ఎన్నో హిందీలో చెప్పాను, అవసరం కొద్దీ చెప్పాను. ఎందుకుంటే వాటిని యింగ్లీషులో చెప్పడం వీలయ్యేది కాదు. అట్లాగే యింగ్లీషులో చెప్పినవయినా అంతే.

నేను చేసే పని కొంత వింతగా వుంటుంది. నా పుస్తకాలన్నీ హిందీ నించీ యింగ్లీషుకు, యింగ్లీషునించీ హిందీకి అనువాదమయితే మీరు ఆశ్చర్య పోతారు. అది చూసి నేను నవ్వుకుంటాను. నేను శరీరంలో వున్నా లేకున్నా విషయమది కాదు. నేనయితే నవ్వుకుంటాను. మీకు హామీ యిస్తున్నా. నేనెక్క డున్నా, నేనెక్కడో ఒకదగ్గర ఈ విశ్వంలో వుంటాను. ఆశ్చర్యపోయే మిమ్మల్ని చేతులు కలుపుకుంటున్న మిమ్మల్ని. నమ్మలేకపోయిన మిమ్మల్ని చూస్తాను. ఎందుకంటే రెండు భాషల్లో విభిన్న కోణాల్లో నేను మాట్లాడాను. నేను హిందీలో వ్యక్త పరచలేని కోణంలో మాత్రమే యింగ్లీషు ఉపయోగించాను.

ఇక మూడో గ్రంథం పతంజలి, యోగసూత్రాలు, బాదరాయణుడు మరీ గంభీరుడు, నారదుడు మరీ ఉల్లాసం, పతంజలి మధ్యస్థంగా వుంటాడు కచ్చితంగా మధ్యేమార్గం. గంభీరంగా వుండడు, తేలిగ్గానూ వుండడు ఆయన్ది శాస్త్రీయమైన శక్తి. నేను పతంజలి మీద పది సంపుటాలకు సరిపడే వుపన్యాసా లిచ్చాను. కాబట్టి దాన్ని గురించి యింకా చెప్పాల్సిన పనిలేదు పద సంపుటాలు చెప్పాకా యింకా చెప్పాలంటే కష్టం. దానిని యింకా అదనంగా ఏమన్నా చేర్చాలంటే అది ఒకే ఒక విషయం. ఆ వ్యక్తి పట్ల తనకున్న ప్రేమ.

నాలుగు కబీరు. 'ద సాంగ్ ఆఫ్ కబీర్' ఈ ప్రపంచంలో అట్లాంటిది యింకొకటి వునికిలో లేదు. కబీర్ అపూర్వ అద్భుత వ్యక్తి. చదువురాని వాడు. నేతపనివాడు, అతనెవరో ఎవరికీ తెలీదు. అతని తల్లి అతన్ని గంగ ఒడ్డున వదిలి వెళ్ళింది. అతను అక్రమ సంతానం కావచ్చు. అతను ప్రేమ లేకుండా పుట్టాడు ప్రేమే నిజమైన చట్టం, కబీరు గురించి కూడా నేను చాలా చెప్పాను.

కాబట్టి మళ్ళీ మళ్ళీ కబీరు గురించి అదనంగా చెప్పాల్సిన పనిలేదు ఒక్క మాట మాత్రమే చెబుతాను, కబీర్! నేను ఈ ప్రపంచంలో ఎవర్నీ ప్రేమించ నంతగా నిన్ను ప్రేమిస్తున్నాను.

'నా నెంబరు కరెక్టేనా?'

'యస్. ఓషో!'

అయితే ఓకె ! దయ్యం నాకు ఆటంకం కలిగించలేదు !

**ఐదు:** యిప్పుడు నేనొక స్త్రీని రంగంలోకి తెస్తాను. నేను స్త్రీని రంగం లోకి తీసుకురావాలని చాలా ప్రయత్నించాను. కానీ యింటి ముందు మగవాళ్ళ గుంపు మరీ ఎక్కువ ఉండటంతో అది మీలు పడలేదు. మరీ మర్యాద లేకుండా వాళ్ళు స్త్రీలకు అవకాశమివ్వలేదు. మొత్తానికి ఎట్లాగో వీలు చూసుకుని ఒకస్త్రీ ముందుకొచ్చింది దేవుడా! ఎట్లాంటి స్త్రీ మేడం బ్లాబ్లా బ్లావట్స్కీ! నేను బ్వావట్ స్కీని అట్లా పిలుస్తాను.

ఆమె 'బ్లా, బ్లా' రాయడంలో సిద్ధహస్తురాలు. శూన్యం నించీ ప్రతి దాన్నీ సృష్టిస్తుంది. ఎలుక బొరియ నించీ హిమాలయ పర్వతాల్ని లాగుతుంది. నాకు తెలుసు. స్త్రీలలో మొదట ఆవిడే వచ్చింది. ఆమె చాలా బలమైన స్త్రీ, ఏదో ఒక రకంగా ఆమె పతంజలి, కబీరు, బాదరాయణడు మొదలయిన వాళ్లని పక్కకి తోసి తన 'ద సీక్రెట్ డాక్ట్రిన్' తో ముందుకు రాగలిగిన శక్తిమంతురాలు.

అది నా ఐదో గ్రంథం, అది ఏడు సంపుటాల గ్రంథం. అది దాదాపు ఎన్‌సైక్లోపీడియా, అనవచ్చు. అంత పెద్ద రహస్యవాద గ్రంథాన్ని ఎవరూ పూర్తిగా చదవలేరు, చదివివుండరు, నేనుతప్ప. ఎందుకుంటే నేను ఏడువందల సంపుటాలు రాయగలను. ఆ కారణంగా నేను, ద సీక్రెట్ డాక్టైన్ గురించి వుపన్యసించలేదు. కారణం దానిపైన వుపన్యసించడం కన్నా ఏడువందల సంపుటాలు రాయడం తేలిక.

నేను యిప్పటికే మూడువందల ముప్పయి గ్రంథాలకు సరిపడా వుపన్యసించానంటారు, ఆరిదేవుడా ! దేవుడు దయామయుడు. ఆయన ఎందుకు దయామయుడంటే. ఆ గ్రంథాల్ని నేను చదివే బాధ తప్పింది ! అందులో ఒక్కటీ నేను చదవలేదు. బ్లావ్‌ట్ స్కీ వాటిని చదివితే వాటినించీ ఏదో లాగేది దాన్నే నేను రహస్యవాదమంటాను. అంటే మూడువందల ముప్పయి ఆరు, మూడు మూడు ఆరు, అంటే మూడు ప్లెస్ మూడు ఆరు.... అరవైఆరు, ఆరు ప్లస్ ఆరు పన్నెండు. ఒకటి ప్లస్ రెండు మూడు. మళ్ళీమూడు ! ఏ క్షణంలో నువ్వు మూడును సమీపిస్తావో నువ్వు రహస్యాన్ని ఆపలేవు ! అప్పుడతను తాళం చెవి అందుకుంటాడు. అప్పుడు రహస్య ద్వారం తెరచుకుంటుంది. నా వూహకందదు. మూడు అన్నది ఒక్కటి చాలు అన్ని తలుపులూ తెరవడానికయినా మూయడానికైనా !

బ్లావట్‌స్కీ, జాలిపడాల్సిన స్త్రీ. నేను ఆమె అంటే జాలి చూపుతాను అదే సమయంలో ప్రేమిస్తాను ! ఆమె ముఖం ఎలా వున్నా ! ఎందుకంటే ఆమె ముఖం ప్రేమించదగినట్లు వుండదు, అంతేకాదు యిష్టపడదగిననట్లూ వుండదు యిష్టమే కలగనప్పుడు యిక ప్రేమ గురించి ఏం చెబుతాం? పిల్లలు అల్లరి చేస్తున్నప్పుడు వాళ్ళని భయపెట్టడానికి ఆమె ముఖం వుపయోగపడుతుంది. బ్లావట్‌స్కీ ముఖం అసహ్యంగా వుంటుంది. కానీ ఆమె అంటే నాకు జాలి పురుష ప్రపంచంలో, పురుషులు సృష్టించిన ప్రపంచంలో, పురుషాధికారమున్న ప్రపంచంలో ముందుకొచ్చిన, అధికారం చెలాయించిన ఏకైక స్త్రీ ఆమె. స్త్రీ సృష్టించిన మొదటి మతాన్ని రంగంలోకి తెచ్చిన స్త్రీ ఆమె, – అదే దివ్యజ్ఞాన సంస్థ. ఆమె బుద్ధుడితో, జరతూష్ట్రతో, మహమ్మద్‌తో పోటీపడింది. ఆ పని ఎవరో చేయాలి. ఆ స్థానంలో పురుషుడుండాలి. కానీ ఆ పని ఆమె చేసింది.

'ద సీక్రెట్ దాక్ట్రిన్‌లో రహస్యవాదానికి సంబంధించి చాలా చెత్తా చెదారముంది. కానీ ఎన్నో అద్భుతమయిన వజ్రాలు, ఎన్నో పద్మాలు కూడా వున్నాయి. అందులో ఎంతో చెత్త వుంది ఎందుకంటే ఆమె ఎప్పుడూ సేకరిస్తూ వుంటుంది. అదంతా పనికొచ్చేదా లేదా అని ఆలోచించదు. ఆ పనికి రాని చెత్తనంతా క్రమబద్ధంగా పేరుస్తుంది. ఆమె చాలా పద్ధతయిన మనిషి, కానీ కొన్ని, చాలా కొన్ని రత్నాలు మాత్రమే అక్కడక్కడా కనిపిస్తాయి.

మొత్తం మీద ఆ పుస్తకం అంతవిలువైంది కాదు. కానీ నేనెందుకు చేర్చానంటే కొంతమంది స్త్రీలు వుండాలి గనక. పైగా నేను పురుషాధిఖ్యాన్ని ఒప్పుకోనివాణ్ణి, నేను స్త్రీ అధికారాన్ని ఒప్పుకుంటాను.

**ఆరు:** మీరా మీరాగీతాలు, బ్లావెట్స్కీ తరువాత మీరాను చేర్చడంతో మళ్ళీ అన్నీ అద్భుత కాంతివంతంగా మారాయి. సమతూకం వచ్చింది బ్లావెట్స్కీ ఎంత బరువ యిందంటే మరి కొంతమంది స్త్రీలు వుంటే కానీ ఆమె బాలెన్స్ కాదు. నేనాపని చేస్తాను.

ఆరోది మీరాగీతాలు. యిప్పటి దాకా ఏ స్త్రీ, ఏ పురుషుడూ పాడని అద్భుతమయిన పాటలవి. వాటి అనువదించడం అసాధ్యం! మీరా, 'మైతో ప్రేమ్ దివాని' నేను ప్రేమలో పిచ్చెక్కివున్నాను. ఎంతగా వున్నానంటే నేను పిచ్చిగా, పిచ్చిగా మారిపోయాను. ఆమె ఎలాంటి పాటలు పాడి వుంటుందో దీన్ని బట్టి మీరు వూహించవచ్చు.

ఆమె రాణి. కానీ ఆమె అంత:పురాన్ని వదిలి వీధుల్లో బిచ్చెగత్తెగా తిరుగుతూపాటలు పాడింది. తన వీణ, పట్టుకుని మీటుతూ పాడింది. గ్రామాలు, పట్టణాలు తిరుగుతూ, నగరాలు తిరుగుతూ తన హృదయంతో గానం చేసింది. నేను మీరాబాయి గురించి హిందీలో గానం చేశాను. ఒకరోజు ఎవరో పిచ్చివాడు నేను చెప్పిన దాన్ని అనువాదిస్తాడు!

**ఏడు:** యింకో స్త్రీ, బ్లా-బ్లా- బ్లావట్స్కీని బేలెన్స్ చెయ్యడానికి ప్రయత్నిస్తున్నా. ఆమె బరువయింది. నిజంగా బరువయింది. బహుశా ఆమె మూడు వందల పౌండ్ల బరువువుంటుంది. ఒక స్త్రీ-మూడు వందల పౌండ్లు! ఒక్క క్షణంలో ఆమె మహమ్మదాలీని మట్టి కరిపించేదేమో!

నిజమైన స్త్రీ! ఆమెకు ప్రేమికుడు దొరకడు, అనుయాయులు దొరకుతారు. అది సహజం, అనివార్యం! మీరు అట్లాంటి స్త్రీని ప్రేమించలేరు!

ఆమే మిమ్మల్ని యిబ్బందిపెడితే ఆమెని అనుసరిస్తారు అంతే! బ్లావట్స్కీని బాలెన్స్ చెయ్యడానికి ఏడోగ్రంథం,'ద సాంగ్స్ ఆఫ్ సహజో' యింకోస్త్రీ. సహజో, ఆ పేరు కూడా కవితాత్మకమే. యాదృచ్ఛిక సారాంశమని దాని అర్థం. నేను సహజో, గురించి వుపన్యసించాను. మళ్ళీ హిందీలోనే. నాకు యింగ్లీషు కవితాత్మకమని అనిపించదు ఇంగ్లీషు భాషలో నాకు మరీ అంతగా కవిత్వం కనిపించదు. దాన్ని ఎవరయినా కవితాత్మకంగా మార్చడానికి కొత్తగా ఎందుకు పూనుకోరు? అది సాంకేతిక పదాలకు, వ్యక్తీకరణకు సరిపోతుంది.

**ఎనిమిది:** మళ్ళీ స్త్రీయే. ఎందుకంటే అమితబరువయిన బ్లావట్స్కీ యింకా బేలెన్స్ కాలేదు. యిప్పుడు చెప్పబోయే స్త్రీ బేలెన్స్ చేస్తుంది. ఆమె సూఫీ, ఆమె పేరు రబియా-అల్-అదాబియా. అల్ అదాబియా అంటే, అదాబియా గ్రామానికి చెందింది అని అర్థం. రబియా ఆమె పేరు అల్ అదాబియా ఆమె అడ్రస్. సూఫీలు ఆమెకు

పెట్టినపేరు. ఆ గ్రామం ఆమె బతికివున్నప్పుడు మక్కాగా ప్రసిద్ధి చెందింది. ప్రయాణికులు, అన్వేషకులు తీర్థయాత్రగా ఆమె యింటిని సందర్శించేవాళ్ళు. ఆమె బలమైన మార్మికురాలు చేతిలో సుత్తితో ఎవరి తలనయినా పగలగొట్టకలిగిన సమర్థురాలు. ఎందరి తలలో పగలగొట్టి వాటిలో దాగున్న శక్తిని బయటికి తెచ్చింది.

ఓసారి హసన్, అన్న అతను ఆమెను వెతుక్కుంటూ వచ్చాడు. ఉదయాన్నే ఆమె దగ్గరికి వచ్చి ప్రార్థన కోసం ఖురాన్‌ను అడిగాడు. రబియా తను రాసిన రచనను యిచ్చింది. హసన్ ఆగ్రహించాడు, యిలా చెయ్యకూడదు. ఖురాన్‌ని సరిచెయ్యకూడదు. ప్రవక్త మాటల్ని సరిచెయ్యడం మహాపాపం. ఆయన దేవుడు పంపిన చివరి ప్రవక్తే అన్నాడు మహమ్మదీయులు అందుకనే అతన్ని చివరి ప్రవక్త అన్నారు.

ఆ మాటలకు రబియా నవ్వి, నేను సంప్రదాయాన్ని లెక్క పెట్టను. నేను దేవుణ్ణి సరాసరి ముఖాముఖి ఎదుర్కొంటాను. చూస్తాను. నేనీ పుస్తకాన్ని నా అనుభవానికి అనుగుణంగా మార్చుకుంటాను. ఇది నా పుస్తకం అంది. యింకా, నువ్వు దీన్ని వ్యతిరేకించకూడదూ. యిది నాది దీన్ని నీకు అనుమతించినందుకు నువ్వు కృతజ్ఞతలు చెప్పాలి. నేను నా అనుభవాన్ని బట్టి నేను చేసింది సరైంది. యితర్ల అనుభవాల్ని బట్టి కాదు, అంది.

రబియా అసాధారణమైన స్త్రీ, ఆమెని నా లిస్టులో చేర్చాను మేడం బ్లావట్ స్కీని ఆమె స్థానంలో ఆమెని నిలపడానికి ఆమె చాలు రబియా ఏమీ రాయలేదు. ఆమె శిష్యులు రాసి పెట్టారు. దేవగీత్‌లాగా, రబియా ఏవో సందర్భాల్లో చెప్పిన మాటలు. అవి ఏ సందర్భాలో తెలీదు హఠాత్తుగా ఆమె ఏదో చెబుతుంది. దాన్ని రాసిపెడతాను.

ఆమె చెప్పిన కథలు, చమత్కురాలు. ఆమె జీవితమే ఒక చమత్కారం. నాకు ఆమె అంటే ఎంతో యిష్టం.

మీరా అద్భుతమయిన స్త్రీ. ఐతే ఉప్పులేనిది. పూర్తిగా తీపి. రబియా మరీ ఉప్పు. నేను డయాబిటిక్ అని మీకు తెలుసు. మరీ టూమచ్‌గా మీరాని తినలేను, తాగలేను. దేవరాజ్ ఒప్పుకోడు. రబియా ఐతే ఓకే. వీలయినంత వుప్పును నేను తీసుకోవచ్చు. నేను చక్కెరని, శాక్రిన్‌ని అసహ్యించుకుంటాను.

ఆర్టిఫిషియల్ షుగర్ డయాబిటిక్ పేషెంట్ల కోసం తయారు చేశారు. కానీ నాకు వుప్పుంటే ఎంతో యిష్టం.

తొమ్మిది నానక్, సిక్కు మత స్థాపకుడు. అతని పాటలు అతను తెలిసిన ప్రపంచ

మంతా తిరిగాడు. కేవలం ఒకే ఒక్క సహచరుడితోపాటు తిరిగాడు అతని పేరు మర్దనుడు. మర్దన, అంటే పురుషత్వం నిండినవాడని. నిజమైన సాహసి అని. అనుసరించాలనుకున్న వ్యక్తికి సాహసం అవసరం. మర్దనుడు సితార్ మీటుతూ వుంటే నానక్ పాడేవాడు. అంతమానికి సంబంధించిన అద్భుత పరిమళాల్ని వ్యాపింప జేస్తూ వాళ్ళిద్దరూ అలా నలుమూలలా సంచరించారు. నానక్ పాటలు అద్భుతమయినవి. అవి నా కళ్ళలో నీళ్ళు తెప్పిస్తాయి.

అతని పాటల గుండా ఒక కొత్త భాష సృష్టింపబడింది. కారణం అతను ఎట్లాంటి వ్యాకరణానికీ కట్టుబడలేదు, భాషకు సంబంధించిన ఎట్లాంటి నియమాలకూ తలవంచలేదు, పద్ధతుల్ని పట్టించుకోలేదు. ఆయన 'పంజాబీ' భాషని సృష్టించాడు కేవలం తన పాటల ద్వారా. అది చాలా బలమైన భాష. కత్తివాదరలాంటి చురుకయిన భాష.

**పది:** నేను ఎప్పుడూ శంకరాచార్యుల గురించి మాట్లాడాలను కుంటాను. ఆదిశంకరాచార్యుల గురించి. అంతే కానీ యిప్పటి శంకరచార్యుల గురించి కాదు. నేను అతని సుప్రసిద్ధ గ్రంథంపై మాట్లాడ్డానికి నిర్ణయించుకున్నాను కూడా. అది వివేక చూడామణి. కానీ చివరిక్షణంలో - మీకు తెలుసు కదా! నేను తతిక్కమనిషినని, మాట్లాడకూడదనుకున్నాను. కారణం చిన్నదే ఆ పుస్తకంలో ప్రేమ కన్నా తర్కం ఎక్కువ. నేను ఆ తర్కంతో బాధపడాలి. పైగా అది చిన్న పుస్తకం కాదు. పెద్దది దాన్ని గురించి కనీసం ఎనిమిది నెలలపాటు ఉపన్యసించాలి. అందుకుని మానుకున్నా. మాట్లాడ కూడదనుకున్నా కానీ దాన్ని కూడా గొప్ప పుస్తకాల లిస్టులో చేర్చాను.

వివేక చూడామణిలో అక్కడక్కడా వజ్రాలు, పూలు, నక్షత్రాలు వున్నాయి. వాటిమధ్య బ్రాహ్మణులకు సంబంధించిన చాలా చెత్తాచెదారం దట్టంగా వుంది. పేరుకుంది. దాన్ని నేను భరించలేను కానీ ఆగ్రంథం చాలా గొప్పది. చాలా రాళ్ళూ రప్పలూ, మట్టీ వుందని వజ్రాలగనికి తిరస్కరించడం తెలివితక్కువ పని!

పదకొండు ఈ సీరీస్‌లో చివరిది. హజ్రత్ మహమ్మద్ ఖురాన్. ఖురాన్ వున్నది చదవడానికి కాదు, పాడడానికి. దాన్ని చదివితే నువ్వు దాన్ని కోల్పోతావు. పాడితే దాన్ని బహుశా గ్రహిస్తావు.

ఖురాన్‌ను రాసిన వ్యక్తి మేధావి కాదు. తాత్వికుడు కాదు మహమ్మద్ పూర్తిగా చదువురానివాడు. తనపేరును కూడా చదవలేనివాడు. రాయలేనివాడు. కానీ దైవశక్తిని సొంతం చేసుకున్న వాడు. అతని అమాయకత్వం వల్ల అతను పాటను ఎన్నుకున్నాడు. పాడాడు. అదే ఖురాన్.

నాకు అరబిక్ రాదు. కానీ నేను ఖురాన్ అర్థం చేసుకుంటాను. లయను అవగాహన చేసుకోగలను. లయలోని సౌందర్యాన్ని అర్థం చేసుకోగలను. అరబిక్ శబ్దాల లయను గ్రహించగలను. అర్థమెవడికి కావాలి? నువ్వొక పువ్వును చూసి నపుడు, దీనికి అర్థమేమిటి? అని అడుగుతావా? ఒక జ్వాల చాలు. దాని అందమే దాని అర్థం. అది అర్థరహితం కావచ్చు. కానీ లయాత్మకమయితే అది అర్థవంతమే!

కాబట్టి ఖురాన్ కూడా అంతే! నేను దేవుడుకి కృతజ్ఞతలు చెప్పాలి ఎందుకంటే ఆయన లేడని నన్ను అనుమతించినందుకు, దేవుడు లేడు. కేవలం అభివ్యక్తి వుంది. ఎవరూ నన్ను అనుమతించలేదు, ఇన్‌షా అల్లా! ఖురాన్‌తో బాటు ఈ సీరీస్‌ని ముగించగలిగినందుకు దేవునికి కృతజ్ఞతలు.

ఖురాన్ అద్భుతమైంది, అర్థరహితమైంది. ప్రత్యేకమైంది నిర్హేతుకమైంది మానవజాతి చరిత్రలోనే దాని స్థానం అలాంటిది!

# ఆరవ సమావేశం

వుత్తరంలో రాసేశాకా పి.యస్. అంటామ్. అట్లాంటి పోస్ట్‌స్క్రిప్ట్, గత సమావేశంలో నేను నా లిస్టులో చేర్చాలనుకున్న యాభయి పుస్తకాలకి యిది ముగింపు అన్నాను కానీ అది నిర్హేతుకం. నా వుద్దేశంలో ముగింపు అంటే సమాప్తి కాదు, అది అంకెను వుద్దేశించింది. నేను యాభయి అని ఎందుకను కున్నానంటే అది మంచి నెంబరు. ఏమైతేనేం? వ్యక్తి అన్నవాడు ఏదో ఒకటి నిర్ణయించాలి. అన్ని నిర్ణయాలూ నిర్హేతుకాలే. కానీ మనిషి వుద్దేశిస్తే దేవుడు వద్దంటాడట. దేవుడు–ఎవరయితే లేదో అతను.

ఈ సీరీస్‌కి యిది ముగింపు అని నేను అన్నవెంటనే గుంపు నన్ను చుట్టుముట్టింది. జయదేవుని గీతాగోవిందం, మేడం బ్లా బ్లా బావట్‌స్కీ ద సీక్రెట్ డాక్ట్రిన్. నాకు తెలిసినా నేను గుర్తుపట్టలేని చాలా మంది అట్లాంటి వాళ్ళను లిస్టులో చేర్చడం దేవుడికెరుక! వాళ్ళందర్తో ఇది ముగిసింది, లిస్టు పరిసమాప్తి ఐంది అనగానే అందరూ అదృశ్యమయ్యారు.

అప్పుడు నేను పట్టలేని ఆనందంతో జీసెస్ మాటల్లో సత్యాన్ని గ్రహించారు. నెమ్మదిగలవారు అదృష్టవంతులు. వాళ్ళకోసం దేవుని రాజ్యం వుంది! అంతే కాదు జీసెస్ యింకో మాటలన్నాడు చివర్లో నిల్చున్న వాళ్ళు అదృష్టవంతులు - చివర్లో వున్న వాళ్ళు- తోయని వాళ్ళు - తొయ్యడమెందుకు? నిలబడి ఎదురుచూడొచ్చు కదా! గుంపు మాయమయ్యాకా అదృష్టవంతుల్ని చూశాను. అందువల్ల పోస్టు స్క్రిప్టులో వాళ్ళని చేర్చాను.

నన్ను నేనే నమ్మలేకపోయాను. బుద్ధుని 'దమ్మ పదాన్ని' చర్చలేదంటే నమ్మకం కలగడం లేదు. గౌతమ బుద్ధుడు చివర్లో నిశ్శబ్దంగా కూచుని వున్నాడు. నేను గౌతమబుద్ధుని ప్రేమించినంతగా ఎవర్నీ ప్రేమించలేదు. నేను నా జీవితమంతా అతని గురించి మాట్లాడుతూనే వున్నాను. ఇతర్ల మీద మాట్లాడుతున్నా అతని గురించి మాట్లాడాను అది గుర్తుంచుకోండి. ఇది ఒక 'పశ్చాత్తాపప్రకటన'. బుద్ధుని ప్రసక్తి లేనిదే నేను జీసెస్ గురించి మాట్లాడలేను, బుద్ధుని ప్రసక్తి లేనిదే మహమ్మద్ గురించి మాట్లాడలేను. ప్రత్యక్షంగానో, పరోక్షంగానో అతని ప్రసక్తి వుంటుంది. బుద్ధుని గురించి నేను చెప్పకుండా వుండడం అసాధ్యం. అతను నా రక్తం, నా అస్తికలు, నా సమస్తం. అతను నా నిశ్శబ్దం,

నా గానం నేను ఆయన అక్కడ నిశ్శబ్దంగా కూచుని వుండడం చూసి గుర్తు తెచ్చుకున్నాను. కనీసం నేను క్షమాపణలు కూడా చెప్పలేదు. అది క్షమాపణల కతీతమైంది.

దమ్మపదమంటే సత్యమార్గం. మరింత కచ్చితంగా చెప్పాలంటే సత్యం నడిచిన పాదముద్రలు, వైరుధ్యం గమనించారా?

లోపలికి రావడం

బయటికి వెళ్ళడం

నీటి పక్షి

ఎట్లాంటి జాడల్నీ వెనక వదిలి పెట్టదు

దానికి ఎట్లాంటి మార్గదర్శి అవసరం లేదు

సత్యం గురించి మాట్లాడలేము. అక్కడ ఎట్లాంటి అడుగుజాడలు లేవు పక్షులు ఆకాశంలో సాగుతాయి. ఎట్లాంటి జాడల్ని వదలవు. బుద్ధులు ఆకాశంలో పక్షులు. కానీ బుద్ధులు ఎప్పుడూ వైరుధ్యాల గుండా మాట్లాడతారు. కానీ అదయినా అద్భుతమయిన విషయమే. ఎందుకంటే కనీసం వాళ్ళు మాట్లాడతారు. తమతో తాము విరోధించకుండా మాట్లాడరు. నీతో విరోధించకుండా సత్యం మాట్లాడరు. మాట్లాడకుండా వుండడంలోనూ వైరుధ్యం. ఎందుకంటే నువ్వు మాట్లాడకుండా వుండడానికి ప్రయత్నిస్తే అక్కడే నీ నిశ్శబ్దం కూడా ఒక అభివ్యక్తే అవుతుంది. అక్కడ మాటలుండవంతే. అభివ్యక్తి అయితే వుంటుంది.

బుద్ధుడు తన గొప్ప గ్రంథానికి 'దమ్మపదమని' పేరు యిచ్చాడు అందులో అన్నీ వ్యతిరేకతలపైన వ్యతిరేకతలేవున్నాయి. అతన్లో ఎన్ని వైరుధ్యాలు న్నాయంటే నన్ను నమ్మండి, అతన్ని నేను తప్ప ఎవరూ ఓడించలేరు బహుశా అతను కూడా నన్ను ఓడించడంలో ఆనందిస్తాడనుకోండి. తండ్రి కూడా ఎప్పుడో ఒకసారి కొడుకు చేతుల్లో ఓడిపోవడానికి యిష్టపడతాడు. తండ్రి రొమ్ముపై విజేతగా కొడుకు కూచుని వుంటే కొడుకు విజయాన్నే తండ్రి అనుమతించడం జరుగుతుంది. తమల్ని ప్రేమించిన వాళ్ళందరి చేత బుద్ధుడు ఓడిపోవడాన్ని అనుమతిస్తారు. నా శిష్యులు నన్ను ఓడించడాన్ని నేను అనుమతిస్తాను. నన్ను దాటి వెళ్ళడాన్ని అనుమతిస్తాను. శిష్యుడు నన్ను పరివర్తనకు లోను చెయ్యడానికి మించిన అద్భుతమైన, ఆనందరకమైన విషయం యింకోటి వుండబోదు.

బుద్ధుడు 'దమ్మపద' నించి ఆరంభించాడు. అతను చేయబోయేది అదే చెప్పలేనిదేదయితే వుందో దాన్ని అతను చెప్పుతున్నాడు. అవ్యక్తాన్ని వ్యక్తీకరిస్తున్నాడు. అందువల్ల దమ్మపదం, శిఖరాయమానమైంది.

బుద్ధుడు కూచోవడాన్ని నేను చూశాను. యితరుల్ని కూడా చూశాను. నిశ్శబ్దంగా నిలబడివుంటుంది. అతని శిష్యులు అతని పుస్తకాన్ని పట్టుకుని వుంటారు, అతను కాదు.

**రెండోది:** జిన్‌సూత్ర – విజేత సూత్రాలు. జిన్ అందమైనపదం అంటే గెలిచినవాడు. తనను తాను జయించినవాడు.

నేను ఈ సూత్రాల మీద ఎన్నో సంపుటాల ఉపన్యాసాలిచ్చాను. అవింకా యింగ్లీషులోకి అనువదింపబడలేదు. ఒక విషయం మాత్రం చెప్పదలచుకున్నా నేను జిన్ సూత్రాల్ని, పోస్ట్ స్క్రిప్ట్‌లో చేర్చాలనుకుంటున్నా.

ఎవ్వరూ మహావీరుడి అంత నిశ్శబ్దంగా వుండరు. అంత నగ్నంగా వుండరు. కేవలం నిశ్శబ్దం మాత్రమే అంతా నగ్నంగా వుంటుంది. గుర్తుంచు కోండి. నేను బట్టల్లేకుండా అనడం లేదు, నగ్నంగా అంటున్నాను. రెండు పదాలు పూర్తిగా భిన్నమైనవి. 'బట్ట లేకుండా' అన్నది సెక్స్‌కు సంబంధించింది. 'నగ్నంగా' అన్నది బహిరంగమైంది, సున్నితమైంది, నిరాటంకం. పసిబిడ్డ  'బట్టల్లేనిది' కాదు కేవలం నగ్నమైంది. మహావీరుని నగ్నత్వంలో సౌందర్యముంది.

ఆయన తన సూత్రాల్ని ఎవరితోనూ చెప్పలేదని అంటారు. సన్నిహితులైన కొందరు ఆయన పక్కన కూచుని వాటిని విన్నారు. కేవలం విన్నారు. అది అద్భుతమయిన విషయం! ఆయన సన్నిహితులయిన పదకొండు మంది ఒకే పదాన్ని విని అది రికార్డు చెయ్యడానికి అర్థమైందని భావించారు మహావీరుడు బహిరంగంగా ఏమీ చెప్పలేదు.

జెన్ సూత్రాలు ప్రపంచంలో ఏ యితర గ్రంథం కన్నా పూర్తిగా భిన్నమయిన రీతిలో రాయబడ్డాయి. గురువు నిశ్శబ్దంగా వున్నాడు. పదకొండు మంది శిష్యులు ఒకరి తరువాత ఒకరు విన్నారు. ఒకే పదాన్ని పదేపదే విన్నారు. అందుకని దాన్ని రాసిపెట్టారు. ఆ రకంగా జిన్ సూత్రాలు ఆవిర్భవించాయి. ఎంత అద్భుతంగా ఆవిష్కరింపబడిన గ్రంథం. అంత అద్భుత ఆరంభం ఏ గ్రంథానికీ వుండదు. గొప్పకాంతిని నింపుకున్న, గొప్ప విజేతకు చెందిన శాస్త్రీయత నింపుకున్న గ్రంథం.

**మూడు:** నేనో మనిషిని చూశాను. కానీ  గుర్తుపట్టలేదు, విచిత్రమైన వ్యక్తి అనుకున్నాను. వేల జన్మలగుండా ఎన్నో మార్గాల గుండా ప్రయాణించాను. ఎంతోమంది మనుషుల్తో, ఎన్నో శాఖల గుండా సాగాను. ఎవరీమనిషీ! గుర్తుపట్టలేకపోతున్నానే! అతను గురువు కాదు, అందువల్ల అతన్ని గుర్తుపట్ట లేకపోతున్నా. కానీ అతను చేర్చుకోదగినంత సౌమ్యంగానే వున్నాడు. నాకు ఎప్పుడూ అతని పుస్తకమంటే యిష్టమే. మొదటి యాభయి

ఒక్క పుస్తకాల్లో అతన్ని ఎందుకు చేర్చలేదో అంతుపట్టలేదు. అతను గ్రీకు 'కజాన్‌జాకిస్! అతను 'ద జోర్బా ద గ్రీక్' రచయిత. అతని పేరును ఎట్లా పలకాలో కూడా నాకు తెలీదు. కానీ 'జోర్బా ద గ్రీక్' మాస్టర్ పీస్, ఆ గ్రంథాన్ని రాసిన వ్యక్తి బుద్ధుడు కాడు, మహావీరుడు కాడు ఏ క్షణంలోనైనా కూడా వాళ్ళలా మారేవీలున్న మనిషి.

అతను సిద్ధంగా వున్నాడు. పరిణితి చెందాడు, అతని రుతువు కోసం ఎదురు చూస్తున్నాడు. జోర్బా నా ప్రేమ వ్యవహారం. నేను విచిత్రమయిన మనుషుల్ని యిష్టపడతాను. జోర్బా చాలా విచిత్రవ్యక్తి, నిజమైన వ్యక్తి కాడు. కేవలం కాల్పనిక వ్యక్తి, నా మేరకు అతను వాస్తవికవ్యక్తి. కారణం అతను ఎపిక్యూరస్, చార్వాకుడు యింకా సమస్తమయిన భౌతికవాదుల ప్రతినిధి, వాళ్లకి ప్రాతినిథ్యం వహించడమే కాదు, వాళ్ళ చక్కని సారాంశం.

ఒక సందర్భంలో జోర్బా తన బాస్‌తో 'బాస్! నీకు అన్నీ వున్నాయి. కానీ నువ్వు జీవితాన్ని కోల్పోయావు. కారణం నీలో అన్నీ వున్నాయి. కానీ కానీ వేపకాయంత వెర్రిలేదు. నీకు కొంత తిక్క వుంటే నీకు జీవితమంటే ఏమో తెలిసివస్తుంది అన్నాడు.

నేను అతన్ని అర్థం చేసుకోగలను. అతన్నే కాదు, అన్ని కాలాల్లోని జోర్బాల్ని అందర్నీ వాళ్ళ 'పిచ్చి'తో బాటు అర్థం చేసుకోగలను. నేను దేనిలో నయినా, కొంతను ఎప్పుడూ నమ్మను. నేను పిచ్చివాణ్ణి పూర్తిగా, సంపూర్ణంగా, పిచ్చివాణ్ణి, నువ్వు కొద్దిగా పిచ్చివాడయితే నువ్వు జీవితాన్ని కొద్దిగానే అర్థం చేసుకోగలవు. కొద్దిగా అర్థం చేసుకోవడం కన్నా ఏమీ అర్థం చేసుకోకపోవడం మేలు.

జోర్బా, పేదవాడయిన జోర్బా, చదువురాని జోర్బా, కూలివాడు. అతను బాగా బలంగా, దృఢంగా, కొద్దిగా తలతిక్కగా వుండాలనుకుంటా. కానీ అతను తాన యజమానికి గొప్ప సలహా యిచ్చాడు 'కొద్దిగా తిక్కగా' వుండమన్నాడు. నేనయితే పూర్తిగా పిచ్చివాడుగా వుండాలంటాను. ధ్యానంలో పూర్తి పిచ్చితనం వీలవుతుంది. లేకుంటే లాభంలేదు. నువ్వేమీ పొందలేవు, సాధించలేవు. అందుకనే నేను కొత్తపేరు పెట్టాను 'జోర్బా ద బుద్ధా'.

జోర్బా ద బుద్ధా నేను సమన్వయించింది. కాజుంట్‌జాకస్ గొప్ప సృజనాత్మక రచన. కానీ అతనింకా చీకట్లో నేవున్నందుకు నేనతని పట్ల సాను భూతి ప్రకటిస్తాను. కజుంట్ జాకిస్! నీకు బాస్ అవసరం. కొద్దిగా ధ్యానం. లేకుంటే నీకు జీవితమంటే ఏమిటో తెలీదు.

**నాలుగు:** నేను అద్భుతమయిన ఒకవ్యక్తిని చూశాను. అతని గురించి మాట్లాడాను. కానీ ఆ యాభయిమంది లిస్టులో అతన్ని గురించి ప్రస్తావించలేదు. అతని పేరు

అల్–హిల్లాజ్–మన్సూర్. అల్‌హిల్లాజ్ పుస్తకం రాయలేదు అతనివి కొన్ని స్టేట్‌మెంట్లు వున్నాయి. లేదా ప్రకటనలు అందాం. అల్‌హిల్లా జ్ లాంటి అహంలేని వ్యక్తులు మాత్రమే ప్రకటనలు చేస్తారు.

'అనల్ హక్!, వంటి ప్రకటనలు చేస్తారు.

'అనల్‌హక్' అన్నది అతని ప్రకటన. అంటే, నేనేదేవుణ్ణి, యింకో దేవుడు లేడు. మహమ్మదీయులు అతన్ని క్షమించలేదు. అతన్ని చంపేశారు. కానీ అల్‌హిల్లాజ్‌ని చంపడం వీలుపడుతుందా! అది అసాధ్యం, వాళ్ళు అతన్ని చంపుతున్నప్పుడు కూడా అతను నవ్వుతున్నాడు.

ఎవరో అడిగారు 'ఎందుకు నవ్వుతున్నావు?' దానికతను, ఎందుకంటే మీరు నన్ను చంపడం లేదు, మీరు కేవలం నా శరీరాన్ని చంపుతున్నారు. నేను మళ్ళీ మళ్ళీ చెబుతున్నాను. నేను నా శరీరాన్ని కాను అనల్‌హల్! నేను దేవుణ్ణి!

ఇట్టింటి వ్యక్తులు భూమిలో పుట్టిన మణులు. అల్–హిల్లాజ్‌మన్సూర్ ఎట్లాంటి పుస్తకమూ రాయలేదు. అతని ప్రేమికులు, స్నేహితులు కొందరు అతని మాటల్ని సేకరించి పెట్టారు. నేను అతని అనుచరులు అన్నమాట వాడలేదు. కారణం అనుచరుల్ని అతను అనుమతించడు అతను కేవలం ప్రేమికుల్ని, స్నేహితుల్ని మాత్రమే అనుమతిస్తాడు

సారీ! అతన్ని గురించి పూర్తిగా మరచిపోయాను. నాకది మంచిది కాదు. కానీ అల్–హిల్లాజ్! నువ్వు నా యిబ్బందిని గ్రహించాలి. నువ్వు విన్నవాటి కన్నా నేను ఎక్కువ పుస్తకాలు చదువుకున్నాను. వందవేల పుస్తకాలు, అంటే లక్షకు పైగా పుస్తకాలు చదువుకున్నాను. వాటినించీ యాభయి పుస్తకాల్ని ఎంపిక చెయ్యాలంటే ఎంత కష్టమో వూహించు. నేను కేవలం కొన్నిట్నే ఎన్నుకున్నాను. సహజంగా చాలా వదిలేయాల్సి వుంటుంది. నా కళ్ళలో నీళ్ళు కదుల్తూ వుండగా వదిలేయాల్సి వుంటుంది. నాకయితే వాటిని కూడా చేర్చాలని వుంది. నిన్ను పోస్టుస్క్రిప్టులో రికార్డు చేశాను.

**ఐదు**: ఈ మనిషి అతికొద్దిమందికి తెలుసు. కారణం చిన్నదే. అతను ఏమీ రాయలేదు, ఏమీ మాట్లాడలేదు. మహాకాశ్యపుడు. అతని గురించి తెలిసిందల్లా ఒక చిన్ని సందర్భం. చిన్ని సంఘటన.

ఒకరోజు బుద్ధుడు తన ఉదయపు ఉపన్యాసం కోసం వచ్చాడు. చేతిలో పద్యం ధరించి వచ్చాడు. కూచుని ఒక్క మాట కూడా మాట్లాడకుండా నిశ్శబ్దంగా పద్మంకేసి చూస్తున్నాడు. సమావేశమందిరంలోని వేలమంది సన్యాసులు ఆశ్చర్యంతో చూస్తున్నారు.

యిట్లాంటి అనుభవం కాళ్ళకు కొత్త ఎందుకంటే బుద్ధుడు ఎప్పుడూ దేనినీ చేతిలో పట్టుకుని సమావేశ మందిరానికి రాలేదు. అట్లాంటిది పద్మాన్ని పట్టుకుని వచ్చాడు. రెండోది ఎప్పుడూ మందిరానికి వచ్చిన వెంటనే మాట్లాడ్డం ఆరంభించేవాడు. కేవలం పద్మం కేసి చూస్తున్నాడు. ఆయన కేమయినా పిచ్చెక్కిందా అని కొందరనుకున్నారు. ఒక్క వ్యక్తి మాత్రం ఏమీ అనుకోలేదు. పైగా నవ్వాడు. అతనే మహాకాశ్యపుడు. బుద్ధుడు తలెత్తి చూసి మహాకాశ్యపుణ్ణి పిలిచి ఆ పద్మాన్ని అతని చేతికి యిచ్చాడు.

సభను వుద్దేశించి, ఉపన్యాసం ముగిసింది. మీకు అర్థమైందేదో అది మీకు యిచ్చాను. మహాకాశ్యపునికి అర్థమైంది అతని కిచ్చాను. మీతో సంవత్సరాల కొద్దీ మాటలతో మాట్లాడాను, మీరు అర్థం చేసుకోలేదు. నేను నిశ్శబ్దంగా ఈ రోజు మాట్లాడాను. మహాకాశ్యపుని నవ్వు ఆ నిశ్శబ్దాన్ని అర్థం చేసుకున్నానని చెప్పింది అన్నాడు. ఒక రహస్య మార్గంలో వారసుడు కనిపించాడు. మహాకాశ్యపుడు బుద్ధుని వారసుడయ్యాడు. విచిత్రం!

మహాకాశ్యపుని శిష్యులు కొన్ని విషయాలు రాసి పెట్టి అవి మహాకాశ్య పునికి చెందినవన్నారు. అది ఆయన పుస్తకమన్నారు. నిజానికి వాటిని ఆయన రాయలేదు, లేదూ మేము రాసిపెట్టామని ఏ శిష్యుడూ చెప్పలేదు. అవి 'అజ్ఞాత' రచయితలవి. కానీ ఎవరు రాసినా అవి అపూర్వ సౌందర్య భరితాలు. అద్భుత మైనవి. కొన్ని శకలాలు నిండు చంద్రుని కొన్ని కాంతివంతమైన ముక్కలు. వాటన్నిట్ని ఒకచోట చేర్చితే పూర్ణచంద్రుడవుతాడు. వాటి ఒకచోట చేర్చే రహస్యమే ధ్యానం.

మహాకాశ్యపుని అనుసరించే సంప్రదాయం జెన్. జెన్ మొదటి గురువు ఆయన. ధ్యానానికి మొదటి గురువు. చిత్రం! కనీసం బుద్ధుడు కాడు! మహా కాశ్యపుడు కారణం బుద్ధుడు నలభయేళ్ళ పాటు వుపన్యసించాడు. మహాకాశ్య పుడు ఉపన్యసించలేదు. అతను చేసిన పనల్లా నవ్వడం. దాన్ని మీరు ఉపన్యాస మనుకోవచ్చు. అది వేరు. అది మాట్లాడిన మార్గం, అది చెప్పిన తీరు ఈ అనంత అస్తిత్వం ఒక జోకు.

ఈ అనంత అస్థిత్వాన్ని మీరు జోకుగా అవగాహన చేసుకుంటే మీకు అర్థమైనట్లు. అంతకు మించిన అవగాహన లేదు. అంతకు మించిన జ్ఞానోదయం లేదు. తక్కిందంతా కృత్రిమమైంది.

దేవగీత్! నాకు నెంబరెంతో గుర్తుచేస్తావా! పోస్టుస్క్రిప్ట్‌లో కూడా నాకీ సమస్య తప్పేట్లు లేదు, మరణానంతర రికార్డులోనూ యిది తప్పేట్లు లేదు "నెంబర్ ఆరు ఓషో".

'ఓకే' మరణానంతరం అనడం ఎంత అద్భుతమైన సంగతి నేను నిజంగా

చనిపోయాను. అందుకనే నేను అదృష్టవంతుణ్ణి అనడానికి నిన్ను అనుమతించాను. ఒకవేళ నేను చనిపోకపోతే నన్నిప్పుడే అదృష్టవంతుడని అనకు.

**ఆరు:** నేను హెర్మన్‌హెస్‌ని చూశాను. అతను జ్ఞానోదయం పొందిన వ్యక్తి కాడు. జ్ఞానోదయాన్ని దాటివెళ్ళిన వాళ్ళ గురించి ఏం చెప్పేది? అతను చాలా సాధారణమయిన మనిషి. కవిత్వం విమానంతో ప్రయాణిస్తూ అతను ప్రపంచంలోని గొప్ప పుస్తకాల్లో ఒకటి రాశాడు. అది 'సిద్ధార్థా'.

నిజానికి గౌతమబుద్ధుని నిజమైన పేరు సిద్ధార్థుడు. గౌతమ అన్నది అతని కుటుంబనామం. బుద్ధ అన్నదానికి మేల్కొన్నవాడు అని అర్థం. అతని తల్లిదండ్రులు పెట్టిన పేరు సిద్ధార్థా. జ్యోతిష్కుల్ని సంప్రదించి ఆ పేరు పెట్టారు. అది చాలా అందమైన పేరు. సిద్ధార్థా అన్నా కూడా అర్థాన్ని అందుకున్నవాడని అర్థం అర్థవంతమయిన జీవితాన్ని అందుకున్నవాడని అర్థం. అతనికి ఆ పేరు పెట్టాలనుకున్న అందరూ వివేకవంతులయి వుండాలి.

హెర్మెన్‌హెస్ 'సిద్ధార్థ' నవలలో బుద్ధుని కథనే విభిన్న రీతితో వివరించాడు బుద్ధుని జీవితాన్నే రాశాడు. అద్భుతంగా రాశాడు. కానీ సిద్ధార్థుడు కాలేదు. మామూలు రచయితగా మిగిలాడు. నోబుల్ ప్రైజ్ వచ్చింది. కానీ అదంత పెద్దవిషయం కాదు. నువ్వు బుద్ధునికి నోబుల్ ప్రైజ్ ఇవ్వలేవు. యిస్తే ఆయన నవ్వి దాన్ని పక్కన పడేస్తాడు.

కానీ ఆ పుస్తకం అద్భుతమైంది. గాఢమైంది. అందుకని చేర్చా.

**ఏడవది:** సాంప్రదాయికమయిన యూదుమతంలోనూ కొందరు జ్ఞానోదయం పొందినవాళ్ళున్నారు. కొంతమంది జ్ఞానోదయాన్ని దాటినవాళ్ళు కూడా వున్నారు. వాళ్ళలో ఒకడు బాల్ షెమ్ తోవ్! అతన్ని చేర్చడానికి వీలు కాకుంటే నన్ను నేను మన్నించలేను. అప్పుడు నేను క్షమాపణలు కోరడానికి ఎవరూ వుండరు.

బాల్‌షెమ్ తోవ్! తోవ్, అన్నది అతని పట్టణం పేరు. అతని పేరు బాల్ షెమ్. అతని గురించి నేను మాట్లాడాను. హసీడిజం ప్రసక్తి వచ్చినపుడు అవసరమయినదేదీ నేను వదిలిపెట్టలేదు.

నేను తావొ, జెన్, సూఫీ, హసీడిజాల గురించి ఉపన్యసించాను, నేను సంప్రదాయ వాదిని కాను గనక నాకు యిష్టమయిన కోణంలో ఉపన్యసిస్తాను.

నాకు మ్యాపు అక్కర్లేదు.

నన్ను మళ్ళీ గుర్తు చెయ్యనివ్వండి

లోపలికి రావడం

బయటికి వెళ్ళడం

నీటి పక్షి

ఎట్లాంటి జాడల్ని వెనక వదిలి పెట్టదు.

దానికి ఎట్లాంటి మార్గదర్శి అవసరం లేదు.

బాల్‌షెమ్ ఎట్లాంటి 'వివరణల గ్రంథమూ' రాయలేదు. మార్మిక ప్రపంచంలో ఆ పదమే పనికిమాలింది. కానీ అతను అద్భుతమైన కథలు రాశాడు. వుదాహరణకి ఒక కథ చెబుతాను, అతని అభిరుచి తెలుస్తుంది.

ఒక స్త్రీ బాల్‌షెమ్ దగ్గరికి వచ్చింది. ఆమెకు పిల్లల్లేరు ఆమెకు పిల్లలు కావాలి. ఆమె మాటిమాటికి బాల్‌షెమ్‌ని యిబ్బంది పెట్టేది 'మీరు దయదలిస్తే ప్రతీదీ వీలవుతుంది. నాపట్ల కనికరించండి. నాకు బిడ్డకావాలి,

చివరికి ఆమెతో బాల్‌షెమ్ బాగా విసిగిపోయాడు ఆమెను చూసి, నీకు అబ్బాయి కావాలా! అమ్మాయి కావాలా! అని అడిగాడు ఆ స్త్రీ పట్టలేని ఆనందంతో 'అబ్బాయి కావాలి' అంది బాల్‌షెమ్, ఐతే యీ కథ విను. మా అమ్మకూ్కడా పిల్లల్లేరు. ఆమె పట్టణంలోని రబ్బీని పిల్లలు కావాలని పట్టి పీడించింది. చివరికి ఆ రబ్బీ మరయితే నాకొక అందమయిన టోపీ పట్రా, అన్నాడు. మా అమ్మయింటికి వెళ్ళి మంచి టోపీ అల్లి తీసుకుని రబ్బీ దగ్గరికి వచ్చింది.

ఆ టోపీ చాలా అందంగా వుంది. అందుకని మా అమ్మ. దీని కోసం నువ్వేమీ నాకు తిరిగి యివ్వాల్సిన పన్లేదు. మీరు ఈ టోపీలో ఎంతో అందంగా కనిపిస్తున్నారు. నాకు మీ పట్ల ఎంతో గౌరవం కలిగింది. మీరు నాతో అంగీకరించకున్నా నేను ఆమోదం తెలుపుతున్నాను అంది. రబ్బీ! నీకు ధన్యవాదాలు అంది. మా అమ్మ అక్కడ నించీ యింటికి వెళ్ళిపోయింది. మా అమ్మ గర్భవతి ఐంది. నేను కడుపులో పడ్డాను అన్నాడు బాల్‌షెవ్.

ఆ మాటల్తో ఎంతో సంతోషించిన స్త్రీ అయితే నేను వెళ్ళి రేపు టోపితో తిరిగి వస్తాను అంది. బాల్‌షెవ్ మరుసటిరోజు ఆమె తెచ్చిన టోపీ తీసుకుని కనీసం కృతజ్ఞత కూడా ప్రకటించలేదు. ఆ స్త్రీ వెళ్ళిపోయింది. ఎన్నో రోజులు ఎదురుచూసింది. గర్భవతి కాలేదు. ఒకరోజు వచ్చి, ఏదీ బిడ్డ? అంది. బాల్‌షెమ్, బిడ్డ గురించి మరచిపో. నాకు ఆ టోపీ ఎంతో అందంగా వుంది. నీకు కృతజ్ఞతలు చెప్పాను. నేను నీకు అలా చెప్పాలి.

యింతకుముందు కథ చెప్పాను కదా! గుర్తుందా? అక్కడ స్త్రీ తిరిగి ఎట్లాంటి ప్రతిఫలాన్ని ఆశించలేదు, అందువల్ల ఆమెకు సంతానం కలిగింది. నాలాంటి సంతానం కలిగింది. అన్నాడు.

యింకా, నువ్వేమో ఏదో పొందాలన్న కోరికతో వచ్చావు. ఈ టోపీని యిచ్చి బాల్‌షెవ్‌లాంటి కొడుకును కోరుకుంటున్నావా? అదంతా మరచిపో, అన్నాడు. మళ్ళీరాకు, అని పంపేశాడు చాలా విషయాలు వుంటాయి. వాటిని కేవలం కథల ద్వారానే చెప్పగలం. బాల్‌షెమ్, మౌలిక నిబంధన.

బాల్‌షెమ్, కథల గుండా రూపొందింది హసీడిజం, ఆ కథలు అద్భుతమయిన, అందమయిన పూలు. హసీడిజంతో పోల్చదగిందేదీ యూదులు ప్రపంచానికి యివ్వలేదు. హసీడిజం యూదుమతంలో చిన్నిపాయ కానీ యిప్పటికీ సజీవంగా సాగుతోంది.

**ఎనిమిది:** ఫరీద్. యింతకు ముందు నేను చెప్పింది యితన్ని గురించే మాట్లాడింది యితన్ని గురించే కానీ యింగ్లీషులో కాదు, హిందీలో. ఫరీద్ సూఫీ మార్మికుడు. కబీర్, నానక్‌లకు సమకాలికుడు. అతనంటే నాకిష్టం. అతని పాటల్లో అతన్ని ఫరీదా అని పిలుచుకున్నాడు. అతను ఎప్పుడూ తనతోనే మాట్లాడేవాడు. ఎవర్నీ వుద్దేశించేవాడు కాదు. అతను ఎప్పుడూ 'ఫరీదా! నువ్వు వింటున్నావా? మేలుకో! ఫరీదా ఈ పని చేయి, ఆ పనిచేయి! హిందీలో ఫరీద్ పేరును వుపయోగించినపుడు అది గౌరవనీయంగా వుంటుంది. ఫరీదా అని అంటే గౌరవంగా వుండదు. సేవకుల్ని అలా పిలుస్తారు. ఫరీద్ తను యజమాని గనక తనని ఫరీదా అని పిలుచుకుంటాడు. శరీరం సేవకుడు.

అక్బర్ చక్రవర్తి అతని పాటలు వినడానికి ఫరీద్ దగ్గరికి వచ్చేవాడు. అక్బర్ ఒకసారి ఒక బహుమతిని అందుకున్నాడు. చాలా విలువైన బహుమానం. ఒక జత కత్తెర్లు. అవి వజ్రాలతో తాపడం చేసినవి. అక్బర్ వాటికి యిష్టపడ్డాడు. ఆ విలువైన బహుమతిని అక్బర్ ఫరీద్‌కు యిచ్చాడు. ఫరీద్ ఆ విలువైన కత్తెర్లను తిరిగి అక్బర్‌కే యిచ్చి, వీటివల్ల నాకు ఉపయోగం లేదు. మీరేదయినా బహుమతి నాకు యివ్వదలచుకుంటే నాకో సూది యివ్వండి అన్నాడు.

అక్బర్ ఆశ్చర్యపడ్డాడు. సూది ఎందుకు? అని అడిగాడు ఫరీద్, ఎందుకంటే కత్తెర చేసేపని వస్తువుల్ని ముక్కలుగా కత్తిరించడం, సూది చేసేపని ముక్కల్ని కలిపి కుట్టడం. నా పని కత్తెర చేసే పని కాదు, సూది చేసేపని. నేను విషయాల్ని కలుపుతాను, దగ్గరికి చేరుస్తాను అన్నాడు.

ఫరీద్ సిగ్మండ్ ఫ్రాయిడ్‌తో, సైకోఎనలిస్టుల్తో అంగీకరించే వాడుకాడు. ఎందుకంటే సైకో ఎనాలసిస్ బంగారు కత్తెర, ప్రతిదాన్నీ ముక్కలు చేసేది. అతను అస్సాగియోలితో సైకోసింధసిస్‌తో ఆమోదించేవాడు. విషయాల్ని ఒకటి చేయడం, దగ్గరికి చేర్చడం అతనికిష్టం. నా కన్నీళ్ళు చూశావా! అవి ఫరీద్ కోసం. ఫరీదా అవును.... ఫరీదా. అతనికి ఎట్లాంటి గౌరవమూ అక్కర్లేదు. అతను కన్నీళ్ళను అర్థం చేసుకోగలడు, బంగారు కత్తెర్లను కాదు. అయ్యో! అక్బర్ ఫరీద్ కాళ్ళమీద పడి కన్నీళ్ళు పెట్టుకుని రోదించాడు. అదే గురువుకి దొరికే నిజమైన బహుమానం.

ఫరీద్ పుస్తకమేమీ రాయలేదు. అవి ప్రజలు రాసిపెట్టారు. అతని పాటలు అసాధారణమయినవి, అందమయినవి. వాటిని వినాలి. పంజాబీలో పాడాలి అతను పంజాబ్‌లో నివసించాడు. అతని పాటలు పంజాబీభాషలో వున్నాయి. హిందీలో కాదు. పంజాబీ హిందీకన్నా భిన్నమైంది. హిందీ తేలిక యింది. అది పోతుంది. వ్యాపారస్థుని భాష. పంజాబీ కత్తిలాంటిది. అది సైనికుడి భాష. అది దూసుకుపోతుంది. ఫరీద్ పాటల్ని పంజాబీలో వింటే అవి నీ గుండె, నెరెలు చీలుతుంది.

నేను పంజాబ్‌లో ప్రయాణిస్తున్నపుడు నేను జనాల్ని చూసి, నా కోసం ఫరీద్‌ని గానం చేయండి అని అడిగాను. ఒకోసారి ఫరీద్‌ని పాడడానిక్కూడా ఎవరయినా గాయకుడు సిద్ధపడేవాడు. ఫరీద్‌ని ఎట్లా గానం చెయ్యాలో వాళ్ళకు తెలుసు ఆ అద్భుతమయిన గాయకులు.... ఆ అద్భుతమయిన క్షణాలు... పంజాబీభాషకు దాని ప్రత్యేకత దానికుంది. ప్రతి భాషకూ ప్రత్యేక లక్షణముం టుంది. కానీ పంజాబీ భాష కచ్చితంగా ఖడ్గమే. దాన్ని పదును పెట్టాల్సిన పన్లేదు.

తొమ్మిది : నేను తొందర్లో వున్నాను. ఎందుకంటే నా 'సమయం' సమీపిస్తోంది లేదా అప్పుడే ముగిసింది. ఎందుకంటే గుడియా వస్తోంది. నీదయినా, నాదయినా సమయం ముంచుకు రావడం ఎంత విషాదం! అదే క్రమబద్ధంగా వుండకూడదు సాపేక్షంగా వుండాలి. నా సమయం ఆ చట్టాన్ని, నియమాన్ని అనుసరించదు. అది ఐన్‌స్టీన్ సాపేక్షాన్నీ అనుసరించదు. అది అనంతం. అట్లా కాదని నాకు తెలుసు. అందుకని తొందరపడుతున్నా. నేను తొందరలో వున్నా కూడా రిలాక్స్‌గా వుంటానని నీకు తెలుసు.

**తొమ్మిది:** యింకో కవి. యింకో గాయకుడు. యింకో డాన్సర్. పూర్తిగా భిన్నమయిన లక్షణమున్న యింకో వ్యక్తి. శివుడు-అతని గ్రంథం విజ్ఞాన భైరవతంత్ర నేను దాని గురించి మాట్లాడాను. అది చాలా చిన్ని పుస్తకం. కేవలం వంద పన్నెడు సూత్రాలు. ఒకపుస్తకంలో ఒక పేజీలో వాటిని రాయొచ్చు. నేను వాటిపై మాట్లాడినవి ఐదు సంపుటాలున్నాయి. వేలపేజీలు,

ద బుక్ ఆఫ్ ద సీక్రెట్స్. అంత గాఢ సాంద్రత గలిగిన పుస్తకం మరొకటి లేదు. ప్రతి సూత్రమూ ఒక పద్ధతి కలిగిందే.

దేవగీత్ దయచేసి ఆటంకం కలిగించకు. నా పని నన్ను పూర్తి చెయ్యనీ! వాళ్ళు కుర్చీలో కూచున్న వ్యక్తిని పేషెంట్ అంటారు. డాక్టర్లని పేషెంట్లుగా వుండమని వుపన్యసిస్తారు. ఆషూ! నువ్వు డాక్టర్ కాదు గనుక నువ్వు బాధ పడాల్సిన పనిలేదు. ఏ స్త్రీ కూడా భయపడదు. యితర్లని భయపడేలా చేస్తుంది. అది వేరే విషయమనుకో. చూడండి చివరికి 'గుడియా' కూడా నవ్వుతోంది. పద్ధతి కలిగిన ఇంగ్లీషు స్త్రీలో అది అరుదయినవిషయం.

మంచిది! నవ్వు ఎప్పుడూ మంచిదే! నా కిష్టం! ఐతే మీరు ఏడ్చినా, నవ్వినా నాపని మాత్రం పూర్తి చేయాలి. ఈ కుర్చీలో కూచున్న మనిషికా పట్టింపు లేదు. నేను పువ్వు కన్నా మెత్తటివాడిని, రాయి కన్నా కఠినుణ్ణి, నేను రెండూ స్పష్టతకోసం మీకా విషయం చెప్పాలి. మొదట నేను రాయిని దాంతో మీ బుర్ర బద్దలు చేస్తాను. నేను మీ కోసం తామరపువ్వుని కాను. కానీ మీరు చేస్తున్నపని అద్భుతమైంది.

**పది:** నేనెప్పుడు ఉమా స్వాతి గురించి అతని పుస్తకం గురించి మాట్లాడాలనుకుంటాను. ఉమాస్వాతి ఒక మార్మికుడు. కానీ చాలా పొడిపొడి మార్మికుడు. ఈ క్షణం నా పెదాలున్నంత పొడిగా, ఏమాత్రం తడిలేకుండా, అతను కేవలమయిన దాని గురించి తడిలేని ఐనా నిజమైన విశ్లేషణాత్మక రచన చేశాడు. అతని పుస్తకం 'తత్వసూత్ర' కేవలం వాస్తవం అని దాని అర్థం.

దేవగీత్ మధ్యలో మాట్లాడకు. నీకు నీ యంత్రాల గురించి ఎక్కువ తెలుసునని నాకు తెలుసు. నీ చైతన్యం గురించి కూడా నాకు తెలుసు విషయమది. తత్వస్త్రా, అద్భుతగ్రంథం. ఎప్పటికప్పుడు దానిపై మాట్లాడాలనుకుంటూ వాయిదా వేస్తూ వస్తున్నాను. అది మరీ మాథమాటికల్ 'కుందకుందాస్' 'సమయ సార్ లాంటిది' జైన మార్మికుల రచనలన్నీ అలా తడిలేకుండా వుంటాయి.

లక్ష్మి మంచి స్థలాన్ని ఎన్నుకుంది. కచ్! మహావీరుడు, కంద్‌కుంద, ఉమాస్వాతి వీళ్ళందరూ కచ్‌ని యిష్టపడ్డారు. మరినాకో! ఎంతదురదృష్టం! నేనెప్పుడూ హిమాలయాల్లో నివాసముండాలని కోరుకుంటాను. కానీ నా జనం కోసం నేను హిమాలయాల్లో నివాసముండాలనే ప్రయత్నం విరమించుకున్నాను.

బుద్ధునికి, బోధిధర్మునికి, ఒషోకి యిలా జరగలేదు. ఉమర్ ఖయ్యాంకి,

ఖలీల్‌జిబ్రాన్‌కి, మిఖాయిల్ నైమీకి యిట్లా జరగలేదు. నాకు మాత్రమే యిట్లా జరిగింది. అక్కడ రహస్యముందని నాకు తెలుసు. నేను కచ్‌ని హిమాలయాల్లా అందంగా తీర్చిదిద్దాలి. ఒకటయితే ఖచ్చితం. నేను ఎక్కడున్నా, ఎట్లాంటి సవాళ్ళు ఎదురయినా నేనున్న ప్రదేశాన్ని అద్భుత సౌందర్యభరితంగా రూపొందిస్తాను.

**పదకొండు:** చివర్ది– నా వుద్దేశంలో ఈ రోజుకి, రేపటి గురించి ఎవడికి తెలుసు చివర్ది ఎంత అద్భుతమయిందంటే దాన్ని మరచిపోయినందుకు నేను మంచివాణ్ణి అయి వుండాలి. వినండి. నేను పిచ్చివాణ్ణి కాదు, దాన్ని మరచిపోయినందుకు మంచి వాణ్ణయివుండాలి. దాన్ని మరచిపోవడం కన్నా పిచ్చివాణ్ణి కావడం మేలు చివర్లో కాదు. మొదట గుర్తు తెచ్చుకోవాల్సింది 'సాంగ్ ఆఫ్ నరోపా'.

నేను దాన్ని గురించి మాట్లాడలేదు. దాన్ని గురించి చెప్పడానికేమైనా వుందా అనుకున్నాను. అయితే అది నా హృదయంలో వుంది. ఎందుకు గుర్తు చేశానంటే నన్ను ప్రేమించేవాళ్ళు దాన్ని వెతుకుతారు. ఆ కవిత్వాన్ని, పాటను, నాట్యాన్ని పరిశోధిస్తారు.

అది నాది కూడా!

ఓం మణిపద్మేహమ్

పద్మంలో మణి

నా ఆనందంతో కలిపి యిద్దరికీ థాంక్సు!

# ఏడవ సమావేశం

నవ్వు నోట్‌బుక్ తెరిచినట్లు నాకు వినపడింది. ఇప్పుడు యిది నా సమయం నా సమయానికి గంటకు అరవయి నిముషాలు కాదు. ఎంతయినా కావచ్చు. అరవై, డెబ్బయి, ఎనభై, తొంభై, వంద..... సంఖ్యల్ని దాటికూడా వుండవచ్చు. అది నా గంట అయినపుడు అది నాకు లోబడి వుంటుంది.

పోస్ట్ స్క్రిప్ట్ కంటిన్యూ . ఈ రోజు చెప్పే మొదటిపేరు పాశ్చాత్యులు వినేవుండరు. మలూకా, అతను ఒక ప్రత్యేకమయిన మార్మికుడు. అతని పూర్తి పేరు మలూక్‌దాస్. అతను పసివాడయినట్లు తనని తాను మలూకా అని పిలుచుకుంటాడు. అతను పసివాడే.

నేను అతని గురించి హిందీలో వుపన్యసించాను. అతన్ని యితర భాషల్లోకి అనువదించడానికి చాలాకాలం పడుతుంది. కారణం మలూకా చిత్రమయిన వ్యక్తి, రహస్యమయినవ్యక్తి, మీరు ఆశ్చర్యపోతారు. యిండియాలాంటి దేశంలో ఎందరో వ్యాఖ్యాతులు, మేథావులు, పండితులు వున్నారు. కానీ ఎవరూ మలాక్ దాసును వ్యాఖ్యానించలేదు. కారణం అది చాలాకష్టం. అతను నాకోసం ఎదురుచూశాడు. నేను అతని మొదటి వ్యాఖ్యాతని. ఎవరికి తెలుసు? బహుశా చివరి వాణ్ణీమో!

**ఉదాహరణ:** అజ్‌గర్ కరాయ్ నా ఛకారీ పంచీ కరాయ్ న కామ్, దాస్‌మలూకా కహిగయే సబ్ కే దాతారామ్ యిప్పుడు దాన్ని అనువదించడానికి ప్రయత్నిస్తాను.యథాతథంగా కాదు. కానీ దాని బాధ్యత నాది కాదు. ఎందుకంటే బలహీనమయిన ఇంగ్లీషుకు అంతశక్తి లేదు.

మలుకా అంటున్నాడు! పాము బతకడానికి పనిచేయాల్సిన పన్లేదు లేదూ పక్షి వుద్యోగం చెయ్యాల్సిన పన్లేదు. ఎందుకంటే ఉనికి అన్నిటికీ అన్నీ సమకూర్చింది.

అతను జోర్బా యిష్టపడే వ్యక్తి. కొద్దిగా వెర్రి, ఎక్కువగా ధ్యానం వున్నవాడు అతను ధ్యానంలో ఎంత గాఢమయినవాడంటే అతనంటాడు.

మాలా జపోన్ న కర్ జిభ్యా జపోన్ నరాం, సుమిరన్ మేరా హరి కరేన్ మైన్ పాయా బిస్రాం.

**అతను:** నేను దేవుని పేరు జపించను. జపమాల తిప్పను. నేనసలు ప్రార్థించను. అట్లాంటి పనికిమాలిన పనుల్ని చేయను వాస్తవానికి దేవుడు నా పేరు గుర్తుంచుకుంటాడు. నేనాయన్ని గుర్తుంచుకోవాల్సిన పన్లేదు.

చూశారా! కొద్దిగా వెర్రి, ఎక్కువ ధ్యానం. అతను జ్ఞానోదయాన్ని దాటి వెళ్ళిన వ్యక్తి అని చెప్పడానికి నాకు ఎలాంటి సందేహం లేదు

**రెండు:** సిక్కుల గ్రంథం గురుగ్రంథ సాహిబ్. దాన్ని ఒక వ్యక్తి రాయలేదు. అందుకని రచయిత పేరు చెప్పలేను. తరతరాలుగా దాన్ని తయారు చేశారు. ఎన్నో చోట్ల నించీ విషయాన్ని సేకరించి రూపొందించారు ప్రపంచంలో అదొక్కటే అట్లాంటి గ్రంథం. ఓల్డ్ టెస్ట్‌మెంట్ యూదులది, న్యూటెస్ట్‌మెంట్ క్రిస్టియన్లది. భగవద్గీత హిందువులది, దమ్మపద బౌద్ధుల్ది. జిన్‌సూత్ర జైనులది. కానీ గురుగ్రంథ సాహిబ్ ఒకటే వీలయినన్ని చోట్ల నించీ విషయాల్ని సేకరించిన ఏకైక గ్రంథం. అన్ని మతాల నుండి గ్రహించిన గ్రంథం. మొండితనం లేదు. ఆహ్వానం అన్నిటికీ. గురుగ్రంథమంటే గురువుల గ్రంథం! లేదా పుస్తకాలకే గురువు అందులో కబీర్, నానక్, ఫరీద్ విభిన్న సంప్రదాయాలకు చెందిన ఎందరెందరో మార్మికులున్నారు. ఎన్నెన్నో నదులు సముద్రంలో కలిసినట్లు గురుగ్రంథ సాహెబ్ సముద్రం.

నేను ఒకే ఒక నానక్ వాక్యాన్ని అనువదిస్తాను. అతను పునాదులు వేసినవాడు. అతని మాటలు గురుగ్రంథ సాహెబ్‌లో వున్నాయి. అతను శిక్కుల మొదటి గురువు తరువాత తొమ్మిదిమంది వరుసగా వున్నారు. సిక్కుల మతాన్ని పదిమంది గురువులు సృష్టించారు. అది అసాధారణమయిన కారణం ప్రతి యితర మతం ఒకే గురువు సృష్టించింది.

నానక్, సత్యం, అంతిమ సత్యం అవ్యక్తం, కాబట్టి నన్ను మన్నించండి. నేను దాన్ని గురించి మాట్లాడలేను కానీ పాడగలను. మీరు సంగీత భాషను అర్థం చేసుకోగలిగితే అప్పుడు మీ హృదయతంత్రి కదుల్తుంది. ఆ కాంతి ప్రసారం మాటల్ని దాటింది.

గురుగ్రంథ సాహిబ్ – 'సిక్కులు సాహిబ్' అని ఎందుకంటారంటే వాళ్ళాగ్రంథాన్ని ఎంతో గౌరవిస్తారు. అది సజీవమయినట్లు, గురువు శక్తిగా భావిస్తారు అయితే పుస్తకం పుస్తకమే గురువు వెళ్ళిపోతే పుస్తకం చనిపోతుంది. పదం మరణిస్తుంది. అందువల్ల జనం అద్భుతమయిన శవాన్ని తయారుచేస్తారు. యితర మతాల వాళ్ళు చేసినట్లే. కాబట్టి మతమన్నది ఎప్పుడో ఒకసారి మాత్రమే సజీవంగా వుంటుంది. గురువు బతికివున్నపుడు

మాత్రమే బతికి వుంటుంది. గురువు మరణించాకా క్రమంగా అది నమ్మకంగా, విశ్వాసంగా, ఒకదాన్ని నమ్మే మతంగా మారుతుంది.

డచ్‌పార్లమెంట్ 'కల్ట్స్ అండ్ క్రీడ్స్'ని పరిశోధించమని ఒక కమీషన్‌ని నియమించింది. సహజంగా ఆ లిస్టులో మొదట నేనుంటాను. హాలెండ్‌లో వున్న నా జనంతో కమీషన్‌కు యిట్లా చెప్పమన్నాను. మేము మీ కమీషన్‌కు ఎట్లాంటి సహకారం యివ్వం. ఎందుకంటే మేము ఎట్లాంటి కల్టేకు, క్రీడ్‌కు సంబంధించిన వాళ్ళంకాము. మీరు చెప్పేవాటిలో జడాయిజం, క్రిస్టియానిటీ, హిందూ వగైరాలు చేరుతాయి.

కమీషన్ ఎంతో ఆందోళనకు గురయింది. వాళ్ళు హాలెండ్‌లోని ఆరంజ్ జనాలకి వుత్తరం రాసి 'దయచేసి మాతో సహకరించండి' అని కోరారూ. నా మనుషులు మళ్ళీ ఏం చెయ్యమంటారు?' అన్నారు. నేను, మీరు ఏం చెయ్యాలో యింతకు ముందే చెప్పాను. మతానికి సంబంధించిన చైతన్యం గురించి పరిశీలించడానికి వాళ్ళొక కమీషన్ వేసే దాకా వాళ్ళకు సహకరించకండి అన్నాను.

ఎంత అసంబద్ధమో చూడండి. డచ్ పార్లమెంటు క్రిస్టియన్ డెమోక్రాటిక్ పార్టీ సభ్యుల్తో నిండింది. కమీషన్‌ను నియమించిన వాళ్ళు వాళ్ళే. వాళ్ళే కల్ట్. వాళ్ళే క్రీడ్, గురువు బతికి వున్నపుడే మతం సజీవంగా వుంటుంది. నేనింకా బతికేవున్నాను.

పదిమంది గురువుల ప్రవచనాల సంకలనగ్రంథం గురుగ్రంథ సాహెబ్. వాళ్ళు జ్ఞానోదయం పొందినవాళ్ళు. దాంతో పోల్చదగిన గ్రంథం లేదు. నానక్ 'ఏక్ ఓంకార్ సత్నామ్' అన్నాడు. అవ్యక్త మొక్కటే సత్యమన్నాడు. మన తూర్పున అంటే ప్రాచ్యంలో ఓం, ఓంకార్, అంటాం. అదే సత్యం శబ్దరహితశబ్దం శబ్దం నిష్క్రమించిన తర్వాత వచ్చేశబ్దం-ఏక్ ఓం కార్ సత్నామ్.

మూడోది : మేబుల్ కాలిన్స్ గంథ్రం 'లైట్ ఆన్‌ద పాత్ '

ఉన్నతికి ప్రయాణించదలచుకున్న ఎవరయినా 'లైట్ ఆన్‌దపాత్' అర్థం చేసుకోవాలి. అది చిన్నిపుస్తకం. కొన్ని పేజీలుంటుంది. విలువని బట్టి చూస్తే బృహద్గ్రంథంతో సమానం. గొప్ప గంథ్రం. ఆశ్చర్యమెక్కడంటే అది ఆధునిక కాలంలో రచింపబడింది. మేబుల్ కాలిన్స్ అన్న రచయిత ఎవరో ఎవరికీ తెలీదు. ఆ రచయిత తనపేరు పూర్తిగా కూడా రాయలేదు. కేవలం ఎమ్.సి. అని రాసింది. కొంత మంది మిత్రుల ద్వారా ఆమె పేరు తెలిసింది.

ఈ ఎమ్.సి.ఎవరు? కారణం నేను అర్థం చేసుకోగలను. రచయిత కేవలం ఒక

వాహిక, ఆ రచన ముఖ్యం. సూఫీ, కిర్ద్ వాటి గురించి చెప్పాను. జనాల్ని నడిపే చైతన్యం, శక్తి ముఖ్యం.

ఎమ్.సి. దివ్యజ్ఞాన సమాజానికి చెందిన రచయిత . అతను కావచ్చు ఆమె కావచ్చు. ఆ రచయిత స్త్రీయ, పురుషుడా నాకు తెలీదు. అది ముఖ్యం కాదు.... కానీ ఆ పుస్తకం ఎంతో ఉపయోగకరం.

**నాలుగు:** నేను పర్‌ఫెక్ట్ ఓకే! నువ్వేం ఆందోళన పడవద్దు, నెంబర్ కరక్టే. అనుకోకుండా ఎప్పుడయినా ఓసారి అలా జరుగుతూ వుంటుంది. నాలుగోవ్యక్తి కాశ్మీర్ స్త్రీ లల్లా. కాశ్మీరీలు ఆమెను ఎంతగా ప్రేమిస్తారంటే వాళ్ళకు రెండే పదాలున్నాయి. ఒకటి అల్లా రెండు లల్లా, అన్నారు.

కాశ్మీరీలు తొంభయి తొమ్మిది శాతం మహమ్మదీయులు. వాళ్ళు తమకు రెండే పదాలు ఒకటి అల్లా, రెండు లల్లా అన్నారు.

లల్లా ఎలాంటి పుస్తకమూ రాయలేదు. ఆమెకు చదువు రాదు కానీ చాలా సాహసవంతురాలు. ఆమె జీవితమంతా నగ్నంగా వుంది. వందల ఏళ్ళ క్రితం ప్రాచ్యంలో జరిగిన విషయమని గుర్తించాలి. ఆమె చాలా అందమైంది. కాశ్మీరీలు చాలా అందంగా వుంటారు. భారత్‌దేశంలో నిజంగా అందమయిన వాళ్ళు వాళ్ళు ఒక్కరే. మోసెస్ వెతికిన చివరి తెగ. వాళ్ళు ప్రాథమికంగా యూదులు.

మోసెస్ తన ప్రజలకి యిజ్రాయిల్ వైపు మళ్ళించినపుడు ఒక తిక్క వున్న వ్యక్తి యిజ్రాయిలే ఎందుకు? అనుకున్నాడు. పిచ్చివాడు ఎంతయినా పిచ్చివాళ్ళే. అక్కడ సంజాయిషీ వుండదు. మోసెస్ తన ప్రజలకోసం ఒక ప్రాంతాన్ని అన్వేషిస్తున్నాడు. ఎడారిలో నలభయ్యేళ్ళపాటు అన్వేషించాడు, అప్పుడు యిజ్రాయిల్‌ని కనిపెట్టాడు. ఆ మధ్యలో తన మనుషుల్లా ఒక తెగని కోల్పోయాడు. ఆ తెగజనం కాశ్మీర్‌కు వచ్చారు.

కొన్ని సార్లు కోల్పోవడం కూడా అదృష్టం కిందకే వస్తుంది వాళ్ళని మోసెస్ కనిపెట్టలేకపోయాడు. వాళ్ళని వెతుకుతూ కాశ్మీర్ వచ్చాడు అక్కడే చనిపోయాడు. అతని సమాధి యిజ్రాయిల్‌లో లేదు కాశ్మీర్‌లో వుంది.

చిత్రం. మోసెస్  కాశ్మీర్‌లో చనిపోయాడు. జీసెస్ కాశ్మీర్‌లో చనిపో యాడు. నేను చాలాసార్లు కాశ్మీర్  వెళ్ళాను. కాశ్మీర్ చూసిన వ్యక్తి ఆహా! నేను యిప్పుడు యిక్కడ ఈక్షణమే చనిపోతే ఎంత బాగుండు!' అనుకుంటాడు అది జీవించడానికి అద్భుతమయిన అందమయిన ప్రదేశం.

కాశ్మీరీలు అందమైనవాళ్ళు, సాటిలేని సౌందర్యవంతులు. లల్లా కాశ్మీర్ స్త్రీ. చదువురానిది. కానీ పాడేది, ఆడేది. ఆమె కొన్ని పాటలు మనకు దొరుకుతున్నాయి. వాటిని నా పోస్ట్ స్క్రిప్ట్‌లో చేరుస్తున్నా.

**ఐదు:** యింకోమార్మికుడు, గోరఖ్, తాంత్రికుడు. సమర్థుడయిన వ్యక్తిని గోర్‌ఖ్‌దందా అంటారు. అంటే గోరఖ్ చేసే పని అని అర్థం. జనం ఎవడి పనిలో వాడు మునిగివుండాలి అంటారు. గోరఖ్ అన్ని దిశల్లో దిక్కుల్లో సాగాడు.

గోరఖ్ పూర్తి పేరు గోరఖ్‌నాథ్. అది శిష్యులు పిలుచుకునే పేరు నాథ్ అంటే పతి. లోపలి రహస్యాలలోకి అడుగుపెట్టే తాళం చెవుల్ని గోరఖ్ అందించడు. ఏవి చెప్పాలో అవన్నీ చెప్పాడు. ఒక మార్గంలో ఆయన ఆగిపోయాడు.

కానీ ప్రపంచం సాగుతూ వుంటుంది. కాబట్టి నేను, ప్రపంచానికి అంతం తెలీదు. నాక్కూడా. నేను వాక్యం మధ్యలో చనిపోతాను నేనేం చెప్పదలచుకున్నానో అని అప్పుడు జనం గింజుకుంటారు. నేను గోరఖ్ నాథుణ్ణి గౌరవిస్తాను. నేను అతని గురించి చాలా మాట్లాడాను కాబట్టి యింకా చెప్పడం అనవసరం.

**ఆరు:** అతను అరుదయిన వ్యక్తి. ఒక్కడు–కానీ రెండు మాస్టర్‌పీస్, సృష్టించాడు. అతను హ్యూబర్ట్ బెనాయిట్. ఆ ఫ్రెంచి వుచ్చారణెలాగో నాకు తెలీదు. నేను లెక్కపెట్టను ఒకమాట యిటూ అటూ అయినంత మాత్రాన కొంపలంటుకుపోవు కాదా!

నా జీవితమంతా తప్పుగా వుచ్ఛరిస్తూనే వున్నా!

ఈ మనిషి హ్యూబర్ట్ బెనాయిట్. నేను అతని మొదటి పుస్తకం, 'లెట్‌గో – గురించి చెప్పాను' నిజానికి అతని మొదటి పుస్తకం అది కాదు. దానికి ముందు 'సుప్రీం డాక్ట్రిన్' అన్న గ్రంథం రాశాడు. నేను దాన్ని కూడా పరిచయం చెయ్యాలనుకున్నాను. దాన్ని గుర్తు తెచ్చుకోకుంటే, చేర్చకుంటే ఏదో లోపమనిపిస్తుంది. అది చాలా అద్భుతమయిన గ్రంథం కానీ చదవడానికి కష్టమైన గ్రంథం చదివినా అర్థం చేసుకోవడం మరీ కష్టం. దాన్ని సరళంగా చెయ్యడానికి అతను వీలయినంత ప్రయత్నించాడు.

**ఏడు:** గొప్ప 'భక్తి' పూర్వమయిన సంఖ్య, అది హిందువుల పవిత్ర దేవుడయిన శివునికి ఆపాదించాలనుకుంటాను. శివుని పేరు మీద చాలా పుస్తకాలున్నాయి. వాటిల్లో చాలా నిజాల కావు. భక్తితో కర్తృత్వాన్ని ఆపాదించినవి.

కానీ ఈ పుస్తకం సాధికారికమయింది. 'శివసూత్రాలు. నేను వాటి గురించి హిందీలో వుపన్యసించాను. యింగ్లీషులో కూడా ఆ గ్రంథం గురించి మాట్లాడా లనుకుంటున్నాను.

సిద్ధం కూడా చేశాను కానీ.... నా గురించి తెలుసుకదా!

శివసూత్రాలు, గ్రంథంలో ధ్యానానికి సంబంధించిన టెక్నిక్‌లు వున్నాయి. ఆ గ్రంథంలో లేని టెక్నిక్‌లు మరే గ్రంథంలోనూ లేవు. శివసూత్రాలు, గ్రంథం ధ్యానానికి బైబిల్ లాంటిది.

ఆషూ, వాళ్ళెందుకు నవ్వుతున్నారో నాకు తెలుసు. వాళ్ళని నవ్వనీ. నేను మెల్లగా, చాలాచాలా మెల్లగా మాట్లాడతాను. అందుకని వాళ్ళు నవ్వు తున్నారు. మంచిదే ఆషూ!ఏప్పుడో ఒకసారి అట్లాంటి మంచి స్త్రీ అరుదుగా దొరుకుతుంది. అందమైన స్త్రీలు ప్రపంచంలో చాలా ఎక్కువ మంది వున్నారు. కానీ మంచి స్త్రీ దొరకడం కష్టం. తెలివి తక్కువవాళ్ళు నవ్వనీ. నా కష్టమయినట్లు నేను మెల్లగా మాట్లాడతాను.

నేను శివసూత్రాల గురించి మాట్లాడాను. యిట్లాంటి పుస్తకం మరొకటి లేదు అసాధారణం. పోల్చడానికి వీలుకానిది.

**ఎనిమిది:** ఒక భారతీయుడు చేసిన, అపూర్వమయిన మార్మికుడి అతడు. ఆవిష్కరణ అతని పేరు గౌరంగ్! గౌరంగ్, అంటే తెల్లనివాడని అర్థం. అతను చాలా అందగాడు అతను నా ముందు నిల్చున్నట్లు అతన్ని చూడగలుగు తున్నాను. తెల్లగా మంచులాంటి తెల్లగా నా ముందు నిల్చున్నాడు. అతనెంత అంతగాడంటే గ్రామంలోని అమ్మాయిలంతా అతన్ని ప్రేమించారు. అతను బ్రహ్మచారిగానే మిగిలిపోయాడు. లక్షలమంది అమ్మాయిల్ని ఒకడే పెళ్ళి చేసుకోలేడు కదా! ఒక్కరు కాదు, లక్షలమందిని! యిప్పుడు తెలిసిందా! నేనెందుకు బ్రహ్మచారిగా మిగిలిపోయానో!

తన సందేశాన్ని గౌరంగ్ నాట్యం ద్వారా, పాటద్వారా వ్యక్త పరిచే వాడు అతని సందేశం మాటల్ది కాదు, పాటల్ది. అతను ఏ పుస్తకమూ రాయలేదు. అతన్ని ప్రేమించే వాళ్ళు అతని పాటల్ని సేకరించారు. గొప్ప విలువైన సేకరణ. అంతకుముందు అంత గొప్ప పని ఎవరూ చేయలేదు. అవంటే చాలా యిష్టం.

**తొమ్మిది:** మళ్ళీ మరో భారతీయమార్మికుడు. మీరు అతని గురించి వినకపోయి వుండవచ్చు. అతన్ని 'దాదూ' అంటారు. అంటే సోదరుడని అర్థం. అతను ఎంత ప్రేమపాత్రుడంటే జనం అతని అసలు పేరు మరచిపోయారు. దాదూగా గుర్తుంచుకున్నారు. అతనివి వేలపాటలున్నాయి. అతను రాసి పెట్టలేదు. తోటమాలి పూలను సేకరించినట్లు అతని పాటల్ని సేకరించినట్లు అతని పాటల్ని సేకరించి పెట్టారు.

నేను దాదూకు సంబంధించి చెప్పిన విషయాలన్నీ సన్యాసుల కందరికీ వర్తిస్తాయి.

అవి రాయడానికి కాక పాడడానికి వుద్దేశించినవి. ఆడదానికి వుద్దేశించినవి. రాయడానికి వుద్దేశించిన వాటికి పరిమితులుంటాయి. పదం పరిమితమయింది. మాటమాటమాత్రమే. పరిమితుల్ని దాటింది ఆకాశం. ఆకాశం నిండుగా నక్షత్రాలుంటాయి. అది సన్యాసుల అనుభవం నేను కూడా ఏమీ రాయలేదు. నాకు సన్నిహితులయిన కొందరికి కొన్ని వుత్తరాలు రాశాను. వాటి గురించి ఆలోచిస్తారనో,నమ్ముతారనో ఆ వుత్తరాలు రాశాను. వాళ్ళు అర్థం చేసుకున్నారో లేదో నాకు తెలీదు. కాబట్టి 'ఎ కప్ ఆఫ్ టీ' ఒక్కడే నేను రాశానని అంటారు. అది వుత్తరాల సంకలనం అవి తప్ప నేను ఏమీ రాయలేదు.

దాదూ పాటలు సంకలించిబడినవి. సేకరించబడినవి. నేను అతని గురించి మాట్లాడాను. అతను వున్నత శిఖరాల్ని అధిరోహించాడు.

పది: చివరిది, అతను చిత్రమయిన మనిషి ఈ నేలమీదన నడిచిన వాళ్ళలో వింతమనిషి అతను సర్మద్. అతను సూఫీ. ఒక మహమ్మదీయ రాజు ఆదేశానుసారం అతన్ని మసీదులో చంపేశారు. కారణం మహమ్మదీయులకు వాళ్ళ ప్రార్థనలో ఒక సూత్రముంది. 'అల్లా లా యిల్ అల్లా' దేవుడు, ఒకడే దేవుడు అది వాళ్ళకు సరిపోదు వాళ్ళకు దానికి అదనంగా యింకొంత కావాలి. వాళ్ళు మహమ్మద్ ఒక్కణ్ణే దేవుడి ప్రవక్తగా ప్రకటించాలని కోరుకుంటారు. 'అల్లాలా ఇల్ అల్లా'

మహమ్మద్ బిస్మిల్లా 'దేవుడు ఒకడే దేవుడు, మహమ్మద్ ఒకడే దేవుని ప్రవక్త.

సూఫీలు రెండో భాగాన్ని కాదంటారు. మహమ్మద్ ఒకడే దేవుని ప్రవక్త అన్నదాన్ని కాదంటారు. అది సర్మద్ చేసిన పాపం. సహజంగానే ఒకడే ప్రవక్తగా వుండడు. మహమ్మద్,జీసెస్, మోసెస్, లేదా బుద్ధుడో వీళ్ళలో ఎవరో ఒకరే దేవుని ప్రవక్తగా వుండరు కదా! భారతదేశానికి సంబంధించిన ఒక మహమ్మదీయ రాజు సర్మగ్‌ను ఆ కారణంగా చిత్రహింసలు పెట్టి చంపేశాడు. మహమ్మదీయ పూజారుల కారణంగా కుట్రల కారణంగా అతనుచనిపోయాడు. అతను చనిపోయేముందు, నా మరణానంతరం కూడా నేను అదే అంటాను. అల్లా లా యిల్ అల్లా. దేవుడు ఒకడే దేవుడు

ఢిల్లీలో వున్న గొప్ప మసీదు జామామసీద్, అక్కడ సర్మద్‌ను చంపేశారు. యిప్పటికీ అక్కడ ఆయన శిలా విగ్రహముంది. అతన్ని అమానవీయంగా చంపారు అతని తలను నరికారు. జామా మసీదు మెట్ల మీద అతని తల దొర్లుకుంటూ పోయింది. అ తల, అల్లా లా ఇల్ అల్లా, అని అతని తల అరవడం అక్కడి వేలమంది విన్నారు.

ఈ కథ నిజమోకాదో నాకు తెలీదు. కానీ అది జరిగే వుంటుంది. జరిగి

తీరాలి. సర్మద్ లాంటి వ్యక్తితో సత్యం రాజీపడాలి. నాకు సర్మద్ అంటే యిష్టం. అతనేమీ పుస్తకం రాయలేదు. అతని ప్రకటనల్ని సంకలించారు. అవి చాలా విలువైనవి. 'దేవుడు ఒకడే దేవుడు. అక్కడ ప్రవక్త లేడు. నీకూ దేవుడికీ మధ్య ఎవరూ లేరు. మధ్యవర్తిలేడు. దేవుడు సూటిగా సరాసరి అందుతాడు. కావలసిందల్లా కొంత పిచ్చి కావలసినంత ధ్యానం.

దాన్ని మించి యింకొంత చెప్పదలచుకున్నాను. కానీ చెప్పను. అది చెప్పరానిది. అది అంతకుముందు కూడా చెప్పబడలేదు, నేను దాన్ని చెప్పను కూడా.

అది యిప్పటికీ అందమైంది
సూర్యాస్తమయంలా
పక్షులు యింటి కొస్తున్నాయి
మొదటి నక్షత్రం మెరుస్తోంది
ఆకాశంలో రంగులు కదుల్తున్నాయి
నా ముఖం మీద
చిరునవ్వు చూశావా?

# ఎనిమిదవ సమావేశం

అన్వేషకుడిగా వుండు

పి.యస్. కంటిన్యూ.

మొదటి పుస్తకం ఫ్రెడరిక్ నీషే ' విల్‌టు పవర్ 'అతను బతికివున్నపుడు దాన్ని ప్రచురించలేదు. అతని మరణానంతరమే ప్రచురింపబడింది. ఆ మధ్య కాలంలో మనం 'గొప్ప'వాళ్ళనుకునే వాళ్ళు ఆ రాత ప్రతి నుంచీ ఎంతో దొంగిలించారు.

ఆల్‌ఫ్రెడ్ ఆడ్లర్ ఒకానొక గొప్ప, సైకాలజిస్టు, ముగ్గురు సైకాలిజిస్టుల్లో, త్రిమూర్తుల్తో ఒకడు. తక్కిన యిద్దరు ఫ్రాయిడ్, యూంగ్. అతను దొంగ. ఆడ్లర్ తన సైకాలజీనంతా నీషే నుంచీ దొంగిలించారు.

ఆడ్లర్ 'మనిషి ప్రాథమిక సహజాతం విల్‌టు పవర్' అన్నాడు. గొప్ప సంగతి మోసం చేస్తున్నది ఎవరు? యిప్పటికీ లక్షల మంది మోసగింప బడుతున్నారు. యిప్పటికీ ఆడ్లర్‌ని గొప్ప వ్యక్తి కిందే జమకడుతూ వున్నాం. అతను పిగ్మీ. అల్పుడు. మరచి పోదగినవాడు.

బెర్నార్డ్‌షా అతని ప్రాథమిక సైకాలజీని నీషే నించీ దొంగిలించాడు. అతను చెప్పిన వన్నీ కేవలం కొన్ని నీషే 'విల్ టు పవర్' లోని వాటిని ఆధారంచేసుకున్నవే.

మన భారతదేశానికి చెందిన గొప్ప సన్యాసి వున్నాడు. అతను ఆడ్లర్, షాలకు మరీ వెనకబడిలేడు. అతని పేరు అరవిందుడు. ఈ తరానికి చెందిన గొప్ప ఆధ్యాత్మిక వేత్తగా లక్షలమంది అతన్ని ఆరాధించారు! అతను 'సూపర్‌మాన్' ఐడియాను 'విల్‌టు పవర్' రాత ప్రతి నించీ కాపీకొట్టాడు. శ్రీ అరవిందుడు మీడియోకర్ స్కాలర్. అంతకు మించి లాగాల్సిన పన్లేదు.

నీషే పుస్తకం అతను చనిపోయిన చాలా సంవత్సరాలు ప్రచురించ లేదు. అతని సోదరి అడ్డు పడింది. ఆమె గొప్ప 'వ్యాపార వేత్త' ఆమె అప్పటికే అచ్చయిన పుస్తకాల్ని అమ్మేది. ఏ సమయంలో 'విల్ టు పవర్' అచ్చేయాలో ఎప్పుడు బాగా అమ్ముడు పోతుందో అంతదాకా ఆమె ఆగింది. ఆమెకు నీషే ఫిలాసఫీతో, మానవత్వానికి అతను చేసిన

సేవతో ఏమీ సంబంధంలేదు

నీషే బతికి వున్నప్పుడు ఈ పుస్తకం ఎందుకు అనువదించలేదు? ఎందుకో నాకు తెలుసు. అది అతని తలకు మించిన పని. అతను జ్ఞానోదయం పొందిన వ్యక్తి కాడు. అతను భయపడ్డాడు. అది అచ్చేస్తే అతనికేమవుతుందో అని భయపడ్డాడు అది విస్ఫోటనాత్మక గ్రంథం! అతనెప్పుడూ దాన్ని తలకింద పెట్టుకుని పడుకునేవాడు. అది ఎవరిచేతుల్లో నయినా పడుతుందేమో, చెడ్డవాళ్ళ చేతుల్లో పడుతుందేమో అని భయపడ్డాడు. జనం అతని గురించి అనుకునేంత ధైర్యస్థుడు కాడతను. పిరికివాడు. అస్తిత్వానికి సంబంధించిన మార్గాలు విచిత్రమయినవి. కొన్ని సార్లు పిరికివాడి మీద కూడా నక్షత్రాల వాన పడుతుంది. నీషే పట్ల అదే జరిగింది

ఆడాల్ఫ్ హిట్లర్ తన పూర్తి ఫిలాసఫీని నీషే నించీ దొంగిలించాడు సరయిన పని చెయ్యడానికి సామర్థ్యం లేనివాడు హిట్లర్. అతను ఎంత బుద్ధిహీనుడంటే అతను యిండియాలో వుండాల్సిన వాడు. జర్మనీలో కాదు. ముక్తానందకు శిష్యుడు కావాల్సినవాడు. అతనికి మంచి పేరు నేను సూచిస్తాను. 'స్వామి యిడియటానంద! అతను అట్లాంటివాడు. మానవజాతి చరిత్రలో సూపర్‌హ్యూమన్ ఇడియట్ ! అతను నీషేను అర్థం చేసుకున్నానని అనుకున్నాడు. నీషేని అర్థం చేసుకోవడం కష్టం. అతను సున్నితమైనవాడు, లోతయినవాడు, బలమైనవాడు. యిడియటానందకు అందనివాడు.

నీషే తనముఖ్య గ్రంథం తన మరణానంతరమే అచ్చుకావాలని ఆశించాడు. నేను అతని మరో గ్రంథం 'దస్ స్పోక్ జరతూష్ట్ర' లెక్కించాను కానీ అది 'విల్‌టు పవర్' ముందుదే. అది తాత్విక గ్రంథం కాదు. క్రమబద్ధంగా రాయబడింది. పేరాగ్రాపులుగా రాయబడింది. అది అచ్చుయినా దాన్ని చాలామంది చదవలేదు. అవిడికి పట్టింది? ఎవడు ప్రయత్నం చేస్తాడు? విల్‌టు పవర్, అర్థం చేసుకోడానికి చాలా ప్రయత్నం అవసంరం. అది నీషే ఆత్మ సారాంశం. పైగా అతను పిచ్చివాడు. అర్థం చేసుకోడానికి మనం పరివర్తన చెందాలి.

ఈ రోజు గుర్తుచేసుకునే మొదటి పుస్తకమిది.

రెండోది: మళ్ళీ నేను పి.డి. ఔస్టెన్ స్కీని గుర్తుచేస్తున్నాను. నేను యిప్పటికే అతని రెండుపుస్తకాలు గుర్తుచేశాను. టెర్టియమ్ ఆర్గానమ్, అతను తన గురువు గూర్జియేఫ్‌ని కలవకముందు రాసింది. గణిత శాస్త్రజ్ఞులకు ఆ గ్రంథం బాగా పరిచితం, కారణం ఔస్‌స్టెన్‌స్కీ ఆ గ్రంథం రాసినపుడు గణిత శాస్త్రజ్ఞుడు. రెండో పుస్తకం 'ఇన్ సర్చ్ ఆఫ్ మిరాకులస్' గూర్జియేఫ్‌తో చాలా ఏళ్ళు వున్న అనంతరం రాసింది.

ఆ రెంటి మధ్య కాలంలో రాసింది ఈ మూడోపుస్తకం. దాన్ని గురించి కొద్దిగానే అందరికీ తెలుసు. దానిపేరు, ఎన్యూ మోడల్ ఆఫ్ ద యూనివర్స్. అది విచిత్రమయిన గ్రంథం

ఔస్‌స్టెన్‌స్కీ గురువు కోసం ప్రపంచమంతా తిరిగాడు. ప్రత్యేకించి ఇండియాలో ఎందుకంటే తెలివితక్కువ తనం జనం యిండియాలో మాత్రమే గురువులు దొరుకుతారు అని అనుకుంటారు. ఔస్ స్టెన్ స్కీ యిండియాలో కొన్నేళ్ళ పాటు తిరిగాడు. పరిశోధించాడు బాంబేలో కూడా గురువు కోసం వెతికాడు. ఆ రోజుల్లో ఈ అద్భుతమయిన గ్రంథం రాశాడు ఎన్యూ మోడల్ ఆఫ్ ద యూనివర్స్! అది కవిదార్శనికత వున్న గ్రంథం. ఎందుకంటే అతను దేని గురించి మాట్లాడుతున్నాడో అతనికి తెలీదు. కానీ అతను చెబుతున్నది సత్యానికి చాలా చాలా చాలా దగ్గరగా వుంటుంది. దగ్గరగా! ఆ సంగతి గుర్తుంచుకోండి. వెంట్రుకవాసి ఐనా అతను వేరుగా వున్నట్లే. అతను అన్వేహిస్తూ, అన్వేషిస్తూ వుంటాడు.

ఈ పుస్తకంలో అతని అన్వేషణ గురించి అతను చెప్పాడు. ఆ పుస్తకం విచిత్రంగా ముగుస్తుంది. మాస్కోలోని ఒక కేఫెటేరియాలో ముగుస్తూంది. అక్కడ అతను గూర్జియేఫ్‌ని కలుస్తాడు. కచ్చితంగా భూమిపై జన్మించిన వాళ్ళలో గూర్జియేఫ్ విచిత్రమైన గురువు. అతను కేఫెటేరియాల్లో కూచుని రాసుకునేవాడు. రాసుకోడానికి ఎట్లాంటి స్థలం! అతను కేఫెటేరియాలో కూచుని వుండేవాడు. జనం తింటూ, మాట్లాడుతూ వుంటే పిల్లలు యిటూ అటూ పరిగెడుతూ వుంటే, వీధిలో శబ్దం వినపడుతుంటే, కారు హారన్లు మోగుతూ వుంటే అంత గందరగోళంలో గూర్జియేఫ్ కిటికీ పక్కన కూచుని అతను తన పుస్తకం, ఆల్ ఆండ్ ఎవ్వెరిథింగ్' రాశాడు.

ఔస్‌స్పెన్‌స్కీ అట్లాంటి వ్యక్తిని చూసి 'ప్రేమ' లో పడ్డాడు. ఎవడా పగలడు? గురువును చూసి ప్రేమలో పడకుండా వుండడం అసాధ్యం! నువ్వు చనిపోతే తప్ప, నువ్వు బండతో చేసిన వాడయితే తప్ప. లేదా నిన్ను సింథటిక్ మెటీరియల్‌తో రూపొందిస్తే తప్ప అతను గూర్జియేఫ్‌ను చూసిన క్షణం. చిత్రం! అతను ప్రపంచమంతా తిరుగుతూ అట్లాంటి కళ్ళకోసం అన్వేషిస్తున్నాడు, దుమ్ములో, ధూళినిండిన యిండియా వీధుల్లో అన్వేషించాడు. చివరకు మాస్కోలో తన యింటి వెనకనున్న కేఫెటేరియాలో కనుక్కున్నాడు!

ఏ న్యూమోడల్ ఆఫ్ ద యూనివర్స్ కవితాత్మకమైంది. కానీ నా దర్శనానికి చాలా దగ్గరగా వచ్చింది. అందుకనే యిందులో చేర్చాను.

**మూడు:** సనాయ్, అతని అద్భుతమయిన ప్రకటనలు జనం సనాయ్‌ని యిష్టపడతారు వాదించరు. వాళ్ళు వాదించాల్సిన పన్లేదు. వాళ్ళ ఉనికే ఆధారం వేరే వాదన ఎందుకు?

రా! వచ్చి నా కళ్ళలోకి చూడు అక్కడ ఎట్లాంటి వాద నకూ ఆస్కారం లేదని నీకు తెలుస్తుంది. అక్కడ కేవలం ప్రకటన వుంటుంది. ప్రకటన ఎప్పుడూ నిజమైందే. వాదనలో తెలివి వుంది కానీ అది ఎప్పుడో కానీ సత్యం కాదు. సనాయ్, నా ఒకానొక ప్రేమ వ్యవహారం. నేను యిష్టపడినా అతిశయించి చెప్పలేను. సనాయ్ సూఫీతత్వ సారాంశం.

యింగ్లీషు పదం సూఫీయిజం అన్న దానికి ఆధారం 'తసావుఫ్' . తసావుఫ్ అంటే స్వచ్ఛమైన ప్రేమ అని అర్థం. సూఫీయిజంలో సూఫీ అంటే ఉన్ని సూఫీ అంటే ఉన్ని కంబడి కప్పుకున్న వాడు. సూఫీలు నల్లని టోపీ, తెల్లటి అంగీ ధరించేవాళ్ళు. తర్కం, హేతువు లేదు. పిచ్చివాడు. అలావుంటాడు 'నా' లాగా వాళ్లు నువ్వు యిష్ట పడినా, ఇష్టపడుకున్నా వాళ్ళు వాళ్ళలాగా వుంటారు. నువ్వు ప్రేమించినా, ద్వేషించినా అలాగే వుంటారు. వాళ్ళ ఎట్లాంటి ప్రత్యామ్నాయాన్ని ఇవ్వరు. నువ్వు వాళ్ళుకు అనుకూలంగానో, వ్యతిరేకంగానో వుంటావు, మరోలా వుండటలేవు. అది మార్మిక ఉల అద్భుతం. నన్ను దగ్గరగా వచ్చి చూసిన వాళ్ళు నాకు మిత్రుడు శత్రువులో అవుతారు చూడండి! నేను కొన్నిసార్లు కవిత్వం కల్లుతాను పిచ్చివాడు ఏమైనా చెయ్యడానికి సమర్థుడు.

సనాయ్, ఎట్లాంటి వాదనలూ లేకుండా కొన్ని ప్రకటనలు చేస్తాడు అతను అది అంతే, అంటాడు. నువ్వు, ఎందుకు?, అని అడగలేవు. అలా అడిగావనుకో 'షటప్! అక్కడ ఎట్లాంటి 'ఎందుకూ' లేదు, అంటాడు

నువ్వు గులాబీ పువ్వుని ఎందుకు?, అని అడగలేవు

నువ్వు మంచుని, ఎందుకు, అని అడగలేవు

నువ్వు నక్షత్రాల్ని ఎందుకు, అని అడగలేవు

అట్లాంటప్పుడు సనాయ్ లాంటి జనాల్ని ఎందుకడుగుతావు?

వాళ్ళు నక్షత్రాల, పూల, మంచు ప్రపంచాలు

వాళ్ళు వాదించరు.

నేను సనాయ్‌ని ప్రేమిస్తాను, మరచిపోను

నేనతన్ని గుర్తుచేసేవాణ్ణి కాను. ఎందుకంటే అతన్ని నాకోసమే అట్టిపెట్టుకుందామనుకున్నాను. నా హృదయంలో దాచుకుందామనుకున్నాను. కానీ పోస్టు స్క్రిప్ట్‌లో నీ హృదయాన్ని కూడా ఆవిష్కరించవచ్చు.

మా నాన్న నాకు వుత్తరాలు ఆ విధంగానే రాసేవాడు. ఆ వుత్తరం చాలా సంక్షిప్తంగా వుండేది. అక్కడ అంతకు మించి రాయడానికి ఏమీ వుండేది కాదు. ఆయన మళ్ళీ

పి.యస్. అని పెట్టి రాసేవాడు. నేను ఆశ్చర్యపడేవాణ్ణి, ఆయన యింకా ఏం మరచి పోయాడా అని, అప్పుడు ఆయన మరేదో విలువైంది అక్కడ రాసేవాడు. అప్పుడు పి.యస్. అక్కడ సరిపోయేదికాదు. అక్కడ మరో పి.పి.యస్.! మైగాడ్! యింకా ఏం మరచిపోయాడా అని ఆశ్చర్యపోయేవాణ్ణి, కానీ చిత్రంగా అప్పటికి వుత్తరంలో రాయని మరో ముఖ్య విషయం ప్రస్తావన వుండేది. పి.యస్. అంటేనే ముఖ్యమయిన విషయం. పి.పి.యస్ అంటే మరింత ముఖ్యమైంది.

మా నాన్న లేరు, కానీ నేనాయన్ని కొన్ని సందర్భాల్లో గుర్తు తెచ్చుకుంటాను. నేను ఆయన్లా ప్రవర్తిస్తున్న క్షణాల్లో హఠాత్తుగా గుర్తు తెచ్చుకుంటాను. నేను ఆయన ఫోటో చూసినపుడు నాకూ డెబ్బయి అయిదేళ్ళ నుకుంటాను. దేవుడి యిష్టాన్ని బట్టి అప్పటికి నేనూ ఆయన్లా వుంటాను. నేను నా చివరిశ్వాస దాకా ఆయనకు ప్రతినిధిగా వుండడానికి సంతోషిస్తాను.

దేవరాజ్! –నేను దేవగీత్‌కు బదులుగా దేవరాజ్ అని పొరపాటున పిలవడం లేదు కదా! నా వుద్దేశంలో దేవరాజ్ – నువ్వా సంగతి గుర్తు తెచ్చు కోవాలి. అనారోగ్యంలో కూడా నా శరీరం అచ్చం నా తండ్రి శరీరంలా పనిచేస్తుంది. ఆ విషయంలో నేను గర్విస్తాను. మా నాన్న ఆస్మాతో బాధపడ్డాడు. నేను ఆస్మాతో బాధపడినప్పుడల్లా ఈ శరీరం నా తండ్రి నించి వచ్చిందని తలచుకుంటాను. ఆయన డయాబెటిక్ అందువల్ల నేనూ. ఆయనకు మాట్లాడ్డం యిష్టం. నా జీవితమంతా నేను మాట్లాడ్డం తప్ప ఏమీ చెయ్యలేదు. నేను అన్ని విధాలా అతని కొడుకుని.

అతను గొప్ప తండ్రి. ఆయన నా తండ్రి అనికాదు ఎందుకంటే అతను తండ్రి అయినా అతని గొప్ప అతని కొడుకు పాదాల్ని తాకి అతని శిష్యుడయ్యాడు. అది ఆయన గొప్పతనం. అప్పటి దాకా ఏ తండ్రీ ఆ పని చెయ్యలేదు. ఈ మొరటు ప్రపంచంలో ఆ పని మళ్ళీ జరుగుతుందని అనుకోను. అది అసాధ్యం. తండ్రి, కొడుకు శిష్యుడుగా మారడం బుద్ధుని తండ్రి అసహనంగా భావించాడు. నా తండ్రి క్షణం కూడా అలా భావించలేదు.

అసలు బుద్ధుని తండ్రి బుద్ధుని శిష్యుడు కావడం చాలా సులభం. ఎందుకుంటే బుద్ధుడు ఫలానా మతాన్ని సృష్టించబోయేవాడు. పైగా సన్యాసి, నా లాంటి వాడికి శిష్యుడు కావడం చాలా కష్టం. నేను ఎట్లాంటి గుర్తింపు పొందిన మతానికీ చెందిన వాణ్ణి కాను. ఆ విషయానికి సంబంధించి నాకు ఎంతో సంతృప్తి. ఏదో ఒక కేటగిరీకి చేరడం నాకు అసహ్యం. అట్లాంటి సన్యాసుల్ని స్వర్గంలో చూస్తే వెంటనే నేను అక్కణ్ణించి వెనక్కి

మళ్ళుతాను. వాళ్ళని భూమిలో కావలసినంత మందిని చూశాను. నేను సన్యాసిని కాను. పూర్తిగా వేరయిన మనిషిని నన్ను జోర్బా ద బుద్ధా అని పిలుచుకుంటాను.

నా మొండితనం తెలిసి, గౌరవనీయమయిన అన్ని చోట్లనించీ నేను తీవ్ర విమర్శలు ఎదుర్కొన్నానని, అందరూ నన్ను ఖండించారని తెలిసికూడా ఆయన నా శిష్యుడయ్యాడు. అదీ ధైరమంటే. సాటిలేని సాహసం. ఆయన మొదటిసారి నా పాదాల్ని తాకినపుడు నేను ఆశ్చర్యపోయాను. నేను ఏడ్చాను-నా గదిలో అనుకోండీ-అందువల్ల ఎవరూ చూడలేదు ఆ కన్నీళ్ళు యిప్పటికీ నా కళ్ళలో మెదుల్తాయి. నన్ను సన్యాసిగా స్వీకరించమని ఆయన అన్నపుడు నేను నమ్మలేదు. ఆ క్షణంలో నేను నిశ్శబ్దంగా వుండిపోయాను. అవునని కానీ కాదని కానీ అనలేదు. కేవలం మౌనంగా వుండిపోయాను. షాక్‌తిన్నాను. ఆశ్చర్యపోయాను. ఆశ్చర్యం తన్నుకుపోయిందంటారే! అలా యింతకూ నెంబరెంత? ఆషూ! నిన్ను కాదు. నువ్వు నెంబర్నని దాటిపోయావు. కాస్త నెండర్ల వెనక నన్ను తచ్చాడనీ

'తరువాతి నెంబరు నాలుగు, ఓషో!'

తరువాతి నెంబరు నాలుగు - మంచిది. నువ్వు తెలివైనవాడివి. నువ్వు మూడు, అనలేదు. నువ్వు, 'తరువాతి నెంబరు నాలుగు' అన్నావు. నువ్వు నన్ను మోసగించలేవు. నువ్వు మూడు అంటే నేను మూడు నించీ ఆరంభిస్తాను, ఆ సంగతి నీకు తెలుసు. ఓకే ఎప్పుడయినా ఒకసారి నా శిష్యులు వాళ్ళ మార్గంలో వాళ్ళు వెళ్ళడానికి అనుమతిస్తాను.

నాలుగు! నాలుగో పేరు డయోనిసియస్. నేను అతని ప్రకటనల గురించి ఉపన్యసించాను. అవి అతని శిష్యులు సేకరించిన శకలాలు. డయోనిసియస్ లాంటి వ్యక్తుల్ని జనం మరచిపోకూడదని నేను అతని గురించి వుపన్యసించాను అటువంటి వ్యక్తులు నిజమైన మనుషులు.

నిజమైన మనుషుల్ని వేళ్ళలో లెక్కపెట్టవచ్చు. వాస్తవాన్ని ముఖాముఖి ఎదుర్కొన్నవాడే నిజమైన మనిషి. బాహ్యంగానే కాదు, ఆంతరంగికంగా కూడా. డయోనిసియస్ గొప్ప బుద్ధుల ప్రపంచానికి చెందినవాడు. నేను మళ్ళీ అతని కొన్ని ప్రకటనల్ని గుర్తుతెస్తాను. నేను దాన్ని పుస్తకం అనను. పుస్తకమంటే కొన్ని శకలాలు కాదు, అంకెలకు మించి.

**ఐదు:** ఈ సీరీస్‌లో ఒక వింత వ్యక్తి తటస్థపడ్డాడు. పుస్తకం పేరు అట్ ద ఫీట్ ఆఫ్ ద మాస్టర్. రచయిత పేరు జిడ్డుకృష్ణమూర్తి అని యిచ్చారు. తనకా పుస్తకం రాసినట్లు గుర్తు లేదని కృష్ణమూర్తి అన్నాడు. అది చాలా కాలం క్రితం రాయబడింది. కృష్ణమూర్తికి పదేళ్ళవయసు వున్నపుడు అది వచ్చింది అతనికి గుర్తుండే వీల్లేదు. కానీ అది గొప్పపుస్తకం.

ప్రపంచానికి ఆ గ్రంధరచయిత ఎవరో పరిచయం చేస్తాను. ఆమె అనిబిసెంట్.

దాన్ని రాసింది అనిబిసెంట్. కృష్ణమూర్తి కాడు. మరి ఆమె అది తన గ్రంథమని ఎందుకు చెప్పుకోలేదు? దాని వెనక ఒక కారణముంది. ఆమె కృష్ణమూర్తిని ప్రపంచ గురువు చెయ్యాలనుకుంది. అది తల్లి ఆకాంక్ష. ఆమె కృష్ణమూర్తిని పెంచింది. ఆమె అతన్ని తల్లి బిడ్డను ప్రేమించినట్లు ప్రేమించింది. వృద్ధాప్యంలో ఆమె ఒకే ఒక ఆకాంక్ష కృష్ణమూర్తి ప్రపంచ గురువు కావాలని, 'జగద్గురువు' కావాలని. కృష్ణమూర్తి ప్రపంచానికి చెప్పడానికి ఏమీ లేనపుడు అతన్ని ప్రపంచ గురువుగా ఎట్లా ప్రకటిస్తారు? ఆ పుస్తకం పేరు 'అట్ ద ఫీట్ ఆఫ్ద మాస్టర్ ' ఆమె ఆ డిమాండ్ని పూర్తి చెయ్యడానికి ప్రయత్నించింది.

కృష్ణమూర్తి ఆ పుసక్తరచయిత కాడు. అతనే తనా పుస్తకం రాసినట్లు గుర్తు లేదన్నాడు. అతను నిజాయితీ పరుడు. ఐనా యిప్పటికీ ఆ పుస్తకం అతని పేరుమీదే అమ్ముతున్నారు. అతను అడ్డుచెప్పాల్సింది. పబ్లిషర్కి తను దాని రచయితని కాదనాల్సింది . కానీ అతనా పనిచేయలేదు. అందుకనే జెన్కార్డుల్లో, పది జెన్బల్లెలో అతన్ని తొమ్మిదో వాడంటాను. దాన్నతను కాదనడు.

ఆ పుస్తకం అద్భుతమైంది. దాన్ని రాసినందుకు ఏ రచయిత ఐనా గర్వించాలి. గురువు మార్గంలో నడవాలనుకున్న వారెవరయినా చదవాల్సిన గ్రంథం. నేను చదవమనను. అధ్యయనం చెయ్యమని చెబుతాను. వ్యక్తులు కాల్పనిక రచనల్ని చదువుతారు. లోబ్సాంగ్ రాంపా లాంటి కాల్పనిక ఆధ్యాత్మిక రచనల్ని చదువుతారు. ఎంతోమందివి చదువుతారు. బాబా ఫ్రీజాన్! నేను నవ్వుకున్నాను. ఎంతహీన స్థితికి దిగజార్చడం. ఫ్రీజాన్. తనని తాను మార్చకున్నా తన పేరు మార్చుకున్నాడు. తనని బాబాగా పిల్చుకుంటున్నాడు. అతను బాబాముక్తా నంద శిష్యుడు. ఇండియాలో ప్రేమ గౌరవాల వల్ల బాబా అని పిల్చుకుంటారు. అందుకని అతను తనని బాబా అని పిల్చుకోవడం మొదలు పెట్టాడు. దాదా ఫ్రీజాన్! దాదా అన్న బాబా 'అన్నా ఒకటే యిదంతా చెత్త. యిట్లాంటి వాళ్ళు మన చుట్టూ వున్నారు. వాళ్ళ పట్ల జాగ్రతగా వుండండి. నువ్వు స్పష్టంగా వుండకపోతే ఏ వలలోనైనా చిక్కేవీలుంది.

**ఆరు:** యింకో సూఫీ మార్మికుడు. జునాయిద్. అల్-హిల్లాజ్ మన్సూర్ గురువు. అల్-హిల్లాజ్ ప్రపంచ ప్రసిద్ధుడు. కారణం అతన్ని చంపేశారు అప్పటి నించీ జునాయిడ్ మసక బారాడు. అయినా కొన్ని జానాయిడ్కు సంబంధించిన కొన్ని శకలాలు దొరకడం ఆశ్చర్యం. లేకుంటే అంత గొప్పశిష్యుణ్ణి అతనెట్లా కలిగి వుంటాడు? కొన్నికథలు, కొన్ని కవితలు, కొన్ని ప్రకటనలు మిగిలాయి. మార్మికుల మార్గం అదే. వాటిని సమస్తంతో సమన్వయించకున్నా మార్మికుడు పట్టించుకోడు. అతను పూలదండ అల్లమ, పూలను

కుప్పలేస్తాడు. ఏరుకోవడం  నీపని.

జునాయిడ్ అల్ హల్లాజ్–మన్సూర్‌తో, నీకు తెలిసింది నీలోదాచుకో. అనల్‌హక్, అనకు. మరీ గట్టిగా అనకు. నువ్వు అంతగట్టిగా, ఆ పద్ధతిలో చేబితే ఎవరూ వినరు.

అందరూ జునాయిడ్ పట్ల అన్యాయంగా ప్రవర్తించారు. అందరూ అతన్ని కొద్దిగా భయపడ్డాడు అనుకున్నారు. అది సరికాదు. సత్యాన్ని గ్రహించడం సులభం. దాన్ని ప్రకటించడమూ సులభం. కానీ తెలిసిన ఆ సత్యాన్ని ప్రకటించ కుండా నీలో దాచి వుంచడం కష్టం.

ఏడు: గ్రంథం జునాయిడ్‌లాంటి వ్యక్తి యిష్టపడే గ్రంథం. మెహర్ బాబా ముప్పయ్యేళ్ళకు పైగా మౌనంగా వున్నాడు. అంత సుదీర్ఘ కాలం ఎవరూ మౌనంగా వుండలేదు. మహావీరుడు కేవలం కేవలం పన్నెండేళ్ళు మాత్రమే మౌనంగా వున్నాడు. అది రికార్డు. మెహర్‌బాబా ఆ రికార్డును బద్దలు చేశాడు. అన్ని రికార్డుల్ని బద్దలు చేశాడు. ముప్పెయ్యేళ్ళ మౌనం! చేతి సంజ్ఞలతో మాట్లాడే వాడు. నేను మాట్లాడేటప్పుడు కదిలిస్తానే అలా! కొన్ని విషయాలుంటాయి. అవి కేవలం సంజ్ఞల ద్వారా మాత్రమే చెప్పగలం. మెహర్‌బాబా మాటల్ని వదిలేశాడు. కానీ సంజ్ఞల్ని వదల్లేదు. అతని సంజ్ఞల్ని బట్టి అతని సన్నిహితుడొకడు అతను చెప్పినవన్నీ రికార్డు చెయ్యడం ఆరంభించాడు. మెహర్‌బాబా ముప్పయేళ్ళ మౌనం తరువాత ఆ పుస్తకం అచ్చయింది. పుస్తకం పేరు, గాడ్ స్పీక్స్.

మెహర్‌బాబా మౌనంలో జీవించి మౌనంలో మరణించాడు. అతని నిశ్శబ్దమే అతని ప్రకటన, అభివ్యక్తి, పాట కాబట్టి 'దేవుడు మాట్లాడడు' అన్న శీర్షికలో ఆశ్చర్యం లేదు.

ఒక జెన్ గ్రంథంలో యిలా వుంది. పువ్వు మాట్లాడదు – అది తప్పు, పూర్తిగా తప్పు. పువ్వు మాట్లాడుతుంది కూడా. అయితే అది ఇంగ్లీషులో, జపాన్‌భాషలో, సంస్కృతంలో మాట్లాడదు. అది పూల భాషలో మాట్లాడుతుంది. దాని పరిమళం గుండా అది మాట్లాడుతుంది. నాకది బాగా తెలుసు ఎందుకంటే ఏ వాసనలంటే నాకుపడదు మైళ్ళ దూరం నించే నేను పూల మాటల్ని వినగలను. అది నా అనుభవం. ఇది రూపకం కాదు, మళ్ళీ చెబుతున్నాను. పువ్వు మాట్లాడుతుంది. ఐతే అది పూల బాష దేవుడు మాట్లాడుతు అది ఎల్లా ధ్వనించినా అది మెహర్‌బాబాకు సంబంధించి నిజం అతను మాట్లాడకుండానే మాట్లాడాడు.

దేవగీత్! నెంబర్ ప్లీజ్!

నెంబర్ ఎనిమిది ఓషో!

మనం చాలా దూరం ప్రయాణించాం. యావకోవల సహసం.

ఎనిమిదవది తెలియని గ్రంథం. అది నిజానికి అందరికీ తెలియాలి. కారణం దాన్ని జార్జి బెర్నాడ్‌షా రాశాడు. ఆ పుస్తకం పేరు 'మాగ్జిమ్స్ ఫర్ ఎ రెవల్యూషన్ కీ, యిది తప్ప అతని యితర గ్రంథాలు అందరికీ బాగా తెలిసినవే కేవలం నాలాంటి పిచ్చివారు మాత్రమే యిలాంటి పుస్తకాన్ని ఎన్నుకుంటారు. అతను రాసిన యితర గ్రంధాలను నేను మరచిపోయాను.అవన్నీ చెత్తా చెదారం.

యిక్కడ వునా సన్యాసుల్లో ఒకరి పేరు బోధగర్భ. గర్భ అంటే కడుపు రావడం. ఆ పేరుకు బుద్ధుడు గర్భంలో వుండడం బుద్ధుణ్ణి కనడానికి సిద్ధంగా వుండడం కొంతమంది అతన్ని 'భోధిగార్బేజ్' అని పిలుస్తారు. అట్లా పిలవడం నాకిష్టం అది నిజం నువ్వు బుద్ధత్వాన్ని సంతరించుకుంటుంది. లేకుంటే యిప్పటికే ప్రతీదీ చెత్తా చెదారంగా మారిపోయింది. నాకు జార్జిబెర్నాడ్‌షా చిన్ని పుస్తకం మాగ్జిమ్స్ ఫర్ ఎ రెవల్యూషనరీ యిష్టం అన్న మరచి పోయేంత యిష్టం నన్ను కాదనుకోండి నాకు విచిత్ర విషయాలు, వింత మనుషులు చిత్రమయిన స్థలాలు యిష్టం. ఈ పుస్తకం గుండా జార్జిబెర్నాడ్‌షాను చూశాను. లేకుంటే కేవలం హేతువాది అతను సన్యాసి కాదు. జ్ఞానోదయం పొందిన వాడు ఆతడు. ఆ పదం కూడా విన్నవాడు కాదు. అతన్ది విభిన్న ప్రపంచం.

సరే! మీకు అతని గురించి చెబుతాను అతనో అమ్మాయిని ప్రేమిం చాడు. ప్రేమలో పడి ఆ అమ్మాయిని పెళ్ళాడాలకున్నాడు. ఆ అమ్మయేమో జ్ఞానోదయం పొందాలనుకున్న వ్యక్తి. సత్యాన్వేషిణి. ఆమె యిండియా వెళ్ళింది. ఆమే అనిబిసెంట్. దేవునికి మనం కృతజ్ఞతలు చెప్పుకోవాలి. లేకుంటే అట్లాంటి అపూర్వమయిన, శక్తివంతురాల్ని మనం కోల్పోయేవాళ్ళం. ఆమె అంతర్దృష్టి, ఆమె ప్రేమ, ఆమె వివేకం, ఆమె మంత్రగత్తె. ఆమె 'విచ్! నా వుద్దేశం 'బిచ్' అని కాదు విచ్. నిజానికి విచ్, అన్నది అద్భుతమయినపదం. దాని అర్థం వివేకమని అర్థం.

ఇది పురుష ప్రపంచం. మనిషి వివేకవంతుడయితే అతన్ని బుద్ధుడని, క్రీస్తు అని, ప్రవక్త అని అంటారు. స్త్రీ వివేకవంతురాలయితే ఆమెని విచ్, అంటారు. ఎంత తేడా. ఆ పదం నిజమైన అర్థం అద్భుతమైంది.

మాగ్జిమ్స్ ఫర్ రివల్యూషనరీ, ఆరంభం... మొదటి మాగ్జిమ్. గోల్డన్‌రూల్స్ అంటూ లేవు. మొదటి రూలు యిదే. ఈ చిన్ని ప్రకటనే అద్భుతమైంది. గోల్డన్‌రూల్స్‌ంటూ లేవు అవును. అట్లాంటి వేవీ లేవు. యిదొక్కటే గోల్డెన్‌రూల్. తక్కిన వాటికోసం మీరా పుస్తకం చదవాలి. ఎప్పుడు నేను అధ్యయనం చెయ్యమని చెబితే దానిపై ధ్యానం పెట్టమని

అర్థం. ఎప్పుడు నేను చదవమని చెబితే అక్కడ ధ్యానం అవసరం లేదు

**తొమ్మిది:** నేను కరెక్టేనా దేవగీత్?

'యస్. ఓషో! '

ఎప్పుడయినా ఒకసారి నేను కరెక్ట్ అని వినడం ఆనందకరమయిన సంగతి నలభయేళ్ళుగా నేనది వినలేదు. మా యింట్లో ఎవరూ ఆమాట అనగా వినలేదు నేనెప్పుడూ తప్పే! నేను తప్పుయినందుకు దేవునికి కృతజ్ఞతలు. ఎందుకంటే వాళ్ళని బట్టి నేను కరెక్టు కాదు. నేను కరెక్టని మా టీచర్లలో ఒక్కరూ చెప్పలేదు. నేను ఎప్పుడూ తప్పే!

అది డైలీరొటీన్. దాదాపు రోజూ జరిగేది. ప్రతిరోజూ నన్ను దండించ మని మా హెడ్మాస్టరు దగ్గరికి పంపేవాళ్ళు. క్లాసు లీడర్ హెడ్మాస్టరు దగ్గరికి తీసుకెళ్ళేవాడు. హెడ్మాస్టర్ ఆరోజు ఏంచేశావని అడిగేవాడు. క్రమక్రమంగా అడగడం మానేశాడు. చెంపమీద కొట్టేవాడు, అంతే! ఏం తప్పు చేశావని ఎప్పుడూ అడిగేవాడు కాదు.

ఓసారి ఒక సంఘటన జరిగింది. అది గుర్తొచ్చినప్పుడల్లా యిప్పటికీ నవ్వొస్తుంది. క్లాసు మోనెటర్ ఏదో తప్పు చేశాడు. మా క్లాస్‌టీచర్ నవ్వులాటకు మోనెటర్‌తో బాటు నన్ను హెడ్మాస్టర్ దగ్గరికి పంపాడు. మోనెటర్‌కి పనిష్మెంట్ యిప్పించడానికి అతన్ని హెడ్మాస్టర్ దగ్గరికి తీసుకెళ్ళాను నేను అతన్తో ఏమీ చెప్పక ముందు హెడ్మాస్టర్ నన్ను కొట్టాడు. నన్ను మోనేటర్ తీసుకురాలేదు. మోనేటర్ నేను తీసుకొచ్చాను. నేను ఏమీ చెప్పక ముందే మీరు నన్ను కొట్టారు. అన్నాను హెడ్మాస్టర్ సార్ అన్నాడు.

నేను మాట్లాడిన మాటల్ని నమ్మను మిమ్మల్ని కొట్టానీ అని హెడ్మాస్టర్‌నీ చెంపదెబ్బకొట్టాను. ఇప్పుడు పెద్ద మనిషి స్మశానంలో ఉన్నాడు. అతన్ని చెంపదెబ్బ కొట్టినందుకు నేను బాధపడుతున్నాను. గట్టిగా కొట్ట లేదనుకోండి. మృదువుగా పైన్ వృక్షాల గుండా గాలి సాగినంత మెత్తగా కొట్టాను. ఎప్పుడు ఓ సారీ నేను కరక్టే అని వినడం సంతోషాన్నిస్తుంది. మరీ దాన్ని మళ్ళీ విన్నప్పుడు ఇది ఎనిమిదో నెంబరా? నువ్వు మళ్ళీ యిబ్బందీలో పడ్డావు లేదు, ఇది తొమ్మిదనీ నాకు తెలుసు ఓకే!

**తొమ్మిది:** తొమ్మిదో నెంబర్‌ని నా ఎంపిక హూయీనెంగ్. చైనా వ్యక్తి బోధి ధర్మకు వారసుడు. 'దటీచింగ్స్ ఆఫ్ హూయీ నెంగ్' గురించి తెలీదు. జపాన్ బయట ఆయన అనువాదాలు దొరకవు. వాటిని అనువదించలేదు.

హూయీనెంగ్ అత్యున్నత శిఖరం ఆయన చాలా చెప్పేడు. సూచన లిచ్చాడు. చాలా కొన్ని అవి చాలు అవి పాదముద్రల్లాంటివి వాటిని నువ్వు అనుసరిస్తే గమ్యాన్ని అందుకుంటావు. అతను చెప్పింది ప్రాధమికంగా బుద్ధుడు జీసెస్ చెప్పిందానికన్నా వేరు.

కానీ అతను చెప్పిన విధానం అతని సొంతం సాధికారికంగా మౌలికమైంది. అతను అతని సొంత మార్గంలో చేస్తాడు.అది అతను చిలుకపలుకలు పలికేవాడు కాదని తెలిపింది. అతను పోపు కాదు, క్రీస్టు కాదు.

హూయీ నెంగ్ సారాంశాన్ని సులభంగా ఆవిష్కరించవచ్చు. అయితే దానికి అవసరమయినంత శ్రమకు సిద్ధపడినవాళ్ళకే అది వీలవుతుంది. ఎందుకు ఆయన సారాంశాన్ని ఆవిష్కరించవచ్చున్నానంటే ఆయన, ఆలోచించకు, నువ్వుగా వుండు, ఈవిషయాన్ని గ్రహించడానికి వ్యక్తికి ఎన్నో జన్మలు కావాలి. తీవ్రమయిన చురుకైన తెలివి తేటలున్నవాడికి కానీ అది వీలుపడదు. అప్పుడు ఈ సందర్భంలో, ఈక్షణంలో, యిప్పుడు యిక్కడ అది నీలో వాస్తవమవుతుంది. అది నిజానికి నా వాస్తవం అప్పటికే. మరినీ యధార్థం ఎందుకు కాదు? దాన్ని నువ్వు తప్ప మరి ఎవరూ అడ్డుకోలేరు

**పది:** చివరి చివరిది. నాకు భయమేస్తుంది. ఎందుకంటే కొంత అసహనానికి గురవుతాను చెప్పాలా వద్దా అనుకుంటాను. ముల్లానసిరుద్దీన్! అతను కాల్పనిక వ్యక్తి కాదు. అతను సూఫీ యిప్పటికీ అతని సమాధివుంది. అతను తన సమాధి నించీ కూడా జోకులు వినిపిస్తాడు.

అతను తన సమాధి ఫలకం ఒక తలుపు అయివుండాలి. దానికి తాళం వుండాలి. తాళం చెవుల్ని సముద్రంలో విసిరెయ్యాలి అన్నాడు.

ఎంతవింత! జనం అతని సమాధి దర్శిస్తారు. తలుపుచుట్టూ తిరుగుతారు. గోడలు వుండవు. తలుపు వుంటుంది! గోడలుండవు! తలుపుకు తాళం వేయబడి వుంటుంది!

ముల్లానసిరుద్దీన్ తన సమాధి నించి నవ్వుతూవుంటాడు! నాకు అందరికన్నా ఎక్కువ ముల్లానసిరుద్దీన్ అంటే యిష్టం. నేను అతన్ని ప్రేమించినట్లు ఎవర్నీ ప్రేమించలేదు.

మతాన్ని, నవ్వును కలిపి రంగంలోకి తెచ్చినవాడు ముల్లా నసిరుద్దీన్! లేకుంటే అవి రెండూ ఎప్పుడూ ఒకదాని వెనక ఒకటి నిల్చునేవి. నసిరుద్దీన్ వాటి మధ్యవున్న చిరకాల శతృత్వాన్ని మాన్పి వాటిని మిత్రుల్ని చేశాడు. మతం, నవ్వు కలిస్తే, ధ్యానం నవ్వితే, నవ్వు ధ్యానిస్తే అద్భుతానికాస్కరం వుంది. అద్భుతాలకు అద్భుతం ఆవిష్కారమయ్యే అవకాశం వుంది!

నాకోసం రెండు నిముషాలు. విషయాలు పతాకస్థాయిలో వున్నపుడు ఆపేయ్యడాన్ని యిష్టపడతాను.

# తొమ్మిదవ సమావేశం

ఇప్పుడు నా సమయం. నాకు తెలిసినంతవరకూ డెంటిస్టు ఛెయిర్‌లో ఎవరూ మాట్లాడతారని నేననుకోను. ఆ విషయంలో నేను గర్వపడుతున్నాను. బుద్ధులు నన్ను చూసి ఈర్ష్యపడతారనుకుంటాను. పి.యస్. కొనసాగిద్దాం.

ఈ రోజు మొదటిపుస్తకం. 'ద డిస్టినీ ఆఫ్‌ద మైండ్. రచయిత హాస్. అతని పేరు ఎట్లా పలకాలో నాకు తెలీదు (ఇంగ్లీషులెటర్‌పెట్టాలి) నేను హాస్ అన్నాను అది గంభీరమయింది. అందుకని అంత ప్రసిద్ధగ్రంథం కాదు. బహుశా ఈ హాస్' జర్మన్ అయివుంటాడు. అతను ఎంతో విలువైన గ్రంథాన్ని రాసినప్పటికీ అతను కవికాడు. గణితశాస్త్రజ్ఞుడిలా రాస్తాడు. ఫిలాసియా, అన్న పదాన్ని నాకిచ్చిన వాడతను.

ఫిలాసఫీ 'అంటే' 'వివేకం పట్ల ప్రేమ! ఫిలో, అంటే ప్రేమ, సోఫియా, అంటే వివేకం. కానీ దీని దర్శనం, అన్నదానికి అన్వయించడానికి వీలుపడదు. అది సమస్తాన్ని చూసే తూర్పు దృష్టి. ఫిలాసఫీ మొరటుంది.

అతని పుస్తకం 'డెస్టినీ ఆఫ్ ద మైండ్' లో హాస్ దర్శనకు ఫిలాసఫీ బదులు ఫిలాసియా అని వాడాడు.

ఇది ప్రాశ్చాత్యాన్ని సన్నిహితం చేసిన ఒకానొక గ్రంథం కేవలం సన్నిహితం. పుస్తకాలు అంతకు మించి చెయ్యలేవు. కలయికకు కావలసింది మనిషి. పుస్తకం కాదు. కానీ హాస్ 'ఆ మనిషి కాడు ఆ పుస్తకం అద్భుతమైంది. నిజమైన బుద్ధుని, జీసెస్, మహమ్మద్‌ల కలయిక అతని స్థాయికి మించింది. అతను అక్కడ మామూలు మనిషి. దానికి ధ్యానం అవసరం. హాస్ ఎప్పుడైనా ధ్యానం చేశాడని నేననుకోను. అతనికి ఏకాగ్రత వుంది. జర్మన్లకు ఏకాగ్రత గురించి బాగా తెలుసు. కాన్‌సన్‌ట్రేషన్ గురించి, కాన్ సన్‌ట్రేషన్ క్యాంపుల గురించి బాగా తెలుసు. చూశారా? నేను మెడిటేషన్ క్యాంపులు పెడితే, వాళ్ళు కాన్‌సన్‌ట్రేషన్ క్యాంపులు పెట్టారు. కాన్‌సన్‌ట్రేషన్ జర్మన్. మెడిటేషన్ కాదు. ఎప్పుడయినా ఒకసారి జర్మన్లలో కూడా ధ్యాని కనిపిస్తాడు. అయినా అదేమీరూలు కాదు.

నా రెండో పేరు 'ఎక్‌హార్ట్' అతను ప్రాచ్యంలో పుట్టివుంటే అతన్ని ప్రేమించే వాణ్ణి, జర్మన్లలో పుట్టడం, కైవల్యం గురించి మాట్లాడ్డం కష్టమైన సంగతి. కానీ పాపం ఆ వ్యక్తి

ఆపని చేశాడు. సమగ్రంగా చేశాడు. జర్మన్లు జర్మన్లే యిప్పటికీ ఒక జర్మన్ సన్యాసి తలుపు తడుతూనే వుంటాడు. ఫర్‌ఫెక్షన్! అతని చప్పుళ్ళు వినండి. నిశ్శబ్దం మధ్యలో ఆమెతో మధురంగా ధ్వనిస్తాయి.

ఎక్‌హార్ట్ చదువు రానివాడు. వింత ఏమిటంటే చాలామంది మార్మికులు చదువురానివాళ్ళు. చదువుతో ఏదో యిబ్బందివుంది. చాలా మంది చదువుకున్న మార్మికులు ఎందుకు లేరు? చదువు దేన్నో చంపుతుంది. జనాల్ని మార్మికులు కానీకుండా అడ్డుపడుతుంది. యిరవైఐదేళ్ళు నిరంత రాయంగా! కిండర్‌గార్డెన్ నుండి పోస్టుగ్రాడ్యుయేట్ వరకూ! నీలోని సౌందర్యపార్శ్వాన్ని అది చంపుతుంది.

మేధస్సు కింద పడి పద్మం నలిగిపోతుంది. గులాబీని ప్రొఫెసర్లు, టీచర్లు, వైస్‌ఛాన్స్‌లర్లు, ఛాన్స్‌లర్లు నలిపేస్తారు. వాళ్ళకు ఎంత అందమైన పేర్లు పెట్టుకున్నారు!

నిజమైన విద్య యింకా మొదలు కాలేదు. మొదలు కావాలి. అది హృదయవిద్య మేధోవిద్య కాదు. అది నీలోని స్త్రీ సౌకుమార్య పార్శ్వం కండలు తిరిగిన భాగం కాదు ! ఆశ్చర్యమెక్కడంటే అతను జర్మన్ జాతివాడు. ప్రపంచంలోని అత్యంత పురుషాధిపత్యమున్న జాతికి చెందినవాడు. అయినా హృదయస్థానంలోని వాడు. అక్కడినించీ మాట్లాడేవాడు. చదువురానివాడు, పేదవాడు, రాజకీయస్థాయి లేనివాడు, ఆర్థికస్థితి లేనివాడు, ఏవిధమయిన స్థాయిలేనివాడు. ఒక బిచ్చగాడు లాంటివాడు. కానీ సంపన్నుడు. కొంత మందే సంపన్నులుంటారు. అస్తిత్వంలో ఐశ్వర్యవంతులుంటారు.

ఇంగ్లీషులో వున్న బీయింగ్, బికమింగ్. ఈ రెండు పదాల్ని అర్థం చేసుకోవాలి. బికమింగ్, అన్నది ప్రోసెస్ కాదు. అది ఉంది. అది ఉన్నతనం నువ్వు దానికి సన్నిహితంగా వుంటావు. అస్తిత్వానికి కాలం, స్థలం లేదు. అది రూపాంతరీకరణ.

ఎక్‌హార్ట్ కొన్ని విషయాలు మాత్రమే చెప్పాడు. పాపుల్ని, ప్రీస్టుల్ని, మనచుట్టు వున్న అసహ్యకరమైన అధికారుల్ని చిరాకు పెట్టడానికి ఆమాత్రం చాలు వాళ్ళ వెంటనే అతన్ని అడ్డుకుంటారు. ఏం చెప్పాలో చెప్పుతుందో నిర్ధేశిస్తారు. ఆ బుద్ధిహీనుల మాటల్ని లెక్కపెట్టకుండా వుండడానికి నాలాంటి పిచ్చివాడు వుండాలి. కాని ఎక్‌హార్ట్ మామూలు మనిషి, సామాన్యుడు అతను అధికారుల మాటలు విన్నాడు. ఎంతయినా జర్మన్ జర్మన్ నువ్వు లెఫ్‌టర్న్ అంటే ఎడంవేపు తిరుగుతాడు. రైటర్న్ అంటే కుడివేపు తిరుగుతాడు.

యూనివర్సిటీలో ఆర్మీ డ్రైవింగ్ నించీ నన్ను బహిష్కరించారు. వాళ్ళు రైట్ టర్న్ అంటే నేను దాన్ని గురించి ఆలోచించేవాణ్ణి, వాళ్ళమో వింటనే తిరుగుతాడని చూసే వాళ్ళు, ఆఫీసర్ ఆశ్చర్యపోయాడు. ఏమైంది నీకు?వింటున్నావా? అన్నాడు.

నేను నాలో ఏదోలోపముంది. నాకు పాయింట్ అర్ధం కావడం లేదు. నేను కుడివేపో, ఎడం వేపో ఎందుకు తిరగాలి? అవసరం లేదు, కారణం కనిపించడం లేదు. ఎవడు ఎటువేపు తిరిగినా మళ్లీ అందరూ నేను వున్న స్థలినే వస్తున్నారు అన్నాను సహజంగా నన్ను పంపేశారు. నాకు చాలా ఆనందం వేసింది. అందరూ అది బాడ్‌లక్ అనుకున్నారు. నాలో ఏదో లోపముందనీ గుసగుసలాడారు. పంపేస్తే కూడా ఆనందిస్తున్నాడే అనుకున్నారు. ముందు చేతికిచ్చి పార్టీనించీ పంపేసినట్లుంది.

ఎక్‌హార్ట్ విన్నాడు. జర్మన్ నిజంగా జ్ఞానోదయం పొందాడు. చాలా కష్టం, విమల కీర్తి, ఒక్కడే మొదట జ్ఞానోదయం పొందిన జర్మన్. ఎక్‌హార్ట్ చాలా దగ్గరకి వచ్చాడు. ఒక అడుగు వేసివుంటె ప్రపంచం ముగిసేది. అతను జర్మన్ ఇక అతను అద్భుతమయిన విషయాలు చెప్పాడు. అందుకనే అతన్ని చేర్చాను.

మూడు యింక్ జర్మన్. బొహ్మి అతని పేరెట్టా పలకాలో నాకు తెలీదు. అయినా ఎవరు లెక్క పెడతాడు? బి-ఓ-హచ్-మీ-ఇ.. దాన్ని జర్మన్లు కష్టపడి పలుకుతారనుకుంటా. ఆ విషయం కచ్చితంగా చెప్పగల్ను. కానినేను జర్మన్‌ను కాని. నేను ఎవ్వరితోనూ ఏమార్గంలోనూ రాజీపడను. అతన్ని ఎప్పుడు 'బూమే'అని పిలుస్తాను. అతను నాదగ్గరికి వచ్చి నిజానికి అది నా పేరు కాదు అన్నా నేను 'గెట్‌లాస్ట్' నాకయితేనే పేరు అదే! అంతేకాదు యిక మీదట నీ పేరు బూమే అంటాను.

చిత్రంగా ఎప్పుడు అర్పిత నా గదిలోకి వచ్చానా నాకు మొహ్మి వాసిన వచ్చేది. హఠాత్తుగా బొహ్మి గుర్తు వచ్చేవాడు. అది యాధృచ్ఛికం. అతను పాదరక్షకలు తయారుచేసేవాడు అర్పిత నా పాదరక్షలు చేసేతి. అర్పితా! నువ్వు అదృషవంతురాలివి అంత గొప్ప జర్మన్‌ని గుర్తుతెచ్చావు. పాపం అతను చాలా పేదవాడు. వివేకం పొందడానికి పేదవాడుగా వుండాలన్నది యిప్పటి దాకా జరిగిన సంగతి. నా తరువాత కాదు నా తరువాత నువ్వు జ్ఞానోదయం పొందిన సంపన్నురాలివి కావాలి. నన్ను చెప్పనీ నువ్వు జ్ఞానోదయం పొందాలంటే ధనవంతుడు అయి తీరాలి !

జీసెస్ ధనవంతునికి దువుని రాజ్యంలో ప్రవేశం వుండదన్నాడు. అతను పాత పద్ధతిలో మాట్లాడాడు. నేను నొక్కి చెబుతున్నాను. సంపన్నులకు మాత్రమే దేవున్ని రాజ్యంలో ప్రవేశముంది! జీసెస్ అప్పుడు ఏది చెప్పాడో యిప్పుడు నేను అదే ఎప్పాను. అందులో వైరుధ్యం లేదు. 'పేద'వాడయిన జీసెస్ టర్మినాలజీ నా రిచ్ టర్మినాలజీ ఒకటే. అహంలేని వాడే సంపన్నుడు.

ప్రాచ్యంలో అట్లా కాదు. బుద్ధుడు రాజకుమారుడు, రహస్యవీరుడు రాజకుమారుడు

ఇరవై నలుగురు జైన తీర్థంకరులు రాజులు కృష్ణుడు రాజు, రాముడు రాజు అందరూ సంపన్నులు, బాగా సంపన్నులు. యిది ఒక విషయం చెబుతోంది. అక్కడ నేను చెబుతున్న సంపన్నత వుంది. అహం కోల్పోయిన వాడు సంపన్నుడు.

బొహ్మ కొన్ని విషయాలు చెప్పాడు చాలా కొన్ని. అతను అన్నీ చెప్పలేదు కూడా కాబట్టి ఆందోళన వద్దు. నేను ఒకటే గుర్తు చేయాలనుకుంటున్నా. హృదయం దేవుని ఆలయం. అవును బొహ్మ. అది హృదయం,మేధస్సుకాదు.

నాలుగు: ఇద్రిస్ షా. నేను అతని పుస్తకాలు వేటినీ గుర్తు చెయ్యడం లేదు. ఎందుకంటే అద్భుతమయినవి. నేను అతని పుస్తకాలనన్నిటినీ రెకమండ్ చేస్తాను.

భయపడకండి నేను పిచ్చివాణ్ణే. ఏదీ నన్ను మామూలు మనిషిని చేయలేదు. ఐతే యిద్రిస్‌షా అన్ని పుస్తకాలకన్నా ఒకటి ఉన్నత శిఖరాలకు చెందింది. అన్నీ గొప్పవే, ఒకటి గుర్తు చేస్తాను. అది వజ్రం. ఆ గ్రంథం. ద సూఫీష్. ఈ గ్రంథం విలవకట్టలేనిది.

ఆటంకం కలిగించకండి. యిది అద్భుతమైంది. మాట్లాడ్డమన్నది నాకు చాలా సులభమైంది. నేను నిద్రపోయేటప్పుడు కూడా మాట్లాడగలను ఇంతో హేతుబద్ధంగా మాట్లాడగలను మంచిది.

నేను ఎప్పుడు ఇట్లాంటి గ్రంథాన్ని చూసినా ఎపుడూ అభినందిస్తాను ఈ గ్రంథం అద్భుతమైంది. ఈ'సూఫీ గ్రంథం అర్థం చేసుకుంటే మనల్ని మనం అర్థం చేసుకున్నట్లు, ముల్లానసిరుద్దీన్‌ని పాశ్చాత్య ప్రపంచానికి పరిచయం చేసినవాడు ఆయన. ఆయన ఆవిధంగా గొప్ప సేవచేశాడు. దానికి ఆయనకు ప్రతిఫలమందలేదు. పాశ్చాత్యం అతన్ని ఎల్లకాలమూ గుర్తుంచుకోవాలి. నసి రుద్ధీన్ కథల్ని ఇద్రిస్‌షా అద్భుతంగా ఆవిష్కరించాడు. అనువదించడంలో ప్రతిభ ప్రదర్శించాడు. నేను అతని పుస్తకాలన్నిటినీ చేరుస్తున్నాను.

నా నెంబర్ కరక్టేనా?

యస్ ఓషో!

**ఐదు:** నేను యింకోవ్యక్తిని చేరుస్తున్నా. అతను అలెన్ వాట్స్. అతన్ని అన్ని గ్రంథాల్ని చేరుస్తున్నాను. నాకు అతనంటే ఎంతో యిష్టం. నేను వేరు వేరు కారణాల వల్ల బుద్ధుణ్ణి యిష్టపడతాను. వీరు వేరు కారణాల వల్ల సాలమన్‌ని యిష్టపడతాను. వాళ్ళ జ్ఞానోదయం పొందినవాళ్ళు. అలెన్ వాట్స్‌కాదు. అతను అమెరికన్ అమెరికాలో పుట్టినవాడు కాడు. అదొక్కటే అతని ఆశ, అమెరికాకి వలసపోయాడు. కానీ అతను చాలా అపురూపమైన, విలువైన గ్రంథాలు రాశాడు. 'ద వే ఆఫ్ జెన్' అతని ముఖ్యమయిన గ్రంథం, గొప్ప అవగాహనతో నిండిన గ్రంథమది. అతను జ్ఞనోదయం పొందకపోయినా అది అద్భుత

గ్రంథం.

నువ్వు జ్ఞానోదయం పొందితే గప్పుడు నువ్వేం చెప్పినా అద్భుతంగా వుంటుంది. నువ్వు జ్ఞానోదయం పొందనపుడు చీకటి గదిలో వున్నపుడూ చిన్ని కిటికీలోని కాంతి అయినా అపురూపంగా వుంటుంది. అలెన్ వాట్స్ తాగుబోతు. అయినా అతను ఎంతో జ్ఞానానికి సన్నిహితుడు. ఓసారి అతన్ని క్రిస్టియన్ ప్రీస్టుని చేశారు. ఎంత దురదృష్టం! కానీ అతను దాన్ని వదిలేశాడూ. చాలా కొద్ది మందికే అలా వదలగలిగే శక్తి వుంటుంది. అతను దాన్ని వదిలి శూన్యంగా మిగిలాడు. కానీ ఒక భోధిధర్ముడుగా, ఓషోగా, రింజాయ్‌గా మిగిలాడు. అలెన్ వాట్స్ బుద్ధుడు కాకుండా చాలా కాలం వుండలేడూ. ఎప్పుడో చాలా కాలం క్రితం చనిపోయాడు. అతను స్కూలును వదిలిపెట్టే సమయంలోనే చనిపోయాడు. నాదగ్గరికీ రావడానికి. నేను యిట్లాంటి వాళ్ళ కోసం ఎదురుచూస్తున్నా వాళ్ళలో అలెన్ వాట్స్ ఒకడు. నేను అతని కోసం ఎదురు చూస్తున్నా.

**ఆరు:** ఇంతకు ముందే నేను ఒక పేరు సందర్భవశాత్తు గుర్తు చేశా.

అతని పేరు రింజాయ్. అతని ప్రవచనాల సంకలనం నా ఆరో గ్రంథం. నా నెంబర్ కరెక్టేనా?

'అవును ఓషో' అయితే మంచిది. నువ్వేదో ఆషూతో గుసగుసలాడు తున్నావు. నాకు ఆశ్చర్యంమేసింది. నిన్ను ఆటంకపరుస్తున్నందుకు క్షమించు. నువ్వు నీ నోట్స్ మీద మరీ ఎక్కువ ఏకాగ్రతగా వున్నావు.

**రింజాయ్:** అతని చైనా పేరు లినిఛి. జాపాన్ భాషలో రింజాయ్ నేను జపాన్‌పేరు తీసుకున్నాను. ఎందుకంటే రింజాయ్ అన్న పేరు అందంగా వుంది. సౌందర్యాత్మకంగా ఉంది.

'సేయింగ్స్ ఆఫ్ రింజాయ్' విప్లవాత్మకమయింది. వుదాహరణకి అతను బుద్ధిహీనులారా! బుద్ధుణ్ణి అనుసరించేవాళ్ళారా! అతన్ని వదిలి పెట్టింది.! మీరు అతన్ని వదిలిపెడితే కానీ అతన్ని కనిపెట్టలేరు! రింజాయ్ బుద్ధుణ్ణి ప్రేమించాడు గనకే అలా అన్నాడు. ఇంకా మీరు బుద్ధుని పేరును ఉపయోగించే ముందు పేరు అన్నది యధార్థం కాదని గుర్తుపెట్టుకోండి. పగోడా బయట వున్న బుద్ధుడు నిజమైన బుద్ధుడు కాడు. నీలో వున్న బుద్ధుడు నిజమైన బుద్ధుడు. నువ్వు అతని పట్ల స్పష్టతో లేవు. అతని చెప్పేది వినడం లేదు. అతను నిజమైన బుద్ధుడు. నువ్వు బాహ్యంలో వున్న బుద్ధుని వదిలి పెట్టు. లోపలి బుద్ధుడు రంగంలోకి వస్తాడు. అన్నాడు ఇంకా ఎట్లాంటి సిద్ధాంతమూ లేదు. ఎట్లాంటి బోధనా లేదు అన్నాడు. కానీ గుర్తుంచుకోండి.

అతను బుద్ధుని శత్రువు కాదు. బుద్ధుని అనుయాయులు శిష్యుడు!జెన్ చైతన్యాన్ని జపాన్‌లోకి ప్రసరింప జేసినవాడు. రింజాయ్. జపాన్ భాషలోనే కాదు జపాన్ సంస్కృతిలోనూ పరివర్తన తెచ్చినవాడూ. పూలు క్రమబద్ధంగా అమర్చడం. కండలో కళాత్మకంగా రూపొందించడం. ఉద్యానవనాల్ని తీర్చిదిద్దడం ఒకటేమిటి? ఎన్నెన్నో .

ఒక్క మనిషి ఒకే ఒక్కడు సమస్తమయిన జాతి జనులందర్నీ పరివర్తింప జేశాడు.

**ఏడు:** ఏడవ వ్యక్తి రింజాయ్‌గా జ్ఞానోదయం పొందినవాడు కాదు. కానీ సన్నిహితంగా వచ్చినవాడు. హజ్రత్ ఇనాయత్‌ఖాన్. పాశ్చాత్య ప్రపంచానికి సూఫీయిజాన్ని పరిచయం చేసినవాడు. అతను పుస్తకం రాయలేదు. కానీ అతని పుపన్యాసాలన్నీ పన్నెండు సంపుటాలుగా వచ్చాయి. అక్కడక్కడా రవి అద్భుతంగా వున్నాయి. క్షమించండి. అక్కడక్కడా అన్నందుకు మరీ అతను సూఫీ కథలు చెప్పేటప్పుడు అద్భుతంగా వుంటుంది.

అతను సంగీతకారుడు కూడా ఆధ్యాత్మిక ప్రపంచంలో అతను గురువు కాదు. కానీ సంగీత ప్రపంచంలో గురువు . ఒక్కోసారి ఆధ్యాత్మిక ప్రపంచంలోని అడుగుపెడతాడు. మేఘాలు దాటి వెళతాడు మళ్ళీ మట్టిలో పడతాడను కోండి. బహుశా ఎముకల విరిగి వుండోచ్చు కూడా! దేవరాజ్! మల్టీ ఫాక్చర్ అంటే ఏమిటి? అది సరైన పదం.

**ఎనిమిది:** హజరత్ ఇనాయత్ ఖాన్ కొడుకు పాశ్చాత్యంలోని అన్వేషకులకు అతని పేరు పరిచయమే హజ్రత్ విలాయ తాలీఖాన్. అతను అద్భుతమైన వ్యక్తి అతను సజీవుడే. తండ్రి చనిపోయాడు విలాయత్ బతికేవున్నాడు. నేను బతికి వున్నాడని అంటే దాని నిజమైన అర్థం. శ్వాసిస్తున్నాడని మాత్రమే కాదు, శ్వాసించడం అని కూడా అనుకో. కానీ కేవలం శ్వాసించడం మాత్రమే కాదు. యిక్కడ అతని పుస్తకాలన్నిట్నీ చేరుస్తున్నా విలాయత్ ఆలీఖాన్ సంగీత కారుడు కూడా . తండ్రి లాగే గొప్ప ప్రతిభాశాలి శక్తిశాలి. నిశ్శబ్దంగా అతన్ని వినాలి.

**తొమ్మిది:** మళ్ళీ నేను ఖలీల్ జీబ్రాన్ యింక్ పుస్తకం యిందులో చేరుస్తున్నాను. అది జీసెస్. ద సన్ ఆఫ్ మాన్ అది దాదాపు మరచిపోయిన పుస్తకాల్లో ఒకటి క్రైస్తవులు ఎందుకు దాన్ని నిర్లక్ష్యం చేశారంటే అది జీసెస్‌ని మనిషి కొడుకు అంటోంది. వాళ్ళు నిర్లక్ష్యం చెయ్యడమొక్కటే కాదు. ఖండించారు కూడా అయినా జీసెస్‌ని ఎవరు లెక్కపెడతారు? క్రిస్టియన్లే అతన్ని ఖండిస్తే యింకెవరు లెక్కపెడతారు?

ఖలీల్‌జీబ్రాన్ సిరియావాడు. అది జెరుసలంకు దగ్గర. బహుశా సిరియా పర్వతాల్లో. సిరియాలో యిప్పటికీ కొద్దిమంది, అరామాయిక్, భాష మాట్లాడతారనుకుంటాను. అది జీసెస్ మాట్లాడిన భాష.

ఖలీల్ జీబ్రాన్ నక్షత్రాల్ని తాకే పర్వతప్రాంతాలున్న సిరియాలో జన్మించాడు. నిజమైన మనిషయిన జీసెస్‌కు నిజమైన ప్రతినిధి ఖలీల్ జీబ్రాన్, గాస్పెల్స్ రాసిన శిష్యులకన్నా సన్నిహితుడు. అవి గాస్పెల్స్ కన్నా ఎక్కువగాసిప్‌లు జీసెస్‌కు ఖతాల్‌జీబ్రాన్ సన్నిహితుడు కానీ 'మనిషిపుత్రుడని' జీసెస్‌ని అనడంతో క్రిస్టియన్లకు కోపమొచ్చింది. నాకా పుస్తకమంటే యిష్టం.

జీసెస్‌కు సంబంధించిన వేరువేరు జనాల కథలతో కూడిన గ్రంథమది. కూలివాడు. రైతు, చేపలుపట్టేవాడు, పన్నులు వసూలు చేసేవాడు. అట్లాంటి స్త్రీ పురుషులందరూ. అది ఖలీల్ జీబ్రాన్ చాలామందిని జీసెస్‌గురించి అడగు తున్నట్లు – నిజమైన జీసెస్, క్రిష్టియన్ జీసెస్‌కాదు, రక్తమాంసాలున్న జీసెస్, ఆ కథలు అద్భుతమైనవి. ప్రతికథా ధ్యానం పెట్టాల్సినట్టిదే. యిది నా తొమ్మిదో పుస్తకం.

**ఏడో గ్రంథం:** యిదికూడ ఖలీల్ జిబ్రాన్‌దే 'ద మాడ్‌మాన్' నేను దీన్ని దూరంగా వుంచాలి. కానీ నేను దీన్ని చేర్చాలను నేను దీన్ని చేర్చ కూడదనుకున్నాను. ఎందుకంటే అతను మాట్లాడుతున్న పిచ్చిమనిషిని నేనే. కానీ దాన్ని వదులుకోలేను. అతను పిచ్చివాడి అంతరంగపు లోతుల గురించి కానీ  అర్థవంతంగా, సాధికారికంగా మాట్లాడాడు. ఈ పిచ్చివాడు సాధారణవ్యక్తి కాడు,

ఒక బుద్ధుడు, ఒక రింజాయ్, ఒక కబీర్ – నాకు ఆశ్చర్యమేస్తుంది. ఎప్పుడూ ఆశ్చర్యపోతుంటాను. ఖలీల్ జీబ్రాన్‌కిది ఎట్లా సాధ్యపడింది? కారణం అతన్ని అతడు దాటిపోయాడేమో! కారణం అతను పిచ్చివాడుకాడు. జ్ఞానోదయం పొందినవ్యక్తి కాడు. సిరియాలో పుట్టాడు. దురదృష్టవశాత్తు ఆమెరికాలో జీవించాడు

కానీ ఆశ్చర్యాల్ని మించిన ఆశ్చర్యాలుంటాయి. అద్భుతాల్ని మించిన అద్భుతాలు జరుగుతాయి. సమాధానాల్లేని ప్రశ్నలుంటాయి. అతనికెట్లా సాధ్యపడింది? అతనంతకతనికి అది సాధ్యపడలేదు. ఏదో ఏదో, ఎవరో ఎవరో సూఫీలంటారే ఖిద్ర్, దివ్యజ్ఞానం వాళ్ళంటారే ఆ కె.హెచ్. అంటే కూథోమి, అలాంటిది అతన్ని నడిపివుండాలి, అట్లా అవి అతన్ని నడిపించాయి. ఐతే అన్ని వేళలా కాదు. అతను ఏమీ రాయనపుడు చాలా సాధారణమైన వ్యక్తి. మామూలు మనుషులకన్నా మామూలు వ్యక్తి. ఈర్ష్య, క్రోధం, స్వార్థం అన్ని రకాలు వున్న వ్యక్తి. ఎప్పుడయినా ఒకసారి  'పైది' అతన్ని ఆవహించినపుడు, అతని ద్వారా ఏదో ప్రవహించినపుడు చిత్రాలు, కవిత్వం, ప్రబోధాత్మక కథలు !

# పదవ సమావేశం

ఓకే! పోస్ట్ స్క్రిప్ట్‌లో ఎన్ని పుస్తకాల గురించి మాట్లాడాను. నలభయ్యా!

'ముప్పయ్యనుకుంటాను ఓషో!

ముప్పయి మంచిది. ఎంత రిలీఫ్! ఎందుకంటే యింకా చాలా పుస్తకాలు ఎదురు చూస్తున్నాయి. నువ్వు వెయ్యినించీ ఒక పుస్తకాన్ని ఎన్నుకున్న పుడు నా రిలీఫ్ నీకు అర్థమవుతుంది. నేను చేస్తున్నపని అదే! పోస్ట్‌స్క్రిప్టుసాగనీ!

మొదటి పుస్తకం జీన్‌పాల్‌సార్త్రె, 'బీయంగ్ అండ్ నథింగ్ నెస్' మొదట నేను చెప్పాల్సిన విషయం ఆ మనిషంటే నాకు యిష్టం లేదు. ఎందుకంటే అతను మురికిగా వుంటాడు. ఈ శతాబ్దంలోని నకిలిమనుషుల్లో అతనొకడు. అతను అస్తిత్వంతో వుండడమంటే ఏమీటో తెలీకుండా అస్తిత్వవాదం గురించి చెప్పినవాడు పుస్తకం మంచిదే. నా శిష్యులకు కాదు, కొద్దిగా స్క్రూలూజ్ ఐన వాళ్ళకు, ఆ పుస్తకం చదివించదు.

నువ్వు కొద్దిగా తలతిక్కవాడివయితే నీ చలనాన్ని అది రంగంలోకి తెస్తుంది. ఆ రకంగా అది గొప్ప గ్రంథం. మెడిసన్‌లాంటిది. దేవరాజ్! నోట్ చేసుకో. మెడిసన్ లాంటిది. పిచ్చివాళ్ళ స్థలమయిన పిచ్చాసుపత్రులన్నిట్లో దాన్ని ప్రిస్‌క్రైబ్ చెయ్యొచ్చు.

ప్రతిపిచ్చివాణ్ణీ దాన్ని చదవమని నిర్భంధించాలి. అది నిన్ను మామూలు మనిషిగా మార్చదు. మొదటిరకం తలతిక్కవాళ్ళు ఫిలాసఫర్లు, ప్రొఫెసర్లు, మేథమెటీషియన్లు, సైంటిస్టు, వాళ్ళకి ఉపయోగం. పిచ్చిముదిరిన వాళ్ళకి కాదు.

జీన్‌పాల్ సార్త్రె, ప్రాతినిథ్యం వహించాడని చెప్పబడుతున్న ఎక్జిస్టెన్షియ లిజం పెద్ద వంచన. ధ్యానం గురించి ఓనమాలు రాని పెద్దమనిషి అస్తిత్వం గురించి చెప్పడం. శూన్యం, గురించి మాట్లాడడం. అస్తిత్వం, శూన్యం ఆ రెండూ లేవు. అందుకనే బుద్ధుడు 'అనాత్త్' అన్నాడు. చరిత్రలో గౌతమ బుద్ధుడొక్కటే అస్తిత్వాన్ని 'అనస్తిత్వం' అనగలిగినవాడు నాకు బుద్ధుడంటే యిష్టముండడానికి వేలవేల కారణాలు. వాటిల్లో యిదొకటి. టైం తక్కువ కాబట్టి ఆ వేలవేల కారణాల్ని వివరించలేను. ఒకరోజు ఆ వెయ్యి కారణాలపై వుపన్యసిస్తాను.

అయితే జీన్‌పాల్ సార్త్రె, నాకిష్టమండదు. కేవలం యిష్టముండదు. ద్వేషమనను. ఎందుకంటే ద్వేషం అన్న పదం చాలా బలమైంది. ఆ పదాన్ని రెండో పుస్తకం కోసం అట్టి పెట్టాను. జీన్‌పాల్‌సార్త్రెకు అస్తిత్వం గురించి ఏపీ తెలీదు. లయితే అతనొక భ్రాంతిని, ఒక తాత్విక భ్రమను సృష్టించావు. మేధోభ్రమ సృష్టించాడు. మేధోవ్యాయామాన్ని సృష్టించాడు. నిజంగా అది జిమ్నాస్టిక్స్! మీరు 'బీయింగ్ అండ్ నథింగ్' పది పేజీలు చదివితే మీరుమంచి వాళ్ళయినా అవు తారు పిచ్చివాళ్ళయినా అవుతారు. కానీ పదిపేజీలు చదివితే మీరు మంచి వాళ్లయినా అవుతారు. పిచ్చివాళ్లయినా అవుతారు. కానీ పదవపేజీలు చదవడ మన్నది గొప్ప లక్ష్యం! అసాధ్యం నేను ప్రొఫెసర్‌గా వున్నపుడు నా విద్యార్థులకు చాలా మందికి దాన్ని చదవడానికి యిచ్చాను. దాన్ని ఎవరూ పూర్తి చెయ్యలేక పోయారు. అంతే కాదు, వాళ్ళలో చాలా మంది పదిపేజీలు కూడా పూర్తిగా చదవలేకపోయారు. ఒక్క పేజీయే మన శక్తికి మించింది! అంతేకాదు. ఒక పేరాగ్రాఫే తలమించింది? పది తలా తోకాలేనిది. చెయ్యలేనిది. అది వెయ్యి పేజీలపైన వుంది. అంత పెద్దది.

దాన్ని నా పోస్ట్ స్క్రిప్ట్‌లో ఎందుకు చేర్చానంటే నాకామనిషంటే యిష్టం లేకున్నా ఆ మనిషి ఫిలాసఫీ అంటే యిష్టం లేకున్నా అవును దాన్ని ఫిలాసఫీ అంటారు. దాన్నికతను యాంటీ–ఫిలాసఫీ అని చెప్పుకున్నా నేను అలాగే అంటాను. నేను దాన్ని యాంటీ–ఫిలాసఫీ అని ఎందుకననంటే ప్రతి యాంటీ–ఫిలాసఫీ చివరికి మీ ఫిలాసఫీగా మారుతుంది. అస్థిత్వమన్నది ఫిలాసఫీ కాదు, అస్తిత్వమన్నది ఫిలాసఫీ కాదు,యాంటీ–ఫిలాసఫీ కాదు అది అదే!

నేనా పుస్తకాన్ని ఎందుకు చేర్చానంటే ఆగను ఏర్పర్చుకున్నా లక్ష్యం చాలా గొప్పది. అది గోప్ప మన్యూమింటల్ గ్రంథం. అందులోని నైపుణ్యం,తర్కం సాటిలేనిది. ఐనా ఈ మనిషి సాధారణమయిన నాడు. ఒక కమ్యూనిస్టు. అతనంటే నాకు యిష్టం లేకపోవడానికి అదొక కారణం. అస్థిత్వం గురించి తెలిసినవాడు కమ్యూనిస్టు కాలేడు. ఎందుకంటే అతనికి సమానత్వమన్నది. అసాధ్యమని తెలుసు విషయాల మధ్య అసమానత్వం అనివార్యం. ఏదీ సమానం కాదు. కాలేదు. సమానత్వమన్నది ఒక స్వప్నం. బుద్ధిహీనుల స్వప్నం. అస్తిత్వం అసమానత్వానికి చెందిన బహుముఖ వైవిధ్యం.

**రెండు:** నేను ఆగుతాను దేవగీత్ యింకు పరిగెడుతుంది. నీ దగ్గర ఎంత మంచి ఫౌంటైన్ పెన్నుంది! దేవుడా! అది యాడం అంతే ఈ వేదనుకుంటాను ఎంత శబ్దం చేస్తుంది! ఈ నోవాస్ ఆర్కెలో ఒకడు యింతకు మించి ఆశించకూడదు.

రెండు: ఎందుకంటే శబ్దం ఆగిపోయింది. రెండోది మార్టిన్ హెడెగ్గర్ టైం అండ్ బీయింగ్, నాకు ఆ వ్యక్తి అంటే ద్వేషం, అతను కమ్యూనిస్టు మాత్రమే కాదు,

ఫాసిస్టు కూడా అడాల్ఫ్ హిట్లర్ అనుయాయి. జర్మన్ చేసే పనిని నమ్మలేను. అతనెంతో ప్రతిభావంతుడు, నైపుణ్యం తెలిసిన వాడు కానీ మతిస్థిమితం లేని పిచ్చివాడయిన హిట్లర్‌ని సపోర్టు చేశాడు! నాకు ఆశ్చర్యమేస్తుంది!

ఆ పుస్తకం మంచిది. మళ్ళీ నా శిష్యులకు కాదు మరీ పిచ్చితనంతో పరాకాష్ఠకు చేరిన వాళ్ళకోసం ఆ పుస్తకం  మీరు పిచ్చితనంలో శిఖర స్థాయిలో వుండే 'టైం అండ్ బీయండ్' చదవండి. అదీ కచ్చితంగా అర్థం చేసుకోలేని గ్రంథం, అది నీ తలమీద సుత్తితో బాదుతుంది. అందులో కొన్ని అందమయిన మెరుపులున్నాయి. ఎవరయినా నిన్ను సుత్తితో తలమీద కొడుతూ వుంటే పగటి పూట కూడా నువ్వు నక్షత్రాల్ని చూడవచ్చు. ఈ పుస్తకం అలాంటిది. దాంట్లో కొన్ని నక్షత్రాలున్నాయి.

ఆ పుస్తకం పూర్తికాలేదు. మార్టిన్ హెడెగ్గర్ రెండో భాగం తెస్తాను ప్రామీస్ చేశాను. జీవితమంతా ప్రామిస్ చేస్తూనే వున్నాడు. రెండో భాగం రాయనేలేదు. థాంక్ గాడ్! నేననుకోవడం అతను రాసిన మొదటి భాగమే అతనికి అర్థం కాలేదనుకుంటా. అట్లాంటపుడు రెండోభాగం ఎలా మొదలు పెడతాడు!

**మూడు:** యిది పూర్తిగా పిచ్చలో మునిగిపోయిన వాళ్లకోసం ఎవరయితే సైకోథెరపీ, సైకోఎనాలసిస్ యివన్నీ దాటిపోయి వుంటారో. సహాయాలేవీ పనిచేయని స్థితిలో వుంటారో వాళ్ళ కోసం ఈ మూడో పుస్తకం మళ్ళీ జర్మన్‌ది.

అతను లుడ్డిగ్ పిట్టింగ్‌టన్, ఆ పుస్తకం శీర్షిక వినండి. ట్రాక్లసస్ లాగిన్ పిలాసఫికాస్ జీ.యి. మోర్ లాంటి వ్యక్తి అతను గొప్ప ఇంగ్లీషు ఫిలాసఫర్, బెర్‌ట్రాండ్ రస్సెల్, యింక్ గొప్ప ఫిలాసఫర్. అతను ఇంగ్లీషు ఫిలాసఫర్ కాదు, ప్రపంచానికీ గొప్ప ఫిలాసఫర్– ఆ యిద్దరూ పిట్టింగ్‌లోనే తమ కన్నా గొప్పవాడన్నాడు.

లుడ్డిగ్ విట్టింగ్ టన్ ప్రేమాస్పదుడు.నేనతన్ని ద్వేషించడమే నాకతనంటె అయిష్టం లేదు. నేనతన్ని యిష్టపడతాను, ప్రేమిస్తాను కానీ అతని పుస్తకాన్ని కాదు. అతని పుస్తకం అంతా బస్కీలు తియ్యడం, జిమ్నాస్టిక్స్, ఒక్క విలువైన మాట ఎక్కడో అన్నడ పేజీలకు పేజీలు తిప్పిన తరువాత తగుల్తు వుంటుంది.

ఉదాహరణకి 'ఏదయితే చెప్పలేనిది వుంటుందో అది చెప్పకూడదు, వ్యక్తి దాన్ని గురించి మైనం పాటించాలి. ఈ అద్భుతమయిన వాక్యం. ఈ వాక్యం ఈ వాక్యం నించీ సన్యాసులు, మార్మికులు,కవులు కూడా ఎంతో నేర్చు కోవచ్చు. దేన్ని గురించి మాట్లాడ కూడదో దాన్ని గురించి మాట్లాడకూడదు.

ఎట్టింగ్‌టన్ గణితశాస్త్ర రీతిలో రాశాడు. చిన్నా వాక్యాలు, కనీసం ప్రేరాగ్రాఫులు

కూడా కాదు. సూత్రాలు చెయ్యి దాటిపోయిన పిచ్చివాడికి ఈ పుస్తకం ఎంతో వుపయోగపడుతుంది. యిది అతని ఆత్మ మీద కొడుతుంది. తలమీద మాత్రమే కాదనీ అస్తిత్వంలోకి గోరు దూసుకుపోయినట్లు అది పీడకల నించీ లేపుతుంది.

లుడ్విగ్ విట్టింగ్ స్టీన్ ప్రేమా స్తదుడూ అతనికి ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ఉన్నతమయిన పదవిని ఆఫర్ చేశారు. కానీ అతను తిరస్కరించాడూ. అందుకనే అతన్ని నేను యిష్టపడతాను రైతుగానో, చేపలు పట్టేవాడుగానో వుంటానన్నాడు. అతను ప్రేమాస్టదడు. యిది జీన్ పాల్ సార్రేని మించిన అస్తిత్వవాదం నిజానికి వెట్టింగ్ స్టీన్ అస్థిత్వం గురించి, అస్తిత్వ వాదం గురించి మాట్లాడలేదు. దాంట్లో జీవించాలి. వేరే దారి లేదు.

విట్గిన్ స్టీన్ జి.యి.మోర్, బెర్ట్రాండ్ రస్సెల్‌ల కింద చదువుకున్నప్పుడు యీ పుస్తకం రాశాను.యిద్దరు ప్రసిద్ధులయిన బ్రిటిష్, జర్మన్ ఫిలాసఫర్లు ట్రాక్టాటస్ లాగిన్ ఫిలాసఫికస్ రూపోందడానికి ఆ పునాది చాలు నాకు విట్టింగ్ స్టీన్ జి.యి.మోర్, రస్సెల్ దగ్గర కన్నా గూర్జియేఫ్ పాదాల దగ్గర కూచున్నట్టనిపిస్తుంది. అతనికి అదే సరయిన చోటు. కానీ అతను మిస్సయ్యాడు.

బహుశా యింకోసారి, యింకో జన్మలో యితనికి నాకు కాదు. నాకిది చాలు నాకిది చివరి జన్మ. అతనికి కనీసం ఒకసారి గూర్జియేఫ్ లేదా ఛాంగట్జు, లేదా బోధిధర్మ సాహచర్యం అవసరం మోర్, రస్సెల్లు కాదు. వైట్ హెడ్ కాదు. అతను వీళ్ళ సాహచర్యంలో వున్నాడు. వీళ్ళ సరయిన వాళ్ళు కారు. రైట్ మాన్ రాంగ్ కంపెనీ. అది అతన్ని నాశనం చేస్తుంది.

నా అనుభవం రైట్ కంపెనీలో రాంగ్ పర్సన్ కూడా రైటే అవుతాడు. అంతేకాక అది యిటూ అటూ ఐనా ఫరవాలేదు. కానీ యిది జ్ఞానోదయం పొందని మనుషులకే యిది వర్తిస్తుంది. మంచయినా,చెడ్డయినా జ్ఞానోదయం పొందిన మనిషిని ప్రభావితం చెయ్యలేవు. అతను ఎవరితోనయినా కలిసి వుండగలడు.జీసెస్ (వేశ్య)ముగ్ధతనతో, బుద్ధుడు హంతకుడితో, ఆ హంతకుడు తొమ్మిది వందల తొంభయి తొమ్మిది మందిని చంపి వెయ్యి సంఖ్య పూర్తి చేస్తానన్న హంతకుడితో అతను బుద్ధుణ్ణి చంపడానికి సిద్ధపడ్డాడు. అట్లా బుద్ధుణ్ణి కలిశాడు.

ఆ హంతతకుడి పేరు తెలీదు. జనం అతనికిచ్చిన పేరు అంగులీ మాలుడు వేళ్లతో దండలల్లి వేసుకున్నవాడు.చంపిన వాళ్ల వేళ్ళతో కన్గిన దండ అది.

అతనికి బుద్ధుడు ఎదురయ్యాడు. అతను 'ఆగు' అన్నాడు.

బుద్ధుడు! మిత్రమా! నేను జనాలకు చెబుతున్నది యిలాగే, ఆగు అంటే వాళ్లు ఎవరూ వినడం లేదు.

అంగుళీమాలుడు ఆశ్చర్యంగా చూశాడు. ఈ మనిషికేమయినా పిచ్చా?అనుకున్నాడు. బుద్ధుడు అంగుళీమాలుడి దగ్గరగా వెళ్ళాడు.

అంగుళీమాలుడు ఆగు నాగురించి నువ్వు విన్నట్లు లేవు. నేను హంతకుణ్ణి ఇప్పటిదాకా తొమ్మిది వందల తొంభయి తొమ్మది మందిని చంపి వారి వేళ్లతో అల్లిన దండను మెడలో ధరించాను. వెయ్యికి ఒకడు తక్కువ నిన్ను చంపి ఆ సంఖ్య పూర్తి చేస్తాను.కానీ నువ్వు చాలా అందంగా కనిపిస్తున్నావు. నిన్ను చంపాలనిపించలేదు. అటువేపు తిరిగి వెళ్లిపో అన్నాడు.

బుద్ధుడు నా జీవితంలో ఎప్పుడు నేను ఎనక్కి తిరగలేదు నేను నలభయ్యేళ్లకు ముందు ఆగాను. అప్పటినించీ ఆగడం లేదు. చంపడం గురించి అంటావా? నువ్వెట్లాగూ ఆ పనిచేస్తావు. ఐనా పుట్టిన వాడు చనిపోక తప్పదుకదా! అన్నాడు.

అంగుళీమాలుడు బుద్ధున్ని చూశాడు. బుద్ధుణ్ణి చూసిన క్షణంలో అతన్లో ఒక్కసారిగా పరివర్తన కలిగింది. బుద్ధుని కాళ్ల మీద పడ్డాడు. అంగుళీ మాలుడు బుద్ధుణ్ణి మార్చలేదు. బుద్ధుడే అంగుళీమాలుణ్ణి మార్చాడు. వేశ్య అయిన మగ్ధలీనా సీసెస్‌ను మార్చలేదు. జీసెస్ మాగ్ధలీనాను మార్చాడు.

కాబట్టి నేను చెప్పింది.మామూలు మనుషులకు వర్తిస్తుంది. మేలుకొన్న వాళ్ళకి కాదు. విట్టింగ్ స్టీన్ మేలుకొనే వ్యక్తిగా మారే వీలుంది. ఈజీవితంలో కాలేదు. అతను రాంగ్ కంపెనీలో వున్నాడు. కాబట్టి మూడో డిగ్రి పిచ్చివాళ్లకు అతని పుస్తకం వుపయోగకరం. దాన్నించీ వాళ్లకు వుపయోగముంది.వాళ్ళు మామూలు మనుషుల్లాగా మారే వీలుంది.

**నాలుగు:** నాలుగో పేరు చెప్పేముందు నేను ఉనికికి నా వినమ్ర కృతజ్ఞతలు చెప్పదలచుకున్నాను. యిప్పుడు నేను నెంబర్లు దాటిన వ్యక్తి గురించి చెప్పబోతున్నాను. అతని పేరు విలకీర్తి అతని పుస్తకం పేరు 'నిర్దేశ్ సూత్రం' మా విమలకీర్తీ ఒక్కడే విమలకీర్తికాడు. విమలకీర్తి వల్ల అతనికి విమలకీర్తి అని పేరు పెట్టాను. అతనిపుస్తకం గురించి చెప్పబోతున్నాను.అతని ప్రకటనలు విమల కీర్తినిర్ధేశ్ సూత్రం.నిర్ధేశిస్తూ అంటే మార్గదర్శకాలు.

విమలకీర్తి అద్భుతమైన వ్యక్తుల్లో ఒకడు చివరికి బుద్ధుడు కూడా అతన్ని చూసి ఈర్ష్యపడతాడు. నాజునికి అతను బుద్ధుని శిష్యుడు. అతను సాధారణమయిన శిష్యుడు

కాదు. బాహ్యంగా అట్లా ప్రదర్శించుకోలేదు. అతనంటే బుద్ధుని శిష్యులు భయపడే వాళ్లు. అతను శిష్యుడుగా చేరడం వాళ్ళ కిష్టం లేదు. అతన్ని చూసినా, మాట్లాడినా వాళ్ల పనిఐనట్లే. 'షాక్' యివ్వడంలో ఆత్మీయుడు గూర్జయేఫ్ అతన్ని యిష్టపడేవాడు. ఏమో గుర్జయేష్ కూడా షాకయ్యేవాడేమో!

అతని ఆరోగ్యం బాగా లేకపోతే బుద్ధుడు సారి. పుత్రుడు మీరు చెప్పన దానికి ఎప్పుడు నేను కాదనలేదు. కాని యిప్పుడు చెప్పక తప్పడం లేదు, నేను ఆయన దగ్గరికి వెళ్ళను, ఆ మనిషి చాలా దారుణమయిన మనిషి ఆతను మరణశయ్యపై నించీ కూడ మంటలు పుట్టిస్తాడు అన్నాడు.

ఎవడూ ఈ గ్రంధం గురించి పట్టించుకోలేదు. కారణం యిది ఏమతానికీ చెందింది కాదు. కనీసం 'బుద్ధ'లకు సంబంధించి కాదు. పైగా అతను కనీసం బుద్ధుని శిష్యుడు కాడు. జనం పైపైవి చూస్తారు. అంతస్సారాన్ని విస్మరిస్తారు. నేను నిజమైన సత్యాన్వేషకులు ఈ పుస్తకం చదవాలంటాను వాళ్లకి యిందులో వజ్రాలు దొరుకుతాయి.

**ఐదు:** నేను మళ్ళీ జె.కృష్ణమూర్తిని రంగంలోకి తీసుకురావాలను కంటున్నా. పుస్తకం పేరు 'కామెంటరీస్ ఆన్ లివింగ్' అవి చాలా సంపుటా లున్నాయి.

కామెంటరీన్ ఆన్ లివింగ్ 'అతనిడైరీ.ఎప్పుడయినా ఒకప్పుడు ఏదో ఒక విషయం గురించి డైరీ రాస్తాడు.అండమైన సూర్యాస్తమయం, ప్రాచీన వృక్షం, లేదా ఓ సాయంకాలం, పక్షులు గూళ్ళకు తిరిగి రావడం, ఏవిషయ మైనా-నది సముద్రం కేసీ స్వాగతం, అతను పది ఫీలయితే దాన్ని రికార్డు చేశాడు. ఆపుస్తకమలా రూపోందింది.

అదేం పద్ధతి పధకంతో రాసింది కాదు. అది డైరీ, కానీ అది చదివితే చాలు అది నిన్ను యింకో ప్రపంచంలోకి తీసుకెళుతుంది.ఒక సౌందర్య ప్రపంచంలోకి, మరింత మంచి ప్రపంచంలోకి, అందం నిండిన ప్రపంచంలోకి నాకన్నీళ్ళు చూశావా?

నేను ఆ పుస్తకం విప్పి యిప్పుడు చదవలేదు, ఆపుస్తకాన్ని గుర్తుకు తెచ్చుకుంటే చాలు నాకళ్ళలో నీళ్ళు కదుల్తున్నాయి. నాకా పుస్తకమంటే యిష్టం .అది చాలా గొప్ప గ్రంధాల్లో ఒకటి యింతకు ముందు నేను 'ఫస్ట్ అండ్ లాస్ట్ ఫ్రీడమ్'అనునది కృష్ణమూర్తి గొప్ప పుస్తకమన్నావు. కానీ యిది పుస్తక రూపంలోంది కాదు డైరీ

**ఆరు:** 'నా నెంబరు కరక్టేనా?'

'యస్. ఓషో!'

'యస్వినడం బావుంది,ఫలవంతంగా, ప్రసారవంగంగా వుంది. దానికి తగినంత కృతజ్ఞతలు తెలపలేకపోతున్నా. నాకు ప్రపంచ వ్యాప్తంగా వేలకొద్దీ సన్యాసులున్నారు.

వాళ్ళకంతా 'యస్ ఓషో' అని పాడుతున్నారు. ఈ భూగోళంలో కానీ, మరేయితర గ్రహంలో కానీ నా అంత అదృష్టవంతుడెవరూ ఉండరనే అనుకుంటున్నాను.

ఆరోపుస్తకం మళ్ళీ దాని పేరు 'కామెంటరీస్'. అది 'మారిస్ నికెల్' అద్భుతమైన ఊదు సంపుటాల గ్రంథం. ఈ సాయంత్రమ గుడియాను అసలు నికోల్ అన్న దాని యింగ్లీషు ఉచ్ఛారణ ఏమిటని అడిగాను. ఆమె నికిల్ అంది.

నాజీవితమంతా అతన్ని 'నికోల్' పిలుస్తున్నా. స్పెల్లింగ్‌ను బట్టి అలు పిలుస్తున్నా. యిప్పుడు 'నికిల్' అనమంటే ఎట్లా?గుడియా చెబితే అలాగే అంటా.

నికోల్ గూర్జియేఫ్ శిష్యుడు జాస్టెన్‌స్కీలాగా చివర్న వ్యతిరేకించేవాడు కాదు. జూడాస్ చివరి శ్వాసదాకా దాన్ని దాట కూడా నిజమైనా శిష్యుడుగానే వున్నాడు. నికోల్ 'కామెంటరీస్' విస్తృతమైనవి, వృహత్ సంపుటాలు, ఎవరయినా వాటిని చదివారా. అన్నది నాసందేహం వేలవేల పేజీలు.కష్టపడిన వాడికి ఫలితముం టుంది. నావుద్దేశంలో నికోల్ 'కామెంటరీస్'ప్రపంలోని గొప్ప గ్రంథాల్లో ఒకటి.

**ఏడు:** మళ్ళీ యింకో గూర్జియేఫ్ శిష్యుడి గ్రంథం.

హర్ట్‌మాన్ రాసిన 'అవర్ లైప్ విత్ గూర్జియేఫ్–హర్ట్‌మాన్–నిజానికి అతనిపేరును ఎలా వుచ్ఛరించాలో నాకు తెలీదు. యిక్కడో ఎవరో 'హసకిస' మంటున్నట్లు న్నారు. ఐనా ఉచ్ఛారణ గురించి బాధపడకండి. హర్‌మాన్, అతని భార్య యిద్దరూ గూర్జియేఫ్ శిష్యులు హర్ట్‌మాన్ సంగీతకారుడు. గూర్జియేఫ్ నృత్యా లకు సంగీతాన్నందించేవాడు. గూర్జియేఫ్ నాట్యాల్ని ధ్యానాలుగా ఉయోగించివాడు శిష్యులకోసం కాదు. శిష్యుల్ని చూడ్డానికి వచ్చిన జనం కూడానాట్యమాడేవాళ్ళు.

నూయార్క్‌లో మొదటిసారి అతను ప్రదర్శణ ఇస్తున్నప్పుడు హర్ట్ మాన్ పియానో వాయిస్తున్నాడు, శిష్యులు డాన్సు చేస్తున్నాడు. గూర్జియేఫ్ ఏక్షణాన 'స్టాఫ్' అంటాడో అప్పుడు అంతా ఆగిపోతుంది.అది'స్టాఫ్ ఎక్సర్ సైజ్. దేవగీత నీకు కాదు, నువ్వు రాస్తున్నావు కదా! రాస్తూనే వుండు. గూర్జియేఫ్'స్టాఫ్' అనగానే నాట్యం నిజంగానే ఆగిపోయేది. డాన్సు మధ్యలో ఆగిపోయేది. స్టేజీ అంచున ఆగిపోయేది. వాళ్లంతా ఆ అంచునించి జూచి నేల మీద పడేవారు. ఐనా ఎవరూ కదిలేవాళ్లు కారు. ప్రేక్షకులంతా ఆశ్చర్యంతో దిగ్భ్రమకు లోనయ్యే వాళ్ళు. జనమంత ఒబీడిమంతగా వుంటారా! అని పిస్తుపోయే వాళ్ళు.

హర్ట్‌మాన్ 'లవర్‌లైఫ్ విత్ గూర్జియేఫ్' శిష్యుడు రాసిన వివరణా త్మక, విశ్లేషణాత్మక గ్రంథం. దారిలో వున్న వాళ్ళకా గ్రంథం ఉపయోగకరం.

నెంబరెంత?

అది నెంబరు ఏడు ఓషో!

'మంచిది నువ్వువింటున్నావన్నమాట!

**ఎనిమిది:** నేను  భోదించే పద్ధతి గమనించారు? మిమ్మల్ని అల్లరి పట్టించినా అది బోధనలో భాగమే దాని పట్ట మీరు స్పృహతో వుండరు. కానీ అందుకు ఒక రోజు మీరు కృతజ్ఞత అనుభూతి చెందుతారు.

'ఏడు.....కరెక్టేనా? '

ఇది ఎనిమిదవ నెంబరు ఓషో'

ఒక శిష్యుడు తప్పు సవరించడం మంచిది. చాలా చాలా మంచిది.

శిష్యుడు సరిచేసిన గురువెప్పుడు అదృష్టవంతుడే. అది నిజమే కానీ యిది అంకెలకు సంబంధించిన విషయం. మిమ్మల్నందర్నీ సరిచేస్తుపోతూ వున్నపుడు కనీసం నెంబర్ల విషయంలో నైనా మిమ్మల్ని అనుమతిస్తే మీకు కాస్తా ఆనందం వుంటుంది. అయితే యిప్పుడు నెంబరేమిటి?

'యిది నంబరు ఎనిమిది ఓషో'

'మంచిది, కొన్ని సార్లు నవ్వాలనిపిస్తుంది. ఎనిమిది మంచిది. నేనిప్పుడు రామానుజా చార్యులు, హిందూధార్మికుడు రాసిన 'శ్రీపాషా'ఈ బ్రహ్మ సూత్రాలకు వ్యాఖ్యానం దానికి చాలా వ్యాఖ్యానాలున్నాయి. కానీ రామానుజాచార్యుల వ్యాఖ్యానం అసాధారణమైంది.

మౌలిక గ్రంథం తడిలేనిది, ఎడారిలాంటి ఎడారికి దాని అందం దానికుండా దనుకోండి. రామానుజుల 'శ్రీపాషా'దాన్ని ఉద్యానవనం చేశాడు ఒక ఒయాసిస్ చేశాడు. దాన్ని రసవంతం చేశాడు. రామానుజుల గ్రంథం నాకు యిష్టం. రామానుజులంటే నాకు యిష్టం లేదు. ఆయన సంప్రదాయ వాది. పూర్వాచారపరాయణుడు. మతఛాందసుడు. కానీ నేనే చేసేది ఈ పుస్తకం అద్భుతం. కొన్నిసార్లు మతభాందుడు కూడా మంచి పనులు చేస్తాడు. దాన్ని చేర్చినందుకు నన్ను క్షమించండి.

**తొమ్మిది:** నాకు ఔస్టెన్స్కీ పుస్తకాలంటే యిష్టం. అతనంటే యిష్టం లేకున్నా అతను స్కూలు మాస్టర్‌లు కనిసిస్తాడు, మాస్టర్‌లా కాదు. మీరు స్కూలు మాస్టర్‌నీ ప్రేమించగలరా? నేను స్కూల్లో వున్నపుడు ప్రయత్నించాను. విఫలం చెందాను. ఎవరయినా ప్రేమించగలరని నేననుకోను. మరీ ఆస్థానంలో స్త్రీ వుంటే ఆసాధ్యం వాళ్ళు సైకాలజీస్టు చెప్పే 'మస్కోజం' అరంర వాంమధితొ బాధనడివెంటాకె, ఓవకమిరా వయింయ తమని హింసించాలని

వాళ్ళు వెతుకుతూ వుంటారు.

నాకు డిస్టెన్‌స్కీ అంటే యిష్టముండదు. అతను అచ్చుగుద్దిన స్కూలు మాస్టర్‌లా వుంటాడు. గూర్జియేఫ్ బోధనల గురించి ఉపన్యసిస్తున్నపుడు కూడా అలాగే వుంటాడు. అతను బ్లాక్ బోర్డు ముందు చాక్ పీస్ పట్టుకుని,ఎదురుగా టేబులు కుర్చీ, కళ్లద్దాలు–అన్నీ వుంటాయి. అతను ఎంత గొప్ప స్వర్ణ సందేశాన్ని అందించినా ఎందుకు కొంతమందే అతనంటే ఆకర్షితులయ్యారో నాకు అర్థమయింది.

**రెండో విషయం:** అతనంటే నాకెందుకు ద్వేషమంటె అతను జుడాస్. మోసం చేసిన వాళ్లను నేను క్షమించలేను మోసమంటే ఆత్మహత్య. ఆధ్యాత్మిక ఆత్మహత్య. జీసెస్‌ని శిలువ వేసిన ఇరవై నాలుగ్గంటల్లో జుడాస ఆత్మహత్య చేసుకున్నాడు. ఔస్టెన్‌స్కీ నాప్రేమ వ్యవహారం కాదు కాదా! ఏంచేసేది? అతను సమర్ధుడయిన రచయిత,ప్రతిభావంతుడు నిష్ణాతుడు. ఇప్పుడు నేను చెప్పబోయే గ్రంథం అతని మరణానంతరం అచ్చయింది. అతని కోరిక కూడా అదే. అతను అనుకున్నట్లు జరక్కపోవచ్చని అతను భయపడి నట్లున్నాడు.

అది చిన్ని గ్రంథం దాని పేరు. 'దఫ్యూచర్‌సై కాలనజీ ఆఫ్ మున్'

అతని వీలునామాలో తన మరణానంతరం దాన్ని అచ్చు వేయాలని కోరాడూ. అతని మరణానంతరం అచ్చయిన అతని గ్రంథం అదొక్కటే.

ఆ పుస్తకంలో అతను నన్ను గురించి, నా సన్యాసుల గురించి ముందుగా వూహించి చెప్పాడు. అతను 'ఫ్యూచర్ సైకాలజీని' ముందస్తుగా వుహించాడు. యిప్పుడు నేను చేస్తున్నది అదే. కొత్త మనిషి కోసం, భవిష్యత్ మానవుడి కోసమే నాప్రయత్నమంతా!

అందుకు సన్యాసులు తప్పక చదవాల్సిన గ్రంథమిది.

పది ...నేను కరెక్టేనా?

........యస్ ఓషో !

మంచిది,

నేను చెప్పబోయే పుస్తకం సూఫీది. 'ద ఒక ఆఫ్ బహాయుద్దీన్'అతను నిజమైన సూఫీమిస్ట్. సూఫీ సంప్రదాయాన్ని స్పష్టించిన వాడు అతనూ అతని చిన్ని పుస్తకంలో ఎంతో విషయముంది. అది విత్తనం లాంటిది. ప్రేమ, ధ్యానం, జీవితం, ఆయన దేన్ని వదిలిపెట్టలేదు. దానిపై ధ్యానముంచండి.

ఈ రోజుకీ చాలు !

# పదకొండవ సమావేశం

'ఓకె. ఇప్పటి దాకా పి.యస్‌లో ఎన్ని పుస్తకాల గురించి చెప్పాను?

'పీయస్‌లో నలభై పుస్తకాల ప్రసక్తి తెచ్చారు ఓషో'

'మంచిది. నేను మొండిమనిషిని.

**మొదటిది:** కాలిన్ విల్సన్ రాసిన 'ద ఔట్ సైడర్'. ఈ శతాబ్దంలోని గొప్ప ప్రభావశాలి ఐన గ్రంథం. కానీ మనిషి మామూలువాడు. గొప్ప అద్భుతమయిన శక్తిసామర్థ్యాలున్నవాడు. అక్కడక్కడా గొప్ప అంతర్దృష్టి ఉన్న శకలాలున్నాయి. కానీ పుస్తకం అద్భుతమైంది.

కాలిన్ విల్సన్‌కు సంబంధించి అతను కూడా ఔట్‌సైడర్ కాదు. ప్రాపంచికుడు. నేను ఔట్‌సైడర్‌ని. అందుకని నాపుస్తకం ఇష్టం. నాకా పుస్తకమంటే ఎందుకిష్టమంటే అతను చెబుతున్న కోణంలో అతను భాగం కాకున్నా అతను సత్యానికి సన్నిహితంగా వెళతాడు. ఎందుకంటే మీరు సత్యానికి బాగా సన్నిహితంగా ఉంటే మీరింకా సత్యంగా ఉండనట్లే మీరు సత్యమయినా, సత్యం కాకపోయినా ఆ రెంటి మధ్య ఏమీలేదు.

బయట ఉన్నవాడి ప్రపంచాన్ని బయటనించి అర్థం చేసుకోవడంలో విల్సన్ ప్రయత్నం చాలా గొప్పది. బయట వుండి బయట ఉన్నవాడిలోకి చూడడం నీకీహోల్ నించీ ఎవరయినా ఉచ్చుపోయడంలాంటిది. అతను కొంచెమే చూడగలడు–కాలిన్ విల్సన్ చూశాడు. ఆ పుస్తకం చదవదగింది. చదవడానికి మాత్రమే, అధ్యయనానిక్కాదు. చదివిదాన్ని డస్ట్‌బిన్‌లోకి తోసేయ్యండి. ఎందుకంటే నిజమైన అవుట్‌సైడర్ నించీ పుస్తకం వచ్చేదాకా ఇది ప్రతిధ్వనికి ప్రతిధ్వనిలా, ప్రతిబింబానికి ప్రతిబింబంలా ఉంటుంది.

**రెండు:** ద అన్‌లిక్ట్స్ ఆఫ్ కన్‌ఫ్యూషియస్. నాకు కన్‌ఫ్యూషియస్ అంటే అస్సలిష్ట ముండదు. అతనంటే ఇష్టపడకపోవడం గురించి నేనేమీ గిల్టీగా ఫీల్‌కాను. నేను ఇప్పుడు రిలీఫ్‌గా ఫీలయ్యాను. అది ఇప్పుడు రికార్డయింది. కన్‌ఫ్యూషియస్, లావోత్స సమకాలికులు. లావోత్స కొద్దిగా పెద్దవాడు. కన్‌ఫ్యూషియస్ లావోత్సని చూడడానికి వెళ్ళి వణుకుతూ తిరిగి వచ్చాడు. ఆద్యంతం అదిరిపోతూ చెమటలు కక్కుతూ వచ్చాడు. ఆయన శిష్యులు 'ఏమైంది ఆ గుహలో? పైగా అందులో మీరిద్దరేగా ఉన్నారు' అన్నారు.

కన్ఫ్యూషియస్ 'అక్కడ జరిగినదానికి ఎవరూ సాక్షిగా లేకపోవడం మంచిదయింది. ఆరిదేవుడా! ఆ మనిషి రాక్షసుడు నన్ను చంపినంత పనిచేశాడు. ఎట్లాగో తప్పించుకుని బయటపడ్డాను. అతను నిజంగా ప్రమాదకారి' అన్నాడు.

కన్ఫ్యూషియస్ నిజం చెప్పాడు. లావోత్సలాంటి మనిషి నీకు పునర్జన్మనివ్వడానికి నిన్ను చంపినా చంపుతాడు. వ్యక్తి చనిపోవడానికి సిద్ధపడితే తప్ప వ్యక్తి పునర్జన్మించడు. కన్ఫ్యూషియస్ పునర్జన్మ నించీ తప్పించుకున్నాడు.

నేను ఇప్పటికే లావోత్సని ఎంపిక చేసుకున్నా శాశ్వతంగా ఎంపిక చేసుకున్నా, కన్ఫ్యూషియస్ సాధారణమైన, ప్రపంచానికి సంబంధించిన మనిషి ప్రాపంచికుడు. కానీ అతనంటే నాకిష్టముండదన్న విషయం గుర్తుచేయాలి. ఫోజుకొట్టేవాడు. తమాషా ఏమిటంటే అతను ఇంగ్లాండులో పుట్టలేదు. ఏమైతేనేం గానీ ఆరోజు చైనా ఇంగ్లాండ్ లాంటిది. ఆరోజుల్లో ఇంగ్లాండ్ అనాగరిక దేశం.

కన్ఫ్యూషియస్ రాజకీయవాది. వంచకుడు. అతితెలివిపరుడు, కానీ ఆ తెలివి నిజమైన తెలివి కాదు. అట్లా అయితే అతను లావోత్స పాదాల మీద పడి ఉండేవాడు. తప్పించుకుపోయేవాడు కాడు. అతను లావోత్స అంటే భయపడడమే కాదు. అతనికి నిశ్శబ్దమన్నా భయమే. ఎందుకంటే లావోత్స, నిశ్శబ్దం రెండూ ఒకటే.

కానీ నేను కన్ఫ్యూషియస్ సుప్రసిద్ధ గ్రంథం 'అనలెక్ట్'ని ఇందులో చేర్చాలను కుంటున్నా. అది చాలా ముఖ్యమైన గ్రంథం. నా ఉద్దేశంలో చెట్టుకు వేళ్ళలాంటిది. ముఖ్యమయింది. 'తప్పని సరిపాప'మంటామే అలాంటిది. అందులో అతను ప్రపంచం గురించి, ప్రాపంచిక వ్యవహారాల గురించి రాశాడు. రాజకీయాలు తదితరాల గురించా రాశాడు. ఒక శిష్యుడు అతన్నడిగాడు 'మాస్టర్! నిశ్శబ్దమంటే ఏమిటి?'

కన్ఫ్యూషియస్‌కు చిర్రెత్తుకొచ్చింది. అతను శిష్యుణ్ణి అరచి 'షటప్! నిశ్శబ్దమా? అది నువ్వు సమాధిలోకి వెళ్లినపుడు వచ్చేది' అన్నాడు. జీవితంలో దాని అవసరం లేదు. చెయ్యాల్సిన పనులు చాలా ఉన్నాయి' అన్నాడు. అది అతని దృక్కోణం. అతనంటే నాకు ఎందుకు ఇష్టం లేదో మీకు అర్థం చేసుకుంటారనుకుంటాను. అతని పట్ల నాకు జాలి. అతను మంచివాడు. గొప్పవాళ్ళలో గొప్పవాడయి లావోత్సకు దగ్గరగా వచ్చాడు. కానీ కోల్పోయాడు అతని కోసం ఒక కన్నీటి బొట్టు వదుల్తాను.

**మూడు:** ఖలీల్ జిబ్రాన్ చాలా పుస్తకాలు తన మాతృభాషలో రాశాడు. కానీ అతను ఇంగ్లీషులో రాసినవి సుప్రసిద్ధాలు. ద ప్రాఫెట్, ద మాడ్‌మాన్ మొదలైనవి.

అతను మాతృభాషలో చాలా రాశాడు. కొన్ని ఇంగ్లీషులోకి అనువాదమయ్యాయి. కానీ అన్నీ అనువాదానికి లొంగవు. కానీ ఖలీల్‌జీబ్రాన్ అనువాదాల్లోనూ విలువైంది మనకు అందుతుంది. నేనిప్పుడు ఆయనవి కొన్ని అనువాదాల్ని రిఫర్ చేస్తున్నా, ఇక మూడోది ఖలీల్ జీబ్రాన్ 'దగార్డెన్ ఆఫ్‌ద ప్రొఫెట్' అది అనువాదం, కానీ అది నాకు గొప్పవాడయిన ఎపిక్యూరస్‌ను గుర్తుతెస్తుంది.

నేను తప్ప ఎవరయినా ఎపిక్యూరస్‌ని గొప్పవాడు అనగా నేను వినలేదు. తరతరాలుగా ఆయన్ని ఖండించారు. నాకు తెలుసు. జనాలు ఏ వ్యక్తినయినా ఖండిస్తున్నారంటే అతన్లో ఏదో గొప్పతనముంటుంది. ఖలీల్‌జీబ్రాన్ పుస్తకం 'ద గార్డెన్ ఆఫ్‌ద ప్రొఫెట్' ఎపిక్యూరస్‌ని గుర్తుతెచ్చింది. ఎందుకంటే అతను తన కమ్యూన్‌ని గార్డెన్ అన్నాడు. ప్లాటో తన కమ్యూన్‌ని 'ద అకాడమీ' అన్నాడు. సహజం. అతను అకడమీషియన్ గొప్ప మేధావి ఐన తాత్వికుడు.

ఎపిక్యూరస్ తన కమ్యూన్‌ని 'ద గార్డెన్' అన్నాడు. వాళ్ళు చెట్ల కింద నివసించే వాళ్ళు. నక్షత్రాల కింద నివసించేవాళ్ళు. వాళ్ళు ఎపుడూ ఎంతో ఆనందంగా ఎట్లా జీవిస్తారో తెలుసుకుందామని ఒకసారి రాజు ఎపిక్యూరస్‌ని చూడ్డానికి వచ్చాడు. కారణమేమిటని గ్రహించడానికి వచ్చాడు. కారణమేమిటంటే వాళ్ళకు తమదంటూ ఏదీలేదు. రాజు ఆశ్చర్యపోయాడు. ఎందుకంటే వాళ్ళు నిజంగా సంతోషంగా ఉన్నారు. పాడుతున్నారు. ఆడుతున్నారు.

రాజు 'మిమ్మల్ని చూసి నాకు ఎంతో ఆనందం కలిగింది. ఇక్కడి జనాల సంతోషం ఎంతో ఉల్లాసాన్నిచ్చింది. మీకేదయినా బహుమతిని ఇద్దామనుకుంటున్నాను' అన్నాడు.

ఎపిక్యూరస్ 'సరే! మీరు ఇంకోసారి ఇక్కడికి వచ్చినపుడు కొద్దిగా వెన్న తీసుకురండి. ఎందుకంటే చాలా రోజులుగా మా జనాలకు వెన్న లేదు. వాళ్ళు వెన్న లేకుండానే రొట్టె తింటున్నారు. ఇంకో విషయం.మీరు ఏమీ పట్టనట్టు బయటి వ్యక్తిలాగా ఉండకండి. మీరు మాలో భాగస్వాములు కండి. మాలో ఒకరు కండి. ఆడండి, పాడండి. అంతకు మించి మేము మిమ్మల్ని ఏమీకోరము' అన్నాడు.

ఖలీల్ జీబ్రాన్ పుస్తకం నాకు ఎపిక్యూరస్‌ని గుర్తుచేసింది. నేను ఎపిక్యూరస్‌ని చేర్చనందుకు మన్నించండి. కానీ దానికి నా బాధ్యత లేదు. క్రిస్టియన్లు అతని పుస్తకాన్ని కాల్చి నాశనం చేశారు. వంద ఏళ్ల క్రితమే అందిన పుస్తకాన్నల్లా కాల్చేశారు. అందువల్ల ఆ పుస్తకాన్ని ఇందులో చేర్చలేకపోయాను. అతన్ని నేను ఖలీల్ జిబ్రాన్ 'ద గార్డెన్ ఆఫ్

ద ప్రాఫిట్' ద్వారా తీసుకొచ్చాను.

**నాలుగు:** మంచిది ఇంకో ఖలీల్ జిబ్రాన్ పుస్తకం 'ద వాయిస్ ఆఫ్‌ద మాస్టర్'. అది మూలగ్రంథంగా చాలా మంచిదయి ఉంటుంది. అనువాదంలో అక్కడక్కడా ఆ జాడలున్నాయి. ఖలీల్ జీబ్రాన్ మాట్లాడిన భాష జీసెస్ భాషకు సన్నిహితమైంది. వాళ్లిద్దరూ ఇరుగుపొరుగువాళ్లు. ఖలీల్‌జీబ్రాన్ లెబనాన్‌వాడు. లెబనాన్ పర్వత ప్రాంతంలో పుట్టాడు. ప్రపంచంలోకెల్లా అక్కడ పెద్ద చెట్లున్నాయి. మీ లెబనాన్‌లోని ఆ 'సిడార్' వృక్షాల్ని చూస్తే మీరు విన్సెంట్ వాంగోని నమ్ముతారు. వృక్షాలు అన్నవి నక్షత్రాల్ని అందుకునే భూమి స్వప్నాలు' అన్నాడు. అక్కడ వేల ఏళ్ళున్న వందల అడుగుల పొడవైన వృక్షాలున్నాయి. ఒక మార్గంలో జీబ్రాన్ జీసెస్‌కి ప్రాతినిధ్యం వహిస్తాడు. అతను కేవలం ఆకోణంలోనే వెళతాడు. అతను క్రిస్టియన్‌కాకున్నా. అతను కాలేడు కూడా కన్‌ఫ్యూషియస్‌లా కొద్దిలో మిస్ అయ్యాడు. జీబ్రాన్ జీవితకాలంలో పేదజనాలు ఉన్నారు. అతను వాళ్ళతో వెళ్లాల్సిందిపోయి మురికి నిండిన న్యూయార్క్ వీధుల్లో తిరిగాడు. అతను రమణమహర్షి దగ్గరికి వెళ్ళాల్సింది. అప్పటికాయన బతికి ఉన్నాడు. అతను క్రీస్తు. బుద్ధుడు.

**ఐదవది:** రమణమహర్షి పుస్తకం. అది చిన్నిపాంప్లెట్ లాంటి పుస్తకం 'హుయామ్‌ఐ?'. రమణ మహర్షి మేధావి కాదు. ఎక్కువగా చదువుకున్నవాడూ కాదు. పదిహేడేళ్ళ వయసు ఉన్నపుడు ఇల్లు వదిలేశాడు. వెళ్లాడు. మళ్లీ తిరిగి రాలేదు. నిజమైన ఇల్లు దొరికినవాడు సాధారణమయిన ఇంటికి ఎందుకు తిరిగి వెళతాడు? అతని మార్గం సాధారణమైంది. అది సూటిగానీ అస్తిత్వంలోకి చొచ్చుకెళ్ళేది. ఆయన 'నువ్వెవరో' తెలుసుకోమనేవాడు. జ్ఞానోయదం పొందడమన్నదాని సృష్టికర్తలాంటివాడాయన. దానికి ఎట్లాంటి పాశ్చాత్యుల హక్కు. కాపీరైటు లేదు.

అదేమంత మంచిపుస్తకం కాదు. కానీ ఆ మనిషి గొప్పవాడు. కొన్నిసార్లు నేను గొప్ప పుస్తకాల గురించి చెప్పాను. కానీ రాసిన వాళ్ళు మామూలు మనుషులు. ఇప్పుడు నేను నిజమైన గొప్ప వ్యక్తి గురించి చెబుతున్నా. అతను రాసింది చిన్నిపుస్తకం, కొన్ని పేజీలు, పాంప్లెట్‌లాంటిది. లేకుంటే ఆయన ఎప్పుడు నిశ్శబ్దమే తక్కువ మాట్లాడేవాడు. అదీ ఎప్పుడో ఒకసారి. ఖలీల్‌జీబ్రాన్ రమణమహర్షి దగ్గరకు వెళ్ళి ఉంటే అతనికి ఎంతో ఉపయోగకరంగా ఉండేది. అప్పుడతను 'దవాయిస్ ఆఫ్‌ద మాస్టర్' వినగలిగేవాడు. మహర్షికి కూడా ఖలీల్‌జీబ్రాన్ వల్ల లాభం జరిగేది. ఎందుకంటే రమణమహర్షి మంచి రచయిత కాదు. గొప్పమనిషి. ఖలీల్ జీబ్రాన్ మామూలు మనిషి. గొప్పరచయిత. ఇద్దరి కలయిక వల్ల ప్రపంచానికి లాభం జరిగేది.

**ఆరు:** 'దమైండ్ ఆఫ్ ఇండియా' ఈ గ్రంథాన్ని మూర్‌హెడ్, రాధాకృష్ణన్ ఇద్దరూ కలిసి రాశారు. మూర్‌హెడ్‌కు ఇండియా గురించి ఏమీ తెలీదు. రాధాకృష్ణన్‌కయినా అంతే. కానీ చిత్రం ఇద్దరూ కలిసి గొప్ప గ్రంథం రాశారు. భారతీయ వారసత్వాన్ని గొప్పగా చూపించిన గ్రంథం రాశారు. కొన్ని 'శిఖరాలు' మిస్సయ్యాయి. బుల్‌డ్రోజర్లు వెళ్ళి హిమాలయా పర్వతాల్ని చదునుచేసినట్లు. వీళ్ళిద్దరూ కలిసి బుల్‌డ్రోజర్‌లు చేసిన పనే చేశారు. భారతదేశ చైతన్యం గురించి తెలిస్తే నేను 'మైండ్'అనను. అప్పుడా గ్రంథం పేరు 'ద నో మైండ్ ఇండియా' అవుతుంది.

ఆ పుస్తకం మరీ అత్యున్నతంగా ప్రాతినిధ్యం వహించకున్నా తక్కువస్థాయిలో ప్రాతినిధ్యం వహించినా నైన్‌టీనైన్ పర్సెంట్ తక్కువస్థాయి వాళ్ళదే మెజారిటీ. కాబట్టి ఈ పుస్తకం దాదాపు భారతదేశానికి ప్రాతినిధ్యం వహిస్తుందని చెప్పవచ్చు. చక్కగా రాయబడింది కానీ ఊహించింది ఎక్కువ. ఒకరేమో ఇంగ్లీషు వ్యక్తి ఇంకొకరు ఇండియా రాజకీయవేత్త–గొప్ప కలయిక. ఇద్దరూ కలిసి రాసిన పుస్తకం 'ద మైండ్ ఆఫ్ ఇండియా!'.

**ఏడవది:** మన ప్రయాణం చివర్లో మన పెద్దలిస్టులో రెండు పుస్తకాల్ని పరిచయం చేద్దామనుకుంటున్నా. అవి మీరిప్పటికే రుచిచూసినవి. లివిస్‌కరోల్, అలస్ ఇన్ వండర్‌ల్యాండ్. అలైస్ త్రూలుకింగ్ గ్లాస్. రెండూ ఉల్లాసకరమైనవి. అందుకనే అవంటే నాకిష్టం. రెండూ పిల్లలకోసం రాసినవి. అందుకనే అవంటే నాకు గౌరవం. రెండిట్లో అద్భుతం, అందం, చిన్నిచిన్ని ప్రబోధాత్మక కథు వాటిని ఎన్నెన్నో స్థాయిల్లో అర్థం చేసుకోవచ్చు. వాటిల్లో ఒక కథ నాకిష్టం.

అలైస్ రాజు దగ్గరికి వస్తుంది. బహుశా రాణి దగ్గరకనుకుంటా. ఐనా ఫరవాలేదు. రాజు అయినా రాణి అయినా ఒకటే. సరే. ఆమె రాజు దగ్గరికి వస్తుంది. రాజు అలైస్‌సి 'నువ్వు మార్గమధ్యంలో నా సందేహాన్ని తీసుకొచ్చినవాణ్ణి కలిశావా?' అని అడిగాడు.

అలైస్ 'నేను ఎవర్నీ కలవలేదు రాజా' అంది. రాజు 'అట్లా అయితే అతను ఈ సమయానికి ఇక్కడికి చేరుకోవాలి' అన్నాడు. అలైస్ ఆమె చెవుల్ని ఆమె నమ్మలేకపోయింది. గౌరవం కొద్దీ ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచింది. నిశ్శబ్దంగా ఉండిపోయింది. ఇంగ్లీషు స్త్రీలాగా!

గుడియా? ఇక్కడే ఉన్నావా? నిన్న నువ్వు నన్నడిగావు 'ఇంకా నాలో ఇంగ్లీషు స్త్రీ ఉందా?" అని చాలాకొద్దిగా, ఎక్కువ కాదనుకో. దాన్ని గురించి బాధపడాల్సింది లేదు. చాలా కొద్దిగా ఉండడం మంచిదే.

అలైస్ తప్పక పర్‌ఫెక్ట్ ఇంగ్లీషు స్త్రీ. మర్యాద కాని పక్షంలో ఆమె కనీసం నీళ్లు

కూడా నమలదు. ఆమె ఎవర్నీ కలవలేదని చెప్పింది. రాజేమో ఆమె ఎవర్నో కలిసిందని అతని పేరు నోబడీ' అన్నాడు. అతని ఉద్దేశంలో 'నోబడీ' మనిషి. ఆ 'నోబడీ' సంబండీ. మళ్లీ అలైస్ 'సర్! నన్ను చెప్పమంటారా? నేను నోబడీ'ని కలవలేదని మీకు చెప్పలేదు. నోబడీ నోబడీ'యే.

రాజునవ్వి 'నిజమే. నోబడీ నోబడీయే. కానీ అతనింకా ఎందుకు రాలేదు?' అన్నాడు.

ఇట్లాంటి చిన్ని చిన్ని కథలు ఆ రెండు పుస్తకాల్లోనూ ఉన్నాయి. చిత్రమైన విషయమేమిటంటే లివీస్ కరోల్ అన్నది అసలు పేరు కాదు. అతను మాథమాటీషియన్. స్కూలు మాస్టరు అందువల్ల కలంపేరు అంటే మారుపేరు పెట్టుకున్నాడు. కానీ ఎంత విచిత్రం అతని కలం పేరు అసలు పేరుగా మారి ప్రపంచం అతని అసలు పేరు మరచిపోయింది. అట్లాంటి బడిపంతులు ఇంత మంచి పుస్తకాలు రాశాడు.

నేను వాటిని ఎందుకు చేర్చానో తెలిస్తే ఆశ్చర్యపోతారు. ఎందుకంటే జాన్‌పాల్ సార్త్రె బీయింగ్ అండ్ నథింగ్‌నెస్, లివీస్ కరోల్ అలైస్ ఇన్ వండర్‌ల్యాండ్ రెండూ నాకు ఒకటే' అని. రెండిట్లో ఏదో ఒకటి ఎంపిక చేసుకోమంటే అలైస్ ఇన్ వండర్‌ల్యాండ్ ఎన్నుకుని బీయింగ్ అండ్ నథింగ్‌నెస్‌ని సముద్రంలో విసిరేస్తాను. మరీ పసిఫిక్ సముద్రం మధ్యలో. మళ్ళీ ఎవరికీ చిక్కకుండా. నా దృష్టిలో ఈ రెండూ లివీస్ కరోల్ పుస్తకాలు ఎంతో ఆధ్యాత్మిక విలువ కలిగినవి. నేను తమాషా కోసం చెప్పడం లేదు. నిజమే చెబుతున్నా.

**తొమ్మిది:** నేను మళ్ళీ మళ్ళీ ఖలీల్ జీబ్రాన్ దగ్గరకు వస్తాను. నేనతన్ని ఇష్టపడతాను. అతనికి సాయం చెయ్యడానికి ఇష్టపడతాను. అతనికోసం ఎదురుచూశాను కూడా. కానీ అతను ఇంకా పుట్టలేదు. అతను భవిష్యత్తులో ఇంకో గురువును అన్వేషిస్తాడు. ఇప్పుడు 'దవాండరర్'గా నేను ఎన్నుకున్న ఇంకో గ్రంథం. 'దవాండరర్' ఖలీల్‌జీబ్రాన్ పిట్టకథల సంపుటి. ప్రబోధాత్మక చిన్ని కథలు. పిట్టకథలు చెప్పడం బలమైన ప్రాచీన పద్ధతి. మనం చెప్పలేని విషయాన్ని ఆ కథల గుండా చెప్పవచ్చు. అది అద్భుత కథల సంపుటి.

నేనెలాంటి చిత్రమైన మనిషిని! ఎంత తెలివైనవాణ్ణి!

నేను కళ్ళుమూసుకుని కూడా దేవగీత్ ఏదో చెప్పడానికి ప్రయత్నించడం గమనించాను. అంతేకాదు. ఆసంగతి చెప్పడానికి కాలుఉపయోగిస్తున్నాడు. అది మర్యాద గల మనిషి చేసే పనికాదు. అదీ గురువు వెనకనించీ!

ఏం చేద్దాం! ప్రపంచమలా ఉంది!

ఇదంతా ఆనందంగా ఉంది! ఆషూ! నెంబరెంతో గుర్తుచేయి.

'మేము తొమ్మిదో నెంబరు గురించి మాట్లాడుకుంటున్నాం ఓషో!'

**పది:** మళ్ళీ ఇంకో ఖలీల్ జీబ్రాన్ పుస్తకం. 'ద స్పిరుచువల్ సేయింగ్స్". ఇప్పుడు నేను వ్యతిరేకతని వ్యక్తపరుస్తున్నా. అతీ నాకిష్టమయిన ఖలీల్‌జీబ్రాన్‌కు వ్యతిరేకంగా! అతను 'స్పిరుచువల్ సేయింగ్స్' అని రాసి ఉండకూడదు. ఆ పుస్తకం మంచిది. ఐనా 'బ్యూటిఫుల్ సేయింగ్స్' అని ఉంటే బావుండేది. అందమైనవి, ఆధ్యాత్మికమైనవి కావు. ఆధ్యాత్మికం అనడం అసంగతం. అయినప్పటికీ ఆ పుస్తకమంటే నాకిష్టం. నేను అసంగతుల్ని ఎట్లా ఇష్టపడతానో అలా!

నేను 'టెర్చులియమ్' ఆపుస్తకం ఎవరిది? ఇంతకు పూర్వం గుర్తుచేశాను. క్షమించండి. దాన్ని చేర్చలేదు. వాటన్నిటిని చేర్చడం నాకు అసాధ్యం కాలేదు. కనీసం అతనిపేరు చెబుతాను. టెర్టులియన్స్ ప్రసిద్ధ ప్రవచనాలు. క్రిడోక్వియా అబ్సర్డం. నేను దాన్ని అసంగతమనే అంటాను. 'అబ్సర్డ్' అన్నంత నిండయిన పదం ఇంకో భాషలో ఉందనుకోను. టెర్టులియన్ క్రిస్టియన్ సన్యాసి. నేను అందాన్ని చూసినపుడు అభినందిస్తాను. క్రిస్టియన్ సన్యాసిలోనైనా. క్రిడోక్వియా అబ్సర్డం' బంగారు అక్షరాలతో కాదు, వజ్రాలతో రాసి ఉండాలి. బంగారం మరీ చవకు. ఆ ప్రవచనాలు అసంగతాలు గనక అద్భుతాలు. విలువైనవి. టెర్టులియన్ తన పుస్తకానికి 'స్పిరిచువల్ సేయింగ్స్' అని పేరు పెట్టాలి. ఖలీల్‌జీబ్రాన్ కాదు.

ఖలీల్‌జీబ్రాన్ ధ్యానం చేయాలి. అతనికి ధ్యానం చేసే సమయం. నాకు మాట్లాడ్డం ఆపే సమయం. కానీ యాభయి పూర్తి చేసేదాకా ఆపను.

పది! నేను కరెక్టేనా దేవగీత్!

'నిజానికి యాభయి పూర్తయ్యాయి. ఇదయితే పదే ఓషో!'

అయితే యాభయి ఒకటి చేస్తాను. ఈ ఒక్కదాన్నీ వదల్లేను. అసాధ్యం. నెంబరున్నా లేకున్నా ఏమిటో ఎవరికో తెలీదు. దేవుడంటే తెలీనట్లే ఐతే దేవుడికి గోడాట్ అన్న పేరును సృష్టించి బకెట్ మంచిపని చేశాడు. ప్రతి ఒక్కడూ లేనిదాని కోసం ఎదురుచూస్తాడు. ఎందుకంటే దేవుడు లేడు. ప్రతి ఒక్కడూ ఎదురుచూస్తూ, ఎదురుచూస్తూ, ఎదురుచూస్తూ... శూన్యం కోసం ఎదురుచూస్తూ...అందుకనే నెంబరు పూర్తయినా....'వెయిటింగ్ ఫర్ గోడౌట్'ను చేర్చాలనుకుంటున్నా. ఇప్పుడు రెండు నిమిషాలు ఆగు! థాంక్యూ!

# పన్నెండవ సమావేశం

ఓకే! ఇప్పుడిది పోస్ట్-పోస్ట్ స్ట్రిప్ట్. నా ఇబ్బందుల్ని అర్థం చేసుకోవడం కష్టం. నా గురించి గుర్తుతెచ్చుకోవాలంటే నా మేరకు ఎప్పుడూ చదువుకుంటూ ఉండేవాణ్ణి. ఏపనీ చేసేవాణ్ణికాను. పగలూ రాత్రీ, రాత్రీపగలూ. దాదాపు యాభయ్యేళ్ళు సహజంగా ఎంపికన్నది చాలాకష్టమయిన విషయం. కానీ  ఈసెషన్స్‌లో ఆ పనిని నిర్వహించాను. కాబట్టి దానికి సంబంధించిన బాధ్యత మీది!

**మొదటిది:** మార్టిన్ బ్యూబర్. అతన్ని చేర్చకుంటే నన్నునేను క్షమించేవాణ్ణికాను. తప్పుకు శిక్షగా అతని రెండు పుస్తకాల్ని చేరుస్తున్నా. మొదటిది టేల్స్ ఆఫ్ హాజీడిజమ్. డి.టి.సుజుకి జెన్‌కు చేసిన సేవ మార్టిన్ హసీడిజంకు చేశాడు. అన్వేషకులకు ఇద్దరూ అద్భుతమయిన సేవచేశారు. సుజుకి జ్ఞానోదయాన్ని అందుకున్నాడు. మార్టిన్ అందుకోలేదని చెప్పడానికి విచారిస్తున్నా.

మార్టిన్ బ్యూబర్ హసీడిక్ కుటుంబంలో పుట్టాడు. పసితనం నించీ హసీడ్‌ల మధ్యేపెరిగాడు. అతని రక్తమాంసాలలో అంతా హసీడ్‌లకు సంబంధించిందే. అతను ఏదయితే విన్నాడో దాన్ని మాత్రమే వివరించాడు. అతను విన్నదంతా సరైందే. అది రికార్డయింది. సరిగా వినడం కూడా కష్టమైన విషయం. విన్నది ప్రపంచానికి వివరించడం మరింత కష్టమయిన విషయం. ఆ పనిని మార్టిన్ అద్భుతంగా నిర్వహించాడు.

సుజుకి జ్ఞానోదయం పొందాడు. మార్టిన్ బ్యూబర్ పొందలేదు. సుజుకి గొప్ప రచయిత కాడు. బ్యూబర్ గొప్ప రచయిత. సుజుకి మామూలు రచయిత. రచనకు సంబందించి బ్యూబర్ శిఖరస్థాయిలోనివాడు. కానీ సుజుకికి తెలుసు బ్యూబర్‌కి తెలీదు. అతను తను పుట్టిపెరిగిన సంప్రదాయానికి సంబంధించినవాడు. దాన్ని సాధికారికంగా ఆవిష్కరించాడు.

సత్యాన్వేషకులందరూ 'టేల్స్ ఆఫ్ హసీడిజం' కథల్ని చదవాలి. ఈ కథలు, చిన్నిచిన్న కథలు, ఎంత గొప్ప సువాసన నింపుకున్నాయో. ఇది జెన్‌కు భిన్నమయింది. సూఫీయిజానికి కూడా వేరయింది. దానిపరిమళం ప్రత్యేకమయింది. అరువుతెచ్చుకున్నది కాదు, కాపీ చేసింది కాదు. అనుకరించింది కాదు. హసీడ్ ప్రేమిస్తాడు, నవ్వుతాడు, నాట్యంచేస్తాడు.

అతని మతం పరిత్యాగం కాదు. పరవశం, ఉత్సవం. అందుకనే నేను నా వాళ్ళకు, హసీడిజంకు మధ్య వారధి నిర్మించాను. నా దగ్గరికి చాలామంది యూదులు రావడం అన్నది యాదృచ్ఛికం కాదు. లేకుంటే ఎప్పుడూ యూదుల తలమీద దెబ్బలు కొడుతూ ఉండేవాణ్ణి. అయినా వాళ్ళకు తెలుసు నేను వాళ్ళని ప్రేమిస్తానని. యూదుమతంలోని ఆవశ్యకమయిన వాటిని నేను ఇష్టపడతాను. అదే హసీడిజం. అది మొసెస్ విని ఉండడు. కానీ అతను హసీడ్ అది అతనికి తెలిసినా తెలియకున్నా ఫరవాలేదు. నేను అతన్ని హసీడ్‌గా డిక్లేర్ చేస్తున్నా. అట్లాగే బుద్ధుణ్ణి, కృష్ణుణ్ణి, నానక్‌ని, మొహమ్మద్‌ని, హసీడిజమ్ అన్నది బాల్‌షామ్ నించి వచ్చింది. పదం ముఖ్యం కాదు, చైతన్యం ముఖ్యం.

మార్టిన్ బ్యూబర్ రెండో పుస్తకం 'నేను, నువ్వు! చాలా ప్రసిద్ధ గ్రంథం. ఆ పుస్తకానికి అతనికి నోబుల్ అవార్డు ఇచ్చాడు. క్షమించండి. నేను దాంతో పూర్తిగా వ్యతిరేకిస్తాను. నేను దాన్ని ఎందుకు చేర్చానంటే అది అద్భుతమయిన గ్రంథం కళాత్మకంగా రాయబడింది. సాధికారికంగా,నిజాయితీతో రాయబడింది. ఐనా అప్పటికీ దాంట్లో ఆత్మలేదు. ఎందుకంటే బ్యూబర్‌లో కూడా ఆత్మలేదు. అట్లాంటి దీనమయిన వ్యక్తి మాస్టర్‌పీస్ లాంటి పుస్తకాన్ని ఎలా రాయగలిగాడు!

'ఐ అండ్ థో' గ్రంధాన్ని యూదులు చాలా గౌరవిస్తారు. కారణం అది వాళ్ళ మతానికి ప్రాతినిధ్యం వహిస్తుందని వాళ్ళు భావిస్తారు. నిజానికి అదియూదులయినా హిందువులయినా ఎవరికీ ప్రాతినిధ్యం వహించదు. అది కేవలం మార్టిన్ బ్యూబర్ అన్న వ్యక్తి అజ్ఞానానికి మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తుంది. ఐతే ఆ వ్యక్తి కచ్చితంగా కళాకారుడు, గొప్ప ప్రతిభావంతుడు. ప్రతిభావంతుడు తనకు తెలియదాన్ని దాన్ని గురించి రాయడం ఆరంభించినా అప్పుడు కూడా అతను మాస్టర్‌పీస్‌ను సృష్టించగలడు.

ఐ అండ్ థో మౌలికంగా పొరపాటు. ఎందుకంటే బ్యూబర్ అది దేవుడికీ మనిషికి మధ్య సంభాషణ అన్నాడు. అక్కడ నిశ్శబ్దం మాత్రమే ఉంటుంది సంభాషణలా? దేవుడితో దేన్నిగురించి మాట్లాడతావు? డాలర్ రేటు పడిపోవడం గురించి మాట్లాడతావా? లేదా ఆయుతుల్లా ఖుమైనీ గురించా? దేవుడితో ఏం సంభాషిస్తావు? అక్కడ నువ్వు మాట్లాడాల్సిందేమీ లేదు. నువ్వు కేవలం ఆశ్చర్యస్థితిలో నిశ్శబ్దంలో ఉండిపోవాలి.

అక్కడ 'నేను' లేనపుడు 'నువ్వు' లేవు. నిశ్శబ్దముంటుంది. అందుకని ఆ శీర్షికని నేను కాదంటాను. నువ్వు-నేను అంటే ఒకడు ఇంకొకరితో వేరుగా ఉన్నారు. అది తామరాకు నించీ నీటిబిందువు సముద్రంలోకి జారడం లాంటిది. మంచుబిందువు మాయమవుతుంది. వేరుమాటల్లో సముద్రమవుతుంది. కాబట్టి నువ్వు లేవు. నేను లేను.

కాబట్టి నేను లేనప్పుడు నువ్వు లేవు. దానికర్థమే లేదు. నువ్వు లేనప్పుడు నేను కూడా ఉండదు. అక్కడ నిశ్శబ్దం మాత్రమే ఉంటుంది. ఈ నిట్టూర్పు...నా అస్తిత్వం క్షణకాలం నిశ్శబ్దం ఐమార్టిన్ చెప్పాల్సిన దాన్ని మించింది చెప్పండి. మార్టిన్ పుస్తకం ఆ విషయంలో వైఫల్యం చెందినా అది మాస్టర్‌పీస్.

మూడు మార్టిన్ బ్యూబర్ యూదు, ఇతర యూదులు క్యూలోనిల్చున్నారు. దేవుడా! ఎంత పెద్ద క్యూ! పాపం దేవగీత్, ఆషూ వాళ్ళుతినాలి. కేవలం నా మాటలు తిని బతకలేరు కదా! కాబట్టి నేను తొందరపడాలి. వీలయినన్ని వాటిని పంపేస్తాను. కానీ కొన్ని మొండివి. నేను వాటి గురించి ఏమైనా చెప్పందే అవిపోవు.

మార్టిన్ బ్యూబర్ తరువాత ఒకానొక మొండిమనిషి. నాకంటే మొండివాడు కాడనుకోండి. బహుశా నా గతజన్మల్లో నేను యూదునేమో. కావచ్చు కూడా ఈ మనిషి కారల్‌మార్క్స్ పుస్తకం దాస్‌క్యాపిటల్.

ఇంత చెత్తగా రాసిన పుస్తకం ఇంకొకటి లేదు. ఐనా అది గొప్ప బుక్కు. కారణం అది లక్షలమందిపై అధికారం చెలాయించింది. దాదాపు సగం ప్రపంచం జనం కమ్యూనిస్టులు. తక్కినసగం సంగతి చెప్పలేం. కమ్యూనిస్టులు కానివాళ్ళు కూడా లోలోపల కమ్యూనిజంలో ఏదోమంచి ఉందనుకుంటారు. దాంట్లోఏమీ మంచిలేదు. అది గొప్ప స్వప్నానికి సంబంధించిన వంచన!

కారల్‌మార్క్స్ కేవలం స్వాప్నికుడు. ఎకనామిస్టు కాదు. అస్సలుకాదు. కేవలం స్వాప్నికుడు. కవి కానీ అల్పస్థాయికి చెందిన కవి. గొప్ప రచయిత కూడా కాదు. ఎవ్వడు దాస్‌క్యాపిటల్‌ని చదవరు. నేను చాలామంది ప్రసిద్ధులయిన కమ్యూనిస్టుల్ని కలిశాను. వాళ్ళకళ్లలోకి సూటిగా చూసి అడిగాను. మీరు 'దాస్ క్యాపిటల్' చదివారా?, కాని ఒక్క వ్యక్తి కూడా అవునని చెప్పలేదు.

వాళ్లు కొన్ని పేజీలు మాత్రమే. ఎందుకంటే చెయ్యాల్సిన పనులు చాలా ఉన్నాయి. అంత పెద్ద పుస్తకం చదవడం. వేలపేజీలు అంతా చెత్తాచెదారం అందులో తర్కం లేదు. హేతువు లేదు. ఎవడో పిచ్చివాడు చెబుతూ పోతున్నట్లుంటుంది. కారల్‌మార్క్స్ అతని మెదడులో ఏది మెదిలితే అదంతా రాస్తూపోయాడు. బ్రిటిష్ లైబ్రరీలో కూచుని, వేలపుస్తకాల్ని పేర్చుకుని రాస్తూరాస్తూపోయేవాడు మీకు తెలుసా? ప్రతిరోజూ అతని బలవంతంగా బయటకి లాగి లైబ్రరీకి తాళాలు వేయాల్సి వచ్చేది. లేకుంటే వెళ్లేవాడు కాదు. కొన్నిసార్లు స్పృహలేని స్థితిలో కూడా బయటికి తీసుకొచ్చేవాళ్లు.

ఆ మనిషి దేవుడుగా మారాడు! చివరికి ఒక అపవిత్ర కూటమిలాంటిది ఏర్పడింది.

కారల్‌మార్క్స్, ఫ్రెడరిక్ ఎంగెల్స్, లెనిన్! ఈముగ్గురూ కోట్లమందికి దేవతలయ్యారు. అది దురదృష్టం! ఐనా ఈ పుస్తకాన్ని చేరుస్తున్నానంటే మమ్మల్ని ఈ పుస్తకం చదవమని కాదు' చదవకండీ అని! నేన్చెప్పింది అండర్‌లైన్ చేసుకోండి. ఇప్పటికే మీరు కావలసినంత గందరగోళంలో ఉన్నారు. అదిచాలు! మళ్ళీ దాస్‌క్యాపిటల్ ఎందుకు?

**నాలుగు:** కారల్‌మార్క్స్ యూదు. ఆ సంగతి గుర్తుంచుకోండి. ఇదంతా యూదుల లైను. నాలుగు సిగ్మండ్ ఫ్రాయిడ్. ఇంకో యూదు. అతని గొప్ప రచన. లెక్చెర్స్ ఆన్ సైకోఎనాలసిస్. నాకు ఎనాలసిస్ అన్న పదం ఇష్టముండదు. కానీ ఆ మనిషి అన్నా ఇష్టముండదు. కాని అతను కూడా కారల్‌మార్క్స్ లాగా గొప్ప ఉద్యమాన్ని తీసుకురావడంలో విజయం సాధించాడు. అతను కూడా ప్రపంచంలోని సుప్రసిద్ధుల్లో ఒకడు.

యూదులు ఎప్పుడూ ప్రపంచంపై అధికారం పొందాలని కలలు కంటూ ఉంటారు. నిజంగా డామినేట్ చేస్తారు. ఆధునిక ప్రపంచంపై అధికారం చెలాయించిన ముగ్గురు కారల్‌మార్క్స్, సిగ్మండ్ ఫ్రాయిడ్స్, ఐన్‌స్టీన్ యూదులే. యూదులు వాళ్ల కలను సాకారం చేసుకున్నారు. అందరికన్నా పై స్థాయిలో ఉన్నారు. కానీ ఆర్థిక విశ్లేషణ దృష్ట్యా కారల్‌మార్క్స్ తప్పు. ఫ్రాయిడ్ తప్పు కరాణం మనసుని విశ్లేషించలేవు. మనసును పక్కన పెడితేనే ఇంకో ప్రపంచంలోకి మనసులేని ప్రపంచంలోకి అడుగుపెట్టగలవు.

ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ అతని సాపేక్ష సిద్ధాంతాన్ని బట్టి కరక్టే. అతను ప్రెసిడెంట్ రూజ్‌వెల్ట్‌కు ఉత్తరాన్ని రాసి ఆటంబాంబుని సృష్టించమని చెప్పడంతో అతని తెలివితక్కువతనాన్ని నిరూపించుకున్నాడు.

హిరోషిమా నాగసాకి ఆపట్టణాల్లో వేలమంది కాలిపోయారు. చనిపోయారు. అవి ఐన్‌స్టీన్‌నే ఎత్తిచూపిస్తాయి. ఆ ఉత్తరమే అమెరికాలో ఆటంబాంబుల తయారీకి ఆరంభం. తను చేసిన పనికి ఆయన తనని ఎప్పుడూ క్షమించలేదు. ఆయనలోని మంచితనమది. తను గొప్ప తప్పు చేశానని ఆయన గుర్తించాడు. ఆయన అశాంతిగానే కన్నుమూశాడు. చనిపోయే ముందు నేను భౌతిక శాస్త్రవేత్తగా పుట్టాలనుకోను, ప్లంబర్‌గా పుట్టాలనుకుంటున్నాను' అన్నాడు.

మానవజాతి చరిత్రలో గొప్పమనసున్న వాళ్లలో ఆయన ఒకడు. భైతిక శాస్త్రవేత్తగా ఎందుకాయన అసహనంగా ఫీలయ్యాడు? ఎందుకు?కేవలం అతను చేసిన పనిపట్ల ఆయనకు స్పృహలేదు. చెయ్యి దాటాకనే గుర్తించాడు.

**ఐదు:** చాలామంది యూదులు ఎదురుచూస్తున్నారు. చాలా ఇబ్బందిగా ఉండి ఎవర్ని ఎన్నుకోవాలి? ఎవర్ని కాదనాలి అన్నది ఇబ్బంది. యూదులతో నిర్వహణ అంత

సులభం కాదు. ఆ బాధపడడం కన్నా ఈ పనే వదిలెయ్యడం మేలు. కానీ ఈ క్షణానికి వాళ్లతో పనిముగించేద్దాం. 'వెళ్లిపోండి'. మీరంతా వెళ్ళిపోండి. నేను యూదుల గురించి చెబుతున్నా. మీ గురించి కాదు.

ఐదు. నేను గూర్జయేఫ్ పుస్తకం మీటింగ్ విత్ రిమార్కబుల్ పర్సన్‌ను చేర్చలేదేమో అని ఆందోళన పడ్డాను. ఈ పిపిఎస్ వర్క్‌కు థాంక్స్. ఎందుకంటే అది గొప్ప రచన.

గూర్జయేఫ్ ప్రపంచమంతా తిరిగాడు. ప్రత్యేకించి మధ్యఆసియా, ఇండియా టిబెట్. అంతేకాదు అతను కీర్తిశేషుడయిన దలైలామాకు గురువు. ఇప్పటి దలైలామాకు కాదు. గూర్జయేఫ్ పేరును టిబెట్‌ను భాషలో డోర్‌జబ్ అంటారు. అది గూర్జయెఫ్ మినహా మరొకరు కాదు. గూర్జయేఫ్ చాలా ఏళ్లు టిబెట్‌లో ఉన్నట్లు బ్రిటిష్ గవర్నమెంటుకు తెలుసేలా చాలా ఏళ్లున్నాడు. అందుకని అతన్ని వాళ్లు ఇంగ్లాండుకు అనుమతించలేదు. నిజానికి ఆయన ఇంగ్లాండులో ఉందామనుకున్నాడు?

గూర్జయేఫ్ 'మీటింగ్స్ విత్ రిమార్కబుల్ మెన్' ఒక జ్ఞాపకాల సంపుటి అతని జీవితంలో కలిసిన విచిత్ర వ్యక్తుల చిత్రణ. సూఫీలు, ఇండియన్ యాత్రికులు, టిబెట్ లామాలు, జపాన్‌జెన్ సన్యాసులు. నిజానికి అందరి గురించి అతను రాయలేదు. కొందర్ని వదిలేశాడు. కారణం ఆ పుస్తకం అమ్మకానికి పెట్టాలి. దాన్ని అందరూ కావాలంటే కొందర్ని వదిలి రాయక తప్పదు.

నేను ఎవరి డిమాండ్లను తీర్చను. మార్కెట్ గురించి లాభపడే మనిషిని కాను. ఆ కారణంగా గూర్జయేఫ్ విలువైన చాలా మందిని వదిలేశాడు. కానీ అతని రచన విలువైంది. అద్భుతమైంది. ఇప్పటికీ అతను నా కళ్లలో నీళ్లు తెప్పిస్తాడు. ఏదయినా అద్భుతమయింది ఎదురయితే నాకళ్లు ఆనందభాష్పాలతో నిండుతాయి. గౌరవించడానికి మరో మార్గం లేదు.

ఈ పుస్తకం చదువదగింది. కేవలం చదవడం కాదు, అధ్యయనం చేయదగింది. ఇంగ్లీషులో 'పాఠ' అన్నదానికి పదం లేదు. హిందీలో గాని అర్థం చదవడం, ఒక విషయాన్ని ప్రతిరోజూ జీవితమంతా చదవడం. దాన్ని చదవడంగా అనువదించడం,పాశ్చాత్యంలో పేపర్ చదివి దాన్ని పక్కన పడేస్తారు. అందువల్ల చదవడం రీడింగ్ అని అనువదించడం కుదరదు. అట్లా అని అధ్యయనం అని అంటే స్టడీ అని అనువదించడానికి వీలుపడదు. స్టడీ అంటే అర్థం చేసుకోడానికి ఏకాగ్రత పెట్టడం. పాఠ అంటే రీడింగ్ కాదు. స్టడీ కాదు. వాటిని మించింది. అది ఆనందంగా మళ్లీ మళ్లీ చెప్పేది, ఆనందంగా అది నీ హృదయాన్ని ఆవిష్కరించేది. కాబట్టి అది నీ శ్వాస. అది ఒక జీవితకాలాన్ని తీసుకుంటుంది.

నువ్వు నిజమైన పుస్తకాల్ని అర్థం చేసుకోవడానికి అంతకాలం కావాలి. గూర్జయేఫ్ 'మీటింగ్ విత్ రిమార్కబుల్ మెన్' ఐనా అంతే.

అదేమీ 'డాన్ జువాన్' లాగా కాల్పనిక గ్రంథం కాదు. 'మీటింగ్ విత్‌రిమార్కబుల్ మెన్' నిజమైన గ్రంథం. గూర్జయేఫ్ అందులో చెప్పిన కొందరు ఇంకా సజీవులే. నేను వాళ్లని కలిశాను. వాళ్లు కాల్పనిక వ్యక్తులు కారు.

సంతతో రాజీపడాల్సిన అవసరం లేదు. అక్కడ రాజీప్రసక్తే లేదు. అతను చాలా దృఢమైన వ్యక్తి. అతనెందుకు రాజీపడ్డాడో నాకర్థం కాలేదు. ముఖ్యమయిన వ్యక్తుల్ని ఎందుకు వదిలేశాడో అర్థం కాలేదు. వాళ్లు నాతో గూర్జయేఫ్ అప్పుడు కలిసినట్లు కూడా చెప్పారు. వాళ్లు చాలా వృద్ధులయ్యారు. ఐనా ఆ పుస్తకం గొప్పది. అసంపూర్ణం కానీ అద్భుతం.

**ఆరు:** నాకెప్పుడూ ఒక పుస్తకమంటే చాలా ఇష్టం. దాని రచయిత ఎవరో తెలీదు. అతను అజ్ఞాత వ్యక్తి. బహుశా కబీరు శిష్యుడు దాని రచయిత కావచ్చు. ఎవరు రాసారన్నది అంత ముఖ్యంకాదు. ఎవరు రాసినా ఆ వ్యక్తి జ్ఞానోదయం పొందిన వ్యక్తే అయి ఉంటాడు. అట్లా చెప్పడానికి సందేహించాల్సిన పన్లేదు.

అది చిన్నికవితల పుస్తకం. చాలా లోపాలున్నాయి. ఆ వ్యక్తి మరీ అంతగా చదువుకున్నవాడు కాకపోవచ్చు. అసలు విషయం అది కూడా కాదు. దాని వస్తువు ముఖ్యమైంది. అది అచ్చు కూడా కాలేదు. ఆ పుస్తకం ఎవరి దగ్గరుందో వాళ్ళు అచ్చువేయడానికి వ్యతిరేకులు. వాళ్ళ అభిప్రాయాల్ని నేను అర్థంచేసుకోగలను. ఒక పుస్తకం అచ్చయితే అది మార్కెట్లోకొస్తుంది. అందువల్ల దాన్ని అచ్చువెయ్యడం వాళ్లకిష్టం లేదు. ఎవరయినా వచ్చి చదివి దాన్ని కాపీ చేసుకోవచ్చు. ఆ రకంగా దానికి ఇండియాలో చాలా వ్రాతపతులున్నాయి. వాళ్లందరూ అచ్చువెయ్యమని ప్రయాణం చేశారు.

అచ్చు ఒక పుస్తకానికి కొంత ఏదో చేస్తుంది. అది మాథమాటికల్. ప్రెస్ గుండా సాగినపుపడు ప్రచురణ అయినప్పుడు అది ఏదో కొంత కోల్పోతుంది. చైతన్యాన్ని కోల్పోతుంది. ఆత్మ కోల్పోతుంది. శవం బయటకొస్తుంది.

ఈ పుస్తకానికి పేరు లేదు. ఎందుకంటే అది అచ్చుకాదు. గనక దానికి పేరు అవసరం లేదు. మూలగ్రంథమున్న వాళ్లని 'మీరు దీన్ని ఏమని పిలుస్తారు' అని అడిగాను.

వాళ్లు 'గ్రంథం' అన్నారు. ఇప్పుడు మీకు 'గ్రంథం' వివరించాల్సిన పని ఉంది. పుస్తకాల పేపరు ఈద కాకుండా ఆకులమీద రాసే ప్రాచీన కాలంలోని పదం ఇది. ఆ రాసిన ఆకుల్ని ఒక దగ్గర చేర్చి దారంతో కుట్టి దాన్ని 'గ్రంథం' అన్నారు. దగ్గర చేర్చి

కుట్టడాన్ని 'గ్రంథం' అంటారు. ఆకుల్ని కలిపి కుట్టడాన్ని.

ఈ పుస్తకంలో కొన్ని విలువైన ప్రకటనలు ఉన్నాయి. కొన్ని ఉదహరిస్తాను. ఒకటి: ఏదయితే చెప్పబడిందో దాని గురించి పట్టింపువద్దు. అది నిజం కాదు. సత్యాన్ని చెప్పడానికి కుదరదు. రెండోది: దేవుడు అన్నది ఒక పదం మాత్రమే. ప్రత్యేకమయింది. ఉనికి కాదు దేవుడు అన్నది ఒక అనుభవానికి సంకేతమయిన పదం మాత్రమే. అనుభవం కాదు.

**మూడు:** ధ్యానమన్నది ఒక ఉద్దేశం కాదు. అది మనసుకు సంబంధించింది కాదు. దానికి భిన్నంగా మనసును వదిలేసినప్పుడే ధ్యానముంటుంది.

నేను 'గ్రంథాన్ని' ఎందుకు చేర్చాలనుకున్నానంటే దాన్ని గురించి ఎవరూ చెప్పలేరు. ఎక్కడా చేర్చలేదు. అనువదించలేదు.

**ఏడు:** నేనింకా నా నెంబర్‌లో కరెక్టుగానే వున్నానా?

'యస్ ఓషో!'

నేను కారల్‌మార్క్స్‌కు, ఫ్రెడరిక్ ఏంగెల్స్‌కు వ్యతిరేకం కానీ వాళ్లిద్దరి పుస్తకం 'ద కమ్యూనిస్టు మానిఫెస్టో' నాకు ఇష్టం. కానీ గుర్తుంచుకోండి. నేను కమ్యూనిస్టుని కాను. నన్ను మించిన కమ్యూనిస్టు వ్యతిరేకి మీకు దొరకదు. అయినా ఆ చిన్ని పుస్తకం నాకిష్టం. అది రాసిన పద్ధతి నాకిష్టం. విషయం కాదు శైలి. నా ఇష్టాలు బహుముఖమయినవి. నేను శైలిని కూడా అభినందిస్తాను. బహుశా ఆ మాట వింటే బుద్ధుడు కళ్లు చెవులు మూసుకోవచ్చు. మహావీరుడు పారిపోవచ్చు. శైలి నాకు నా కేటగిరీలున్నాయి. అవును, కమ్యూనిస్టు మేనిఫెస్టో రాసిన విధానం నా కిష్టం. విషయం నాకయిష్టం. నన్ను అర్థం చేసుకున్నారా? వ్యక్తి డ్రస్సును ఇష్టపడవచ్చు. వేసుకున్న మనిషిని ఇష్టపడకపోవచ్చు. నా పద్ధతి అలాంటిది. కమ్యూనిస్టు మేనిఫెస్టో చివరి వాక్యం 'ప్రపంచ కార్మికులారా! ఏకం కండి!'.

మీరు కోల్పోయేదేమీ లేదు, సంకెళ్లు తప్ప.

మీరు జయించడానికి ప్రపంచముంది.

మీరా శైలి చూశారా? విషయం చెప్పే విధానంలోని శక్తిని గమనించారా? ఏకం కండి! మీ సంకెళ్లు తప్ప మీరు కోల్పోయేదేమీ లేదు. జయించడానికి ప్రపంచముంది!

నేను నా సన్యాసులకు చెప్పేది అదే! నేను ఏకం కండి' అని చెప్పకున్నా నేను 'మీరు మీలాగా ఉండండి! మీరు సంకెళ్లు తప్ప కోల్పోయేదేమీ లేదు' అంటాను. నేను మీరు జయించడానికి ప్రపంచముంది అనను. ఎవడు లెక్కపెడతాడు?! ఏమైతే మనకేం?

అలగ్జాండర్ ద గ్రేట్, నెపోలియన్ బోన్‌పార్ట్, అడాల్ఫ్ హిట్లర్, జోసఫ్ స్టాలిన్, మావోసేటుంగ్... ఈ ఇడియట్ల క్యూ చాలా పెద్దగా ఉంది! వాళ్లతో నాకు సంబంధం లేదు.

నా సన్యాసులకు 'గెలవండి!' అని చెప్పను.

మీలాగా ఉండండి! అంటాను. అదే నా మేనిఫెస్టో!

మీరు మీలాగ ఉంటే అప్పుడే అన్నీ మీరు అందుకున్నట్లే!

ఎనిమిది: ఇంకా నేను కరెక్టేనా?

'యస్. ఓషో!'

మంచిది. మీరు మేనేజ్ చేస్తున్నారా! ఫ్రీప్లాన్‌గా ఉన్నారా! ఎందుకంటే ఈరోజు మీరు గుసగుసలు పోవడం నేను వినలేదు. కొద్దిగా గుసగుసలు ఉంటే నాకు బావుంటుంది.

**ఎనిమిది:** మార్సెల్ పుస్తకం 'ద మిథ్ ఆఫ్ సిసిఫస్'.

సాధారణార్థంలో నేను మతానికి సంబంధించిన వాణ్ణి కాను. నా మార్గంలో నేను మతమున్నవాణ్ణి. అందుకనే జనం మతానికి సంబంధంలేని పుస్తకాల్ని ఎందుకు చేరుస్తాడా? అని ఆశ్చర్యపోతారు. వాటిల్లోనే మతముంది. వాటిని తవ్వాలి. లోపలికి తవ్వాలి. అప్పుడు వాటిలోని మతలక్షణం కనిపిస్తుంది.

'ద మిథ్ ఆఫ్ సిసిఫస్' ప్రాచీన పురాణ గాథ. మార్సెల్ తన పుస్తకానికి ఆ పేరు పెట్టుకున్నాడు. దాన్ని మీకూ అన్వయించనీ.

సిసిఫస్ ఒక దేవుడు. ప్రధాన దేవుని ఆజ్ఞ అతిక్రమించడంతో అతన్ని శపించి స్వర్గం నించీ బహిష్కరించారు. అతనికి విధించిన శిక్ష ఎలాంటిదంటే అతను ఒక పెద్దరాతిని మోసుకుని లోయనించి బయల్దేరి పర్వతంపైన పెట్టాలి. ఆ పర్వతశిఖరం చిన్నది. రాతి మోసుకుని శిఖరాన్ని చేరి అక్కడ రాతిని నిలపడానికి ప్రయత్నించిన ప్రతిక్షణం ఆ రాయి దొర్లుకుంటూ మళ్లీ లోయలో పడిపోతుంది. సిసిఫస్ మళ్లీ లోయలోకి వెళ్లి ఆ పెద్ద బండను మోసుకుని ఆయాసపడుతూ, చెమటలు కక్కుతూ కొండపైకి ఎక్కుతాడు. కిందపడితే దొర్లుకుంటూ లోయలోకి పడుతుందని తెలుసు. కానీ తప్పదు. మళ్లీ అదేపనిచేస్తాడు.

ఇది మనిషి కథ. అందుకే చెప్పాను. మీకు తవ్వితే మత లక్షణం కనిపిస్తుందని. ఇది మనిషి పరిస్థితి. ఇప్పుడేకాదు,ఎప్పుడూ ఏం చేస్తున్నావు? ప్రతిఒక్కడూ అది తప్పు చేస్తున్నదేమిటి? ఒక దగ్గరికి రాయిని మోసుకుంటూ వెళ్లడం. అది మళ్లీమళ్లీ జారి లోయలోకి పడడం, మరింత లోతుల్లోకి జారుతుంది. మరుసటిరోజు బ్రేక్‌ఫాస్ట్ చేసే అనుకోండి. మళ్లీ మోసుకుని బయల్దేరడం. వెళ్లేటప్పుడు తరువాత ఏమవుతుందో తెలుసు

అయినా మోసుకెళ్లడం!

ఈ పురాణగాధ అద్భుతం! మార్సెల్ దీన్ని మళ్లీ మళ్లీ పరిచయం చేశాడు. అతను చాలా మతదృష్టి ఉన్న మనిషి. వాస్తవానికి అతను నిజమైన అస్తిత్వవాది. జీన్‌పాల్ సార్త్రెకాడు. ప్రచారం చేసుకోలేదు కాబట్టి ముందు వరసకు రాలేదు. నిశ్శబ్దంగా ఉండిపోయి, నిశ్శబ్దంగా రాసుకున్నాడు. మిథ్ ఆఫ్ సినిమా చాలా అద్భుతమయిన రచన.

**తొమ్మిది:** నేను మళ్ళీ మళ్లీ గుర్తుచేస్తాను. ఎందుకో నాకు తెలీదు. నేను బెర్‌ట్రాండ్ రస్సెల్‌ని చేర్చాలి. నాకెప్పుడూ రస్సెల్ అంటే ప్రేమ. మేము భిన్నధృవాలని తెలిసినా ఇష్టం. ఒకే కేంద్రం నించీ భిన్నకోణాలకు వెళ్లినవాళ్ళం అదే కారణం కావచ్చు. భిన్నధృవాలు ఒకదాన్నొకటి ఆకర్షిస్తాయి. మళ్ళీ నా కళ్లల్లో నీళ్లు కదలడం గమనించారా! అవి బెర్‌ట్రాండ్ రస్సెల్‌కోసం! అతని మిత్రులకు అతను 'బెర్టీ'!

అతని 'హిస్టరీ ఆఫ్ వెస్టర్న్ ఫిలాసఫీ' తొమ్మిదోది పాశ్చాత్యతత్వ శాస్త్రానికి సంబంధించినంత మేరకు అంతకుపూర్వం ఎవరూ అంత గొప్ప పనిచేయలేదు. ఒక ఫిలాసఫర్ మాత్రమే ఆ పని చేయగలడు. చరిత్రకారులు ప్రయత్నించారు. ఎన్నో ఫిలాసఫీలకు సంబంధించిన చరిత్రలున్నాయి. కానీ ఏ చరిత్ర కారుడూ తాత్వికుడూ కాడు. తాత్వికుల కేటగిరీకి చెందిన బెర్‌ట్రాండ్ రస్సెల్ కూడా ఒక చరిత్ర రాశాడు. అది 'ద హిస్టరీ ఆఫ్ వెస్ట్రన్ ఫిలాసఫీ'. అతనెంత నిజాయితీపరుడంటే అతనా పుస్తకాన్ని 'ద హిస్టరీ ఆఫ్ ఫిలాసఫీ' అనలేదు. కారణం అతనికి ప్రాచ్యదేశాల ఫిలాసఫీ గురించి అతనికి ఏమీ తెలీదన్న విషయం అతనికి తెలుసు. అతను వినయంగా తనకు తెలిసింది చెప్పి తనకు తెలిసింది పాశ్చాత్య తత్వ శాస్త్రమని అంగీకరించాడు.

నాకు ఫిలాసఫీ అంటే ఇష్టముండదు. కానీ రస్సెల్ పుస్తకం కేవలం చరిత్ర మాత్రమే కాదు. అది కళాత్మకమయిన రచన. చాలా పద్ధతిగా కళావిలువల్తో, సౌందర్యవంతమయిన సృష్టి చేస్తాడు. కారణం ప్రాథమికంగా రస్సెల్ మేథమెటీషియన్.

ఇండియాకు రస్సెల్ అవసరం. ఇండియన్ ఫిలాసఫీ చరిత్ర రచన చెయ్యడానికి ఆయన అవసరం. చాలా మంది చరిత్రకారులున్నారు. వాళ్లు చరిత్ర రాశారు. ఫిలాసఫీని కాదు. కారణం వాళ్లు దాని అంతస్సారాన్ని అర్థం చేసుకోలేరు. రాధాకృష్ణన్ 'హిస్టరీ ఆఫ్ ఇండియన్ ఫిలాసఫీ' రాశాడు. అది బెర్‌ట్రాండ్ రస్సెల్ పుస్తకం లాంటిదని ఆశిస్తాం. కానీ అది దొంగతనం. అది అతను రాయలేదు. అతని కింద ఉన్న ఒక పరిశోధక విద్యార్థి రాసిన గ్రంథమది.

దాన్ని దొంగిలించాడు. అతనికి వ్యతిరేకంగా కోర్టులో కేసు ఉంది. కానీ పేద

విద్యార్థి ఆ కేసును కొనసాగించలేకపోయాడు. తగిన డబ్బిచ్చి రాధాకృష్ణన్ అతని నోరు మూయించాడు. అట్లాంటి మనుషులు ఇండియన్ ఫిలాసఫీకి తగిన న్యాయం చెయ్యలేరు. ఇండియాకు బెర్‌ట్రాండ్ రస్సెల్ అవసరం. చైనాకు అవసరం. ప్రత్యేకించి ఈరెండు దేశాలకూ.

పాశ్చాత్యం రస్సెల్ లాంటి విప్లవాత్మక ఆలోచనాపరుణ్ణి కలిగి ఉండే అదృష్టం చేసుకుంది. అరిస్టాటిల్ నుండి తనదాకా జరిగిన పరిణామాన్ని కథనరీతిలో అద్భుతంగా వివరించగలిగే రచనా సామర్థ్యం ఉన్న ప్రతిభాశాలి రస్సెల్.

**పది:** ఈ పదో పుస్తకం నేను చెప్పబోయే ఇది మళ్లీ సోకాల్డ్ మతగ్రంథం కాదు. దానిపైన మనసు నిలిపితే అది మతగ్రంథం చదవాల్సిన పన్లేదు. ధ్యానం నిలపాలి. ఇప్పటికీ అది హిందీలోనే ఉంది. అనువాదం కాలేదు. 'ద సాంగ్ ఆఫ్ దయాభాయ్'.

నేను కొద్దిగా గిల్టీగా ఫీలవుతున్నా. ఎందుకంటే నేను రజియా, మీరా, లల్లా, సహజో, వీళ్లని గురించి చెప్పాను. కానీ దయాభాయ్ గురించి చెప్పలేదు. ఇప్పుడు రిలీఫయ్యాను.

'ద సాంగ్స్ ఆఫ్ దయా' ఆమె మీరా, సహజోల సమకాలికురాలు. ఇద్దరి కన్నా సమగ్రమైంది. ఆమె సంఖ్యని దాటింది. దయా నిజంగా కోకిల. నిజమైన కోకిల.

వేసవికాలంలో ఇండియాలో రాత్రిపూట దూరంగా వినిపించే కోకిల దయా అంటే ఆమే.

నేను ఆమె గురించి ఉపన్యసించాను. ఒకరోజు అది కూడా అనువదింపబడుతుందని అనుకుంటాను. కానీ ఇది అనువాదం కాదని కూడా భయపడతాను. ఎందుకంటే ఈ కవుల్ని, గాయకుల్ని అనువదించడమెట్లా? ప్రాచ్యం పూర్తిగా కవిత్వం, పాశ్చాత్యం దాని అన్ని భాషలూ పూర్తిగా వచనం.

నాకు ఇంగ్లీషులో నిజమైన కవిత్వమే కనిపించలేదు. కొన్నిసార్లు నేను గొప్ప పాశ్యాత్య సంగీతకారులు గానం విన్నాను. ఆ మధ్యలో బిథోవిన్‌ను విన్నాను. కానీ మధ్యలో మానేశాను. ఒకసారి ప్రాచ్య సంగీతం వింటే తెలుసుకుంటే దాంతో పోల్చదగిందేమీ ఉండదు. ఒకసారి పిల్లనగ్రోవి పాట వింటే ప్రతిదీ సాధారణమైంది. సామాన్యమైంది ఐపోతుంది.

కాబట్టి ఈ పాటగాళ్ళు, కవులు, నేను మాట్లాడిన పిచ్చివాళ్ళు ఎప్పటికయినా అనువదింపబడతారా? అన్నది సందేహం. ఇవన్నీ హిందీలో ఉన్నాయి. వాళ్ల పేర్లు చెప్పడానికి వెనుకాడను. దానివల్లనయినా వాళ్లు అనువదింపబడతారేమో చూడాలి.

# పదమూడవ సమావేశం

ఈరోజు మొదటి పుస్తకం ఇర్వింగ్ స్టోన్ 'లస్ట్ ఫర్ లైఫ్. అది విన్సెంట్ వాంగో జీవితం ఆధారంగా రాసిన నవల. ఇర్వింగ్ స్టోన్ చేసిన ఈ అద్భుతమయిన పనికి అతన్ని గుర్తుంచుకుంటాను. ఇతరుల గురించి అంత సన్నిహితంగా ఆత్మీయంగా ఇర్వింగ్‌లాగా ఎవరూ రాయలేదు.

లస్ట్ ఫర్ లైఫ్ కేవలం నవల మాత్రమే కాదు. అది ఆధ్యాత్మిక గ్రంథం. నా దృష్టిలో ఆధ్యాత్మిక గ్రంథం. జీవితంలోని విభిన్న కోణాలు ఒకే కేంద్రానికి సంబంధించినవి కాకూడదు. అప్పుడు వ్యక్తి ఆధ్యాత్మిక మార్గంలో ఉంటాడు. ఆ విధంగా అపూర్వంగా ఈనవలను రాశాడు.

అతను ఎన్నో గ్రంథాల్ని రాశాడు. ఈరోజు నా రెండో పుస్తకం కూడా అతన్దే. దాన్ని రెండోదిగా ఎందుకు చేశానంటే అది మొదటిదయిన లస్ట్ ఫర్ లైఫ్ స్థాయిలోది కాదు. దాని పేరు 'ద ఎగొని అండ్ ద ఎక్స్టసి'. అది కూడా ఇంకో జీవితాన్ని ఆధారం చేసుకున్న ఇంకో నవల. ఇర్వింగ్ స్టోన్ తను మళ్లీ లస్ట్ ఫర్ లైఫ్ స్థాయి నవల రాయబోతున్నట్లు భావించి ఉంటాడు. ఆ విషయంలో విఫలం చెందాడు. అతను విఫలం చెందినా ఆ పుస్తకాన్ని రెండోదిగా చేర్చాను. చాలామంది కలాకారుల గురించి, కవుల గురించి, చిత్రకారుల గురించి వందల నవలలు రాశారు. కానీ వాళ్ళెవరూ ఆరెండోపుస్తకం స్థాయికి చేరలేదు. ఇక మొదటి పుస్తకం గురించి చెప్పాల్సిన పన్లేదు. రెండో మంచివే. మొదటి దాంట్లో రూపాంతర సౌందర్యముంది.

రెండోది కొంచెం కింది స్థాయిది. కానీ అది ఇర్వింగ్‌స్టోన్ తప్పు కాదు. నువ్వొకసారి 'లస్ట్‌ఫర్ లైఫ్' లాంటి నవల రాశాకా సాధారణమయిన మనిషి సహజాతం దాన్నే అనుసరించాలని చూస్తుంది. అట్లాంటిదే సృష్టించాలని ఆశిస్తుంది. కానీ నువ్వు దాన్ని అనుసరించేసరికి అది వేరుగా మారుతుంది. లస్ట్ ఫర్ లైఫ్ రాసినపుడు అది అనుకరణ కాదు. ఎవరూ అడుగుపెట్టని అందమైన ద్వీపం. అగొని అండ్ ఎక్స్టసీ రాసేసరికి అతనని తనే అనుసరించాడు. అనుకరించాడు. అందుకని దాని స్థాయి తగ్గింది.

నేను గుడియాని ద అగొని అండ్ ఎక్స్టసీలో ఇర్వింగ్ స్టోన్ ఎవరి జీవితం గురించి రాశాడు? అని అడిగాను. నాకు సంబంధించినంత వరకు నేను పూర్తిగా మరచిపోయాను. అదికూడా చాలా అరుదుగా జరిగేది. నేను ఏదీ అంత సులభంగా మరచిపోనూ. నేను సులభంగా క్షమిస్తాను కానీ, సులభంగా మరచిపోను. ఎవరి జీవితం గురించి అతను రాశాడు? దేవరాజ్! నీకు తెలుసా? గుగిన్ గురించా?

'అది మైకెలేంజిలో గురించి ఓషో'!

మైక్లేంజిలో! గొప్పజీవితం. అయితే స్టోన్ చాలా చేజార్చుకున్నాడే నాది. అదే గుగిన్ గురించి అయి ఉంటే ఓకే! మైక్లేంజిలో గురించయితే బాధపడాల్సిన విషయం. అట్లా అయితే నేను క్షమించలేను కూడా. కానీ చాలా అద్భుతంగా రాశాడు. అతని వచన కవిత్వలా ఉంటుంది. అది మొదటి పుస్తకం స్థాయిది కాకపోయినా విన్సెంట్ వాంగో సాటిలేనివాడు. అతను ఒంటరిగా నిలబడ్డాడు. ఆకాశమంతా నక్షత్రాలు నిండి వెలుగుతూ ఉన్నా అతను నిలబడి, ఒంటరిగా, అసాధారణంగా తన మార్గంలో తాను మెరుస్తూ ఉంటాడు. అతని మీద గొప్ప పుస్తకం రాయడం సులభం. అట్లాగే మైకేలేంజిలో మీద కూడా. కానీ స్టోన్ తనని తాను అనుకరించడానికి ప్రయత్నించాడు. అందువల్ల పొరబడ్డాడు. అనుకరించేవాడుగా ఉండకూడదు. ఎవర్నీ అనుసరించవద్దు. చివరికి నిన్ను కూడా!

నీలా ఉండు

క్షణం నించీ క్షణానికి జీవించు

నువ్వెవరో తెలియకుండానే

నా మనుషులు కావడానికి

అదే మార్గం, అదే అర్థం.

పాపం చేతన, నా బట్టలు మంచులాంటి తెల్లదనంతో ఉండాలని చెప్పాను. ఆమె నా బట్టలు శుభ్రం చేసేది. ఆమె చెయ్యదగింది, వీలయింది చేస్తుంది.

ఈరోజు నేను మళ్లీ హిమాలయాల్లో ఉన్నంత మహదానందంలో ఉన్నాను. లావోత్సలాగా నేను హిమాలయాల్లో పోవాలనుకుంటాను. హిమాలయాల్లో జీవించడం అద్భుతంగా ఉంటుంది. కాని హిమాలయాల్లో మరణించడం మరింత అద్భుతంగా ఉంటుంది. ఆ మంచు, ఎటు చూసినా స్వచ్ఛతకు హిమాలయాలు సంకేతాలు.

కన్యత్వానికి ప్రతిబింబం. రేపన్నది రాదు. అందుకని బాధపడాల్సిన పనిలేదు.

నామేరకు ఇదంతా ఎప్పుడూ ఈరోజే. ఈ తక్షణ క్షణం మనం హిమాలయ ప్రపంచంలో ఉన్నాం.

మైకెలాంజిలో తెల్లటి పాలరాతిని ఇష్టపడతాడనుకుంటాను. అతను పాలరాతినించీ జీసెస్‌ను చెక్కాడు. అంత గొప్పగా ఎవరూ ఊహించలేరు. కాబట్టి మైకెలాంజిలో అద్భుత గాధని చిత్రించడానికి స్టోన్‌కి కష్టం కాదు. కేవలం తనని తను అనుకరించడం వల్ల దేన్నో జార్చుకున్నాడు. కోల్పోయాడు. తన మొదటి పుస్తకాన్ని మరచిపోయి ఉంటే తప్పక 'లస్ట్ ఫర్ లైఫ్' లాంటిదాన్ని సృష్టించి ఉండేవాడు.

**మూడు:** లియోటాల్‌స్టాయ్. రిసరక్షన్. లియోటాల్‌స్టాయ్ తన జీవితమంతా జీసెస్‌ని మనసులో నిలుపుకున్నాడు. ఫలితం అట్లాంటి పేరు రిసరక్షన్ అంటే పునరుత్థానం. లియోటాల్‌స్టాయ్ అద్భుతమయిన కళానిష్కారం చేశాడు. అది నాకు బైబిల్ లాంటిది. ఇంకా గుర్తుంది. నేను యువకుడుగా ఉన్నప్పుడు లియోటాల్‌స్టాయ్ రిసరక్షన్ నాతో బాటు పట్టుకుని తిరుగుతూ ఉండేవాణ్ని మానాన్న ఆందోళనపడేవాడు. పుస్తకం చదవడం మంచిదే. కానీ దాన్ని రోజంతా పట్టుకుని తిరగడమెందుకు? చదువు అనేవాడు.

'నేను చదివాను, ఒక్కసారి కాదు, చాలాసార్లు, కానీ దాన్ని ఎప్పుడూ నాతో బాటు పట్టుకు తిరుగుతాను'అనే వాణ్ణి.

మా ఊళ్లో అందరికీ ఆ విషయం తెలుసు. 'నేను. 'రిసరక్షన్' అనే పుస్తకాన్ని ఎప్పుడూ పట్టుకుని తిరుగుతూ ఉంటానని వాళ్లకు తెలుసు. అందరూ నన్ను పిచ్చివాడనుకునేవాళ్లు. పిచ్చివాడు ఏమైనా చేస్తాడు. మరి రోజంతా నేను రిసరక్షన్ వెంట తీసుకుని ఎందుకు తిరుగుతాను? పగటిపూట మాత్రమే కాదు, రాత్రిపూట కూడా! ఆపుస్తకం నాతో బాటు నా పడకమీద ఉండేది. అదంటే నాకు ఇష్టం. లియోటాల్‌స్టాయ్ జీసెస్ సందేశాన్ని, ప్రేమనంతా ఆ పుస్తకంలో ప్రతిఫలించాడు. థామస్‌ని మినహాయిస్తే తక్కిన జీసెస్ సందేశ ప్రచారకుల్ని 'అపోస్టల్స్'ని అధిగమించాడు. రిసరక్షన్ అనంతరం థామస్ గురించి చెబుతాను. ప్రత్యేకించి బైబిల్‌లో చేర్చిన నాలుగు గాస్పెల్స్ జీసెస్ చైతన్యాన్ని విస్మరించాయి. ఆటికన్నా రిసరక్షన్ మేలు. టాల్‌స్టాయ్ నిజంగా జీసెస్‌ని ప్రేమించాడు. ప్రేమ మంత్రశక్తి కలిగింది. ప్రత్యేకించి నువ్వు ఎవర్నయినా ప్రేమిస్తే కాలం అదృశ్యమవుతుంది. టాల్‌స్టాయ్ జీసెస్‌ని ఎంతగా ప్రేమించాడంటే వాళ్లిద్దరూ సమకాలికులయిపోయారు. ఇద్దరి మధ్యా కనీసం రెండువేల సంవత్సరాలు ఉన్నాయి. కానీ అవి అదృశ్యమయ్యాయి. ఇట్లా అరుదుగా జరుగుతుంది. అందుకనే నేనా పుస్తకాన్ని

వెంటపెట్టుకుని తిరిగేవాణ్ణి. చాలాకాలం. ఆ పుస్తకాన్ని వెంటపెట్టుకుని తిరగలేదు కానీ అది నా హృదయంలో ఇంకా ఉంది.

**నాలుగు:** ఫిఫ్త్ గాస్పెల్. ఇది బైబిల్‌లో రికార్డు కాలేదు. అది ఈ మధ్యే ఈ జిప్టులో దొరికింది. అది థామస్ రాసిన 'నోట్స్ ఆన్ జీసెస్'. నేను దీన్ని గురించి మాట్లాడాను. ఎందుకంటే వెంటనే దీని ప్రేమలో పడిపోయాను. థామస్ తన నోట్స్ ఆన్ జీసెస్‌లో సరళంగా జీసెస్‌ని ఆవిష్కరించాడు.

భారతదేశానికి చేరిన జీసెస్ మొదటి శిష్యుడు థామస్ అన్న విషయం మీకుతెలుసా! ఇండియన్ క్రిస్టియానిటీ ప్రపంచంలో కెల్లా ప్రాచీనం వాటికన్ కన్నా పురాతనం. ఇప్పటికీ థామస్ శరీరం గోవాలో భద్రపరచబడింది. చిత్రమయిన స్థలంలో ఐనా ఆకర్షణీయమైన చోట. అందుకని బయటనించీ వచ్చే హిప్పీలు గోవా పట్ల ఆకర్షితులవుతారు. అంతస్వచ్ఛ మయిన, అందమైన బీచ్‌లు ఎక్కడా లేవు.

థామస్ శరీరాన్ని ఇంకా భద్రపరిచారు. దాన్నెట్లా భద్రపరచారో ఇప్పటికీ 'అదొక అద్భుతమే'. ఇప్పుడు శరీరాన్ని ఘనీభవింపచెయ్యడం, గడ్డకట్టించడం ఎలాగో తెలుసు. కానీ థామస్ శరీరాన్ని అట్లా చెయ్యలేదు. ఈజిప్టులో, టిబెట్‌లో భద్రపరిచినట్లు ప్రాచీనపద్ధతిలో థామస్ శరీరాన్ని భద్రపరిచారు. సైంటిస్టులు ఇంకా అట్లాంటివి కనిపెట్టలేదు. అట్లాంటి రసాయనాల్ని వాడారు. ఆ శాస్త్రజ్ఞులు గొప్పవాళ్ళు. రసాయనాలు వాడూ వాడకున్నా గొప్పవాళ్ళు. వాళ్ళు చంద్రుణ్ణి అందుకుంటారు. కానీ లీకు కాని ఫౌంటైన్ పెన్‌ని తయారుచెయ్యలేరు. చిన్న విషయాల్లో వైఫల్యం చెందుతారు.

నేను సైంటిస్టుని కాను. నిన్ను నేను 'ఓకే' అన్నా అది ఓకే కాదు. ఎందుకన్నాంటే మీరంటే ఇష్టం గనక మీకు ఇబ్బంది కలిగించకూడదని, నాకు యంత్రాల గురించి, కెమిస్ట్రీ గురించి ఏమీ తెలీదు. నాకు నా గురించి మాత్రమే తెలుసు. నా చుట్టూ ఉన్నదంతా సమగ్రంగా సాగుతోంటే అక్కడ రూపాంతర ప్రక్రియ కొనసాగుతుంది.ఆ భావాతీత మార్గం గుండా అంతా సమగ్రంగా ఉంటుందని నాకుతెలుసు. ఏదయినా పొరపాటు జరిగితే నేను మళ్ళీ రావాలి.

మళ్ళీ కిందికి రావడం గురించి ప్రాచ్య దృష్టిని వివరిస్తాను. ఏదయినా తప్పు జరిగినప్పుడు మాత్రమే మనిషి జన్మిస్తాడు. అతనికి సంబంధించి ఏదయినా తప్పు జరిగినప్పుడు అతనికి సంబంధించి ఏదీ తప్పు లేనప్పుడు అతను మళ్ళీ పుట్టడు. పునాదికి వెళతాడు. విశ్వంలో విలీనమవుతాడు.

మొన్న అన్నీ సజావుగా ఉన్నాయి. నిన్న అట్లాలేదు. మొదట నేను 'ఓకే' అన్నాను. అది నిజం కాదు. కానీ నేను అబద్ధం చెప్పను. ఎందుకంటే నేను ప్రేమిస్తాను. నిన్ను నిరాశపరచను. చివర్లో కూడా నేను 'గ్రేట్! నువ్వు ముగించవచ్చు' అంటాను. అయితే అక్కడ అంతమయ్యేది ఏమీ లేనపుడు అక్కడ ఆరంభం కూడా ఉండదు. ఇదిమళ్లీ రిపీట్ కాదని చెబుతున్నా నన్ను అబద్ధం చెప్పడానికి తొందరపెట్టకండి. నేను బ్రిటిష్ వాణ్ణి కాను. ఇంగ్లీషు వాణ్ణి కాను. సంప్రదాయం కోసమయినా అది నాకు కష్టం. అబద్ధమాడడం నిజంగాకష్టం. సహాయం చేయండి. దానివల్ల నిజం చెబుతాను. ఈ క్షణం విషయాలు నిజంగా అద్భుతంగా కొనసాగుతున్నాయి. నేను ఇంగ్లీషు వ్యక్తిలాగా మాట్లాడ్డం లేదు.

**ఐదు:** లియోటాల్ స్టాయ్‌కి చెందిన ఇంకో పుస్తకం. ప్రపంచంలోని అన్ని భాషల్లోకెల్లా గొప్ప గ్రంథం. 'వార్ అండ్ పీస్ గొప్పదేకాదు, పెద్దది కూడా. వేలపేజీలు అంతపెద్ద పుస్తకం నేను తప్ప ఎవరయినా చదువుతారా అన్నది సందేహమే. చాలా పెద్దది చూసి మీరు భయపడతారు.

టాల్‌స్టాయ్ పుస్తకాలు చాలా పెద్దవి. అది అతని తప్పు కాదు. వార్ అండ్ పీస్ నవల సమస్త మానవజాతి చైతన్యానికి సంబంధించినది. కాబట్టి దాన్ని కొన్ని పేజీల్లో రాయడం కుదరదు. వేలపేజీలు చదవడం కష్టమే. కానీ చదవగలిగితే వ్యక్తి మరో ప్రపంచంలోకి ప్రయాణిస్తాడు. క్లాసిక్ అన్నదాన్ని మాధుర్యాన్ని వ్యక్తి రుచి చూస్తాడు. అవును క్లాసిక్!

**ఆరు:** ఈరోజు అందరూ రష్యన్లు నన్ను చుట్టుముట్టి ఉన్నారు. ఆరోది మాగ్జింగోర్కీ 'ద మదర్!' నాకు గోర్కీ అంటే ఇష్టముండదు. అతను కమ్యూనిస్టు. నాకు కమ్యూనిస్టులంటే ద్వేషం. నేను ద్వేషిస్తున్నానంటే ద్వేషిస్తాను. అంతే. కానీ మాగ్జింగోర్కీ రాసిన 'ద మదర్' నవల నాకిష్టం. నా జీవితమంతా ఆ నవలను ప్రేమిస్తూనే ఉన్నాను. నా దగ్గర ఆపుస్తకం కాపీలు చాలా ఉండేవి. మా నాన్న నీకేమన్నా పిచ్చా? ఒక కాపీ చాలదా? నువ్వు మరిన్ని పుస్తకాలకు ఆర్డరిస్తున్నావు. నేను మళ్లీ మళ్లీ అవి పోస్టులో రావడం చూస్తున్నాం. నీకేదో పిచ్చెక్కినట్లయింది అనేవాడు.

నేను 'అవును. గోర్కీ నవల మదర్‌కు సంబంధించినంతమేరకు నేను పిచ్చిపట్టినవాణ్ణి' అనేవాణ్ని.

మా అమ్మను చూసినపుడు నాకు గోర్కీ గుర్తొస్తాడు. గోర్కీ ప్రపంచంలోని అత్యున్నత కళాకారుడు. రచనా కళలో ఉన్నతశిఖరాలు చేరిన కళాకారుడు. అతని ముందు, అతని

తరువాత ఎవరూ ఆస్థాయిన అందుకోలేదు. అతను హిమాలయంలాంటివాడు. మదర్‌ని మళ్ళీమళ్లీ అధ్యయనం చెయ్యాలి. అప్పుడు క్రమక్రమంగా అది నీలోకి అడుగుపెడుతుంది. దాన్ని అనుభూతి చెందాలి. ఆలోచించకూడదు. దాన్ని నువ్వు తాకడం ఆరంభించగానే అది నిన్ను తాకడం ఆరంభిస్తుంది. అది సజీవంగా మారుతుంది. అప్పుడది ఎంతో కాలం పుస్తకంగా ఉండదు. ఒక వ్యక్తిగా మారుతుంది.

**ఏడవది:** మళ్లీ రష్యన్ రచయిత. తుర్గినేవ్. అతని పుస్తకం తండ్రులు, కొడుకులు ఫాదర్స్ అండ్ సన్స్. నేను ప్రేమించే పుస్తకాల్లో ఇదొకటి. నా ప్రేమ వ్యవహారాల్లో ఇదొకటి. నేను ఎన్నో పుస్తకాల్ని ప్రేమించాను. వేలపుస్తకాల్ని ప్రేమించాను. కానీ ఏదీ తుర్గినేవ్. ఫాదర్స్ అండ్ సన్స్‌కు సాటిరావు. పాపం మా నాన్నని ఆ పుస్తకం చదవమని నిర్భంధించేవాణ్ని. ఆయన చనిపోయాడు. లేకుంటే నన్ను మన్నించమని కోరేవాణ్ణి. నేనాయన్ని చదవమని ఎందుకు నిర్భంధించేవాణ్ణి? నాకు ఆయనకు మధ్య వున్న గ్యాప్‌ని అర్థం చేసుకోవడానికి అదేమార్గం. కానీ ఆయన అద్భుతమయిన వ్యక్తి. నేను చెప్పాను కాబట్టి ఆయన ఆ పుస్తకాన్ని మళ్ళీ మళ్లీ చదివేవాడు. ఒక్కసారి కాదు. చాలాసార్లు చదివాడు. ఆయన ఉట్టినే చదవడం కాదు. మా ఇద్దరి మధ్య ఓవంతెన కట్టబడింది. మేము కేవలం తండ్రీకొడుకులంగా ఉండడం మాయమయింది. ఆ అసహ్యమయిన సంబంధాలు, తండ్రీ కొడుకు, తల్లి, కూతురు మొదలైనవన్నీ కనీసం నా మేరకు నా తండ్రి అది వదిలేశాడు. మేము స్నేహితులంగా మారాము. సొంత తండ్రితో, లేదా సొంత కొడుకుతో స్నేహితుడుగా ఉండడం కష్టమైన విషయం. ఆ గొప్పతనమంతా మా తండ్రికే దక్కుతుంది. నాకు కాదు.

తుర్గినెవ్. తండ్రులు, కొడుకులు నవల ప్రతిఒక్కరూ చదవాలి. ఎందుకంటే ప్రతిఒక్కడూ ఏదో ఒక్క సంబంధానికి అతుక్కుని ఉంటాడు. తండ్రి కొడుకు భార్యభర్త అన్న చెల్లెలు అది ఒక బలహీనత, జబ్బు. అసలు కుటుంబం, అన్న వ్యాపారమే నా డిక్షనరీలో 'జబ్బు' అని ఉంటుంది. కానీ అందరూ నేను చెప్పిందాన్ని వ్యతిరేకిస్తారు. 'ఆహా! ఎంత గొప్ప అనుబంధం' అంటారు.

**ఎనిమిది:** డి.హెచ్. లారెన్స్. నేనెప్పుడూ అతని పుస్తకం గురించి మాట్లాడాలనుకుంటాను. కానీ నా ఉచ్ఛారణ కరెక్టా కాదా! అని తటపటాయిస్తాను. దాన్ని గురించి మీరు నవ్వకండి. నా జీవితమంతా దాన్ని 'ద ఫోనిక్స్' అనిపిలిచాను. కారణం దాన్ని స్పెల్లింగ్ అలా ఉంది. ఈ ఉదయమే నేను గుడియాను 'నాతో మంచిగా ఉండు గుడియా' అన్నాను. అట్లా అరుదుగా అంటాను ఇంతకూ ఆ ఉచ్ఛారణ ఎలా చేయాలి?

ఆమె 'ఫీనిక్స్' అంది. నేను 'మైగాడ్' నేను నా జీవితమంతా ఫోనిక్స్ అని పలుకుతూ తప్పు చేశానే' అన్నాను.

ఇది నా ఎనిమిదవ పుస్తకం 'ద ఫానిక్స్! అది కనీసం ఇంగ్లీషుగా ఉండడానికి నా ఉచ్ఛారణ మార్చుకుంటాను.

'ద ఫొనిక్స్! అద్భుతమైన పుస్తకం! అట్లాంటి పుస్తకం ఎప్పుడో ఒకప్పుడు అరుదుగా వస్తుంది. కేవలం దశాబ్దాల కొకసారి. ఒక్కసారి వందల ఏళ్లకోసారి!

**తొమ్మిది:** డి.హెచ్.లారెన్స్. ఇంకో పుస్తకం. దఫొనిక్స్ గొప్పది అద్భుతమైంది. అయితే అది సాటిలేనిదని నేననను. నేను అతని 'సైకో అనాలసిస్ అండ్ అన్‌కాన్షియస్' గ్రంథానికి ప్రథమ స్థానమిస్తాను. దాన్ని అరుదుగా చదువుతారు. మరి ఇప్పుడా పుస్తకాన్ని ఎవరు చదువుతారు. నవలలు చదివే జనాలయితే ఆ పుస్తకాన్ని చదవరు. కారణం వాళ్ళు దాన్ని లెక్కించరు. లారెన్స్‌ను సైకాలజిస్టుగా చూడరు. కానీ నేనా పుస్తకం చదివాను. నేను అతని అభిమానినీ కాను. నాకు సైకో ఎనాలసిస్ పట్ల వ్యామోహము లేదు. నేను రెంటినించీ విముక్తి చెందాను. స్వేచ్ఛగా ఉన్నాను. నాకా పుస్తకం ఇష్టం.

నాకళ్లు మంచుబిందువుల్ని సేకరించే పనిలో పడ్డాయి. దయచేసి నాకు అడ్డుపడకండి.

'సైకో అనాలసిస్ అండ్ ద అన్‌కాన్షియస్' ప్రేమించదగిన, మనోహరమైన గ్రంథం. నేను అప్పటిదాకా ఏ పుస్తకాలు చదవకుండా ఉండి ఉంటే మొదట అదే చదవాలనుకుంటాను. వేదాల్ని, బైబిల్ని కాదు. సైకోఎనాలిసిస్ అండ్ ద అన్‌కాన్షియస్‌ని.

డి.హెచ్. లారెన్స్ విప్లవకారుడు. నిజమైన విప్లవకారుడు. తిరుగుబాటుదారుడు. సిగ్మండ్ ఫ్రాయిడ్ కన్నా చాలా మెరుగయిన విప్లవకారుడు ఫ్రాయిడ్ మధ్యతరగతివాడు. నేనంతకు మించి చెప్పను. కాబట్టి ఆగకండి. నేను మిడిల్ క్లాస్ అనగానే అక్కడ అంతా 'మీడియాకర్' అని మీరు గ్రహించాలి. మధ్యతరగతి స్వయం వ్యక్తిత్వం లేని తన మంటే అందే. ఆదృష్టితో చూస్తే సిగ్మండ్ ఫ్రాయిడ్ విప్లవకారుడు కాడు. కానీ డి.హెచ్. లారెన్స్ విప్లవకారుడు.

గుడ్! నా గురించి నా కన్నీళ్ళ గురించి ఆందోళనపడకండి! ఎప్పుడయినా ఒకసారి కన్నీల్లు రావడం మంచిది. నేను చాలారోజులయింది. ఏడ్చి!

**పది:** ఆర్నాడ్ 'లైట్ ఆఫ్ ఏషియా'.

నేనింకా రెండు పుస్తకాల గురించి చెప్పాలి. నేను చనిపోయినా ఆ పుస్తకాల గురించి మాట్లాడి పూర్తిచేస్తాను.

**పదకొండు:** పదకొండో గ్రంథం బీజాక్, బీజాక్ కబీర్ ఎంపిక చేసిన పాటల గ్రంథం. బీజక్ అంటే విత్తనం. విత్తనం చాలా చిన్నది. కనిపించనిది. అది మొలకెత్తి చెట్లయితే కానీ మీరు చూడలేరు. అడ్డుపడకండి. నువ్వు కొనసాగించాలనుకుంటున్నావా! అది ప్రశ్న. నన్నడగకు. నిన్ను అడుగు. నువ్వు కొనసాగించదలచుకోకుంటే కేవలం నాకు గుర్తు చేయి. అదిచేయి. రెండు గుర్రాలపై ఒకేసారి సవారీ చెయ్యడం కష్టం. నేను చేస్తున్నదదే. ఒకటేమో ఆడది, ఇంకొకటి మొగది. రెండు వేరువేరు కోణాల్లో...

**పన్నెండు:** పరిస్థితిని బట్టి నేను హెర్బర్ట్ మార్క్యూస్ రచన 'వన్ డైమెన్షన్ మాన్' ఎంపిక చేశాను. నేను ఆ పుస్తకాల వ్యతిరేకిని. కానీ అతను అద్భుతమయిన గ్రంథం రాశాడు. వ్యక్తి బహుముఖ కోణాల్లో సాగినపుడే పరిపూర్ణడవుతాడన్న విషయం నాకు తెలుసు. అతను అన్ని కోణాల్లో వ్యాపించాడు. ఒక కోణం కాదు. వన్‌డైమెన్‌షన్‌ల్‌మాన్. ఆధునిక వ్యక్తి కథ. అది నా పన్నెండో గ్రంథం.

**పదమూడు:** చైనా మార్మిక గ్రంథం 'ఐఛింగ్'.

పధ్నాలుగు: చివరిది. ఇది హిందీ నవల. ఇంకా ఇంగ్లీషులోకి అనువాదం కాలేదు. నాలాంటి మనిషి ఈ పుస్తకం గురించి చెప్పడం వింత. కానీ అది విలువైన గ్రంథం. హిందీపేరు 'నదీకీ ద్వీప్' దాన్ని నదిలో ద్వీపాలు అని అనువదించవచ్చు. దాన్ని సచ్చితానంద వాత్సాయన రాశాడు. ధ్యానాన్ని కోరుకునేవాళ్లకోసం రాసిన నవల. ధ్యానుల నవల. టాల్‌స్టాయ్ చెహన్ మొదలైన వాళ్లతో పోల్చడానికి వీల్లేనిది దురదృష్టమేమిటంటే అది హిందీలో ఉంది.

ఆగండి! ఏమి చెప్పకుండా దాన్ని కాస్సేపు ఆనందించనివ్వండి. ఇంత ఎత్తులో ఏదయినా మాట్లాడ్డం కష్టం. దయచేసి అడ్డగించకండి!

# పద్మాలుగో సమావేశం

దేవగీత్! ఈ ఉదయమే తెలిసింది. ఈరోజు నువ్వు అదోలా ఉన్నావట. అసహజంగా ఉన్నావట! ఎప్పుడయినా ఓసారి అసహజంగా ఉండడం మంచిదే కానీ అసహజంగా ఉండడాన్ని నేను సమర్థించను. నువ్వు విపరీతంగా ఉండదలచుకుంటే ఓషోలా ఉండు! అప్పుడు కొంత విలువ ఉంటుంది.

నువ్వు నీ నోట్స్ రాయడాన్ని కూడా అనుమతించను,అడ్డుపడతాను. సారీ చెప్పడం బదులు గట్టిగా అరుస్తాను. నువ్వు అడ్డు చెప్పకపోయినా మధ్యలో నేనే 'ఆటంకం కలిగంచకు! దేవగీత్!' అంటాను. అది ఎవర్నయినా విపపరీతానికి లోను చేస్తుంది. అయాని నీకు తెలుసు కదా నేను పిచ్చివాణ్ణని! నువ్వు పిచ్చివాడితో వ్యవహరించేటప్పుడు కొంత జాలి చూపాలి. మర్యాదకు కాదు, నిజంగా ప్రేమించాలి.

నువ్వు అడ్డుపడనప్పుడు నేను 'అడ్డగించకు' అంటే అక్కడే ఉండు నీ మనసులో ఏదో అభిప్రాయముంది. నువ్వు అడ్డుపడడమనే ఉద్దేశానికి సంబంధించి స్పృహతో ఉండవు. ఆటంకం కలిగించడం ఆనందాన్నిస్తుంది. నిజమే. ఇక్కడ నువ్వు బాస్ కావచ్చు. కనీసం ఈ కాబిన్ మేరకు నువ్వు నోవావి. నేను కేవలం టికెట్టు లేని ప్రయాణికుణ్ణి. 'నీ అచేతనంతో కూడా నేనే విషయాల్ని చూడగలను. నేను 'అడ్డుపడకు' అంటే అందులో ఆగ్రహం ఉన్నట్లుంటుంది. ఆటంకపరచడం ఎవరూ వినలేదు. చివరికి నువ్వు కూడా కానీ నేను విన్నాను. అచేతన స్థితిలో గుసగుసలు పోవడం విన్నాను. ఈరోజు నాకు గొప్ప ఐడియాలు వస్తున్నాయి. లేకుంటే నేను చాలా పేదవాణ్ణి నాకు గొప్ప ఐడియాలు లేవు.

పి.పి.యస్. కంటిన్యూ. ఇది బ్రేక్స్‌లో వచ్చిన నోట్.

ఈరోజు మొదటి పుస్తకం 'లిన్ యుటాంగ్' రాసిన 'ద ఆర్ట్ ఆఫ్ లివింగ్' అది చైనా పేరు. నాకు నా పుస్తకం గుర్తువస్తోంది. 'ద ఆర్ట్ ఆఫ్ డైయింగ్. లిన్‌యుటాంగ్‌కి జీవితం గురించి ఏమీ తెలీదు. అందుకని అతనికి మరణం గురించి కూడా ఏమీ తెలీదు. అతను చైనా వ్యక్తి అయినా చెడిపోయిన చైనా వ్యక్తి అతను క్రిస్టియన్. చెడిపోవడమంటే అది.

కరప్షన్ నిన్ను క్రిస్టియన్‌ని చేస్తుంది. కరప్షన్ కరప్ట్ చేస్తుంది. నువ్వు క్రిస్టియన్‌వి.

లిన్‌యుటాంగ్ తన పుస్తకం 'ద ఆర్ట్ ఆఫ్ లింగ్'లో ఎన్నో విషయాల గురించి అద్భుతంగా రాశాడు. మరణం గురించి తప్ప. దాన్ని బట్టి అక్కడ జీవితాన్ని చేర్చలేదని తెలుస్తుంది. నువ్వు మరణాన్ని అనుమతించినప్పుడే జీవితం వస్తుంది. లేకుంటే లేదు. అవి ఒక నాణేనికి రెండు ముఖాలు. నువ్వు ఒకదాన్ని అనుమతించి ఒకదాన్ని కాదనడానికి లేదు. కానీ అతను అద్భుతంగా రాశాడు. కళాత్మకంగా రాశాడు. సందేహం లేదు. ఆధునికయుగంలోని గొప్ప రచయితల్లో అతనొకడు. కానీ అతను ఏమి రాసినా అదంతా కేవలం ఊహ, స్వచ్ఛమయిన ఊహ. అద్భుత విషయాల గురించి కలలుగనడం. కొన్నిసార్లు కలలు కూడా అద్భుతంగా ఉంటాయి. కానీ అన్ని కలలూ పీడకలలే!

ద ఆర్ట్ ఆఫ్ లివింగ్ కు జీవితంతో, కళతో ఏమీ సంబంధం లేదు. ఐనా అది అప్పటికీ గొప్ప పుస్తకమే. ఏ రకంగా గొప్పదంటే అది నిన్ను తనలోకి తీసుకుంటుంది. దాంట్లో నిన్ను నువ్వు కోల్పోతావు. ఒక దట్టమైన అరణ్యంలో వ్యక్తి తనను తాను దారి తప్పినట్లు తప్పిపోతావు. దట్టమైన అరణ్యం. ఆకాశంలో నక్షత్రాలు, చుట్టూ చెట్లు, దారి కనిపించదు. ఎక్కడికి ఎలా వెళ్లాలో తెలీదు. అది ఎక్కడికో తీసుకెళ్ళదు. అయినా అది గొప్ప పుస్తకాల్లో ఒకటి. ఎందుకని? ఎందుకంటే అది చదువుతున్నప్పుడు నువ్వు గతాన్ని భవిష్యత్తును విస్మరించి వర్తమానంలో భాగమవుతావు.

లిన్‌యుటాంగ్‌కు ధ్యానం గురించి ఏమైనా తెలుసునో లేదో నాకు తెలీదు. దురదృష్టవశాత్తు అతను క్రిస్టియన్. అందువల్ల అతను తావోయిస్టుల ఆశ్రమాలకు వెళ్ళలేదు. లేదా బౌద్ధ ఆలయాలకూ వెళ్లలేదు. అతను ఏం కోల్పోతున్నాడో అతనికి తెలీదు. వాటన్నిటి బదులు ప్రపంచంలో థర్డ్‌రేట్ పుస్తకం బైబిల్ చదివాడు. దాంట్లో రెండు విలువైన భాగాలు తప్ప. ఓల్డ్ టెస్ట్‌మెంట్లో 'ద సాంగ్ ఆఫ్ సాలమన్, న్యూటెస్ట్‌మెంట్లో ద సెర్మన్ ఆన్ ద మౌంటైన్. ఈ రెండూ తీసేస్తే బైబిల్ చెత్తకుండీ. అతనికి బుద్ధుని గురించి, చాంగ్‌ట్జు గురించి, నాగార్జున గురించి, కబీరు, అల్ హిల్లాజ్ గురించి....ఈ పిచ్చి మనుషుల గురించి కొంతయినా తెలిసి ఉంటే అతనికి సాధికారికత ఉండేది. అది కళాత్మకమైంది. కానీ సాధికారికమైంది. నిజాయితీ నిండింది. కాదు.

**రెండు:** లిన్‌యుటాంగ్ ఇంకో పుస్తకం 'ద విజడమ్ ఆఫ్ చైనా'. అతనికి రచనా కళ తెలుసు. అందువల్ల అతను ఏమైనా రాయగలడు. అతనికి లావోత్సు గురించి ఏమీ తెలియకపోయినా, ఆ లావోత్సు సమస్త చైనాకు సంబంధించిన వివేకాన్నే కాదు, సమస్త

ప్రపంచానికి చెందిన వివేకాన్ని సొంతం చేసుకున్నవాడు. అతను ద విజ్డమ్ ఆఫ్ చైనా రాశాడు. కొన్ని లావోత్సవాక్యాల్ని చేర్చాడనుకోండి. అతనికి క్రిస్టియన్ జీవన విధానంతో అనుకోకుండా ఆ వాక్యాలు కలిశాయి. అతను ఛాంగ్‌ట్జును కోట్ చేశాడు. కానీ సహజంగా అతను ఎంపిక చేసినవి హేతుబద్ధమయినవే. ఛాంగ్‌ట్జుహేతుబద్ధమయిన మనిషి కాడు. అతను గొప్ప అసంగతమైన మనిషి. అట్లాంటివాడు భూమిలో పుట్టలేదు.

నా ప్రేమ వ్యవహారాల్లో ఛాంగ్‌ట్జు ఒకడు. నువ్వు ప్రేమించిన వాళ్ల గురించి నువ్వు మాట్లాడుతున్నపుడు అతిశయోక్తులు సహజం. కానీ నాకు మాత్రం అవి అలా అనిపించవు. అతను చెప్పిన చిన్ని పిట్టకథ కోసం ఛాంగ్‌ట్జుకు సమస్త ప్రపంచ రాజ్యాన్ని అతనికి ఇచ్చేస్తాను. అతను అటువంటివి వంద చెప్పాడు. ప్రతిదీ 'ఎ సెర్మెన్ ఆన్ దమాన్‌ట్రైన్, ఎ సాంగ్ ఆఫ్ సాలమన్, ఎ భగవద్గీత! ప్రతి పిట్టకథ గొప్ప విషయాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది. ప్రతిదీ సంపన్నమైంది, హద్దులు లేంది.

లిన్‌యుటాంగ్ ఛాంగ్‌ట్జును కోట్ చేశాడు. కానీ ఒక క్రిస్టియన్ లా చేశాడు. అర్థం చేసుకున్న మనిషిలా కాదు. కాని అతను కచ్చితంగా మంచి రచయిత. సమస్త దేశానికి ప్రాతినిధ్యం వహించే గొప్ప పుస్తకాలు రస్సెల్ 'హిస్టరీ ఆఫ్ వెస్టర్న్ ఫిలాసఫీ, ముర్‌హెడ్, రాధాకృష్ణ రాసిన 'మైండ్ ఆఫ్ ఇండియా' వీటితో సమానమయింది. ఇది హిస్టరీ, రహస్యం కాదు, కానీ అద్భుతంగా రాయబడింది. చక్కగా రాయబడింది. గ్రామర్ కూడా ఉంది.

అతను క్రిస్టియన్ మాత్రమే కాదు. కాన్వెంట్ స్కూల్లో చదివాడు. పసితనం కాన్వెంట్ స్కూల్లో గడపడానికి మించిన దురదృష్టం ఇంకోటి ఉందా! కాబట్టి లిన్‌యుటాంగ్ క్రిస్టియన్లకు సంబంధించి సరైన మార్గంలో ఉన్నట్లే. కాని అతన్ని గురించి మాట్లాడుతున్న ఈ పిచ్చిమనిషి దృష్టిలో అతన్ది తప్పుడు మార్గం. ఐనా అతనంటే నాకిష్టం. అతను ప్రతిభావంతుడు. సారీ ప్రతిభావంతుడు కాడు. నిపుణుడు. అంతకు మించి నన్నడక్కండి. నేను అంతకు మించి మర్యాదగా ఉండలేను.

**మూడు:** ఈ పుస్తకాన్ని చేర్చకూడదనుకున్నాను. కానీ చెయ్యలేక పోయాను. తన ముక్కుతో గుచ్చుతూ ఉంది. అది యూదుల పుస్తకం. లేకుంటే అంత పెద్ద ముక్కు ఎలా ఉంటుంది? అది 'టాల్మడ్'.

దాన్నెందుకు వదిలించుకుందామనుకున్నాను? నేను అన్నివేళల్లో చేసినట్లు దాన్ని యూదులకు వ్యతిరేకంగా ఒక్కమాట కూడా మాట్లాడదు. కానీ క్షణకాలం నేను యూదులకు వ్యతిరేకంగా ఏమీ మాట్లాడకూడదనుకున్నా. క్షణం మాత్రమే. అదీ ఒక హాలీడే రోజు. అందువల్ల ఆ పుస్తకం వద్దనుకున్నా.

దాంట్లో ఒకేఒక అద్భుతమయిన వాక్యముంది. అంతే! అందువల్ల నేను కోట్‌చేశా. అది 'దేవుడు దారుణమైనవాడు.అతను మీమాకాడు. మీ బామ్మర్ది కాదు–ఈ ఒక్క వాక్యం దేవుడు నీ బామ్మర్ది కాడు, మామకాడు. – ఆ మాటలు నాకిష్టం. అది నిజంగా గొప్ప విషయం. లేకుంటే ఆ పుస్తకమంతా చెత్తకుండీ. అది చాలా ఆదిమమైంది. పారేయాల్సిన గ్రంథం! నీ బెడ్‌రూంలో రాసుకో: దేవుడు నీ మామకాడు, బామ్మర్ది కాడు. ఆ వాక్యం నువ్వు నీ భార్యకు, భర్తకు, పిల్లలకు, పనివాళ్ళకు సంబంధించి తెలివి తక్కువ పనులు చేసినపుడు ఆ వాక్యం నిన్ను మామూలు స్థితికి తెస్తుంది.

**నాలుగు:** నేను జైనమతానికి సంబంధించిన ఒక చిన్న భాగానికి చెందిన ఒక కుటుంబంలో పుట్టాను. నాకన్నా తక్కువ పిచ్చివాడైన ఒకతను దాన్ని అనుసరించాడు. నాకంటే కొద్దిగా పిచ్చివాడు. నేనతని రెండు పుస్తకాల గురించి మాట్లాడతాను. అవి ఇంగ్లీషులోకి అనువదింపబడలేదు. అవి హిందీలో కూడా లేవు. అవి అనువదించలేనివి. అతనికి ఎట్లాంటి అంతర్జాతీయమయిన గుర్తింపూ అసంభవం. అతను భాషను. గ్రామర్ని, దేన్నీ నమ్మడు. అతను ఖచ్చితంగా పిచ్చివాడిలా మాట్లాడతాడు. నాలుగోది అతని పుస్తకం 'శూన్య స్వభావ! శూన్యానికి సంబంధించిన తత్వం.

అది కేవలం కొన్ని పేజీల గ్రంథం. కానీ గొప్ప విలువైంది. ప్రతివాక్యంలో పవిత్ర భావన ఉంది. కానీ అర్థం చేసుకోవడం కష్టం. మీరడగవచ్చు మరి నువ్వు ఎలా అర్థం చేసుకున్నావని. మొదట మార్టిన్ బ్యూబర్ హసీడ్ కుటుంబంలో పుట్టినట్లు నేను ఈపిచ్చిమనిషి సంప్రదాయంలో పుట్టాను. అతని పేరు తరన్ తరన్. అంటే రక్షకుడని అర్థం. అది అతని పేరయింది.

నేను పసితనం నించీ అతన్ని శ్వాసించాను. అతని పాటలు విన్నాను. అతనంటే ఆశ్చర్యపడ్డాను. కానీ పసివాడు అర్థం గురించి పట్టించుకోడు. ఆ పాట అద్భుతమైంది. దాని లయ మనోహరం, నాట్యం ఆహ్లాదం. అది చాలు. అట్లాంటి వాళ్ళకు అర్థం చేసుకోడానికి ఎదగాలి. లేదా పసితనం నించీ ఆ వాతావరణంలో ఉండాలి.

నేను తరన్ తరన్‌ను అర్థంచేసుకున్నాను. మేధోపరంగా కాదు. అస్తిత్వ మార్గంలో పైగా అతను ఏం చెబుతున్నాడో నాకు తెలుసు. నేను అతన్ని అనుసరించే కుటుంబంలో పుట్టకపోయినా నేను అతన్ని అర్థం చేసుకుని ఉండేవాణ్ణి. నేను ఎన్నో విభిన్న సంప్రదాయాల్ని అర్థం చేసుకున్నాను. అట్లా అని నేను ఆ సంప్రదాయాలన్నిట్లో పుట్టానని కాదు. నేను ఎంతోమంది పిచ్చివాళ్లని అర్థం చేసుకున్నాను. వాళ్ళని అర్థం చేసుకోడానికి మనసు పెడితే ఎవడయినా పిచ్చివాడు కాగలడు. ఒకసారి నన్ను చూడండి. వాళ్ళందరూ నన్ను

ప్రభావితం చెయ్యలేదు. వాళ్ళెక్కడో నా కింద ఉన్నారు. నేను వాళ్ళందర్నీ భావాతీతిస్థితికి చేర్చాను.

ఇంకా నేను తరన్ తరన్‌ను అర్థం చేసుకోవాలి. ఇంకా అతన్తో సంబంధం ఏర్పరచుకోలేదు. అది వీలవుతుంది. కారణం అతని అనుయాయులు కొందరే. కొన్ని వేల మంది వాళ్ళు మధ్య భారతానికే పరిమితమయిన వాళ్ళు. వాళ్ళు ఎంత తక్కువమందంటే వాళ్ళు తరన్‌తరన్ అనుయాయులమని చెప్పుకోడానికే భయపడతారు. వాళ్ళుజైనులమని మాత్రమే చెప్పుకుంటారు. తక్కిన అందరూ మహావీరుణ్ణి నమ్మినట్లు వీరు రహస్యంగా తరన్‌తరన్‌ని నమ్ముతారు. వాళ్ళ శాఖను స్థాపించినవాడతను.

జైనిజం చాలా చిన్నమతం. కొన్ని లక్షల మంది దాన్ని నమ్ముతారు. దాంట్లో రెండు ముఖ్యమైన శాఖలు. దిగంబరులు, శ్వేతాంబరులు. దిగంబరులు మహావీరుడు నగ్నంగా జీవించాడని నమ్ముతారు. దిగంబరుడంటేనే ఆకాశాన్ని వస్త్రంగా కలిగినవాడని అర్థం. ఇది ప్రాచీన శాఖ.

శ్వేతాంబర అంటే తెల్లని వస్త్రం. వాళ్ళు మహావీరుడు నగ్నంగా ఉన్నా దేవతలు అతన్ని తెల్లని వస్త్రంతో కప్పారని భావిస్తారు. అది కేవలం హిందువుల్ని సంతృప్తి పరచడానికి చేసిన రాజీప్రయత్నం.

తరన్ తరన్ అనుయాయులు దిగంబర తెగకు సంబంధించినవారు. వాళ్ళు జైనమతంలో విప్లవకారుల్లాంటివాళ్ళు. వాళ్ళు మహావీరుని విగ్రహాన్ని కూడా పూజించారు. వాళ్ళు ఆలయాల్లో విగ్రహముండదు. లోపల శూన్యం ఉంటుంది. ఆ తెగలో పుట్టకుంటే నాకా విషయం తెలిసేది కాదు.

అతని పుస్తకం శూన్య స్వభావ ఒకే విషయాన్ని పిచ్చివాడిలాగా మళ్లీ మళ్లీ చెబుతుంది. మీకు నేను తెలుసు. మీరు నన్ను అర్థం చేసుకుంటారు. ఇరవై నాలుగ్గంటలూ ఒకే ఒక విషయాన్ని మళ్లీ మళ్లీ చెబుతుంటాను కదా! పాతికేళ్లకు పైగా! నేనెప్పుడూ చెప్పేది: మేలుకోండి, 'శూన్య స్వభావం'లో అతను చూసిందదే!

ఐదు: తరన్‌తరన్ రెండో పుస్తకం 'సిద్ధ స్వభావ'. కైవల్యానికి సంబంధించిన తత్వం. అద్భుత శీర్షిక. అతను ఒకేవిషయాన్ని మళ్లీ మళ్లీ చెప్పాడు. శూన్యంగా ఉండు! పాపం అతనంతగా ఏం చేస్తాడు? ఎవ్వరూ అదితప్ప ఏమీ చెప్పరు. మేలుకో! స్పృహతో ఉండు!

తరన్‌తరన్‌వి చాలా పుస్తకాలున్నాయి.కానీ ఆరెంటిట్లోనే అతని పూర్తి సందేశముంది. ఒకటి నువ్వెరో చూపుతుంది. పూర్తి శూన్యం. రెండోది నువ్వు దాన్ని ఎట్లా అందుకోవడమో

చెబుతుంది. చైతన్యంగా ఉండడాన్ని చెబుతుంది. కాని అవి చాలా చిన్ని పుస్తకాలు. కొద్ది పేజీలే.

**ఆరు:** ఈ పుస్తకం గురించి ఎప్పుడూ మాట్లాడాలనే అనుకుంటున్నా, అదెక్కడ వీలుకాకుండా పోతుందో అని భయపడుతూనే ఉన్నా. కారణం టైం లేకపోవడమే. నేను ప్లాన్ చెయ్యలేదు, ఎప్పుడూ ముందస్తు పథకం లేకుండానే వెళతాను. నేను కేవలం యాభై పుస్తకాల గురించి చెబుదామనుకున్నాను. అప్పుడు పి.యస్. వచ్చింది. అది క్రమక్రమంగా కొనసాగుతోంది. మళ్ళీ ఇంకో యాభయి పూర్తయ్యాయి. కానీ ఇంకా చాలా పుస్తకాలు ఉండడం వల్ల పి.పి.యస్ రంగంలోకి వచ్చింది. అందువల్ల ఇప్పుడీ పుస్తకం గురించి చెప్పాను.

అది డాక్టయేవ్‌స్కీ 'నోట్స్ ఫ్రం ద అండర్ గ్రౌండ్'. ఇది విచిత్రమయిన గ్రంథం. కేవలం నోట్స్, దేవగీత్ నోట్స్‌లాగా. శకలాలు ఉపరితంలో రెంటికీ సంబంధం లేదు. కానీ సజీవ అంతస్రవంతా ఉంది. ఆ విషయం మీద ధ్యానం నిలపాలి. అంతకు మించి ఏమీ చెప్పను. ఇదిఅత్యంత విస్మతికి లోనయినగ్రంథం. దాన్ని ఎవరూ లెక్కలోకితీసుకోలేదు. అది నవల కాదు, కేవలం నోట్స్. కానీ నా శిష్యులకు అదొక నిధి. గుసగుసలాడండి... నేనేమీ అనబోవడం లేదు. నేనలా అనకూడదు. అది కూడా ఒకరకమయిన ఆటంకమే. నేను మరింత చైతన్యంలో ఉండాలి. చురుగ్గా ఉండాలి. కానీ నేనెంత చురుగ్గా ఉన్నానో దానికి మించి చురుగ్గా ఉండడం అసాధ్యం. మరింత చైతన్యం అన్నది లేదు. కాబట్టి నేనేం చెయ్యాలి? చేస్తే దాన్ని పట్టించుకోకూడదు. మీ కిసకిసలు వింటున్నా.

**ఏడు:** ఒక పుస్తకం ఎక్కణ్నించో నా దగ్గరికి వచ్చింది. నేను దాన్ని గురించి చెప్పబోవడం లేదు. కానీ అది ఉంది. భయపడకండి! విపరీతమనుకోకండి. ఈ పుస్తకం లుడ్విగ్ విట్టింగ్‌టన్ రాశాడు. పుస్తకంగా కాదు, మళ్ళీ నోట్స్‌లాగా.అది అతని మరణానంతరం 'ఫిలాసఫికల్ ఇన్‌వెస్టిగేషన్స్' పేరున అచ్చయింది. మనిషి సమస్యల లోతుల్లోకి వెళ్ళి అధ్యయనం చేసిన గ్రంథమిది. అక్కడ స్త్రీని కూడా చేర్చాడనుకోండి. లేకుంటే పురుషుడికి  అంత గొప్ప సమస్యలు ఎక్కణ్ణించీ వస్తాయి? అతని నిజమైన సమస్య స్త్రీ. సోక్రటీస్ అన్నాడంటారు. 'నువ్వు అందమైన, మంచి స్త్రీని పెళ్ళాడితే అది అరుదుగా జరుగుతుంది. నువ్వదృష్టవంతుడివి'.

ఈ పుస్తకం 'ఫిలసాఫికల్ ఇన్వెస్టిగేషన్స్', ని నేను ఇష్టపడతాను. దాని స్పష్టత, పారదర్శకత, దోషరాహిత్యం అన్నీ నాకిష్టం. అందరూ ఆ మార్గంలో సాగాలని కోరుకుంటాను. ఆనందంగా సాగాలని కోరుకుంటాను.

**ఎనిమిది:** ఇంకో పుస్తకం. దేవగీత్! నీ ఏడుపు వినపడుతోంది. అప్పుడప్పుడు ఏడవడం మంచిదే. అదీ నీ గురువుతో కలిసి! నా కళ్ళ నిండుగా నీళ్లున్నాయి. నువ్వేమో ఏడుస్తున్నావు. అక్కడో రకమయిన వినిమయముంది. అందువల్ల ఎనిమిదో గ్రంథం అస్సగియోలి సైకోసింథసిస్. సైకోఎనాలిసిస్‌ని సృష్టించి గొప్ప పనిచేశాడు ఫ్రాయిడ్. కానీ అది సగమే. తక్కిన సగం 'ఈ సైకో సింథసిస్' చేసింది. ఐతే ఇది సగమే. ఇంకో సగం నా పని సంపూర్ణం: సైకోథీసిస్.

సైకోఎలాలసిస్, సైకోసింథసిస్ ఈరెండు సైన్సులూ చదవదగినవి. కానీ సైకో సింథసిస్ అరుదుగా చదువుతారు. కారణం అస్సగియోలి ఫ్రాయిడంత ప్రసిద్ధుడు కాడు. అతను ఫ్రాయిడంత ఎత్తు ఎదగలేదు. కానీ అతన్ని సన్యాసులందరూ చదవాలి. అతను కరెక్ట్‌ని, ఫ్రాయిడ్ తప్పని అర్థం కాదు. ఇద్దరూ వేరువేరుగా తప్పే. ఇద్దర్నీ ఒక దగ్గరికి చేర్చినపుడే వాళ్ళు కరెక్టు. నేను చూస్తున్న పనంతా అలాంటిదే.

**తొమ్మిది:** నేనెప్పుడూ ఖలీల్ జీబ్రాన్‌ను అభినందిస్తాను. నేను అతన్ని ఖండించే ముందు అతన్ని అభినందిద్దామనుకుంటున్నాను. నేను ఖండిస్తానని తేలిగ్గా అనడం లేదు, నిజంగానే అంటున్నా. తొమ్మిదో గ్రంథం ఖలీల్ జీబ్రాన్ 'ప్రోజ్ పోయమ్స్' అద్భుతమైనవి. ఆధునికయగంలో రవీంద్రనాథ్ ఠాగూర్ తప్ప అంత అద్భుతమైన వచన కవిత్వం ఎవరూ రాయలేదు.

తమాషా ఎక్కడుంటే ఇద్దరూ ఇంగ్లీషు భాషకు సంబంధించిన వాళ్ళు కాదు. అందుకని వాళ్లు అంత గొప్ప కవిత్వ భాష రాశారు. వాళ్ళు వేరువేరు భాషల్నించీ వచ్చారు. ఖలీల్ జీబ్రాన్ అరబిక్ నించీ వచ్చాడు. అది గాఢమయిన కవిత్వ భాష. స్వచ్ఛమైన కవిత్వం. రవీంద్రనాథ్ ఠాగూర్ బెంగాలీ. అది అరబిక్‌ని మించిన కవిత్వ భాష. ఇద్దరు బెంగాలీలు పోట్లాడుకోవడం చూసి మీరు ఆశ్చర్యపోతారు. కారణం వాళ్ళు ప్రేమనిండిన మాటల్ని ఒకరికొకరు ఇచ్చిపుచ్చుకుంటున్నారేమో అనుకుంటారు. వాళ్ళు పోట్లాడుకుంటున్నట్లు మిమ్మల్ని నమ్మించడం కష్టం. బెంగాలీలో పోట్లాడుకుంటున్నా అది కవిత్వం లాగే ఉంటుంది.

ఈ విషయం నా అనుభవానికి సంబంధించింది. నేను బెంగాల్‌లో ఉన్నపుడు జనం పోట్లాడుకోవడం చూశాను. ఎంత అద్భుత కవిత్వం! ఆశ్చర్యపోయాను. అదే నేను మహారాష్ట్రకు వచ్చి జనం మాట్లాడుకుంటూ ఉంటే, కబుర్లు చెప్పుకుంటూ ఉంటే నాకు భయమేసింది. వాళ్ళు పోట్లాడుకుంటున్నారా? పోలీసులకు ఎవరైనా చెప్పారా లేదా? మరాఠీ ఎట్లాంటి భాష అంటే అందులో మాధుర్యమున్నమాట ఉండదు. అది మొరటుగా

ఉంటుంది. మోటుగా ఉంటుంది. అది పోట్లాడే భాష.

కానీ చిత్రమేమిటంటే ఇంగ్లీషు వాళ్ళు ఖలీల్‌జీబ్రాన్‌ను, రవీంద్రనాథ్ టాగోర్‌ని అభినందించాడు. కానీ వాళ్ళు వాళ్లిద్దరినించీ ఏమీ నేర్చుకోలేదు. వాళ్ళనించీ విజయరహస్యాన్ని గ్రహించలేదు. విజయరహస్యమేది? 'కవిత్వతత్వం'.

పది: ఇది ఖలీల్ జీబ్రాన్ పుస్తకం. దీన్ని పబ్లిక్‌గా ఖండించదలచుకోలేదు. కారణం ఆ మనిషంటే నాకిష్టం. ఐనా ఖండిస్తాను. నాకామనిషంటే ఇష్టమైనా అతన్ని ఖండిస్తే అది రికార్డవుతుంది. మాటలు సత్యాన్ని ప్రతిఫలించవు.

ఆ పుస్తకం 'థాట్స్ అండ్ మెడిటేషన్స్'. నేను దాంతో ఆమోదించను. అంగీకరించను. దానివల్ల ఖలీల్ జీబ్రాన్‌కు ధ్యానమంటే తెలీదని తెలిసింది. ఈ పుస్తకంలో ధ్యానమంటే ఏకాగ్రత తప్ప మరేమీ లేదు. అపుడు మాత్రమే వాళ్ళు ఆలోచనతో బాటు వెళ్ళగలరు. ఆషూ! మీరు ఆలోచనల్తో వెళ్ళాల్సిన పన్లేదు. ధ్యానంతో వెళ్లాలి. అదీ నాతో. ఖలీల్‌జీబ్రాన్‌తో కాదు. కాబట్టి ఉన్నతికి ఎదగాలి. లేకుంటే త్వరలో ఇలా మాట్లాడ్డం మానేస్తాం. నేను ప్రతిరోజు భావాతీతస్థితిని చేరాలనుకుంటాను. ఏబుద్ధుడూ ఇంతకు ముందు ఇలా చెయ్యలేదు. నేను పయనీర్ నవ్వాలనుకుంటున్నా.

నేనీ పదో పుస్తకానికి వ్యతిరేకిని ఎందుకంటే నేను ఆలోచనకు వ్యతిరేకిని. ఖలీల్‌జీబ్రాన్ 'ధ్యాన'మన్న పదాన్ని పాశ్చాత్య రీతిలో ఉపయోగించాడు. పాశ్చాత్య దృష్టితో దేనిపట్లయినా ఏకాగ్రత పెట్టడం ధ్యానం. దీనిమీద, దానిమీద దృష్టి నిలపడం ధ్యానం కాదు. అది వస్త్రాశ్రయం కాదు. అది పూర్తిగా ఆత్మాశ్రయం.

సోరెన్ కిర్క్‌గార్డ్ 'మనిషి అంతరాంతరాలలో ఉన్నది పూర్తిగా ఆత్మాశ్రయమే. అదే ధ్యానమంటే!' అన్నాడు.

# పదిహేనవ సమావేశం

ఓకే! నేను చెప్పబోయే మొదటి పుస్తకం ఎవ్వరూ ఎప్పుడూ అనుకోరు. నేను ఆపుస్తకం గురించి మాట్లాడతానని. అది మహాత్మాగాంధీ ఆత్మకథ 'మై ఎక్స్‌పర్మెంట్స్ విత్ ట్రూత్'. ఆ పుస్తకం గురించి మాట్లాడడం అద్భుతమయిన సంగతి. ఇది సరయిన సమయం.

ఆషూ! నువ్వు సాగుతూ ఉండు. లేకుంటే నేను మహాత్మాగాంధీని ఖండించడం మొదలుపెడతాను. నీపనికొనసాగుతూ ఉంటే పాపం ఆ మనిషి పట్ల మెత్తబడతాను. ఇప్పటిదాకా ఎప్పుడూ అలా లేను. కనీసం అతని పట్ల మృదువుగా ఉండడానికి నువ్వు సహాయపడు. ఐనా అది అసాధ్యమని నాకు తెలుసు.

కానీ తప్పకుండా నేను కొన్ని మంచి విషయాలు చెప్పాలి.

**ఒకటి**: ఎవరూ అంత నిజాయితీగా ఆత్మకథను రాసుకోలేదు. అంత సాధికారికంగా ప్రపంచంలోని గొప్ప ఆత్మకథల్లో అది ఒకటి.

నీ గురించి నువ్వు రాసుకునేది ఆత్మకథ. అది రాయడం చాలా కష్టం. నువ్వు గొప్పలు చెప్పుకోవాలి. లేదా వినయంగా ఉండాలి. రెండోది మొదటి దానికి మరోరూపం. దాన్ని గురించి నా రెండో బుక్కులో చెబుతాను.

మహాత్మాగాంధీ ఈ రెండు రకాల్లోనూ చెప్పలేదు. అతను సరళమైన మనిషి. వాస్తవాల్ని రాశాడు ఒక సైంటిస్టులాగా. అది తన ఆత్మకథ అన్న విషయం పట్టించుకో కుండా! ఇంకొకళ్లయితే దాచిపెట్టే విషయాల్ని ఆయన చెప్పుకున్నాడు. ఆ పుస్తకం శీర్షికే తప్పు. ఎవడూ సత్యంతో ప్రయోగాలు చెయ్యలేడు. ఒకడికి సత్యం గురించి తెలుస్తుంది. ఒకడికి తెలీదు. అంతేగానీ దాంతో ప్రయోగాలు చెయ్యలేడు.

ప్రయోగమన్న పదం వస్తు ప్రపంచానిది. ఆత్మ ప్రపంచంతో ఎవడూ ప్రయోగాలు చెయ్యలేడు. ఎందుకంటే అది సత్యం.

పరిశీలన ద్వారా, ప్రయోగం ద్వారా ఆత్మతత్వాన్ని అడ్డుకోలేరు. ఉనికిలో ఆత్మాశ్రయ తత్వమన్నది రహస్యమయిన విషయం. నువ్వు దేన్నీ పరిశీలించినా అది కాకుండా పోతుంది.

సత్యంతో ప్రయోగం సాధ్యం కాదు, ఎందుకంటే అది వస్తువుల్తో, విషయాల్తో, వీలవుతుంది. చైతన్యంతో కాదు.

మహాత్మాగాంధీ నిజాయితీగా మంచి మనిషి. కాని అతను ధ్యాని కాడు. ఎవడు ధ్యానికాడో అతను ఎంత మంచివాడయినా పనికిమాలినవాడే. అతను జీవితంతో ప్రయోగం చేశాడు. ఏమీ సాధించలేదు. అజ్ఞానిలాగే కన్నుమూవాడు. అది దురదృష్టం. ఎందుకంటే అంత గొప్ప నిజాయితీపరుణ్ణి, వ్యక్తిగతశీలమున్న వ్యక్తిని, మనం చూడడం కష్టం. ఇంకా సత్యాన్ని గ్రహించాలన్న గొప్ప కోరిక కలిగిన వ్యక్తిని. కానీ ఆ కోరికే అడ్డంకి ఐంది.

సత్యం నాలాంటి వాళ్లకు తెలుసు. నాలాంటి వాళ్ళు దాన్ని గురించి పట్టించుకోరు. దేవుడు నా ఇంటి తలుపు తట్టినా నేను తెరవను. ఆయనే ఏదో మార్గంలో దాన్ని తెరవాలి. సత్యం సోమరిపోతుల దగ్గరికి వెళుతుంది. అందుకనే జ్ఞానోదయానికి సంబంధించి సోమరిపోతుల గైడ్ నేను. ఇప్పుడు దీనికి ఒకటిచ చేరిస్తే పూర్తవుతుంది. జ్ఞానోదయం కావాలనుకున్న సోమరిపోతుల గైడ్ నేను. అంతేకాదు. జ్ఞానోదయం అక్కర్లేదనుకున్న వాళ్లకి కూడా అది జ్ఞానోదయాన్ని దాటింది.

ఆ వ్యక్తికోసం ఫీలయ్యాను. అతని రాజకీయాల గురించి, అతని సామాజిక జీవితం గురించి, కాలచక్రాన్ని వెనక్కి తిప్పడం గురించిన అతని తెలివి తక్కువ అభిప్రాయాల గురించి మీరు ఆ చక్రాన్ని రాట్నమనవచ్చు. నేను ఎప్పుడూ అతన్ని విమర్శిస్తున్నా అతనంటే ఇష్టం. అతను మనిషిని ఆదిమమానవుడు కమ్మంటాడు. అతను టెక్నాలజీకి, రైళ్ళకు, టెలిగ్రాఫులకు పోస్టల్ సిస్టమ్‌కు అన్నిటికీ వ్యతిరేకి. సైన్సులేకుంటే మనిషి కోతే. గొరిల్లాయే కానీ గొరిల్లా బలంగా ఉండొచ్చు. గొరిల్లా గొరిల్లాయే. మనిషి మనిషే.

ఆ పుస్తకం టైటిల్‌కు కూడా వ్యతిరేకిని. అది టైటిల్ మాత్రమే కాదు. అతని పూర్తి జీవన సంక్షిప్త చిత్రం. అతను ఇంగ్లాండులో చదువుకోవడం వల్ల అతను విక్టోరియన్ ఇండియన్ ఇంగ్లీషులో పర్‌ఫెక్ట్ అని అనుకోవచ్చు. నరకానికి వెళ్లే జనం విక్టోరియన్లు! అతనికి మర్యాదలు, సంప్రదాయాలు, ఇంగ్లీషు బుద్ధిహీనతలు అన్నీ తెలుసు. ఇపుపడు చేతన గాయపడుతూ ఉండవచ్చు. చేతనా! నన్ను క్షమించు! నువ్విక్కడుండడం యాదృచ్ఛికం. నీకు నా గురించి తెలుసు. జనాల్ని మొట్టికాయ వేయడానికి నాకు ఏదో ఒకటి దొరుకుతూ ఉంటుంది.

కానీ చేతన అదృష్టవంతురాలు. ఆమె ఇంగ్లీషు స్త్రీ కాదు. ఆమె 'ఓషో వైపరీత్యం'. ఆమె పేది ఇంగ్లీషు కుటుంబ నించీ వచ్చింది. అది మంచిదే. వాళ్ళ నాన్న చేపలు పట్టే వ్యక్తి. సాధారణ వ్యక్తి. ఆమె చాలా శుభ్రమయిన వ్యక్తి. ఇంగ్లీషు స్త్రీలు అలా కాదు.

గాంధీ ఇంగ్లాండులో చదువుకున్నాడు. అతన్ని అది పట్టుకుంది అతను చదువుకోకుండా ఉంటే ఇంకా బావుండేవాడు. అపుపడు సత్యంతో ప్రయోగం జరిపేవాడు కాదు. సత్యాన్ని అనుభవానికి తెచ్చుకునేవాడు.

సత్యంతో ప్రయోగం! అసంగతం! హాస్యాస్పదం! ఒకడు సత్యం గురించి తెలుసుకోవాలంటే దాన్ని అనుభవానికి తెచ్చుకోవాలి.

రెండు–సెయింట్ అగస్టీన్ 'కన్ఫెషన్స్!' ఎట్లాంటి భయమూ లేకుండా ధైర్యంగా ఆత్మకథ రాసిన మొదటి వ్యక్తి. సెంట్ అగస్టెన్. కానీ అతను మరోదిశలో అతిశయంగా వెళ్లాడు. అందుకే నేను గాంధీని అభినందిస్తాను. అగస్టీన్ 'కన్ఫెషన్స్'లో అగస్టీనఒ మరీ అతిశయించి కన్ఫెషన్స్ చేశాడు. కాని అతను ఎట్లాంటి పాపమూ చేయలేదు. కేవలం పశ్చాత్తాపంలోని పరవశంకోసం! కేవలం ఆనందంకోసం 'నేను చేయని దానిలో పాపం లేదు. కానీ మనిషికి అర్థమయిన ప్రతి పాపాన్నీ చేశాను' అన్నాడు.

అది నిజం కాదు. మనిషి అన్ని పాపాలూ చెయ్యలేదు. మనిషే కాదు, దేవుడు కూడా. అగస్టీన్ ఒప్పుకున్న పాపాల్ని అన్నిట్నీ ఎంజాయ్ చెయ్యడమెలా? అని దయ్యం కూడా ఆలోచనలోపడుతుంది.

అతిశయించి చెప్పడమన్నది సన్యాసుల్లో సర్వసాధారణం. వాళ్ళు అన్నిట్నీ అతిశయించి చెబుతారు. వాళ్ల పాపాల్ని కూడా. సహజంగా అప్పుడు వాళ్ళ ధర్మాల్ని కూడా అతిశయించి చెప్పుకునే సమర్థులవుతారు. అది కథలోని రెండో భాగం. వాటి పూర్వరంగాలకు వ్యతిరేకంగా నీపాపాల్ని నువ్వు అతిశయించి చెప్పుకున్నప్పుడు చిన్ని చిన్ని ధర్మాలు కూడా పెద్దవిగా మెరుస్తాయి. చీకటి మేఘాల్లో మెరుపులవుతాయి. పాపాలు చెయ్యకుండా నువ్వు సన్యాసివి కాలేవు. పాపాలు పెద్దవయ్యే కొద్దీ సన్యాసీ గొప్పవాడవుతాడు. ఇదంతా సింపిల్ అర్థమెటిక్! ఐనా ఇప్పటికీ ఈ పుస్తకాన్ని చేర్చుతున్నా. కారణం అది అద్భుతంగా రాయబడింది. నేనెట్లాంటి వాణ్నంటే దయచేసి రాసుకోండి. రికార్డులో ఉండనీ ఒకవేళ నువ్వు అబద్ధమాడినా ఆ అబద్ధ అద్భుతంగా ఉంటే దాన్ని అభినందిస్తాను. అది అబద్ధమయినందుకు కాదు, అది అబద్ధమో కాదో ఎవరికి కావాలి? దాని అందం ఆనందానికి, అభినందనకు కారణమవుతుంది.

కన్‌ఫెషన్స్ అబద్ధాల మాస్టర్‌పీస్. దాన్నిందుకూ అబద్ధాలే! కానీ ఆ మనిషి ఆ పనిని సమగ్రంగా పూర్తిచేశాడు. దాదాపు పూర్తిచేశాడు. దాదాపు అన్ని ఎందుకన్నానంటే ఎవడయినా ఎప్పుడయినా దాన్ని మించి చేసే వీలుంది. ఐతే అతను దాదాపు తొంభై తొమ్మిది శాతం ఆ పని పూర్తిచేశాడు. దాదాపు ఎవరికీ ఏదీ మిగలకుండా పూర్తిచేశాడు.

అతని తర్వాత చాలామంది ప్రయత్నించారు. టాల్‌స్టాయ్ లాంటి గొప్ప వ్యక్తి కూడా ప్రయత్నించాడు. నేను అతని రిసరక్షన్ గురించి, వార్ అండ్ పీస్ గురించి మాట్లాడాను. అతని జీవితమంతా అతని పశ్చాత్తాపాల్ని చిత్రిస్తూ గడిపారు. కానీ అతను విజయవంతం కాలేదు. అగస్టీన్‌ని దాటిపోవడానికి టాల్‌స్టాయ్ లాంటి వ్యక్తికే వీలుపడలేదు.

**మూడు:** లియోటాల్‌స్టాయ్ అన్నా కెరీనా. అది అద్భుతమయిన నవల. నేను నా లిస్టులో ఎందుకు చేర్చానని మీరు ఆశ్చర్యపోవచ్చు. కారణం నేను పిచ్చివాణ్ణి! నాకు అన్ని రకాల విషయాలూ ఇష్టం! అన్నా కెరీనా నాకు ఇష్టమైన పుస్తకాల్లో ఒకటి. నేను అది ఎన్నిసార్లు చదివానో లెక్కలేదు. అది సమగ్రమైన రచన. ఆ రచన గురించి అంతా చెప్పగలను.

చూడండి! ఆషూ గొప్పగా నిట్టూరుస్తోంది. ఆమె బహుశా ఆందోళన పడుతూంద నుకుంటా. కొంపదీసి ఇప్పుడో పిచ్చివాడు అన్నాకెరీనా నవలంతా చెబుతాడేమో అని ఆందోళనపడుతోంది. లేదు, భయపడకు చెప్పడం లేదులే. నాకు చెయ్యాల్సిన పనులు చాలా ఉన్నాయి. ఇంకెప్పుడయినా చెబుతా. ఇప్పుడు కాదులే.

నేను సముద్రంలో మునిగిపోతున్నపుడు లక్షల నవలల్లో ఒక నవలను ఎన్నుకోమంటే నేను అన్నా కెరీనా నవలను ఎన్నుకుంటాను. నాకు ఆ పుస్తకంలో ఉండడం ఇష్టం. దాన్ని మళ్ళీ మళ్లీ చదవచ్చు. అప్పుడే దాన్ని అనుభూతి చెందుతావు. వాసన చూస్తావు. పరిమళాల్ని రుచిచూస్తావు. అది సాధారణమయిన గ్రంథం కాదు.

లియోటాల్ స్టాయ్ సన్యాసిగా విఫలం చెందాడు. సన్యాసిగా మహాత్మాగాంధీ విఫలం చెందినట్లే. కానీ లియోటాల్‌స్టాయ్ గొప్ప నవలా రచయిత. గాంధీ గొప్ప శిఖరాయ మానంలోని నిజాయితీపరుడు. అంత నిజాయితీ పరుడు ఆ శతాబ్దంలోనే లేదు. ఉత్తరం రాస్తూ చివర్న 'యువర్స్ సిన్సియర్లీ' అంటామే అది ఆయనకే చెల్లుతుంది.

లియోటాల్‌స్టాయ్ మతవిధానంలో జీవించాలని ప్రయత్నించాడు. విఫలుడయ్యాడు. అతని ప్రయత్నం పట్ల సానుభూతి ప్రకటిస్తాను కానీ అతను మతానికి సంబంధించిన మనిషి కాడు. అతను కనీసం కొన్ని జన్మలు ఎదురుచూడాలి. అతను ముక్తానందంగా మతమున్న మనిషి కాకపోవడమే మేలు. అట్లా అయితే అతని రిసరక్షన్, అన్నాకెరీనా, వార్ అండ్ పీస్ నవలల్ని చేజార్చుకునేవాళ్లం. అట్లా ఆకర్షణీయమైన డజన్ల కొద్దీ ఇతర పుస్తకాల్ని చేజార్చుకునేవాళ్లం. అప్పుడతను ఇంకో స్వామి ఇడియటానంద తప్పయింకొకడయ్యేవాడు కాదు.

**నాలుగు:** అజిత్ సరస్వ... అజిత్ ముఖర్జీ. అతను 'తంత్ర'కు చాలా సేవ చేశాడు.

నేను అతని రెండు పుస్తకాల్ని చేరుస్తున్నా.

నాలుగు అజిత్‌ముఖర్జీ 'ద ఆర్ట్ ఆఫ్ తంత్ర', ఐదు అతని ఇంకో పుస్తకం 'ద పెయింటింగ్స్, ఆఫ్ తంత్ర, లేదా ద తంత్రాపెయింటింగ్స్,. అతనింకా సజీవుడే. ఈరెండు పుస్తకాల వల్ల అతనంటే నాకిష్టం. అవి రెండూ మాస్టర్ పీస్‌లు. ఆ పెయింటింగ్స్, ఆ కళ, ఆ పెయింటింగ్స్‌కు అతను చేసిన కామెంటరీలు అతని ఇంట్రడక్షన్లు అద్భుతం.

అతను కూడా ఒక పేద బెంగాలీ. అతను కొన్నాళ్లకు ముందు లక్ష్మిని ఢిల్లీలో కలిశాడు. ఆమెని కలిసి తన పూర్తి తంత్ర కలెక్షన్లన్నీ నాకిస్తానన్నాడు. బహుశా అవన్నీ చాలా విలువైన, ఖరీదయిన కలెక్షన్లు నేనివన్నీ ఓషోకిస్తాను. ఎందుకంటే ఆయనొక్కడే వాటి విలువ తెలిసిన వాడు, అర్థం చేసుకోగలిగిన వ్యక్తి. కానీ నాకు భయంగా ఉంది. అతన్తో నేను సహకరిస్తే దానివల్ల నాకు ఇబ్బందులు తలెత్తవచ్చు. అందుకని చివరికి నా జీవిత కాల కలెక్షన్లను ఇండియన్ గవర్నమెంటుకిస్తాను' అన్నాడట.

నేనీ రెండు పుస్తకాలు చూశాను. ఆమనిషిని గురించి నేను ఏం చెప్పేది? అజిత్‌ముఖర్జీ, లేదా అజిత్ మౌస్, యింత భయమా! అంతే భయంతో తంత్రని అర్థంచేసుకోవడం వీలవుతుందా! అసాధ్యం! అతను రాసిందంతా మేధోసంబంధం. హృదయంతో కాదు, కాలేదు. అతనికి హృదయం లేదు. భౌతిక దృష్టితో చూస్తే ఎలుకకు కూడా గుండె ఉంటుంది. కానీ అవి ఊపిరితిత్తులు. ఊపిరితిత్తుల్ని మించింది కేవలం మనిషికే ఉంది. హృదయం. ధైర్యంలో, ప్రేమలో, సాహసంలో మాత్రమే హృదయం ఎదుగుతుంది. ఎంత దీనుడు! ఐనా అతని పుస్తకాల్ని నేనుఅభినందిస్తాను. ఎలుక అద్భుతమయిన పనిచేసింది! అవి తంత్రకు సంబంధించి విలువైన గ్రంధాలు. అన్వేషకులకు ఉపకరిస్తాయి. కానీ అతన్ని క్షమించండి, మరచిపోండి!

నేను అజిత్‌ముఖర్జీకి వ్యతిరేకమని భావించకండి. అంతేకాదు నేను ఎవరికీ వ్యతిరేకిని కాను. ప్రపంచంలో ఎవరితోనూ నాకు శతృత్వం లేదు. లక్షల మంది నన్ను శత్రువులుగా భావించవచ్చు. అది వాళ్ళ వ్యాపారం దాంతో నాకేం సంబంధం? అజిత్ ముఖర్జీ. నువ్వంటే నాకు ఇష్టం. నువ్వు తంత్రకు అద్భుతమైన సేవ చేశావు. తంత్రకు చాలామంది మేధావులు, ఫిలాసఫర్లు, చిత్రకారులు, రచయితలు, కవులు కావాలి. అప్పుడు ఆ ప్రాచీన వివేకం మళ్ళీ పరిమళిస్తుంది. మీరు ఆ విషయంలో కొద్దిగా సహకరించారు.

**ఆరు:** నేనెప్పుడూ మాట్లాడాలనుకునే పుస్తకమిది. అసలు నా ఉదయం చేసే ప్రవచనాల్లో భాగంగా ఇంగ్లీషులో మాట్లాడాల్సి ఉంది. నేనిప్పటికీ దాని గురించి హిందీలో మాట్లాడాను. అది ఇంగ్లీషులో కూడా అనువాదమయింది. అది శంకరాచార్యులది.

ఇప్పుడున్న బుర్రలేనివాడిది కాదు. ఆదిశంకరాచార్యుల్ని మౌలికమైన వ్యక్తిది.

ఇది వెయ్యేళ్ల క్రితంది. అది చిన్నిపాట 'భజగోవిందం మూఢమతే'...ఓ మూర్ఖుడా!... ఇప్పుడు దేవగీత్! జాగ్రత్తగా విను, నేను నీతో మాట్లాడ్డం లేదు. అది పుస్తకం టైటిల్! భజగోవిందం! గోవిందుణ్ణి స్మరించండి. మూఢమతే!మూర్ఖుడా! దేవుణ్ణి కీర్తించండి.

కానీ మూఢులు వినరు. మూర్ఖులు ఎవరిమాటా వినరు. వాళ్ళు మానసిక బలహీనులు. వాళ్ళు అర్థం చేసుకున్నా అనుసరించరు. నువ్వు అనుసరించకుంటే అర్థం చేసుకున్నా లాభం లేదు. నువ్వు అనుసరించేదాకా అర్థం చేసుకోవడానికి అర్థముండదు.

శంకరాచార్యులు ఎన్నో పుస్తకాలు రాశారు కానీ ఈ పాట అంత అద్భుతంగా ఏదీ లేదు. ఈరెండు మూడు పదాలపై 'భజగోవిందం మూఢమతే' అన్న పదాలపై దాదాపు మూడు వందలపేజీలు మాట్లాడాను. నీకు తెలుసు నేను పాటలు పాడే దానికి ఇష్టపడతాను. నాకు అవకాశముంటే ఆపనే ఆపను. ఇక్కడ కనీసం ఈ పుస్తకాన్ని గుర్తుచేస్తున్నా.

**ఏడు:** మళ్లీ ఎడ్విన్ విట్టింగ్ స్టీన్ ఇంకో పుస్తకం. అతన్తో కూడా నాకు ప్రేమ వ్యవహారం ఉంది. ఆ పుస్తకం పేరు 'ఫిలసాఫికల్ పేపర్స్' అది పుస్తకం కాదు. వివిధ సందర్భాల్లో రాసిన రచనల సంపుటి. ప్రతి ఆర్టికల్ కూడా అద్భుతమైందే. విట్టింగ్టన్ అట్లా లేకుంటే రాయడు. తర్కరహితమయిన సౌందర్యాన్ని ఆవిష్కరించగలిగిన సామర్థ్యం అతనికుంది. అతను కవిత్వాన్ని వచనాన్ని కూడా ఆస్థాయిలో రాయగలడు. అతను తను కవి అని ఎప్పుడూ భావించినట్లు లేదు. కానీ నేనతన్ని కవిగా డిక్లేర్ చేస్తున్నా. మొదటి స్థాయి కవిగా, అతను కాళిదాసు, షేక్స్పియర్, మిల్టన్ లేదా గొథెస్థాయివాడు.

**ఎనిమిది:** పాల్‌రెప్ రాసిన జెన్‌ఫ్లెష్, జెన్‌బోన్స్. అది గొప్ప రచన. ఒరిజినల్‌గా అతను సృష్టించింది కాదు గానీ కేవలం అనువాదం కాదు. దాన్ని మించిన విలువైంది. దానిసాటి అదే. ఒకరకంగా అది ఒరిజినల్. ఇంకో రకంగా అనువాదం. అది ప్రాచీన జైన్ చమత్కార కథల అనువాదం. మౌలిక రచనలపరిచయం. నేను జెన్ మీద వచ్చిన దాదాపు అన్ని పుస్తకాల్ని చూశాను. ఏదీ పాల్‌రెప్ పుస్తకంతో సరికావు. దాని కాంతిని అతను పట్టాడు బఫో, రింజాయ్‌ల పరిమళం అతనికుంది.

ఆ వ్యక్తి ఇంకా ఎక్కడో కాలిఫోర్నియాలో సజీవుడే. అతను ఈ చిన్ని పుస్తకంలో జెన్ అనక్‌డాట్స్‌ని సంకలించడమే కాదు. శివుడు పార్వతితో చెప్పి న మాట పన్నెండు సూత్రాల్ని చేర్చాడు. విజ్ఞాన భైరవ తంత్రని మించిన వేరే ధ్యానం ఉందనుకోను. నూట పన్నెండు ధ్యానమార్గాలు చాలు. నూట పదమూడు నెంబరు బాగుండదు. నూటపన్నెండు సంఖ్యలో సౌందర్యముంది.

ఈ పుస్తకం చాలా చిన్నది. దాన్ని జేబులో పెట్టుకోవచ్చు. పాకెట్ బుక్. కోహినూర్ వజ్రాన్ని కూడా పాకెట్‌లో పెట్టుకోవచ్చు. అది బ్రిటిష్ రాణి కిరీటంలో ఉంది. పాల్‌రెప్ దాంట్లో తన సొంతానిదయిన ఒక్క పదం కూడా వాడలేదు. అది గొప్ప విషయం. కేవలం అనువదించాడు. కానీ అది కేవలం అనువాదం మాత్రమే కాదు. ఇంగ్లీషు భాషలోకి జెన్ పుష్పాన్ని తెచ్చాడు. జెన్‌ని ఇంగ్లీషులోకి రాసిన ఇతర ఏ రచయితలో ఆ పుష్పం లేదు. చివరికి సుజుకీ కూడా ఆ పనిచేయలేదు. కారణం అతను జపాన్ వ్యక్తి. సుజుకి ఇంగ్లీషు బాగుంటుంది కానీ జ్ఞానోదయాన్ని కలిగించేలా ఉండదు.

పాల్ రెప్ దాదాపు అసాధ్యమయిన లక్ష్యాన్ని అందుకున్నాడు. అమెరికన్ ఇవ్వండి కూడా అంతస్సారానందుకున్నాడు. తనందుకోవడమే కాక ప్రపంచానికందించాడు. ప్రపంచం అతనికి రుణపడి ఉంటుంది. అతనేమీ జ్ఞానోదయం పొందిన వ్యక్తి కాదు. అందుకనే అతను అసాధ్యాన్నందుకున్నాడని అంటున్నా.

**తొమ్మిది:** నేను మిమ్మల్ని కొంతపైకి లేపడానికి ఎదురుచూస్తున్నా. ఎందుకంటే నేను ఉన్నత శిఖరాలకు సంబంధించిన విషయాల గురించి మాట్లాడబోతున్నా, అంతమయిన లక్ష్యాల గురించి మంచిది. కానీ ఆపకండి! మంచిది అంటే ఆపమని కాదు. కేవలం కొనసాగించండి, సాగండి అని చరైవేతి, చరైవేతి!

నేను చెప్పబోయే తొమ్మిదో పుస్తకం పేరు క్రిస్ట్‌మస్ హంఫ్రీ రాసిన జెన్‌బుద్ధిజం. యదార్థానికి అతనాపుస్తకాన్ని గోఆన్స్ గోఆన్ అని పిలుద్దామనుకున్నాడు. చరైవేతి, చరైవేతి అనువాదంలా, నడుస్తూఉండు, నడుస్తూ ఉండు లాగా. అయితే ఇంగ్లీషు వ్యక్తి ఇంగ్లీషు వ్యక్తే. చివరికి అతను అలా పిలవడం మానేసి 'జెన్ బుద్ధిజం' అన్నాడు.

ఆ పుస్తకం అద్భుతమైంది. దాని టైటిలే అసహ్యంగా ఉంది. కారణం జెన్‌కు 'ఇజం'లతో సంబంధం లేదు. అది బుద్ధిజం కావచ్చు. మరో యిజం కావచ్చు. జెన్‌బుద్ధిజం సరైన టైటిల్ కాదు. కేవలం జెన్ అంటే చాలు. హంఫ్రీ తన డైరీలో తను మొదట చరైవేతి, చరైవేతి అన్న టైటిల్ తీసుకుందామనుకున్నాడు. తరువాత వాక్ ఆన్, వాన్ ఆన్...గోఆన్..గోఆన్ అనుకున్నాడు. చివరికి అసహ్యమైన జెన్ బుద్ధిజం అన్నాడు. కానీ అది మంచి పుస్తకం. అది లక్షల మంది పాశ్చాత్యులకు జెన్‌ని పరిచయం చేసింది. గొప్ప సేవచేసింది.

ఈ హంఫ్రీ డి.టి. సుజకి శిష్యుడు. అతను గురువుకి అద్భుతంగా సేవ చేశాడు. పాశ్చాత్యంగా అతన్లా ఎవరూ చెయ్యలేదు. జీవితమంతా సుజకీ భక్తుడుగానే ఉన్నాడు.

గుడియా నిన్న నాతో ఆమె దేవగీత్‌లో 'నువ్వు నాలాగా నెలపాటు ఓషోతో ఉంటే

అప్పటికి నీకు కష్టమంటే ఏమిటో తెలుస్తుంది' అని అన్నట్లు చెప్పింది. నాకు తెలుసు నిజంగా అది కష్టమే. జ్ఞానోదయం పొందిన వ్యక్తితో కష్టమే. మరి జ్ఞానోదయాన్ని దాటిన వ్యక్తితో మరీ కష్టం.

కానీ హంఫ్రీ నిజమైన శిష్యుడుగా నిరూపించుకున్నాడు. వినయంగా, విశ్వాసంగా ఉన్నాడు. అతని పట్ల నమ్మకంగా ఉన్నాడు. క్షణకాలం కూడా సందేహించలేదు. అంత నిశ్చలంగా ఉందీ పుస్తకం.

**పది:** ఈ సెషన్‌కు ఇది చివరిది. ఇది చాలాచిన్న పుస్తకం. ప్రపంచంలో ఈ పుస్తకం గురించి కొందరికే తెలుసు. ప్రతి కుటుంబానికి పరిచయం చేయాల్సిన పుస్తకమిది. ఇది 'సాంగ్ ఆఫ్ చండీదాస్' అతను బెంగాలీ పిచ్చివాడు బవుల్. బవుల్ అంటే పిచ్చిమనిషి. చండీదాస్ ఒక గ్రామం నించీ ఇంకో గ్రామానికి తిరుగుతూ పాటలు పాడేవాడు. నాట్యమాడేవాడు. అతని పాటల్ని ఎవరు సేకరించారో, సంకల్పించారో తెలీదు. అతనెవరో తన పేరు కూడా తెలీకుండా సేకరించిన గొప్ప చైతన్యజీవి.

'ద సాంగ్స్ ఆఫ్ చండీదాస్' ఆశ్చర్యకరమైంది. చండీదాస్ పేరు వింటూనే నాహృదయం స్పందిస్తుంది. విభిన్నంగా స్పందిస్తుంది. ఎంత అద్భుతమైన వ్యక్తి! ఎంత గొప్పకవి! వేలమంది కవులున్నారు. కానీ చండీదాస్ సాలమన్ స్థాయికి చెందినవాడు. సాలమన్‌ని ఎవర్తోనయినా పోల్చాలనుకుంటే అతను చండీదాస్!

చండీదాస్ విచిత్ర విషయాలపై గానం చేస్తాడు. లేని దేవుడి గురించి పాటపాడుతాడు. చండీదాసుకు కూడా దేవుడు లేడని తెలుసు. మరి అతను దేవును గురించి  ఎందుకు పాడుతాడంటే దేవుడు అస్తిత్వానికి ప్రతినిధి దేవుడు లేడు. అతనే అస్తిత్వం. చండీదాస్ ధ్యానం గురించి కూడా పాడుతాడు. ధ్యానం గురించి ఏమీ చెప్పకున్నా కానీ అప్పటికీ ఏదో చెబుతాడు. మరచిపోలేనిది చెపుతాడు. అతను ధ్యానమంటే అది మనసులేనితనానికి సమానమంటాడు. ఎంతగొప్ప ఫార్ములా! ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ చండీదాస్‌ను చూసి ఈర్ష్యపడే వాడేమో!

అయ్యో! ఐన్‌స్టీన్‌కి చండీదాస్ గురించి, ధ్యానం గురించి ఏమీ తెలీదు. ఈతరంలోని అత్యున్నమైన వ్యక్తుల్లో ఒకడు! అతనికి నిజంగా ధ్యానం గురించి ఏమాత్రం తెలీదు. తన గురించి తప్ప తక్కిన అన్నిటిపట్లా స్పృహ ఉన్న వ్యక్తి.

చండీదాస్ ప్రేమ గురించి, చైతన్యం గురించి, అందం గురించి, ప్రకృతి గురించి పాటలు పాడాడు. దేనికీ సంబంధించిన కొన్ని పాటలున్నాయి. అవి కేవలం ఆనందం గురించి ఉన్నాయి. అక్కడ అర్థమంత ముఖ్యం కాదు. ఇది ఈరోజుకు నా పదో పుస్తకం!

# పదహారవ సమావేశం

'నేను పి.పి.యస్.లో ఎన్నిపుస్తకాల గురించి మాట్లాడాను?'

'నలభై ఓషో!'

'నలభయ్యా'

'అవును ఓషో!'

నేను మొండివాణ్ణని మీకు తెలుసు. ఏది ఏమైనా యాభయి పుస్తకాలతో దీన్ని ముగించేస్తా. లేకుంటే మళ్లీ ఇంకో పి.పి.యస్ మొదలుపెడతా. నా మొండితనం నన్ను నిజంగా తొందరపెడుతుంది. చెత్తాచెదారంతో నిండిన ప్రపంచంలో సంఘర్షించడానికి అది నాకు సాయపడింది. ప్రతిచోటా పనికి మిగిలిన వాళ్ళనించీ, వ్యక్తిత్వం లేని వాళ్ళనించీ అది నన్ను రక్షించింది. నా తెలివితేటల్ని కాపాడింది. కాబట్టినా మొండితనానికి ఎప్పుడూ నేను పశ్చాత్తాపపడను. కాబట్టి నన్ను మహా మొండివాడుగా సృష్టించినందుకు దేవునికి కృతజ్ఞతలు చెప్పుకుంటాను.

మొదటి పుస్తకం. ఇంగ్లీషు వ్యక్తి బెన్నెట్‌ది. ఫర్‌ఫెక్ట్ ఇంగ్లీషు వ్యక్తిది. ఈ పుస్తకం అజ్ఞాత వ్యక్తి ఐన భారతీయ యాంత్రికుడు శివపురి బాబా గురించింది. కేవలం ఈ బెన్నెట్ పుస్తకం ద్వారా మాత్రమే శివపురి బాబా గురించి ప్రపంచానికి తెలిసింది.

శివపురి బాబా అరుదయిన వ్యక్తి. ప్రత్యేకించి ప్రతి అడ్డమయినవాడూ గురువునని చెప్పుకునే భారతదేశంలో, మహాత్ములని బుద్ధిహీనులు చెప్పుకునే ఈ దేశంలో శివపురి బాబా అరుదైనవాడు. శివపురి లాంటి వ్యక్తి ఇండియాలో దొరకడం అదృష్టం. లేదా అది అపూర్వ పరిశోధన ఆవిష్కారం. భారతదేశంలో ఐదువందల వేల మహాత్ములున్నారు. ఇంత గుంపునించీ నిజమైన మహాత్ముణ్ణి కనిపెట్టడం దాదాపు అసాధ్యం.

కానీ బెన్నెట్ ఎన్నో మార్గాల్లో అదృష్టవంతుడు. గూర్జయేఫ్‌ని మొదట కనిపెట్టిన వ్యక్తి కూడా అతనే. అంతేకానీ ఔస్పెన్ స్కీ లేదా నికోల్ కాదు. బెన్నెట్ తప్ప మరొకరు కాదు. బెన్నెట్ గూర్జయేఫ్‌ని కాన్‌స్టాంట్‌నోపిల్‌లో ఒక పునరావాస కేంద్రంలో చూశాడు.

అవి రష్యన్ విప్లవకాలం రోజులు. గూర్జియేఫ్ రష్యాని వదలి పెట్టాల్సి వచ్చింది. తప్పించుకునే ముందు రెండుసార్లు ఆయనపై కాల్పులు జరిగాయి. మన మార్గాలు వేరయినా విధి తన ఆటను మళ్ళీమళ్ళీ విచిత్రంగా ఆడుతుంది.

గూర్జియేఫ్ పునరావాస కేంద్రంలో! దాన్ని గురించి ఆలోచించండి. మానవత్వం అంత అల్పస్థాయికి దిగజారుతుందని నేను ఊహించలేను. బుద్ధుణ్ణి లేదా గూర్జియేఫ్‌ని, జీసెస్‌ని లేదా బోధిధర్మణ్ణి రెఫ్యూజీ క్యాంప్‌లో! బెన్నెట్ గూర్జియేఫ్‌ని చూసినపుడు ఆహారం కోసం ఉన్న క్యూలో గూర్జియేఫ్ ఉన్నాడు. ఆహారం రోజుకు ఒక్కసారి మాత్రమే ఇస్తారు. క్యూ చాలా పెద్దదిగా ఉంది. రష్యాన్ని వేలకొద్దీ కాందిశీకులు వదిలారు. కారణం కమ్యూనిస్టులు నిర్దయగా, నిష్కారణంగా చంపేస్తున్నారు. వాళ్లు కనీసం కోటిమంది రష్యన్‌లను చంపేశారు!

బెన్నెట్ ఎలా గూర్జియేఫ్‌ని కనిపెట్టాడు? గూర్జియేఫ్ శిష్యుల్లో ఉంటే అతన్ని కనిపెట్టడం కష్టం కాదు. కానీ మాసిక ముతకబట్టల్లో ఉన్న గూర్జియేఫ్‌ని అతను గుర్తుపట్టాడు. అంత క్యూలో అతన్నెలా గుర్తుపట్టాడు? ఆ కళ్లు– వాటిని దాచిపెట్టలేవు. ఆకళ్లు, ఆ మనిషి బంగారు సింహాసనంలో కూర్చున్నా పునరావాస కేంద్రం క్యూలోనిల్చున్నా ఒకేకళ్లు. ఆ కళ్ళు గూర్జియేఫ్‌ని బెన్నెట్ ద్వారా పాశ్చాత్యానికి పరిచయం చేశాయి.

పాపం ఆ విషయం గురించి బెన్నెట్‌కు ఎవరూ కృతజ్ఞతలు చెప్పనేలేదు. కారణం అతను ఒకచోట నిలకడగా ఉండే వ్యక్తి కాడు. బెన్నెట్ గూర్జియేఫ్ బతికి ఉన్నంత మేరకు అతన్ని వ్యతిరేకించలేదు. ఎదిరించలేదు. సాహసించలేదు. ఆ కళ్లు అంత తీక్షణమైనవి. అతను రెండుసార్లు ఆ కళ్లప్రభావానికి లోనయ్యాడు. అతను గూర్జియేఫ్ మీద రాసిన పుస్తకంలో చెప్పాడు. అదంత గొప్ప పుస్తకం కాదు. కాబట్టి దాన్ని లెక్కలోకి తీసుకోవడం లేదు. నేను సుదీర్ఘ ప్రయాణం చేసి అలసిపోయి గూర్జియేఫ్ దగ్గరికొచ్చాను. నీరసంగా, అనారోగ్యంగా ఉన్నాను. చనిపోతానేమో అనుకున్నాను. నేను చనిపోయే ముందు ఆ రెండు కళ్ళను ఒకసారి చూద్దామని వచ్చాను. నా చివరి అనుభవం' అన్నాడు.

అతను గూర్జియేఫ్ గదికి వచ్చాడు. గూర్జియేఫ్ అతన్ని చూసి లేచి దగ్గరికొచ్చి అతన్ని కౌగిలించుకున్నాడు. బెన్నెట్ నమ్మలేకపోయాడా అది గూర్జియేఫ్ పద్ధతి కాదు. అతను చెంపదెబ్బ కొట్టి ఉన్నా దాన్నయితే ఊహించవచ్చు. కానీ కౌగిలించడం! గూర్జియేఫ్ కౌగిలించుకున్న మరుక్షణం బెన్నెట్ అపూర్వ శక్తిచలనంతో జ్వలించాడు. అదేసమయంలో గూర్జియేఫ్ పేలవంగా మారడం చూశాడు. గూర్జియేఫ్ కూచున్నాడు. తరువాత కష్టం మీద లేచి బాత్‌రూంకు వెళ్లాడు బెన్నెట్‌తో. ఆందోళన వద్దు. పదినిముషాలు ఎదురుచూడు,

తిరిగి వస్తాను అన్నాడు.

బెన్నెట్ 'అంత ఆరోగ్యవంతుణ్ణి, దృఢమైన వ్యక్తిని, శక్తిమంతుణ్ణి నేను చూడలేదు. చూడ్డం వల్ల నేను ఏమయినా సాధించగలను అనిపించింది' అన్నాడు. యల్.యస్.డి. లేదా మారిజువానా ఇతర డ్రగ్స్ తీసుకున్నవాళ్లు కూడా ఇట్లాచెబుతారు. వాటి ప్రభావంతో ఏమైనా చెయ్యగలమంటారు. ఒక స్త్రీ తాను ఎగరగలననుకుని న్యూయార్క్‌లో ముప్పయ్యో అంతస్థు కిటికీ గుండా దూకేసింది! ఏమైఉంటుందో మీకు తెలుసు. ఆమె శరీరంలో ఒక్క ముక్క కూడా దొరికి ఉండదు.

బెన్నెట్ 'నేనేమయినా చెయ్యగలనని భావించాను. అప్పుడు ప్రసిద్ధుడైన నెపోలియన్ మాటలు గుర్తుకొచ్చాయి! ఏదీ అసాధ్యంకాదు. నేను ఆవిషయాన్ని అర్థం చేసుకోవడమే కాదు నా కిష్టమైన ఏపనయినా చెయ్యగలను. అది కేవలం గూర్జయేఫ్ అనురాగం, నేను చనిపోబోతున్నాను. గూర్జయేఫ్ నన్ను రక్షించాడు.

ఇది రెండుసార్లు జరిగింది. తరువాత కొన్నేళ్ల గడిచాకా...ప్రాచ్యంలో దీన్ని ప్రసరించడు అంటారు. ఒక దీపం నించీ కాంతి వెళ్ళి ఆరిపోబోతున్న ఇంకో దీపాన్ని వెలిగించడం. అట్లాంటి గొప్ప అనుభవం అతనికి కలిగినా బెన్నెట్ ఒకచోట నిలకడగా ఉండని మనిషి. కానీ ఔస్ పెన్‌స్కీ లాగా దూరంగా వెళ్లిపోయి వ్యతిరేకించే వ్యక్తి కాదు. కానీ గూర్జయేఫ్ మరణించిన అనంతరం అతను వ్యతిరేకించాడు. ఇంకో గురువు కోసం అన్వేషణ మొదలుపెట్టాడు. ఎంత దురదృష్టం! అది బెన్నెట్ దురదృష్టం! అది ఇతర్లకు మంచిదయింది. ఆరకంగా అతను వ్యతిరేకించాడు. ఇంకో గురువు కోసం అన్వేషణ మొదలుపెట్టాడు. ఎంత దురదృష్టం! అది బెన్నెట్ దురదృష్టం! అది ఇతర్లకు మంచిదయింది. ఆ రకంగా అతను శివపురి బాబాను కనిపెట్టాడు. శివపురి బాబా ఎంత గొప్పవాడయినా గూర్జయేఫ్‌తో పోల్చలేం. నేను బెన్నెట్‌ను విశ్వసించలేదు. అతను సైంటిస్టు, మాథమెటీషియన్. నాకు ఆ విషయమే క్లూ ఇచ్చింది. తన రంగం తప్ప తక్కిన చోట సైంటిస్టు తెలివితక్కువగా ప్రవర్తిస్తాడు. నేనెప్పుడూ సైన్సుని తక్కువలో తక్కువ గురించి మరింత ఎక్కువగా తెలిసింది అని చెప్పేవాణ్ణి. అలాగే మతం ఎక్కువలో ఎక్కువ గురించి తక్కువలో తక్కువ తెలిసింది! అన్నాను. సైన్సు ఏమీ లేనిదాన్ని గురించి అన్నీ తెలిసింది మతం అన్నిటి గురించీ తెలిసింది. సైన్సు అజ్ఞానంతో అంతమవుతుంది. మతం జ్ఞానంతో అంతమవుతుంది.

గొప్ప శాస్త్రజ్ఞులు కూడా ప్రాపంచిక విషయాల్లో తెలివిలేనివాళ్లు ఏసి వాళ్లలా ప్రవర్తిస్తారు.

బెన్నెట్ యువకుడుగా ఉన్నపుడు శివపురి బాబా వృద్ధుడు. అతను అప్పటికే దాదాపు నూట పది ఏళ్లవాడు. అతను బలమైన, దృఢమైన మనిషి. స్టీల్‌తో చేసినట్లుండేవాడు. అతను దాదాపు నూటయాభైయేళ్లు జీవించాడు. అతను ఏడడుగుల పొడవు, నూటయాభైయేళ్లు ఉన్నా అతన్తో చనిపోతానన్న లక్షణాలు కనిపించేవి కావు. అతను శరీరాన్ని వదలాలని నిర్ణయించుకున్నాడు. అది అతని నిర్ణయం!

శివపురి నిశ్శబ్దమయిన మనిషి. ఏ బోధనలూ చేసేవాడు కాడు. మరీ గూర్జయేఫ్ లాంటి గొప్ప బోధలు చేసే వ్యక్తి గురించి తెలిసినవాళ్ళకు శివపురిబాబా సాధారణమయిన వాడుగా అనిపిస్తాడు. బెన్నెట్ పుస్తకం రాస్తూ గురువుకోసం అన్వేషణ ప్రారంభించాడు. అప్పటికి శివపురి బాబా బతికేఉన్నాడు.

తరువాత బెన్నెట్ ఇండోనేషియాలో మహమ్మద్ సుబుధ్‌ని కనుగొన్నాడు. అతను సుబుధ్ వుద్యమనాయకుడు. సుబుధ్ అన్నది సుషీల్ బుద్ధ ధర్మ అన్నదానికి షార్ట్‌ఫాం. మూడు పదాల్లో మొదటి రెండక్షణాలు ఎంత తెలివితక్కువ! బెన్నెట్ మహమ్మద్ సుబుధ్‌ని పరిచయం చెయ్యడం ఆరంభించాడు. అతను మంచి వ్యక్తి, గురువుకాడు. శివపురిబాబాతో పోల్చదగినవాడు కాడు. ఒక గూర్జయేఫ్ అన్న మాటే రాదు. బెన్నెట్ మహమ్మద్ సుబుధ్‌ని పాశ్చాత్యానికి గూర్జయేఫ్ వారసుడుగా పరిచయం చేశాడు. ఎంత బుద్ధి తక్కువ!

కాని బెన్నెట్ అద్భుతంగా రాస్తాడు. మాథమేటిక్‌ల్‌గా సిస్టమాటిక్‌గా రాస్తాడు. అతని మంచి పుస్తకం శివపురిబాబా. బెన్నెట్ తన మార్గంలో సాగాడు. త్వరలోనే తన భ్రమల్నించి బయటపడ్డాడు. మహమ్మద్ సుబుధ్‌ని వదలి ఇంకో గురువు అన్వేషణలో పడ్డాడు. పాపం! అతని బతుకంతా తిరుగుతూ అన్వేషిస్తూ, అన్వేషిస్తూ గడిపేవాడు! అనవసరంగా! అతను గూర్జయేఫ్‌లో నిజమైన మనిషిని చూశాడు. గూర్జయేఫ్ గురించి రాశాడు. అద్భుతంగా రాశాడు. సమర్థవంతంగా రాశాడు. కానీ అతని హృదయం చీకట్లో ఉంది. అక్కడ కాంతి లేదు. ఐనా అతని పుస్తకం మంచి వాటిల్లో ఒకటిగా పరిగణిస్తాను. నేను పక్షపాతం ప్రదర్శించినవాణ్ణి!

**రెండు:** ఇది చిత్రమైన గ్రంథం. దీన్ని ఎవరూ చదవరు. మీరు కనీసం దీన్ని గురించి వినే ఉండరు. ఐనా అది అమెరికాలో రాయబడింది. దానిపేరు లిజన్ లిటిల్ మాన్ దాన్ని రాసిన వ్యక్తి. విల్లెల్మ్‌రీచ్. అది చాలా చిన్ని పుస్తకం. కానీ అతి సెర్మెన్ ఆన్‌ద మౌంటైన్‌ని, తావో-తె-చింగ్‌ని, దస్ స్పోక్ జరతూష్ట్రని ద ప్రాఫెట్‌ని గుర్తుకు తెస్తుంది. రీచ్‌ది అట్లాంటి పుస్తకం రాసే స్థాయి కాదు. ఏదో అజ్ఞాతశక్తి అతన్ని ప్రేరేపించింది.

లిజన్ లిటిల్ మాన్ మనకి రీచ్ పట్ల ద్వేషం పెంచుతుంది. ప్రత్యేకించి సైకాలజిస్టుల మధ్య. ప్రొఫెషనల్ సైకాలజిస్టుల మధ్య. కారణం అతను ప్రతి ఒక్కర్నే! లిటిల్‌మాన్ అంటాడు. మరయితే అతను తనని తాను గొప్పవాడనుకుంటున్నాడా? నేను చెబుతాను. అవును! అతను బుద్ధుని మార్గంలో కాదు. సిగ్మండ్ ఫ్రాయిడ్‌లా, కార్ల్ గుస్టావ్‌యాంగ్‌లా, అస్సగియోలీలా. అతను ఆ కేటగిరీకే చెందినవాడు. అతను గొప్ప మనిషి. కానీ అయినా మనిషే! సూపర్‌మాన్ కాదు! కానీ గొప్పవాడు. ఈపుస్తకం అతని అహంనించీ పుట్టింది కాదు. అతను దానికి సహకరించలేదు. అతను రాశాడు. అదెట్లాంటిదంటే బిడ్డను జన్మనివ్వబోతున్న గర్భవతిలాంటిది. అతను ఆ చిన్ని పుస్తకాన్ని సంవత్సరాల కొద్దీ తనతో బాటే దాచుకున్నాడు. అది తనకు నరకాన్ని సృష్టిస్తుందని కచ్చితంగా అతనికి తెలుసు. ఆపుస్తకం వచ్చాకా అన్ని వైపుల్నించీ అందరూ అతన్ని ఖండించారు.

ఏదయినా గొప్పది ఈ ప్రపంచంలో సృష్టించడం నేరం. మనిషి ఏమాత్రం మారలేదు. మనిషి సోక్రటీస్‌ని చంపాడు, రీచ్‌ని చంపాడు. మార్పులేదు. వాళ్లు రీచ్‌ని ఖండించి, పిచ్చివాడని దూషించి జైల్లో వేశారు. అతను జైల్లో చనిపోయాడు. అతనికి మేఘాల్ని దాటి పైకి వెళ్లే శక్తి ఉంది. కానీ అతన్ని అనుమతించలేదు. అమెరికా ఇంకా సోక్రటీస్, జీసెస్, బుద్ధుడు వంటి వాళ్లతో కలిసి జీవించడం నేర్చుకోలేదు.

నా సన్యాసులందరూ ఆ పుస్తకం పై ధ్యానం నిలపాలి. దాన్ని ఎట్లాంటి నిబంధనలకూ లోను చెయ్యకుండా రెకమెండ్ చేస్తున్నా.

**మూడోది:** బెర్‌ట్రాండ్ రస్సెల్ రాసిన పుస్తకం, అతనూ వైట్‌హెడ్ కలిసి రాసిన పుస్తకం. ఎవరూ దాన్ని చదవరు. దాన్ని టైటిల్ ప్రిన్సిపియా మాథమాటికా. ఆపేరు చాలు జనం భయపడడానికి అది చాలా కష్టమయిన పుస్తకం. దానిపై వీలయినంత శ్రమపడ్డాను. కష్టమయింది దెప్పుడయినా, నన్నాకర్షిస్తుంది. అది నాకు ఛాలెంజ్‌లాంటిది. దాన్ని నా సన్యాసులకు రెకమండ్ చెయ్యను. వదిలెయ్యండి! నేను ఆ వేలపేజీలగుండా వెళ్లాను. మాథ్స్ తప్పు ఏమీలేదు. మీకు మాథ్స్ మరీ హైమాథ్స్ పట్ల ఆసక్తి ఉంటే తప్ప ఉంటే అది వేరే విషయం.

దాన్ని నేను చేర్చాలనుకుంటున్నా ఎందుకంటే అది మాస్టర్ పీస్‌మాథమాటిక్స్‌కు సంబంధించింది.

**నాలుగు:** అదేనా నెంబర్

'యస్. ఓషో'.

నా నాలుగో ఛాయిస్ అరిస్టాటిల్ పొయటిక్స్. నేను అరిస్టాటిల్‌కి ఆజన్మ శత్రువుని నేను అరిస్టాటిలిటీ. అదొరకమయిన జబ్బు. బాగుపరచలేనిది అన్నాను. దేవరాజ్ దానికి మందులేదు. ఆశీష్! నీ మైగ్రేన్ లెక్కలోనిది కాదు. నువ్వు అరిస్టాలిటీ జబ్బుబారిన పడనందుకు థాంక్‌గాడ్! అదినిజమైన కేన్సర్!

అరిస్టాటిల్ పాశ్చాత్య దేశాలకు, దాని ఫిలాసఫీ, లాజిక్‌లకు తండ్రి అంటారు. కేవలం ఫిలాసఫీ, లాజిక్‌లకే, నిజమైన యదార్థాలకు కాదు. నిజమైన విషయం సోక్రటీస్, పైథాగరస్, ప్లాటినస్, దయోజినస్, డయోనిసస్ వీళ్లనించీ వస్తుంది. అరిస్టాటిల్ నించీ కాదు. కానీ చిత్రం. అతను అద్భుతమయిన పుస్తకం రాశాడు. అరిస్టాటిల్ స్కాలర్స్ చదవని ముఖ్యమయిన పుస్తకాల్లో ఇదొకటి. అతని పుస్తకాల్లో దీనికోసం వెతికాను. ఈ మనిషి గురించి కొంతమంచిని కూడా ఇందులో గమనించాను. నేను పొయటిక్స్‌ని చూసినపుడు, కొన్నిపేజీలు చదివినపుడు ఎంతో థ్రిల్లింగ్‌గా ఫీలయ్యాను. ఇతనికీ హృదయముంది. తక్కినవన్నీ తలతో రాశాడు. ఇదొక్కటే హృదయంతో రాశాడు. అది కవిత్వ సారాంశం గురించి అనుకోండి. కవిత్వ సారాంశమంటే ప్రేమ సారాంశం మినహా మరేమీ కాదు! ఇది మేధస్సు పరిమళం కాదు. సహజాత సౌరభం. నేనీపుస్తకాల్ని రెకమెండ్ చేస్తాను.

**ఐదు:** నా వెనక చాలా పుస్తకాలు క్యూలు కట్టాయి. వాటిల్లో ఎన్నుకోవడం కష్టం. కానీ నేను రోస్ త్రీ పిల్లర్స్ ఆఫ్ జెన్ ను ఎన్నుకున్నాను. చాలామంది జెన్ గురించి రాశారు. డి.టి సుజుకీతో కలిసి కానీ జెన్ గురించి రాసిన అద్భుతమయిన గ్రంథం ఇది. గురించి అన్నాను. ఎందుకంటే రోస్‌కు అనుభవం లేదు. ఇంటే ఇది మరింత గొప్పగా ఉండేది. అనుభవం లేకున్నా, జపాన్ ఆశ్రమాల్ని సందర్శించి ఆమె అద్భుతమయిన మాస్టర్‌పీస్ రాసింది.

రోస్ గురించి ఒకే విషయం చెప్పాలనుకుంటున్నా. జెన్‌లో మూడు స్తంభాలు లేవు. కనీసం ఒక స్తంభం కూడా లేదు. జెన్‌కు స్తంభాల్లేవు. అది ఆలయం కాదు. అది కేవలం ఏ విషయమూ లేనిది. కాబట్టి దానికి స్తంభాలవసరం లేదు. ఆమె మళ్లీ పుస్తకం అచ్చేస్తే ఆమె టైటిల్ మార్చాలి. 'త్రీపిల్లర్స్ ఆఫ్ జెన్ మంచిపుస్తకం. కానీ అందులో నిజమైన జెన్ చైతన్యం లేదు. కానీ ఈ పుస్తకం శాస్త్రీయదృష్టితో రాసింది. మేథోపరంగా జెన్‌ను అర్థంచేసుకోవాలనుకున్నవాళ్ళకి దీనికి మించిన గ్రంథం లేదు.

**ఆరు:** ఆరోది విచిత్ర వ్యక్తి గ్రంథం. అతను అతని 'ఎమ్' అని పిలుచుకున్నారు. నాకు అతని నిజమైన పేరు తెలుసు. కానీ అతని పేరు ఇతర్లకు తెలియదానికి అతను

అనుమతించలేదు. అతనిపేరు మహేంద్రనాథ్. అతను బెంగాలీ రామకృష్ణ పరమహంస శిష్యుడు.

మహేంద్రనాథ్ రామకృష్ణ పరమహంస పాదాల దగ్గర ఎన్నో ఏళ్లు కూచున్నాడు. తన గురువు చుట్టూ జరిగే ప్రతి దాన్నీ రికార్డు చేశాడు. ఆ పుస్తకం పేరు 'ద గాస్పెల్స్ ఆఫ్ రామకృష్ణ' అని ఎమ్ రాసినట్లుంది. అతని పేరు అజ్ఞాతంగా ఉండాలని అతను భావించాడు. అది నిజమైన శిష్యుడిమార్గం.

రామకృష్ణ పరమహంస చనిపోయిన రోజు మీకు తెలిస్తే ఆశ్చర్యపోతారు. ఎమ్ కూడా చనిపోయాడు. అతనికి ఇంక జీవించాల్సిన అవసరం లేకపోయింది. నేను అర్థంచేసుకోగలను. రామకృష్ణుని అనంతరం చనిపోవడం కన్నా అతనికి జీవించడం కష్టమవుతుంది. గురువుతో జీవించలేని పక్షంలో మరణమే అతనికి దీవెన.

లోకంలో ఎందరో గురువులున్నారు. కానీ ఎమ్ లాంటి శిష్యుడు ఉండడు. గురువు గారి గురించి అంతగా వివరించిన శిష్యుడుండడు. కానీ అతనెక్కడా రంగంలోకి రాడు. అతను కేవలం చూసింది చెబుతాడు. తను గురించికాదు, రామకృష్ణుని గురించి కేవలం రామకృష్ణుని గురించి నాకు ఆ వ్యక్తి అంటే ఇష్టం. అతని పుస్తకమంటే ఇష్టం. తన ఆనవాలు కూడా లేకుండా చేసిన అతని ప్రయత్నం నాకిష్టం. అతను అరుదైన శిష్యుడు ఆ విషయంలో రామకృష్ణ పరమహంస జీసెస్ కన్నా అదృష్టవంతుడు. నేను బెంగాల్లో ప్రయాణించాను గనక నాకతని పేరు తెలిసింది. పైగా రామకృష్ణ పరమహంస గత శతాబ్దం చివరిదాకా ఉన్నాడు. కాబట్టి నేను ఆశిష్యుడి పేరు మహేంద్రనాథ్ అని తెలుసుకున్నా.

**ఏడు:** ఈ శతాబ్దం ఆరంభంలో ఒక భారతీయ మార్మికుడు ఉండేవాడు. అతను జ్ఞానోదయం పొందినవాడని నేననుకోను. కారణం అతను మూడు తప్పులు చేశాడు. లేనిపక్షంలో అతని కలెక్టెడ్ వర్క్స్ అద్భుతమైనవి. స్వచ్ఛమైన కవిత్వం లాంటివి. కాని ఆ మూడు తప్పులు గుర్తించాలి. రామతీర్థలాంటి వ్యక్తే అట్లాంటి తప్పులు చేశాడు.

అతను అమెరికాలో ఉన్నాడు. అతను ఆకర్షణ ఉన్నావాడు. అతన్ని ఆరాధించారు. అతను ఇండియా తిరిగి వెళ్లినపుడు మొదట కాశీకి వెళ్లాలనుకున్నాడు. అది హిందూ మతకేంద్రం. అది హిందువులకు జెరుసలాం, మక్కాలాంటిది. అతను అమెరికా ప్రజలే తనని ఆరాధించారంటే తప్పకుండా వారణాసి బ్రాహ్మణులు తనని దేవుడిగా భావిస్తారను కున్నాడు. అతను పొరపడ్డాడు. అతను వారణాసిలో మాట్లాడుతూ ఉంటే ఒక బ్రాహ్మణుడు

లేచి నువ్వు ముందుకు సాగే ముందు మొదట నా ప్రశ్నకు సమాధాన మివ్వు. నీకు సంస్కృతం వచ్చా?

రామతీర్థ అంతిమ సత్యాన్ని గురించి మాట్లాడుతున్నాడు. అప్పుడు బ్రాహ్మణుడు నీకు సంస్కృతం వచ్చా? నీకు సంస్కృతం రాకపోతే నీకు అంతిమ సత్యాన్ని గురించి మాట్లాడే అర్హత లేదు. మొదట వెళ్ళి సంస్కృతం చదువుకో' అన్నాడు.

ఆ బ్రాహ్మణుడిది తప్పులేదు. ప్రపంచ వ్యాప్తంగా బ్రాహ్మణులు అలాగే ఉంటారు. నాకు ఆశ్చర్యం కలిగించిన విషయం రామతీర్థ సంస్కృతం చదవడం మొదలుపెట్టాడు. అది నన్ను షాక్‌కు గురిచేసింది. అతను బ్రాహ్మడితో 'నువ్వు నీవేదాల్లో, నీ సంస్కృతంతో నీచావు నువ్వు చావు. ఐడోంట్ కేర్! నాకు సత్యం తెలుసు. సంస్కృతం తెలుసుకోవాలని ఎందుకు తపిస్తాను? అనాలి.

రామతీర్థకు సంస్కృతం తెలీదు. అదినిజం. అవసరం కూడా లేదు. కానీ అతను అది అవసరం అనుకున్నాడు. మీరు గుర్తుంచుకోవాల్సింది అదని కోరుతున్నాను. అతని పుస్తకాలు కవితాత్మకాలు. కాంతివంతాలు, పరవశభరితాలు. కానీ ఆ వ్యక్తి ఎక్కడో తప్పిపోయాడు.

**రెండు:** పంజాబ్ దూరప్రాంతం నించీ అతని భార్య అతన్ని చూడడానికి వస్తే తిరస్కరించాడు. అతను ఏ స్త్రీనీ తిరస్కరించలేదు. మరి భార్యనెందుకు తిరస్కరించాడు. కారణం అతను భయపడ్డాడు. అంటే అతన్తో ఇంకా అనుబంధాలున్నాయి. అతన్ని గురించి జాలిపడతాను, భార్యను వదిలేశాడు ఐనా బాధపడుతున్నాడు.

**మూడు:** అతను ఆత్మహత్య చేసుకున్నాడు. హిందువులు అలా అనుకున్నా అతన్ని గంగలో కలిసిపోయాడనుకున్నా అసహ్యకర విషయాలకు అందమైన పేరు పెట్టినట్లుంటుంది. ఈ మూడు విషయాల్ని మినహా ఇస్తే రామతీర్థ పుస్తకాలు అద్భుతమైనవి. ఈ మూడు విషయాల్ని పక్కనపెడితే మీరు అతను జ్ఞానోదయం పొందిన వ్యక్తిగా చూస్తారు. అతనూ అలాగే అనుకున్నాడు.

**ఎనిమిది:** జి.యి. మోర్. ప్రిస్సిపియా ఎథికా నాకా పుస్తకం ఇష్టం. అది గొప్ప తార్కిక వ్యాయామం. రెండు వందల పేజీల పైన అతను మంచి అంటే ఏమిటి? అన్న ప్రశ్న మీద రాశాడు. చర్చించాడు. చివరికి 'మంచి' అన్న దాన్ని వివరించలేం అని తీర్మానానికి వచ్చాడు. కానీ అతను దానికోసం శ్రమించాడు. మార్మికుల్లాగా తీర్మానించలేదు. అతను తాత్వికుడు. ఒక్కోమెట్టూ ఎక్కుతూ క్రమంగా కొనసాగి చివరికి మార్మికులు ఏం

తీర్మానిస్తారో అదే చేశాడు.

మంచిని వివరించలేం, అట్లాగే అందాన్ని, అదేవిధంగా దేవుణ్ణి దాన్ని బట్టి విలువైన దేన్నీ వివరించలేం. వివరణలకు లొంగేది విలువలేనిది వివరణలకు లొంగనిది విలువైనది.

**తొమ్మిది:** నేను నా లిస్టునించీ 'ద సాంగ్స్ ఆఫ్ రహీమ్' పక్కన పెట్టాను. కానీ చాలాకాలం అలా ఉంచలేను. అతను మహమ్మదీయుడు. అతని పాటలు హిందీలో రాయబడ్డాయి. అందుకని మహమ్మదీయులకు ఇష్టముండదు. అతన్ని గుర్తించరు. అతన్ని గౌరవించే ఏకైక వ్యక్తిని నేను. అతని పూర్తిపేరు రహీం ఖాన్‌ఖానా. అతని పాటలు కబీర్, మీరా, సహజో, చైతన్య వంటివారి స్థాయికి చెందినవి. అంతే విశాలమైనవి. లోతయినవి. అతను హిందీలో ఎందుకు రాశాడు? మహమ్మదీయుడయి ఉండి ఉర్దూలో రాయాలి. ఉర్దూ హిందీకన్నా అందమైన భాష. తెలిసే రాశాడు. సంప్రదాయ వాదులయిన ముస్లింలతో సంఘర్షించాలనే రాశాడు.

**పది:** మీర్జాగాలిబ్ సుప్రసిద్ధ ఉర్దూ కవి. ప్రపంచంలోని ఏ ఇతర భాషలోని కవుల్నీ అతనితో పోల్చలేం. అతని పుస్తకం పేరు 'దివాన్' దివాన్ అంటే కవితాసంపుటి. అవి చదవడం కష్టం. కొంత శ్రమపడితే అర్థమవుతాయి. ప్రతిపాదమూ విలువైందే. అది ఉర్దూ గొప్పతనం. అంత స్థలమున్న భాష మరొకటి లేదు. అంటే అంత తక్కువ అక్షరాల్లో అంత బలమైన భావాల్ని చెప్పగలిగే మరోభాష లేదు. అది ఇంద్రజాల భాష. మంత్రభాష. మీర్జాగాలిబ్ ఉర్దూ భాష ఇంద్రజాలాన్ని తెలిసినవాడే.

**పదకొండు:** అలెన్ వాట్స్ 'ద బుక్' నేను దాన్ని దాచాను. అలెన్‌వాట్స్ బుద్ధుడు కాడు. కానీ ఒకరోజుకి అవుతాడు. దానికి అతను సన్నిహితంగా వచ్చాడు. 'దబుక్' అద్భుతమైన ప్రాముఖ్యం కలిగింది. అది నిబంధనల గ్రంథం. జెన్ గురువుల్తో, జెన్ క్లాసిక్‌తో అతని సమస్త అనుభవం. అతనూ తాగుబోతు. తెలివితేటలు, వైను రెండూ కలిసి రసవంతమయిన గ్రంథాన్ని ఆవిష్కరించాయి. నాకు ఆపుస్తకమంటే ఇష్టం. అందుకే చివరిదాకా దాచి ఉంచావ్. జీసెస్ మాటలు గుర్తున్నాయా? చివర్లో నిల్చున్నవాళ్లు అదృష్టవంతులు. అవును ఈపుస్తకం అదృష్టం చేసుకుంది. నేనా అదృష్టమిచ్చాను. ఆశీర్వాదమిచ్చాను. ఈ సీరీస్‌లో జరిగిన సమావేశాలు అలెన్‌వాట్స్ జ్ఞాపకాలుగా మిగలాలని ఆశిస్తున్నాను.